ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

ANDHRA PRADESH
LEGISLATIVE COUNCIL DEBATES

అధికార నివేదిక

# OFFICIAL REPORT

మంగళవారం, మార్చి 25, 2008

నాలుగవ సమావేశము, సంపుటము 4 నంబరు 2

సర్వజిత్ నామ సంవత్సర పాల్గుణ బ. 4.

**TUESDAY, THE 25th MARCH, 2008**

**FOURTH SESSION, VOLUME 4, NO.2**

**5 CHAITRA, 1930 SE**

* * * * *

శాసన పరిషత్తు సచివాలయము
పబ్లిక్ గార్డెన్స్,
హైదరాబాద్ – 500 004.

**LEGISLATURE SECRETARIAT,**
**PUBLIC GARDENS,**
**HYDERABAD - 500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| చైర్మన్ | : | డా. ఎ. చక్రపాణి |
| డెప్యూటీ చైర్మన్ | : | శ్రీ మహ్మద్ జానీ |
| ఉపాధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ వాసిరెడ్డి. వరద రామారావు |
| | | శ్రీ బి. కమలాకర రావు |
| | | డా. రాయపాటి శ్రీనివాస్ |
| | | డా. మసాల పద్మజ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| ప్రత్యేక కార్యదర్శి | : | శ్రీ కె. గోపాల కృష్ణయ్య |
| అదనపు కార్యదర్శి | : | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎన్ అంజయ్య |
| | | శ్రీ డి. శివరావు |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఎం.వి.వి. సత్యానందం |
| | | శ్రీ పి. సీతారాములు |
| | | శ్రీ కె.ఎ. నరసింహరాజు |
| | | శ్రీ డి. నర్సింహులు |
| | | శ్రీ పి. సత్యనారాయణ |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ కె. సుభాష్ చంద్రబోస్ |
| | | శ్రీ డి. సత్యనారాయణ |
| | | శ్రీ ఎ. రాంరెడ్డి |
| | | శ్రీ టి. రాంచందర్ |
| | | శ్రీమతి వి. గిరిజాసుందరి |
| | | శ్రీ ఎస్. జయరాం |
| | | శ్రీ కె. సత్యనారాయణరావు |
| | | శ్రీ కె. జగన్నాధరావు |
| | | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్ |
| | | శ్రీమతి ఎ. సాయి లక్ష్మి |
| | | శ్రీ ఎం. నాగూరామ్ |
| | | శ్రీమతి పి. సుబ్బమ్మ |
| | | శ్రీమతి ఎస్.ఎ. జ్యోతి |
| | | శ్రీ జి. వెంకట కృష్ణ |
| | | శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు |
| | | శ్రీ జి.ఎల్. నరసింహరావు |
| | | శ్రీమతి వి. ప్రభ |
| | | శ్రీమతి వై. వెంకట రమణమ్మ |
| మార్షల్ | : | శ్రీ కె . సత్యనారాయణ రావు |
| చీఫ్ రిపోర్టర్ | : | ఎన్ . స్వతంత్ర కుమార్ |

* * * * *

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు

## అధికార నివేదిక

## మంగళవారం, మార్చి 25, 2008

### విషయ సూచిక

1. నక్షత్రపు గుర్తు గల ప్రశ్నలు – వాగ్రూప సమాధానాలు ః

2. సల్ప వ్యవధి ప్రశ్నలు ః

3. సభా సమక్షంలో ఉంచిన పత్రములు ః

4. 311 వ నియమం క్రింద సభ దృష్టికి తేబడిన అంశము ః
విషయం: తిరుమలలో యాత్రీకులకు కనీస సదుపాయాల కల్పన గురించి.

5. సభా కార్యక్రమము ః
విషయం: వివిధ టి. వి. ఛానల్స్‌లో క్రైమ్ స్టోరీస్ ప్రసారం చేయడం గురించి.

6. వివరణ ః
విషయం: మత్స్యకారుల కుటుంబ సంక్షేమానికై ప్రభుత్వం తీసుకున్న నిర్దిష్టమైన చర్యల గురించి.

7. 311 వ నియమం క్రింద సభ దృష్టికి తేబడిన అంశము ః
విషయం : బేగంపేట విమానాశ్రయాన్ని దేశీయ విమానాశ్రయంగా ఉపయోగించుట గురించి.

8. 70 వ నియమం క్రింద సభ దృష్టికి తేబడిన అంశము ః
విషయం : అకాల వర్షాల కారణంగా పంటలు దెబ్బతిన్న రైతులకు నష్టపరిహారం చెల్లింపు గురించి.

9. వివరణ ః
విషయం: నిజాం షుగర్స్‌లో అప్పటి జనరల్ మేనేజర్ (ఫైనాన్స్) చేసినట్లుగా వచ్చిన అవినీతి చర్యల గురించి.

10. ప్రభుత్వ బిల్లులు ః
i) 2008, ఆంధ్ర ప్రదేశ్ భూసంస్కరణల (వ్యవసాయ కమతాలపై గరిష్ఠ పరిమితి) (సవరణ) బిల్లు.

(ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఆమోదించిన విధంగా)

ii) 2008, ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనముల పన్ను విధింపు (సవరణ) బిల్లు.

(ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఆమోదించిన విధంగా)

iii) 2008, జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం (సవరణ) బిల్లు.

(ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఆమోదించిన విధంగా)

iv) 2008, ఆంధ్రప్రదేశ్ వైద్య సేవలలోని వ్యక్తుల, వైద్య సేవా సంస్థల (హింస, ఆస్థి నష్టముల నిరోధము) బిల్లు.

(ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఆమోదించిన విధంగా)

v) 2008, ఆంధ్రప్రదేశ్ నగరపాలక సంస్థల (సవరణ) బిల్లు.

(ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఆమోదించిన విధంగా)

vi) 2008, ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనాల (సవరణ) బిల్లు.

(ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఆమోదించిన విధంగా)

vii) 2008, ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనాల (రెండవ సవరణ)బిల్లు.

(ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఆమోదించిన విధంగా)

viii) 2008, ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనాల (మూడవ సవరణ) బిల్లు.

(ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఆమోదించిన విధంగా)

Ix) 2008, ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనాలు, పట్టణ ప్రాంతాల (ఆభివృద్ధి) (సవరణ)బిల్లు.

(ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఆమోదించిన విధంగా)

x) 2008, ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనాలు, ఆంధ్రప్రదేశ్ పట్టణ ప్రాంతాలు (ఆభివృద్ధి) (రెండవ సవరణ) బిల్లు.

(ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఆమోదించిన విధంగా)

10. అనుబంధము

* * * * *

**ఆంధ్ర ప్రదేశ్ శాసన పరిషత్తు**

**2008, మార్చి 25వ తేదీ, మంగళవారం**

**(సభ ఉదయం 10.00 గంటలకు సమావేశమైనది. మిస్టర్ ఛైర్మన్ గారు అధ్యక్ష స్థానములో ఉన్నారు).**

* * *

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, అకాల వర్షాలకు సంబంధించిన అడ్జర్న్‌మెంట్ మోషన్‌ని ఇచ్చాము.

MR. CHAIRMAN : Yesterday I posted matters under 311.

**నక్షత్ర గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు**

**పైరేటెడ్ సి.డి.ల అమ్మకం**

ప్రశ్న నెం. 121 (833)

శ్రీ కందుల లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్:

గౌరవనీయులలైన హోం శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) కొంత మంది అసాంఘిక శక్తులు బహిరంగ మార్కెట్‌లో తాజా సినిమాలకు చెందిన నకిలీ సిడిలను పెద్ద ఎత్తున అక్రమంగా అమ్ముతున్న విషయం వాస్తవమేనా ;

ఆ) అయితే, ఈ విషయంలో తీసుకున్న చర్యలేమిటి ?

హోం శాఖ మంత్రి ( శ్రీ కె. జానారెడ్డి )

అ) అవునండి.

ఆ) 1993 , ఆంధ్రప్రదేశ్, వీడియో క్యాసెట్ రెకార్డుల రెగ్యులేషన్ ద్వారా టెలివిజన్ స్క్రీన్‌పై చలన చిత్రాలు ప్రదర్శన, 2005, ఆంధ్రప్రదేశ్ విడియో క్యాసెట్ రికార్డుల (రెగ్యులేషన్) సవరణ ద్వారా టెలివిజన్ స్క్రీన్‌పై చలనచిత్రాల ప్రదర్శన చట్టం నిబంధనల క్రింద వీడియో పైరసిని నివారించడానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్నది.

★★★

శ్రీ కందుల లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్ : అధ్యక్షా, రాష్ట్ర ప్రభుత్వం చట్టాన్ని చేసి పైరసీ సీడిలను కంట్రోల్ చేయడానికి ప్రయత్నం చేసినందుకు అభినందిస్తున్నాను. మరో ప్రక్క తమిళనాడులోని చెన్నై లోనూ, కర్నాటక లోని బళ్లారిలో సినిమా రిలీజ్ అయిన వెంటనే పైరసీ చేసిన సీడిలు రావడం వల్ల సినిమా రంగానికి తీవ్రమైన దెబ్బ తగులుతోందని చెపుతున్నాను. ఎలక్ట్రానిక్ మీడియావల్ల థియేటర్స్‌కి వెళ్లి సినిమా చూసే వారి సంఖ్య తగ్గింది. మన బార్డర్ నుండి సిడిలను వెంట తీసుకురావడం వల్ల,

మూడు కొత్త సినిమాల సి.డి. కేవలం ముప్ఫై రూపాయలకు అమ్ముతున్నారు. అందుకు ఈ సినిమా సిస్టమ్ బెంబేలెత్తుతోంది. ఒక యువ నటుడు ఒక వీడియో పార్లర్‌పై దౌర్జన్యాలు చేసిన సందర్భాలను మనం చూశాము. అగ్రనటుల సినిమాలు బయట అమ్ముతుంటే వారి అభిమానులు అడ్డు పడడం వల్ల కొంత పైరసీ కంట్రోల్ అవుతోంది. చిన్న హీరోల సినిమాల విషయంలో వారికి ఎక్కువ మంది అభిమానులు లేకపోవడం వల్ల ఆ సినిమా సీడీలు విచ్చలవిడిగా బహిరంగ మార్కెట్‌లో అమ్మడం వల్ల నష్టపోతున్నారు. వీటిని కంట్రోల్ చేసే పరిస్థితి లేదు. కాబట్టి ఈ విషయంలో ఇతర రాష్ట్రాల వారితో మాట్లాడి, ముఖ్యంగా తమిళనాడు, కర్నాటక రాష్ట్రాల వారితో మాట్లాడి సమగ్రమైన చర్యలు తీసుకొంటే బాగుంటుందని కోరుతున్నాను.

శ్రీ కె. జానారెడ్డి : అధ్యక్షా, ఇప్పటికే ఈ పైరసీ సీడిలను అరికట్టడానికి ఫిల్మ్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్ విజ్ఞప్తి మేరకు ప్రతి జిల్లాలో ఈ యాక్ట్ అమలు చేయడానికి ఒక ఎస్.ఐ.ని స్పెషల్‌గా నియమిచాలని ప్రభుత్వం సూచనలు జారీ చేసింది. ఇప్పటికే రెండు రాష్ట్రాలలో ఇది అమలు జరుగుతోంది. మిగతా రాష్ట్రాల్లో జరగాలి. సుమారు మూడు సంవత్సరాలలో 5200 కేసులు బుక్ చేశాము. వీటిపై కోర్టులో కేసులు నత్త నడక నడుస్తున్నాయని ఈ మధ్య కాలంలో స్పెషల్ కోర్టులను ఏర్పాటు చేశాము. స్పెషల్ కోర్టుల ద్వారా కేసులు సత్వర పరిష్కారానికి ప్రయత్నం చేస్తున్నాము. సభ్యులు చెప్పినట్లు ఏదైనా అంతర్ రాష్ట్రాలకు సంబంధించిన విషయాలు కంప్లైంట్స్ ఉంటే రెండు రాష్ట్రాల సమన్వయంతో ఈ కేసులను పరిష్కరించడానికి కృషి చేస్తామని తెలియజేస్తున్నాను.

శ్రీకె. లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్ : అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ ఫిల్మ్ ఛేంబర్ ఉంది. South Indian film Chamber of commerce అని మన సదరన్ స్టేట్స్ అన్నిటికి కలిపి ఒక ఫిలిం ఛేంబర్ ఉంది. ఆంధ్రప్రదేశ్ ఫిల్మ్ ఛేంబర్ వారితో South Indian film Chamber of commerce వారితో మాట్లాడించి, వారితో కలిసి కార్యాచరణ ఏర్పాటు చేసినట్లైతే ఈ అంతరాష్ట్ర పైరసీ సిడి లను అరికట్టవచ్చని తెలియజేస్తున్నాను. ఆ రకమైన సమావేశాలు ఎర్పాటు చెసి సౌత్ ఇండియన్ ఫిల్మ్ ఛేంబర్ ఆఫ్ కామర్స్ వారిని ఇన్‌వాల్వు చేస్తే బాగుంటుందని తెలియజేస్తున్నాను.

శ్రీ కె. జానారెడ్డి : అధ్యక్షా, ఇతర రాష్ట్రాల్లో ఏ విధంగా ఈ పైరసీని అరికట్టడానికి చర్యలు తీసుకొంటారో ఆ విషయాలను కూడా గమనంలోకి తీసుకుని, ఈ ఇద్దరి సమన్వయం కొరకు మేము సమావేశం ఎర్పాటు చేయడమే కాదు, ఇక్కడ ఉన్న అసోసియేషన్స్‌తో మాకు రెగ్యులర్‌గా టచ్ ఉంది. వారి సూచనల మేరకు ఏ విధంగా అవసరం ఉంటే అలా ఇప్పటికే చాలా చర్యలు తీసుకొన్నాము. ఆ రాష్ట్రంలో ఉన్న ఫిల్మ్ ఛేంబర్‌తో మాట్లాడాల్సిన అవసరం ఉంటే ఆ ఏర్పాటు చేస్తాము.

## PAY PROTECTION TO TEACHERS FOR UNAIDED SERVICES

Q.No. 122 (993)
Sri Dachuri Rami Reddy
Sri Balasubramanyam Vitapu
Sri Chukka Ramaiah
Sri Dr.K.Nageshwar
Sri M.V.S. Sarma
Sri K.S.Lakshmana Rao
Sri Katcha George Victor.

Will the Minister for School Education be pleased to state:

a) Whether any directions were issued by Supreme Court on Act 37 of 2005 and any cases are pending in any Court against this Act;
b) If so, the action taken in the matter;
c) Whether any representation by the teachers/teacher organizations are pending with the Government for pay protection for un-aided service; and
d) If so, whether there is any proposal to consider the same and implement Act, 37 of 2005 with prospective effect?

MINISTER FOR SCHOOL EDUCATION (SRI C.DAMODAR RAJANARSIMHA).

a) For the first part of (a) of the question : No Sir; For the second part Act 37/2005 has been challenged in W.P.No. 1107 of 2008 of High Court of Andhra Pradesh, by Teachers Guild, Hyderabad.
b) Counter Affidavit is being filed in W.P.No. 1107/2008
c) Yes Sir
d) No Sir.

శ్రీ డి. రామిరెడ్డి : అధ్యక్షా, ఇదే రకమైన యాక్ట్ తెలుగుదేశం హయాంలో తెచ్చారు. దాంట్లో 1980 మార్చి నుండి గవర్నమెంట్ ఇచ్చిన ఇంక్రిమెంట్స్ అన్నీ రికవరీ చేయా లనే పద్ధతిలో ఇచ్చారు. రోజు రాజశేఖరరెడ్డి గారు ప్రతిపక్ష నాయకుని హోదాలో అసెంబ్లీలో మార్చి 21 వ తేదీన మాట్లాడుతూ, ఇది దుర్మార్గమైన ఆర్డినెన్స్ అని, దీన్ని ఖచ్చితంగా మార్చాలని చెప్పారు. ఈ విధంగా రికవరీ చేయ డానికి వీల్లేదని చెప్పారు. ఆ సమాచారాన్ని మంత్రి గార్కి పంపిస్తున్నాను. ఈ ఆర్డినెన్స్ తెలుగుదేశం ప్రభుత్వంలో ప్రాస్‌పెక్టీవ్‌గా అమలు చేశారు. మీరు కూడా ప్రాస్‌పెక్టీవ్‌గా అమలు జరిపి తీసుకొన్న వారి ఇంక్రిమెంట్స్ కట్ కాకుండా చేయడానికి ఆలోచిస్తారా?

శ్రీ విటాపు బాలసుబ్రహ్మణ్యం: అధ్యక్షా, దాదాపు ఎయిడెడ్ టీచర్స్ అందర్ని తీవ్రమైన సంక్షోభంలోకి నెట్టిన వ్యవహారం. చిత్తూరు జిల్లాలో దాదాపు టీచర్స్ అందరికి పే ఫిక్సేషన్స్ ఆపేశారు. ఇంక్రిమెంట్స్ ఆపారు. జీతాలు కూడా ఆపుతామని డి.ఇ.ఓ. ఆదేశాలు ఇచ్చారు. అక్కడి టీచర్స్ నుండి ఒక లక్షా, లక్షన్నర రూపాయల రికవరీ చేయాలని ఆదేశాలు ఇవ్వడంతో గందరగోళం ఎర్ప డింది. మనం అన్ ఎయిడెడ్ పోస్టులకు పర్మిషన్ ఇచ్చాము. దీంట్లో నాలుగైదు సంవత్సరాలుగా పని చేస్తున్నారు. ఆ పీరియడ్‌కి ఇంక్రిమెంట్స్ ఇవ్వడం అన్నది ఆనవాయితీగా చట్ట బద్ధంగా కొనసాగింది. ఉన్నట్టు ఉండి రెట్రాస్పెక్టీవ్ ఎఫెక్ట్‌తో రికవరీ చేయడానికి, ఇక ముందు ఏ బెనిఫిట్స్ ఇవ్వమనే ఆదే శాలు ఇవ్వడంతో చాలా తీవ్రమైన సంక్షోభం వచ్చింది. దీనిని వెనకటి నుండి అమలు చేయకుండా ఉండడమన్నది మినిమం సూత్రము. దాన్ని పాటించడానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

ఉ.10.10

శ్రీ పోచిరెడ్డి సుబ్బారెడ్డి : అధ్యక్షా, నేను ప్రశ్న వేశాను, నన్ను ఇన్‌క్లూడ్ చేయలేదు. సేమ్ క్వశ్చనే నేను ఇవ్వడం జరిగింది. ఇదే ప్రశ్న నేను గతంలో శాసన మండలిలో అడగటం జరిగింది. చర్చకు వచ్చింది. దానికి రిప్లయి ఇచ్చారు. కాని సరైన సమాధానం రాలేదు. ఇక్కడ ఒకటే ప్రశ్న. కాంగ్రెసు గవర్నమెంటు తెలుగుదేశం గవర్నమెంటు చేసిన దానినే తు.చ. తప్పకుండా అమలు చేయడానికి ఏమైనా చర్యలు తీసుకుంటోందా? దాని వల్ల ప్రాస్పెక్టివ్ ఎఫెక్టుతో అమలు చేయమని, జెఎసి పోరాటం చేసి, ఆర్డరు తీసుకుంటే దానిని మళ్లీ తిరగదోడి, అదేదో సామెత చెప్పినట్లు, తెలుగుదేశం గవర్నమెంటు ఏ చెప్పులైతే వేసుకుందో, కాంగ్రెసు గవర్నమెంటు కూడా అదే చెప్పులు వేసుకుని, నడుస్తుందేమో అన్న అనుమానం కొంత ఉపాధ్యాయులకు వస్తున్నది. దీనిని ప్రాస్పెక్టివ్ ఎఫెక్టుతో ఏ విధంగా అమలు చేయాలో ఆ విధంగా తగు చర్యలు ఈ ప్రభుత్వం తీసుకుంటుందా , తీసుకోదా అనేది స్పష్టంగా మంత్రి గారు చెప్పాలి.

శ్రీ చుక్కా రామయ్య : అధ్యక్షా, ఒక ఎలిమెంటరీ స్కూలు టీచరు నుంచి కొన్ని లక్షల రూపాయలు వసూలు చేయడం ఎంతవరకూ భావ్యమని అనుకుంటున్నారు? అది కూడా ముఖ్యమంత్రి గారు ఇది వరలో ఖండించారు. అలాంటి దానిని మీరు అమలు పరచడం ఎంతవరకు న్యాయం అనుకుంటున్నారు?

శ్రీ సి. దామోదర రాజనరసింహ : ఛైర్మన్ గారూ, రామిరెడ్డి గారు ఇంతకు ముందే గతంలో శాసన సభలో ప్రతిపక్ష నాయకులుగా ఆనాడు రాజశేఖర రెడ్డి గారు మాట్లాడిన రికార్డు స్టేట్‌మెంటు నాకిచ్చారు. దీని యొక్క పూర్వాపరాలు చూస్తే, 1980 లో ఆర్డరు ఇష్యూ చేసింది మెమో, పే ఫిక్సేషను ఇంక్రిమెంట్సు, పెన్షను గురించి. ఆ తర్వాత 1997 లో జీవో ఎంఎస్ నెం. 341 ద్వారా, 1980 లో ఇష్యూ చేసిన మెమోను రద్దు చేసింది. కాని ఆ కాలంలో పే రివిజన్ కమిషన్ అబ్జర్వేషను చేసింది. No justification to include the unaided service for pension అని ఒక కామెంట్ చేసింది. తర్వాత ఈ 341 జీవో కోర్టులో జూనియర్ లెక్చరర్సు ఛాలెంజ్ చేశారు. ఆనరబుల్ హైకోర్టు డైరెక్షన్ ఇచ్చింది, వారికి కూడా ఇది వర్తింపచేయాలని. తర్వాత ఆర్డినెన్సు, ఆ తర్వాత 30.7.2005 లో యాక్టు వచ్చింది. Fixation of fee at the time of admission to grant in need. తరువాత ఈ యాక్టులో That the amount already drawn for the amount of individual teachers from 1980 to 1997 will not be recovered అని చెప్పి చాలా స్పష్టంగా ఉంది. రికవరీ, రీ ఫిక్సేషను గురించి మాట్లాడతాను. దీనిని టీచర్సు మళ్లీ హైకోర్టులో ఛాలెంజ్ చేశారు. హైకోర్టులో ఇది పెండింగు ఉంది. ప్రభుత్వం కూడా దీనికి రిట్ దాఖలు చేస్తుంది ఛాలెంజ్ చేసుకుంటూ. ఓవరాల్‌గా రామిరెడ్డి గారన్నట్లు రీఫిక్సేషను 17 సంవత్సరాల కాలం ఉంది కదా, దానిని మీరు రికవర్ చేయకుండా ప్రాస్పెక్టివ్‌గా చేయండని. రిట్రాస్పెక్టివ్‌గా చేయకండి అని వారు కోరారు.

అదే రకంగా బాల సుబ్రహ్మణ్యం గారు అన్నారు చిత్తూరు జిల్లాలో రికవరీలు జరుగుతున్నాయని చెప్పారు. రికవరీలు లేవు. రికవరీలు జరగవు. కాని ఈ ఇష్యూ మొత్తం ప్రభుత్వం పరిశీలన చేస్తుంది. As on now the entire issue is seized by the Hon'ble High

Court. But, at appropriate time Government will again examine it అని తెలియజేస్తున్నాను.

శ్రీ బి. మోహనరెడ్డి : ఎయిడెడ్‌కు, అనెయిడెడ్‌కు తేడా మంత్రి గారు చెప్పాలి. ఎయిడెడ్ టీచర్సు ఎంత కష్టపడుతున్నారో, అనెయిడెడ్ టీచర్సు కూడా అంతే కష్టపడుతూ అంతే పీరియడ్ పని చేస్తున్నారు. ముఖ్యంగా అనెయిడెడ్ పని చేయడానికి పర్మిషన్ ఇచ్చింది ప్రభుత్వం. అది తెలుగుదేశం ప్రభుత్వం గాని, కాంగ్రెసు ప్రభుత్వం కాని. వారి శ్రమను దోపిడీ చేయడానికి ఎవరికీ అధికారం లేదు. ఇచ్చినట్టే ఇచ్చి, అన్నీ రికవరీ చేయాలంటే ఇదెక్కడి న్యాయం? ప్రభుత్వం పాలసీ అంటున్నారు. విద్యా విధానంలో అనెయిడెడ్, ఎయిడెడ్ టీచర్సుకు గ్రాంట్ ఇన్ ఎయిడ్ మనం ఇస్తున్నాము. మరి వారిని స్వాధీన పరచుకునే ఉద్దేశం ఏదైనా ఉందా అని మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ పాతూరి సుధాకర రెడ్డి : అధ్యక్షా, రాష్ట్రంలో 1993 పిఆర్‌సి అమలు చేస్తున్న సందర్భంగా అప్పుడు రాష్ట్ర ప్రభుత్వమే స్పష్టంగా వివరణ ఉత్తర్వులు జారీ చేసింది. 1993 పిఆర్‌సిలో అనెయిడెడ్ సర్వీసును కలుపుకుని వేతన నిర్ణయం చేయాలన్నట్లుగా రాష్ట్ర ప్రభుత్వం ఆడిట్ అధికారుల యొక్క ఆమోదంతో పే నిర్ణయం చేయడం జరిగింది. అదే విధంగా 1998 పిఆర్‌సిలో ఆ విధంగానే పే నిర్ణయం కూడా జరిగింది. తర్వాత ఈవేళ రిట్రాస్పెక్టివ్‌గా రీఫిక్సేషను చేయడం ఎంతవరకూ సమంజసం? రాష్ట్ర ప్రభుత్వానికి ఒక నిర్ణయం అంటూ ఉన్నదా లేదా? గత ప్రభుత్వంలో ఈ విధమైన ఉత్తర్వులు జారీ చేసి, మరల దానిని పునరుద్ధరణ చేయడం అనేది సమంజసం కాదు. ఇప్పటికైనా గాని రాష్ట్ర ప్రభుత్వం అనెయిడెడ్ సర్వీసులను కలుపుకుని ఏదైతే ఇంక్రిమెంటు సర్వీసుల ప్రాతిపదిక మీద వేతన నిర్ణయం జరిగిందో ఆ నిర్ణయానికి అనుగుణంగానే as it is గా వేతనం ఉండాలని మేము డిమాండు చేస్తున్నాము. రాష్ట్ర ప్రభుత్వం కూడా కన్సిడర్ చేయాలని కోరుతున్నాను.

రెండవది, జూనియర్ కళాశాలలకు సంబంధించి మంత్రి గారు చెబుతూ వచ్చారు. జూనియర్ కళాశాలల్లో నిబంధనలు వేరు, మన నిబంధనలు వేరు. మన నిబంధనలలో స్పష్టంగా సర్వీసు రూల్సులో దీనిని గురించి మనవి చేశారు. Aided service also considered for the purpose of seniority. 50% సీనియారిటీని పరిగణనలోకి తీసుకుని, మనం చేస్తున్నాం. కాని జూనియర్ కళాశాలల్లో ఆ విధానం లేదు. కాబట్టి, జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలో ఉండే ప్రిన్సిపుల్ ఏదైతే ఉందో, దానిని మన పాఠశాలలకు అన్వయించి, ఈ విధంగా వారిని ఇబ్బందుల పాలు చేయడం సమంజసం కాదు. ఇప్పటికైనా మన రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యకు ఒక ప్రత్యేకమైన చట్టం తీసుకువచ్చి, ఇప్పుడెలాగైనా ఎయిడెడ్ టీచర్సు నియామకం లేదు కాబట్టి, గతంలో ఉన్నటువంటి టీచర్సుకు పే ప్రొటెక్షనును ఇవ్వాల్సిన బాధ్యత ఈ రాష్ట్ర ప్రభుత్వం కలిగి ఉంది.

శ్రీ డి. రామిరెడ్డి : అధ్యక్షా, కేసు హైకోర్టులో ఉంది కాబట్టి, పెండింగులో ఉందంటున్నారు. మేము ఈ ఆర్డినెన్సును ప్రాస్పెక్టివ్‌గా అమలు చేస్తామని హైకోర్టు చెబితే, హైకోర్టు వద్దు, రికవరీ చేయాలని, గొంతు నరికెయ్యాలని ఏమీ చెప్పదు. దయచేసి, మీరిచ్చే ఆర్డరు హైకోర్టులో పెట్టండి. ఆటోమేటిక్‌గా అయిపోతుంది.

శ్రీ సి. దామోదర రాజనరసింహ : అధ్యక్షా, మోహనరెడ్డి గారు అడిగేరు నన్ను. మంత్రి గారికి ఎయిడెడ్, అనెయిడెడ్ అనేదానికి వ్యత్యాసం అర్థం అవుతుందా కాదా అని. నాకు అంత నాలెడ్జి లేదు గాని, ఒక్కటి మాత్రం అర్థం అయింది సార్. ఎయిడెడ్ పోస్టు లోకి పోతే అక్కడ నుంచి ప్రభుత్వ ఉద్యోగస్తునిగా ఇండైరెక్టుగా అది వర్తింపు అవుతుంది. కాని ఎయిడెడ్ పోస్టులో లేనపుడు ఆ సర్వీసుని కూడా ప్రభుత్వ సర్వీసుగా పరిగణనలోకి తీసుకోవాలంటే, అది సబబు కాదు.

శ్రీ బి. మోహనరెడ్డి : మీరు ఆర్డరు ఇచ్చారు.

శ్రీ సి. దామోదర రాజనరసింహ: ఆర్డరిచ్చింది నిజమే. 1980 లో ఇచ్చిన మాట వాస్తవమే. 1997 లో దీనికి మరల వ్యతిరేకంగా జీవో తీసుకువచ్చింది కూడా వాస్తవమే. ఆ తర్వాత కోర్టుకు వెళ్లిందీ వాస్తవమే. ఆర్డినెన్సు వచ్చిందీ వాస్తవమే. యాక్టు తెచ్చింది వాస్తవమే. ప్రాస్పెక్టివ్‌గా చెప్పిందీ వాస్తవమే. రాజశేఖర రెడ్డి గారు శాసన సభలో మాట్లాడింది వాస్తవమే. ఈవేళ ప్రభుత్వం సానుకూలంగా పరిశీలిస్తుంది అని అంటున్నాము. కాని, మంత్రి గారికి ఎయిడెడ్, అనెయిడెడ్ వ్యత్యాసం ఏమీ తెలియదు, న్యాయం చేయాలి, న్యాయం చేయడం లేదు అంటే, ఇది పబ్లిక్ మీటింగులో మాట్లాడటం కాదు. సూటిగా మాట్లాడాలంటే, గవర్నమెంటు సర్వీసులో ఉంటేనే గవర్నమెంటు ఎక్స్‌చెకర్ వర్తిస్తుంది. గవర్నమెంటు డ్యూటీలో లేకపోతే అది వర్తించదు. కాని మేం ఆ రకంగా ఆలోచన చేయడం లేదు. ఆ రకంగా మాట్లాడడం లేదు. ఈ సమస్యని సానుకూలంగా పరిష్కరించాలని ఉద్దేశంతోనే ఈ ప్రభుత్వం ఉంది. రామిరెడ్డి గారు శాసన సభలో జరిగింది కూడా నాకిచ్చారు. Government will sympathetically consider it. Meanwhile the entire issue is in the court, ఆ కోర్టు ఏ రకమైన తీర్పు ఇచ్చినా ప్రభుత్వం సింపతీతో పరిశీలిస్తుందని చేస్తుందని సభకు తెలియజేస్తున్నాను.

ఉ. 10.20

శ్రీ చుక్కా రామయ్య: ఎంత కాలంలో ఈ సమస్యను పరిష్కరిస్తారు? సానుభూతిగా పరిష్కరిస్తారా స్పష్టంగా assurance ఇవ్వవలసింది అని కోరుతున్నాను.

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి: మంత్రి గారే స్వయంగా మాట్లాడారు, ఎయిడెడ్ టీచర్ల సమస్యలపైన, దాని మీద స్పష్టంగా చెప్పమనండి.

శ్రీ పాతూరి సుధాకరరెడ్డి: అధ్యక్షా, సానుకూలమనేటటువంటి మాట చెబుతున్నారు మంత్రిగారు. హైకోర్టులో ఈ సమస్యపై సానుకూలంగా ఈ సర్వీసును పరిగణనలోనికి తీసుకుని వేతన నిర్ణయం చేస్తామనేటటువంటి ఒక మాట చెబుతారా, లేదా అని మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ సి. దామోదర రాజనర్సింహ: అధ్యక్షా, గౌరవ సభ్యులు పాతూరి సుధాకరరెడ్డి గారుగాని, పి.సుబ్బారెడ్డి గారు గాని, పెద్దలు చుక్కా రామయ్య గారు కాని స్పష్టంగా మంత్రి గారు తెలియజేయాలి అని చెప్పారు. ఈ ప్రభుత్వము టీచర్ల వ్యవస్థకే గాని, ఎయిడెడ్ టీచర్స్‌కు గాని, గవర్నమెంట్ టీచర్సుకు గాని, ఎవ్వరికి వ్యతిరేకంగా వ్యవహరించాలి, లేదా దాటవేసే అలోచన చేయాలని

లేదు.కోర్టులో విషయం పెండింగులో వుండగా, ప్రభుత్వం sympathetically examine చేస్తుంది అంటే మీరు ఒకటి అర్థం చేసుకోవాలి. yes, దీనిపై ఖచ్చితంగా మేము sympathetically పరిశీలన చేసిన తరువాత ఒక నిర్ణయం తీసుకుంటామని సభకు తెలియజేస్తున్నాను.

శ్రీ బి. మోహన్ రెడ్డి: హైకోర్టులో పిటిషన్ విత్‌డ్రా చేసుకుంటే గౌరవం వుంటుందా?

శ్రీ సి. దామోదర రాజనర్సింహ: సార్, కోర్టుకు వారు పోయినారు. దానికి ప్రభుత్వం కౌంటరు దాఖలు చేయాలి. ఆ రకంగా మాట్లాడాలంటే కోర్టు తుది తీర్పు వచ్చే సరికి నాలుగు సంవత్సరాలు అవుతుంది, కౌంటరు వేసుకుంటేనే ఎందుకంటే ఆనాడు ప్రతిపక్ష నాయకులు మాట్లాడింది వాస్తవమే కనుక సానుకూలత అనేది పరిశీలన చేయాలనే ఉద్దేశంతోటి ప్రభుత్వం ఈ రకంగా స్పందిస్తున్నది.

శ్రీ బి.మోహన్ రెడ్డి: అధ్యక్షా, కోర్టుకు పోయినారు అంటే ఎవరు పోయినారు?

(అంతరాయం)

**జననీ సురక్షా యోజన పథకం**

ప్రశ్న నెం . 123 (782 )
శ్రీ బి.కమలాకరరావు

గౌరవనీయులైన ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

(అ) రాష్ట్రంలో జననీ సురక్షా యోజన పథకాన్ని అమలు పరుస్తున్న విషయం వాస్తవమేనా?

(ఆ) అయితే, అందుకు సంబంధించిన వివరాలు ఏమిటి?

(ఇ) అట్టి పథకాన్ని సక్రమంగా అమలు పరచడం జరగలేదనీ, కొన్ని ప్రదేశాలలో దుర్వినియోగం జరుగుతున్నదనే విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా?

(ఈ) అయితే, ఎలాంటి అవకతవకలు జరుగకుండా విజయవంతంగా అట్టి పథకాన్ని అమలు పరచేందుకు తీసుకోవాలని ప్రతిపాదించిన చర్య ఏమిటి?

ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి (శ్రీ సంభాని చంద్రశేఖర్):
అ) అవునండి.

ఆ) సంస్థాగత ప్రసవాలను ప్రోత్సహించడం ద్వారా ప్రసూతి మరణాల రేటును, శిశు మరణాల రేటును తగ్గించాలనే ఉద్దేశంతో 2005 సంవత్సరం నుండి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జననీ సురక్షా యోజన పథకాన్ని అమలు పరచడమవుతున్నది. కేంద్ర ప్రభుత్వం జననీ సురక్షా యోజన

పథకం క్రింద నగదు ప్రోత్సాహకాన్ని సమకూరుస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వం సుఖీభవ పథకం క్రింద నగదు ప్రోత్సాహకాన్ని సమకూరుస్తున్నది. ఇద్దరు పిల్లలకు పరిమితం చేస్తూ బి.పి.ఎల్. గర్భిణీలకు క్రింది విధంగా నగదు సహాయాన్ని సమకూర్చడమవుతున్నది.

(i) ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవం కోసం గ్రామీణ బి.పి.ఎల్. మహిళలకు రూ. 1000/-లు (కేంద్రప్రభుత్వం రూ.700/-లు + రాష్ట్ర ప్రభుత్వం రూ.300/-లు).

(ii) ప్రైవేటు ఆసుపత్రులలో ప్రసవం కోసం గ్రామీణ బి.పి.ఎల్. మహిళలకు రూ. 800/-లు. (కేంద్రప్రభుత్వం రూ.700/-లు + రాష్ట్ర ప్రభుత్వం రూ. 100/-లు).

(iii) ప్రభుత్వ ఆసుపత్రులలో పట్టణ బి.పి.ఎల్. మహిళలకు రూ.600/-లు ఇవ్వడం జరుగుతుంది.

ఇ) లేదండి.
ఈ) ప్రశ్నకు సమాధానం, ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ బి.కమలాకరరావు: అధ్యక్షా, ఈ జననీ సురక్షా యోజన పథకము క్రింద ఏప్రెల్, 2007 నాటి వరకు మన స్టేటు గవర్నమెంటు ఇచ్చే ప్రపోర్షనేట్ డబ్బు ఇవ్వకపోవడము మూలంగా, Central Government ఇచ్చిన నిధులకు యుటిలైజేషన్ సర్టిఫికేట్ ఇవ్వని మూలంగా సెంట్రల్ నుండి వచ్చే ఫండ్స్ మనకు రావడం లేదు. దాని పరంగా ఈ స్కీము సరిగ్గా నడవడం లేదు. ఎంత లబ్ది పొందాలనో ఆ స్కీము ద్వారా మన గ్రామీణ పేదలు, ఆవిధంగా పొందడం లేదనే విషయము మా దృష్టికి వచ్చింది, ఇది నిజమా? రెండవది ఈ పథకములో అనేక అవకతవకలు చోటు చేసుకున్నాయని చాలా పత్రికలల్లో వార్తలు వచ్చాయి. ప్రత్యేకంగా ఇది ప్రవేటు ఆసుపత్రులల్లో వాళ్లు సర్టిఫికేట్లు ఇచ్చి, డబ్బు తీసుకుంటున్నారు, బీద గర్భిణీ స్త్రీలకు ఆపరేషన్లు చేయకుండానే, ఇలాంటి తప్పుడు రికార్డులు సృష్టించి స్టేటు గవర్నమెంటు నుంచి, సెంట్రల్ గవర్నమెంటు నుంచి వచ్చే డబ్బును ప్రైవేటు ఆసుపత్రులు అప్పుడప్పుడు మిస్‌యూజ్ చేస్తున్నాయనే వార్తలు వస్తున్నాయి. ఇది ఎంతవరకు నిజము? ఇలాంటి వాటిని కట్టుదిట్టం చేయడానికి మన దగ్గర ఏమైనా యంత్రాంగం వున్నదా, వుంటే దాని రిజల్ట్సు ఏమిటి? మీ ద్వారా మంత్రిగారిని తెలియజేయవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ సంభాని చంద్రశేఖర్: అధ్యక్షా, ఈ జననీ సురక్షా యోజన పథకము ఆంధ్రప్రదేశ్‌లో 2005వ సంవత్సరం, నవంబరు ఒకటవ తారీఖు నుండి అమలు అవుతున్నది. యన్ఆర్‌హెచ్‌యంలో భాగంగా ఇన్‌స్టిట్యూట్ డెలివరీస్‌ను ప్రొత్సహించడం ద్వారా ఐయంఆర్, యంయంఆర్ మరియు టిఎఫ్ఆర్‌లను తగ్గించడానికి ఈ పథకము ప్రవేశపెట్టింది. ఈ పథకములో ప్రోత్సాహకాలను గురించి ఈ సభలో ఇంతకు ముందు చెప్పడం కూడా జరిగింది. ఈ పథకము క్రింద సహాయం పొందడానికి గర్భిణీ స్త్రీలకు 19 సంవత్సరముల పైబడి వయస్సు కల్గి వుండాలి. ఈ పథకము మొదటి రెండు ప్రసవములకు మాత్రమే వర్తిస్తుంది. ఈ పథకము క్రింద నగదు ప్రోత్సాహము లబ్దిదారులకు ఏయన్‌యంల ద్వారా అందించడము జరుగుతుంది. ఇందుకు గాను ప్రతి ఏయన్‌యం దగ్గర ఐదు వేల రూపాయలు అడ్వాన్సుగా కూడా వుంచడం జరుగుతుంది. డెలివరీస్ జరిగిన ఏడు రోజుల లోపు

జెయస్‌వైఎఫ్ క్రింద నగదు ఇవ్వడానికి అన్ని ప్రయత్నాలు చేస్తున్నారు. అదే విధంగా 2005-06వ సంవత్సరానికి గాను రూ.11.10కోట్లకు గాను 1.66 లక్షల మంది లబ్ధిపొందినారు. అదే విదంగా 2006-07వ సంవత్సరానికిగాను రూ.32.84కోట్ల ఖర్చుతో 4.69 లక్షల మంది లబ్ధిపొందినారు. అదే విదంగా 2007-08వ సంవత్సరంలో రూ.23.21కోట్లతో up to December, 2007 వరకు 3.31లక్షల మంది లబ్ధి పొందడం జరిగింది. గౌరవ సభ్యులు తెలియజేసినట్లు అర్హులైనటువంటి లబ్ధిదారులకు ఈ పథకము చేరలేదు. ఖర్చుపెట్టకపోవడం వలన యుటిలైజేషన్ సర్టిఫికేట్ చూపెట్టకపోవడం వలన శాంక్షన్స్ రాలేదని చెప్పిన మాట వాస్తవం కాదు. ఈ యన్ఆర్‌హెచ్‌యం అంతా కూడా ఫ్లెక్సిబుల్ పూల్‌లో వుంది. దీనికి లిమిటేషన్ ఏమి లేదు. ఎన్ని డెలివరిస్ వచ్చినా, బిపియల్ ఫ్యామిలీస్ అందరికి కూడా ఈ ప్రోత్సాహకాలు అందిస్తున్నారని సభకు తమ ద్వారా తెలియజేస్తున్నాను. అదే విధంగా ఈయొక్క అవకతవకలను అరికట్టడానికి కూడా అడిషినల్ డియంఅండ్‌హెచ్‌ఓను నోడల్ ఆఫీసరుగా ఒక కమిటి 5% చొప్పున ర్యాండమ్‌గా ఎక్కడెక్కడైతే అవకతవకలు జరిగాయో ఆ ఊర్లలో తనిఖీలు నిర్వహించి ఎక్కడ లోపభూయిష్టమైన విధానాన్ని అవలంభించినా తప్పని సరిగా చర్య తీసుకుంటామని తమ ద్వారా సభకు తెలియజేస్తున్నాను. గౌరవ సభ్యులకు కూడా, తప్పని సరిగా ఎక్కడైనా స్పెసిఫిక్‌గా అవకతవకలు జరిగిన ట్లు వారి దృష్టికి వచ్చినట్లయితే వాటిని మా దృష్టికి తీసుకువస్తే వెంటనే చర్య తీసుకుంటామని సభకు తెలియజేస్తున్నాను.

శ్రీ బి.కమలాకరరావు: అధ్యక్షా, సెంట్రల్ గవర్నమెంటు ద్వారా రూ.795 కోట్లు మంజూరు చేయబడ్డాయి, 2010వ సంవత్సరం వరకు. దాంట్లో మనం ఈ మూడు సంవత్సరాలల్లో ఎంత ఉపయోగించుకున్నాము. ఇంకా మనం ఉపయోగించుకునే పరిస్థితి వుందా అనేది మంత్రిగారు తెలియజేయగలుగుతారా?

శ్రీ సంభాని చంద్రశేఖర్: అధ్యక్షా, ఈ మూడు సంవత్సరాలల్లో ఉపయోగించిన డబ్బు వివరాలను ఇప్పుడే సభకు తెలియజేశాను, up to December, 2007 వరకు. 2005-06వ సంవత్సరంలో రూ.11.10కోట్లు. ఈ మొత్తం వివరాలను సభ ముందు వుంచడం జరిగింది. ఇంకా డిసెంబరు, 2007 నాటికి లెక్క వుంది. తరువాత కూడా ఇది ఫ్లెక్సిబుల్ పూల్‌లో వుందని కూడా సభకు తెలియజేస్తున్నాను.

శ్రీ టి.జి.వి.కృష్ణా రెడ్డి: అధ్యక్షా, ఈ ఏయన్‌య్స్ దగ్గర ఈ ఐదు వేల రూపాయలను అడ్వాన్సుగా వుంచుతున్నామని మంత్రి గారు తెలియజేశారు. వారి ద్వారా గర్భిణీ స్త్రీ లకు అందజేస్తున్నారు. వీటిని, నిధులను దుర్వినియోగం కాకుండా చూడాలి. చాలా చోట్ల కంప్లైంట్లు వస్తున్నాయి. వాళ్లు ఇచ్చే వెయ్యి రూపాయలలో మూడు, నాలుగు వందల రూపాయలను వుంచుకుని మిగితావి గర్భిణీ స్త్రీలకు ఇస్తున్నారని చెప్పి. ఇది బ్యాంకు ద్వారా గాని, పోస్టాఫీసు ద్వారా గాని లబ్ధి దారులకు చేరవేసేదానికి ప్రభుత్వం ఏమైనా ఆలోచన చేస్తుందా?

శ్రీ సంభాని చంద్రశేఖర్: ప్రస్తుతానికి అలాంటి ఆలోచన ఏది లేదు ప్రభుత్వానికి అధ్యక్షా. స్పెసిఫిక్‌గా ఎక్కడన్నా ఆరోపణ వుంటే తప్పనిసరిగా చర్య తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ టి.జి.వి.కృష్ణా రెడ్డి: అధ్యక్షా, స్పెసిఫిక్‌గా అని కాదు, స్పెసిఫిక్‌గా ఫిర్యాదులు ఇవ్వడానికి వాళ్లు భయపడుతున్నారు. వాళ్లు కంప్లైంటు ఇవ్వడానికి వెనుకాడుతున్నారు. వాళ్లను వేధిస్తారని భయపడుతున్నారు. అందువలన అటువంటి స్కీమును ప్రతిపాదిస్తే బాగుంటుందనే సూచన మంత్రి గారికి మీ ద్వారా తెలియజేయుచున్నాను.

శ్రీ సంభాని చంద్రశేఖర్: గౌరవ సభ్యులు చేసిన సూచనను తప్పని సరిగా ప్రభుత్వం పరిశీలన చేస్తుందని తెలియజేస్తున్నా ను.

## ప్రజాప్రతినిధులకు వైద్య సౌకర్యాలు

శ్రీ పోచిమ్‌రెడ్డి సుబ్బారెడ్డి: ప్రశ్న నెం . 124 (868)
శ్రీ పోచిమ్‌రెడ్డి సుబ్బారెడ్డి

గౌరవనీయులైన వైద్య విద్య, ఆరోగ్య బీమా శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

(అ) '' నిమ్స్'' లోని దంత, నేత్ర వ్యాధులకు చికిత్స చేయడానికి స్పెషలిస్టులు ఎవరూ లేని విషయం వాస్తవమేనా;

(ఆ) ప్రజా ప్రతినిధుల చికిత్సకు సంబంధించిన మొత్తం వ్యయాన్ని ప్రభుత్వం భరిస్తుందన్న విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) అయితే, అట్టి వ్యాధులకు వారికి ఉచితంగా చికిత్స లభించే ఆసుపత్రుల వివరాలు ఏమిటి;

(ఈ) భారతదేశంలో చికిత్స చేయలేనట్టి వ్యాధులకు విదేశంలో చికిత్స పొందడానికి ఏదైనా అవకాశం ఉన్నదా?

వైద్య విద్య, ఆరోగ్య భీమా శాఖ మంత్రి (శ్రీమతి గల్లా అరుణ కుమారి):

అ) హైదరాబాదులోని 'నిమ్స్' లో ప్రస్తుతం ఒక దంత వైద్యుడు పనిచేస్తున్నారు. అయితే, నేత్ర వైద్య నిపుణులు ఎవరూ అక్కడ పనిచేయడం లేదు.

ఆ) 1972, ఆంధ్రప్రదేశ్ సమగ్ర వైద్య, అటెండెన్సు నియమావళిలోని నిబంధనలను, 15-3-2005 తేది ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ (కె1) శాఖ జి.ఓ.ఎం .ఎస్.నెం . 74 ననుసరించి, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఎంఎల్ఏలు, ఎంఎల్‌సిలు అందరూ సంబంధిత ప్యాకేజీ రేట్ల ప్రకారంగా రీయింబర్సుమెంట్ ప్రాతిపదికపై '' నిమ్స్'' '' స్విమ్స్'' గుర్తింపు పొందిన ప్రైవేటు ఆసుపత్రులలో చికిత్స పొందడానికి అర్హులు. ఈ ఆసుపత్రులలో చికిత్స పొందడానికి సంబంధిత పరిపాలక శాఖలు కూడా '' లెటర్ ఆఫ్ క్రెడిట్ సౌకర్యాన్ని'' జారీ చేయవచ్చును.

ఇ) పైన పేర్కొన్న నిబంధనల క్రింద ప్రభుత్వం గుర్తించిన ప్రైవేటు ఆసుపత్రుల జాబితాను సభా సమక్షంలో ఉంచడమయింది.

ఈ)1953, ఆంధ్రప్రదేశ్ వేతనాలు, పింఛనుల చెల్లింపు, అనర్హతల తొలగింపు చట్టంలోని 11-ఎ విభాగం క్రింద, ప్రభుత్వం రూపొందించిన నియమావళి ద్వారా నిర్ధారించినట్లుగా అట్టి షరతుకు

లోబడి భారతదేశం వెలుపల ఏ ఆసుపత్రిలోనైనా శాసనసభ/శాసనమండలి సభ్యులు, వారి కుటుంబ సభ్యులు వైద్య చికిత్స పొందడానికి అర్హులు.

అధికారిక పర్యటనలో ఉండగా అత్యవసర పరిస్థితులలో విదేశంలో తీసుకున్న వైద్య చికిత్సకు సంబంధించిన రీయింబర్సుమెంటుకు మాత్రమే సదరు జి.ఓ.ఎం .ఎస్.నెం . 74లోని నిబంధనలు, సవరించిన 1972, ఆంధ్రప్రదేశ్ సమగ్ర వైద్య అటెండెన్సు నియమావళి వీలుకల్పిస్తున్నాయి.

ఉ. 10.30

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి:- అధ్యక్షా, మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను. ఇంతకు ముందు కూడా ఇదే జవాబు రావడం జరిగింది . అంటే ఆ రోజు ప్రశ్న వాయిదా పడటమో ఏమో కారణం తెలియదు కానీ మళ్లీ రీపోస్టింగులో ఇది ఇచ్చారు. నాకు ఒక్కటే విషయం అర్థం కాలేదు సార్. నిమ్స్ అనేది ఈనాడు ప్రభుత్వ కార్పోరేటు ఆసుపత్రిగా మనం అనుకోవాలి, అలాంటి చోట కూడా కనీసం కంటి డాక్టరు లేకపోవడం, పంటి డాక్టరు ఒక్కడే ఉండటం అనేది చాలా విడ్డూరంగా ఉంది. ఇప్పటికైనా మంత్రిగారు ఆలోచన చేయాలి. దీంట్లో కనీసం యం.ఎల్.ఎలు, యం.ఎల్.సీలే కాకుండా ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రభుత్వోద్యోగులకు సంబంధించినటువంటి వాళ్లు కూడా అక్కడకు వచ్చి ట్రీట్‌మెంటు తీసుకుంటుంటారు. మరి బయట తీసుకోవడం కంటే నిమ్స్‌లో తీసుకోవడం అది ప్రభుత్వ హాస్పటల్‌గా దాన్ని గుర్తించి మనం అక్కడ తీసుకోవడం జరుగుతుంది కాబట్టి ఇప్పటికైనా ఈ డాక్టర్లను పెంచే అవకాశం ఉందా లేదా అన్నది ఒక వివరణ ఇవ్వవలసిందిగా కోరుతున్నాను. రెండవది 74 జి.ఓను మాత్రమే ఇక్కడ క్రోడీకరించాం అని చెప్పారు . నేను గతంలో కూడా మీ ద్వారా మంత్రిగారిని అడిగాను 74 జి.ఓ తర్వాత 105 జి.ఓ వచ్చింది . దయచేసి అధికారులు ఆ 105 జి.ఓను ఎందుకు పొందుపరచలేదో నాకు అర్థం కావడం లేదు . 74, 105 కు మధ్యన దాదాపు one and half year కాలపరిమితి ఉన్న దశలో చాలా మంది విదేశాలలో, out of stateలో చేయించుకున్నటువంటి వాళ్లు రీయింబర్స్‌మెంటు రాక వేల సంఖ్యలో ఇప్పుడు ఉన్నారు . దాని మీద ముఖ్యమంత్రిగారికి లెటర్ ఇస్తే పరిశీలన చేస్తామని వ్రాయడం జరిగింది . మరి దాని మీద ఏం చర్య తీసుకున్నారు అనేది మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను .

శ్రీ నేతి విద్యాసాగర్:- సుబ్బారెడ్డిగారు ఒక కండ్ల ప్రాబ్లమ్ గురించే చెప్పారు కానీ అక్కడ డెంటల్ డాక్టర్స్ కూడా లేరు . అది కాకుండా అక్కడ కనీసం వారం పది రోజులు ఉన్నా కూడా టెస్టులు రెగ్యులర్‌గా కూడా చేయడం లేదు . ఎగ్జాంపుల్ నేను వారం పది రోజుల క్రితం పోయి హాస్పిటల్‌లో అడ్మిట్ అయి చూస్తే కనీసం ఒక వారం రోజులు ఉన్నా కూడా అయిదు, ఆరు టెస్టులు కూడా చేసే పరిస్థితి లేదు . కాబట్టి దాని మీద మంత్రిగారు సమాధానం చెప్పాలని కోరుతున్నాను .

మిస్టర్ ఛైర్మన్:- పాలసీ నోట్ ఆన్ హెల్త్. There is discussion on it, today.

శ్రీ బి. మోహన్‌రెడ్డి:- మినిస్టర్‌గారు గతంలో కూడా ఆన్సర్ చేశారు కాని ఏం మార్పు లేదు . ఇప్పుడు మేం వెళ్లి జాయిన్ అయ్యాం కండ్ల డాక్టర్ అంటే ఎదురుగా ఉండే డాక్టర్ ఒక స్లిప్ వ్రాసి ఇస్తున్నారు, ఆ స్లిప్ తీసుకువెళ్లి ప్రైవేట్‌లో చూయించుకోవాలి. మినిస్టర్లు జాయిన్ అయినా కూడా

అక్కడ శ్రద్ధ చూప లేదు. పరిస్థితి బాగా లేదు. మినిస్టరుగారు సభా సంఘం వేసి నిమ్స్‌పైన, సిమ్స్‌పైన మరొకరకమైనటువంటి మంచి చర్యలు తీసుకోవడానికి ఏమైనా అవకాశాలు ఉన్నాయా? రెండవది రీయింబర్స్‌మెంటు కూడా సరైన పద్ధతిలో జరుగడం లేదు. మంత్రిగారు మీటింగు పెట్టిన తర్వాత కూడా పరిస్థితి అలాగే ఉంది. రాజశేఖర్‌రెడ్డిగారు ఎంతో మందికి దయాహృదయంతోని డబ్బులు మంజూరు చేస్తుంటే ఆ డబ్బులు క్రింది దాకా రావడం లేదు, రీయింబర్స్‌మెంట్ త్వరగా జరుగకపోతే, ఇచ్చినా కూడా లాభం లేదు అనే విషయాన్ని మీ దృష్టికి తీసుకు వస్తున్నాను .

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి:- అధ్యక్షా, 74 జి.ఓ ప్రకారంగా ప్యాకేజీ రేట్లు ఉన్న మాట వాస్తవం. తర్వాత దాన్ని 105 జి.ఓ ప్రకారంగా దంత వ్యాధులేవైతే ఉంటాయో వాటిని 35 వేల నుంచి 10 వేలకు కుదించినటువంటి మాట వాస్తవమా కాదా? అయినప్పుడు 10 వేలకు కుదించిన తర్వాత అంతకు ముందు 105 జి.ఓ రాక ముందు ఎవరైతే శస్త్ర చికిత్స చేయించుకున్నారో వారందరు కూడా ప్రభుత్వ డెంటల్ హాస్పటల్స్‌కు మళ్లీ రమ్మని వారిని పరీక్ష చేసిన తర్వాత కూడా ఎంత ఎలిజిబిలిటీ అనేది నిర్ధారణ చేసిన తర్వాత కూడా సంబంధిత శాఖలు ఇంతవరకు అది పేమెంటు జరగడం లేదు. అధ్యక్షా, నేను స్వయంగా చూస్తున్నాను ఈ జిఓ అమలు కాకుండా ఇంత వరకు అటువంటి పరిస్థితి ఉన్నది కాబట్టి గవర్నమెంట్ డెంటల్ హాస్పటల్ నిర్ధారించిన అమౌంట్ ఏదైతే ఉన్నదో ఆ యొక్క అమౌంటును చెల్లించే ప్రయత్నం ప్రభుత్వం చేస్తుందా లేదా అనేది చెప్పమని కోరుతున్నాము.

శ్రీ వై.వి. బాబు రాజేంద్ర ప్రసాద్:- అధ్యక్షా, నిమ్స్ హస్పటల్ పరిస్థితి చూస్తే కొంచెం దారుణంగానే ఉంది అధ్యక్షా . ఇందాక పెద్దలు చెప్పినట్లుగా ప్రక్షాళన చేయాలి . ఒక చిన్న అనుభవం చెబుతాను అధ్యక్షా . మా మిత్రుడు ఒకరికి క్యాన్సర్ వస్తే తీసుకు వెళ్లి హస్పటల్‌లో చేర్పించాము. ఆ యొక్క రోగికి ధైర్యం చెప్పవలసిన డాక్టర్లు నేరుగా వెళ్లి నీకు ఈ వైద్యం అనవసం, నీకెందుకు, నువ్వు చనిపోతావు అని చెప్పి అప్పటి వరకు ధైర్యంగా ఉన్న అతను చనిపోయాడు అధ్యక్షా. ఇటువంటి పరిస్థితులలో ఈ హస్పటల్‌లో మంత్రులే ఇబ్బందులు పడుతున్నారు అధ్యక్షా .

శ్రీ చేరుపల్లి సీతారాములు:- అధ్యక్షా, నిమ్స్‌లో ENT సౌకర్యాలు లేవు . పెద్ద హస్పటల్ అందులో అన్ని వైద్య అవకాశాలు ఉండి ENT సౌకర్యం లేకపోవడం చాలా ఇబ్బందికరంగా ఉంది అధ్యక్షా . ఆ విషయంలో ప్రభుత్వం పరిశీలించి ఆ సౌకర్యాన్ని కల్పిస్తారా? రెండవది ఏమిటంటే వెంటిలేటర్సు కూడా లేవు . మేము వెళ్లి అడిగితే మొత్తం హస్పటల్‌లో 27 ఉన్నాయని వారు చెప్పారు కానీ అందులో నాలుగు మాత్రమే పని చేస్తున్నాయి.నేను సూపరింటెండెంట్ గారిని అడిగాను అధ్యక్షా, వారు ఏం చెబుతున్నారంటే వెంటీలేటర్సు ఎన్నైనా తెచ్చిపెట్టొచ్చు కానీ ఆపరేట్ చేసేటటువంది ఉద్యోగులు లేరు అని. దానికి కావలసిన సిబ్బంది లేదు . సిబ్బంది లేకుండా సమస్య ఎలా పరిష్కారమవుతుంది . అదే విధంగా నిమ్స్ మీద ఉన్న గౌరవంతోని పేషంట్సు విపరీతంగా ఉన్నారు అధ్యక్షా. రద్దీ బాగా ఉంది . బెడ్స్ లేవు . అందుకనే ఈ రద్దీని తట్టుకునే విధంగా బెడ్స్‌ని పెంచే ఆలోచన గానీ సిబ్బందిని పెంచే ఆలోచన గానీ ఈ ప్రభుత్వానికి ఉన్నదా తమరి ద్వారా తెలియజేయాలని కోరుతున్నాను .

శ్రీ దాడి వీరభద్రరావు:- రీయింబర్స్‌మెంటులు మ్యాగ్జిమమ్ లిమిట్ ఒక లక్ష రూపాయలు పెట్టారు . ఈ యొక్క లక్ష రూపాయలు ఇప్పటి రేట్లతో చూస్తే చాలా తక్కువగా ఉన్నది . మినిమమ్ ఏ సర్జరీ చేయాల్సి వచ్చినా హార్ట్ సర్జరీ రెండు లక్షల రూపాయలకు తక్కువ ఉండటం లేదు . కాబట్టి పాత రూల్సును రివైజ్ చేస్తూ లక్ష రూపాయలను రెండు లక్షల రూపాయలకు పెంచే విషయాన్ని పరిశీలన చేస్తారా?

రెండు ప్రైవేట్ హాస్పటల్స్‌లో ట్రీట్‌మెంటు తీసుకున్నా సరే, recognised private hospitals లోనైనా సరే 20 శాతం కట్ చేస్తున్నారు . ఒక వైపు ప్రైవేట్ హాస్పటుల్స్‌ను ఎంకరేజ్ చేస్తూ, ప్రైవేట్ హాస్పటల్స్‌లో MLAs, MLCs ట్రీట్‌మెంటు తీసుకున్నట్లయితే వాళ్లకు 20 శాతం కట్ అనేది తీసి వేసి full amount reimburse చేసేటటువంటి విధానం చేస్తారా?

మూడు రీయింబర్స్‌మెంటు బిల్లు ఎవరైనా అప్లై చేసుకునే వాళ్లు శాసన మండలి కానీ శాసన సభ్యులు కానీ వీటి తాలూకు క్రెడిబిలిటీ చూడటం కోసం, జెన్యూయిటీ చూడటం కోసం హెల్త్ డిపార్టుమెంటుకు పంపిస్తున్నారు సార్ . హెల్త్ డిపార్టుమెంటు వారు కనీసం ఆరు నెలల టైము తీసుకుంటున్నారు . ఆఖరికి MLAs, MLCs కూడా అక్కడికి వెళ్లి పైరవీలు చేసే పరిస్థితి, క్రింది స్థాయి గుమాస్థాల దగ్గరకు కూడా వెళ్లి నా బిల్లు ఏమైంది బాబూ, నేను నిజంగానే హాస్పటల్‌లో ఉన్నాను అని మీరు సర్టిఫై చేయాలి అనేటువంటి పద్ధతిలో credibility కూడా MLAs తీసుకున్నటువంటి దానికి MLCs తీసుకున్నటువంటి రిసీట్సుకు కూడా క్రెడిబటిలిటీని ఎవరో గుమాస్తాను పలిపించి నువ్వు దాన్ని సర్టిఫై చేయాలి అనేటటువంటి పరిస్థితి చాలా పాత పరిస్థితి . కాబట్టి ఒక అసిస్టెంటు డైరెక్టరును హెల్త్ డిపార్టుమెంటుకు సంబంధించిన వారిని అసెంబ్లీ ప్రెమిసెస్‌లో ఒకరిని పెట్టి ఇక్కడే దాన్ని scrutiny చేసే విధానాన్ని అమలు చరుస్తారా?

శ్రీమతి గల్లా అరుణ కుమారి:- అధ్యక్షా, గౌరవ సభ్యులు Dentist గురించి Eye specialist గురించి మరియు ENT గురించి అడిగారు. నిమ్స్ హాస్పటల్ అనేది ఒక సూపర్ స్పెషాలిటీ హాస్పటల్. డెంటల్‌కు, కంటికి మరియు చెవికి కూడా గవర్నమెంటు తరఫున డెంటల్ కాలేజీ ఉంది, డెంటల్ హాస్పటల్ ఉంది. అదే విధంగా కంటికి సంబంధించి సరోజినీ హాస్పటల్ ఉంది .

ఉ. 10.40

అదేవిధంగా మెడికల్ బిల్స్ గురించి, డెంటల్‌కి సంబంధించి, జి.వో నెం.105 సవరించిన తరువాత ఏమిచేశారని గౌరవసభ్యులు అడిగారు. 09.04.2000లో కొన్ని సవరణలు చేశారు. ఇంతకుముందు ఎంత ఖర్చు అయితే అంత గవర్నమెంట్ పే చేస్తూ వుండేది. కాని ఇప్పుడు సర్వీసులో ఉన్నవారికి రూ.2 లక్షలు, రిటైరైనవారికి రూ.1 లక్ష లిమిట్‌గా సవరణ చేయడం జరిగింది. ఈ లిమిట్‌లో ప్రభుత్వ ఉద్యోగులు బయట రాష్ట్రాలలో కూడా చికిత్స చేయించుకోవచ్చు. తరువాత జి.వో నెం. 105 ప్రకారం ప్రభుత్వ డెంటల్ హాస్పటల్లో చికిత్స చేయించుకోవచ్చు. రెఫరల్ లెటర్ తీసుకున్న వారికి ప్రయివేటు హాస్పటల్స్‌లో రూ.10 వేల ఖరీదైన చికిత్స పొందవచ్చును. అటువంటి అవకాశం సర్వీసు మొత్తంలో మూడు సార్లు మాత్రమే వర్తించేవిధంగా ఈ జి.వోను సవరించడం జరిగింది.

అదేవిధంగా, మెడికల్ బిల్స్ స్క్రూటినీ, రెండు లేదా మూడు నెలలు పడుతుంది, చాలా సంవత్సరాల నుండి ఇలా జరుగుతుంది. మన సోదరులు గౌరవసభ్యులు దాడి వీరభద్రరావుగారు అడిగిన ప్రశ్న చాలా బాగుంది. కాని ఇది ఎన్నో సంవత్సరాల నుండి జరుగుతుంది. ఈ 3 సంవత్సరాల నుండి జరిగింది కాదు. కాని, ఇప్పుడు మటుకు మేము తొందరగానే చేయమని, వారికి ఇన్‌స్ట్రక్షన్స్ కూడా ఇవ్వడం జరిగింది. దీనికి కారణం రూ.25 వేలు మించిన బిల్లులు స్క్రుటినీ నిమిత్తం రాష్ట్రం అంతటి నుంచి ఇక్కడకు రావడం వలన జాప్యం జరుగుతుంది. వీటిని వేగవంతం చేయడం కొరకు తొందరలోనే సిబ్బందిని పెంచడం జరుగుతుంది.

శ్రీ దాడి వీరభద్రరావుః ప్రస్తుతం మెడికల్ రియంబర్స్‌మెంట్ లక్ష రూపాయలు మాత్రమే ఇస్తున్నారు, దానిని రెండు లక్షలు చేస్తారా? ప్రయివేటు హాస్పటల్స్‌లో చికిత్స చేయించుకుంటే 20 శాతం కట్ పెట్టారు. కట్ తీసేసి, ఫుల్ అమౌంట్ రియంబర్స్ చేసే విధానాన్ని అమలు పరుస్తారా? కేవలం శాసన సభ్యుల, శాసన మండల సభ్యుల బిల్స్ స్క్రుటినీ చేయడానికి ఒక అసిస్టెంట్ డైరెక్టర్‌ను, ఆ సెక్షన్‌ను ఇక్కడ పెట్టమని అడుగుతున్నాం, దానికి అభ్యంతరం ఏమిటమ్మా?

శ్రీమతి గల్లా అరుణకుమారిః పరిశీలన చేస్తాం అధ్యక్షా. తరువాత, జి.వో నెం.105 ప్రకారం సిబ్బందిని పెంచే ప్రయత్నంలో కూడా ఉన్నాం.

శ్రీ చేరుపల్లి సీతారాములుః సిబ్బందిని పెంచాలి మేడమ్.

శ్రీ పి.సుబ్బారెడ్డిః మా ప్రశ్నకు సరైన సమాధానం రాలేదు అధ్యక్షా.

మిస్టర్ ఛైర్మన్ః సుబ్బారెడ్డి గారు, క్వశ్చన్ హవర్ కావలెనా, డిస్కషన్ కావలెనా? డిస్కషన్ ముందెందుకండి.

శ్రీమతి గల్లా అరుణకుమారిః అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రిగారు వైద్య రంగానికి ఎంతో ఖర్చు పెడుతున్నారు. నిమ్స్ హాస్పటల్‌కు, సూపర్ స్పెషాలిటీస్‌కు చాలామంది పేషెంట్స్ వస్తున్నారు బెడ్స్ చాలడం లేదని సభ్యులు చెరుపల్లి సీతారాములు గారు అడిగారు. దానికోసమే బీబీ నగర్‌లో 160 ఎకరాల ల్యాండ్ ఎంక్వయిరీ చేశాము. ల్యాండ్ కూడా అంతా క్లియర్ అయిపోయింది. బెడ్స్ పెంచడం కోసం సూపర్ స్పెషాలిటీసు అక్కడ కూడా పెట్టడం జరుగుతుంది.

శ్రీ పి.సుబ్బారెడ్డిః అధ్యక్షా, మేము వేరే హాస్పటల్ పెట్టమని అడగడం లేదు. కనీసం నిమ్స్‌లో, స్విమ్స్‌లో కంటి డాక్టర్స్‌లను, పంటి డాక్టర్స్‌లను డెప్యుటేషన్ మీదనైనా నియమించే అవకాశం ఏమైనా వుందా?

మిస్టర్ ఛైర్మన్ః సూపర్ స్పెషాలిటీ హాస్పటల్స్‌లో ఉన్నారని చెపుతున్నారు కదండి, రిప్లై వచ్చింది మీకు.

శ్రీ పి.సుబ్బారెడ్డిః అధ్యక్షా, సరోజనీ దేవి కంటి హాస్పటల్ వుంది అక్కడికి పోవచ్చని చెపుతున్నారు, డెంటల్ హాస్పటల్ వుంది అక్కడికి పోవచ్చని చెపుతున్నారు. నేను కచ్చితంగా అడిగేది, నిమ్స్‌లో కంటికీ, పంటికీ డాక్టర్లను పెంచుతారా? లేదా?

మిస్టర్ ఛైర్మన్ః పెంచమని చెప్పారు కదా?

శ్రీ బి.మోహన్ రెడ్డిః అధ్యక్షా, 50, 60 సంత్సరాలు దాటిన తరువాత పళ్లు ఊడిపోతాయి, కళ్లు కనబడకుండాపోతాయి. అప్పుడు ఒక్కొక్క హాస్పటల్ తిరగడానికి ఎన్ని ఇబ్బందులుంటాయి. సరోజనీ హాస్పటల్‌లో కళ్లు చూస్తారని, సరోజనీ కంటి హాస్పటల్ ఉన్నదని మాకు తెలియదా?

మిస్టర్ ఛైర్మన్ః మోహన్ రెడ్డిగారు, ఇవి అన్ని ఏర్పాటుచేస్తే జనరల్ హాస్పటల్ అవుతుంది.

శ్రీ బి.మోహన్ రెడ్డిః అధ్యక్షా, రేపు మీకైనా ఆ పరిస్థితి రావచ్చు, కొంచెం ఆలోచన చేయండి. ఎందుకంటే, వయస్సు పెరిగిన తరువాత అన్ని హాస్పటల్ తిరగడం సాధ్యం కాదు ఒకటే హాస్పటల్‌లో ఉంటే కొంత సౌకర్యంగా ఉంటుందని మా ఆలోచన.

మిస్టర్ ఛైర్మన్ః మీరు కొంచెం అర్థం చేసుకోవాలి. అన్నింటినీ కలిపేస్తారు గంపగుత్తా కాంట్రాక్ట్‌మాదిరి.

శ్రీ పి.సుబ్బారెడ్డిః అధ్యక్షా, గంపగుత్తాలేదు కాంట్రాక్ట్ లేదు, నేను నిమ్స్ హాస్పటల్‌కి వెళ్లాను, అక్కడ పళ్లు పీకించుకోవడానికి వీలులేక మహావీర్ హాస్పటల్‌కి వచ్చి పీకించుకున్నాను. అందుకు నేను స్పష్టంగా చెప్పమని మంత్రిగారిని అడుగుతున్నాను. ఖచ్చితంగా నిమ్స్‌లో పంటి డాక్టర్‌ను, కంటి డాక్టర్‌ను, కంటిన్యూగా పెట్టేదానికి ప్రభుత్వం చర్యలుతీసుకోమని డిమాడ్ చేస్తున్నాము.

మిస్టర్ ఛైర్మన్ః వాళ్లు పెట్టమంటున్నారు. దేనిని డిమాడ్ చేయాలో, దేనిని డిమాడ్ చేయకూడదో అర్థం కాదు.

శ్రీ పి.సుబ్బారెడ్డిః అంటే ఇది డిమాండ్ కాదా అధ్యక్షా?

మిస్టర్ ఛైర్మన్ః ఏమి డిమాండు? అక్కడ ఐ కి, ఇ.ఎన్.టికి స్పెషల్‌గా హాస్పటల్స్ ఉన్నాయి. కలిసివుంటే 1960లో బైఫర్‌కేట్‌చేసి, ఎక్స్‌క్లూజివ్‌గా కంటికి ఒకటి, ఇ.ఎన్.టికి ఒకటి సదుపాయంగా ఉండే నిమిత్తం పెట్టారు. దాని పైన ఇంత సేపు చర్చ అవసరమా?

శ్రీమతి గల్లా అరుణకుమారిః అధ్యక్షా, నిమ్స్ హాస్పటల్, స్విమ్స్ హాస్పటల్ సూపర్ స్పెషాలిటీ హాస్పటల్స్ అధ్యక్షా, నిమ్స్ హాస్పటల్‌లో కంటి డాక్టర్ లేడు, పంటి డాక్టర్ లేడు అని సభ్యులు అంటున్నారు. కాని సూపర్ స్పెషాలిటీ అంటే హార్ట్ జబ్బు ఉందా లేక కిడ్నీ ప్రాబ్లమ్ ఉందా, ఏమి ప్రాబ్లమ్ ఉంది అని తెలుసుకోవడానికి ఇవి ఉన్నాయి. ఈ కంటి జబ్బు, పంటి జబ్బు అనేది అందరికీ

తెలిసిన జబ్బులు. తెలిసిన జబ్బుకు తెలిసిన హాస్పటల్‌కి పోవాలని ఇంతవరకు అనుకున్నారు. కాని మీరు చెప్పారు కాబట్టి ఇక మీదట పరిశీలించి, తప్పకుండా, స్విమ్స్‌లో నిమ్స్‌లో, కంటి డాక్టర్లను పంటి డాక్టర్లను కూడా పెడతాము.

(అంతరాయం)

శ్రీ బొమ్మిడి నారాయణరావుః అధ్యక్ష, ప్రస్తుతం నేను గట్టిగా మాట్లాడే స్థితిలో లేను. ఒక 15 రోజుల క్రిందట మన వాళ్లంతా స్పోర్ట్స్ సందర్భంగా ఆటలాడుతుంటే. సరదాగా పార్టిసిపేట్ చేద్దామని వేళ్లాను, పడిపోయాను, నా జేబులో ఉన్న సెల్ ఫోన్ నాకు గుండె దగ్గర గుచ్చుకుంది. వెంటనే మన వాళ్లు నిమ్స్‌కి తీసుకువెళ్లారు. ఎక్స్‌రే తీశారు, అన్నీ టెస్ట్‌లు చేశారు. మీకు బాగానే ఉందండి పెద్ద దెబ్బ తగలలేదని చెప్పారు. సరే, నిమ్స్‌లాంటి పెద్ద హాస్పటల్‌లో చెప్పారు కదా అని ఇంటికి వచ్చేశాను. అంతకుముందు నేనెప్పుడు నిమ్స్‌కి వెళ్లలేదు. తదుపరి దినం సెషన్స్‌కి కూడా నేను రాలేక పోయాను. విపరీతమైన బాధతో మూడు రోజులు బాధపడ్డాను. తరువాత మరోచోటకు వెళ్లి చూపించుకున్నాను, ఇక లాభంలేదనుకొని, భీమవరం వెళ్లి, మళ్లా ఎక్స్‌రే తీపించి, మా ఫ్యామిలీ డాక్టర్ దగ్గరకు వెళితే. మూడవ రిబ్ మీకు విరిగిపోయిందండి దానిమూలంగానే మీకు ఈబాధ అని వారు ఒక ఇంజక్షన్ చేసి, ఆరు వారాలు నాకు ట్రీట్‌మెంట్ ఇచ్చారు. ఇది నిమ్స్‌లాంటి స్థాయి హాస్పటల్‌కి ఒక ఎం.ఎల్.సిగా ఇక్కడి నుంచి వెళ్లితే జరిగిన వైద్యం ఇది. సభ్యులు పద్మరాజుగారు ఉన్నారు, పద్మరాజుగారు నేను ఆడుతూవున్నప్పుడే పడిపోయాను. కారణమేమిటంటే, ప్రజాప్రతినిధులు అక్కడికి వెళ్లితేనే, సరైన వైద్యం జరగడం లేదు అన్న విషయాన్ని సభ దృష్టికి తీసుకురావడానికి నేను బాధతో సభముందు ఈ విషయాన్ని ఉంచుతున్నాను.

శ్రీమతి గల్లా అరుణకుమారిః అధ్యక్షా, సభ్యుల ఆవేదన విన్నాను దీని గురించి నిమ్స్‌లో పరిశీలించి తగిన చర్య తీసుకుంటాను.

**ఆయుష్ ఔషధాలయాలు**

ప్రశ్న నెం. 109 (690)
శ్రీ గిడుగు రుద్రరాజు:

గౌరవనీయులైన వైద్య విధాన పరిషత్, ఆరోగ్య సేవల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) రాష్ట్రంలోని ఆయుష్ డిస్పెన్సరీలలో మరిన్ని సౌకర్యాలను ఏర్పాటు చేసేదరుకోసం ఏవేని ప్రతిపాదనలు వున్నాయా?
ఆ) ఈ డిస్పెన్సరీల ద్వారా గ్రామాలలో ప్రత్యేక శిబిరాలను ఏర్పాటుచేసే ప్రతిపాదన ఏదైనా వుందాః
ఇ) అయితే, అందుకు సంబంధించిన వివరాలు ఏమిటి?

వైద్య విధాన పరిషత్, ఆరోగ్య సేవల శాఖ మంత్రిగారు (శ్రీ వనమా వెంకటేశ్వరరావు)
అ) అవునండీ.

ఆ) లేదండి. అయినా అంటువ్యాధులు ప్రబలినప్పుడు, సీజనల్ వ్యాధులు సంభవించినప్పుడు ఈ శాఖ వైద్య బృందాలను, వ్యాధి పీడిత ప్రాంతాలకు పంపించి, ప్రత్యేకమైన వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి తక్షణ చర్యలు తీసుకుంటాం.

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ గిడుగు రుద్రరాజుః అధ్యక్షా, భారత దేశంలో సనాతన ప్రకృతి వైద్యానికి గాని, ఆయుర్వేదంగాని, యునాని గాని, ఇటువంటి ఇండియన్ మెడిసిన్స్ అన్నింటిని కూడా ఆయుష్ క్రిందకు తీసుకురావడం జరిగింది. ఇప్పుడున్న పరిస్థితులల్లో నూతనంగా వస్తున్న పోకడల్లో చాలా మంది, ఈ యొక్క ఆయుష్ వైద్యానికి అలవాటు పడుతున్న విషయం వాస్తవం. అయితే ప్రభుత్వం ఎక్కువగా అల్లోపతికి సంబంధించి ఇంగ్లీషు మందులకే ఎక్కువ ప్రాచుర్యం ఇవ్వకుండా, దీనిని కూడా సమానంగా అభివృద్ధి చేయవలసిన అవసరం వుంది.

ఉ. 10.50

మీ ద్వారా గౌరవ మంత్రి గారిని అడిగేది, రాష్ట్రంలో ఆయుష్ కేంద్రం కింద ఎన్ని వైద్యశాలలు ఏర్పాటు చేశారు? దీనికి సంబంధించి మౌలిక సదుపాయాల గురించి రాష్ట్ర ప్రభుత్వం ఏదైనా బడ్జెటు కేటాయిస్తోందా? సెంట్రల్ గవర్నమెంటు ఇస్తున్న ఫండ్సును ఏ మేరకు వినియోగిస్తున్నారు? ఇటీవల పిహెచ్‌సిలలో చాలా చోట్ల ఉన్న ఆయుష్‌కు సంబంధించిన వైద్యశాలలు దగ్గరున్న ప్రైమరీ హెల్తు సెంటర్సుకు తీసుకురావడం, రూమ్సు ఏర్పాటు చేసి, గతంలో ఉన్న వైద్య సదుపాయాలన్నింటినీ కట్ చేసి, ఈ బిల్డింగ్సులో పిహెచ్‌సిలలోకి తీసుకువచ్చిన మాట వాస్తవమా? ఆయుష్, యునాని, ప్రకృతి వైద్యానికి సంబంధించి డాక్టర్ పోస్టులు ఖాళీలు ఎన్ని ఉన్నాయి? మెడిసిన్‌కి సంబంధించి టీచింగ్ హాస్పిటల్ ఏదైనా ఉందా? ప్రభుత్వం పెట్టే ఆలోచన ఏదైనా ఉందా?

శ్రీ వనమా వెంకటేశ్వర రావు : ఈ రాష్ట్రంలో గౌ. ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారి ఆధ్వర్యంలో ప్రత్యేకంగా అల్లోపతితో బాటు ఆయుష్‌ను కూడా అభివృద్ధి చేయాలని. పురాతనమైన ఆయుర్వేదాన్ని, యునాని, హోమియో, యోగ అభివృద్ధి చేయాలని, అందరినీ సంపూర్ణ ఆరోగ్యవంతులుగా చేయాలనే ఉద్దేశ్యంతో ఈ ఆయుష్‌ను అభివృద్ధి చేయడం జరుగుతోంది. ప్రత్యేకంగా 5 నెలల క్రితం వైద్య బృందాలను సర్వే కోసం పంపించాం. ఈ రాష్ట్రంలో 1039 ఆయుష్ కేంద్రాలే కాకుండా 18 హాస్పిటల్సు ఆయుష్ పేరుతో ఉన్నాయి. గిరిజన గ్రామీణ ప్రాంతాలలో డిస్పెన్సరీల నిర్వహణకు సంబంధించి హాస్పిటల్సులో ఉన్న సదుపాయాలు ఎలా ఉన్నాయి, అనే దానిని పరిశీలించడానికి పంపించాము. వారు నివేదిక ఇచ్చారు. ఆ నివేదిక ప్రకారం రూ.5 కోట్లు ప్రస్తుతం ఈ సంవత్సరం కేటాయించడం జరిగింది. ఆ ప్రకారంగా 620 డిస్పెన్సరీలలో 18 హాస్పిటల్సులో అవసరమైన పరికరాలను అందించడం జరుగుతుంది. బిపి ఆపరేటస్ గాని, స్టెతస్కోపు గాని, బరువు చూసే మిషన్సు గాని ఏవైతే అవసరమవుతాయో వాటిని తెప్పించుకునే ప్రయత్నం చేస్తున్నాం. ప్రస్తుతం రూ.10 కోట్లు ప్రపోజ్ చేస్తే రూ.5 కోట్లు శాంక్షన్ చేయడానికి అంగీకరించాము. తప్పకుండా ఈ రూ.5 కోట్లతో వెంటనే పరికరాలు తెప్పించే ప్రయత్నం చేస్తాము. మొత్తం డాక్టర్సు 1039 మంది ఉన్నారు. ఆయుర్వేదం 557 మంది, హోమియోపతి 886 మంది, యునాని 196 మంది ఉన్నారు. ఖాళీగా ఉన్న

వాటిలో ఆయుర్వేదం 206, హోమియో 64, యునాని డాక్టర్సు 30 మంది, దాదాపు 300 మంది డాక్టర్సు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వాటిని భర్తీ చేసే ప్రయత్నం చేస్తున్నాము. ఇవే కాకుండా కేంద్ర ప్రభుత్వం ద్వారా నేషనల్ రూరల్ హెల్త్ కమిషన్ నుంచి 491 మంది డాక్టర్సు, 491 మంది కాంపౌండర్సు, 491 మంది స్వీపర్సును నియమించడానికి చర్యలు తీసుకుంటున్నాము. డిస్పెన్సరీ లకు ఎక్విప్‌మెంటు కొరకు రూ.30 వేలు, రూ.40 వేలు, ఇతర ఎక్స్‌పెండిచర్ కొరకు రూ.94 వేలు శాంక్షన్ చేస్తున్నాము. ఆ విధంగా ఎన్ఆర్‌సికి ప్రపోజల్ పంపించడం జరుగుతుంది. తప్పకుండా అల్లో పతి కంటే కూడా వ్యాధుల్ని నయం చేయడంలో ఆయుష్ ఎక్కువగా ఉపయోగపడుతోందని ఈ 3 సంవత్సరాలలో 1 కోటి 53 లక్షల మంది రోగులు వచ్చారు. ప్రజలు గుర్తించారు. సకల చర్యలు తీసు కోడానికి ప్రయత్నం చేస్తాము.

డా.కె. రాజ్యలక్ష్మి : అధ్యక్షా, మనకు ఉన్న భారతీయ వైద్యంలో ఆయుర్వేదం, యోగల గురించి మాట్లాడితే, చాలా మంచి మందులు వాటిల్లో ఉన్నాయి. ముఖ్యంగా జాయింట్ పెయిన్సు, డయాబిటిక్, ఎలర్జీలకు అల్లోపతిలో లేని మందులు వారి వద్ద ఉన్నాయి. వాటిని గురించి ఎక్కువ ప్రచారం చేయకపోవడం వల్ల అందరికీ అందుబాటులో లేదని అనుకుంటున్నారు. మంత్రి గారికి తెలుసు. ఇంతవరకూ ఎయిడ్సుకి మందు లేదంటారు. కాని ఆయుర్వేదంలో ఎయిడ్సుకి మందు ఉన్నదని వారు క్లెయిము చేస్తున్నారు. దానిని సైంటిఫిక్‌గా ప్రూవ్ చేసి, 1500 మంది పేషెంట్సు విష యంలో ప్రూవ్ చేయడం జరిగింది. ఆ ఫంక్షనుకు గౌ.మంత్రి గారు కూడా వచ్చారు. కాని ఇది నలు గురికీ చెప్పడానికి కొంత రీసెర్చి కావాలి. రీసెర్చికి డబ్బు కావాలి. సెంట్రల్ గవర్నమెంటు అంత డబ్బు ఆయుష్‌కి ఇస్తున్నపుడు, భారతీయ వైద్య విధానానికి కొంత డబ్బు కేటాయించి రీసెర్చి చేస్తే, భారతదే శమే ఎయిడ్సు కంట్రోల్ మెజర్సును తీసుకువచ్చే అవకాశం ఉంది. సైంటిఫిక్‌గా ప్రూవ్ అయినాక దానిని చేయాలి. అలాగే హెపటైటిస్‌కు కూడా ఆయుర్వేదంలో చాలా మంచి మందులు ఉన్నాయి. జాయింటు పెయిన్సు నుంచి చాలా వ్యాధులకు మంచి మందులు ఉన్నాయి. అయితే ప్రచారంలోకి తీసుకువస్తే బాగుంటుంది.

వారు చెప్పినట్లు పిహెచ్‌సిలలో ఆయుష్ సెంటర్సు ఉన్నాయి. ఆయుష్ డాక్టర్సు ఉన్నారు. వాళ్లు కూడా భారతీయ వైద్య విధానాన్ని చక్కగా అమలు చేయడం లేదు. దీనిని గురించి మంత్రి గారు పట్టించుకోవాలని కోరుతున్నాను. అలాగే ఇప్పుడు పదవీ విరమణ చేసిన సీనియర్ సిటిజన్సు యోగ, ప్రాణాయామం చేయాలని ఆశిస్తున్నారు. కాబట్టి ప్రభుత్వ హాస్పిటల్సులో ఈ విధానం ప్రవేశ పెడితే prevention is better than cure అని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ డి. రామిరెడ్డి : అధ్యక్షా, పత్రికలలో వచ్చింది, కేంద్ర ప్రభుత్వం కూడా పిహెచ్‌సిలలో హోమియో డాక్టర్లను, ఆయుర్వేదం డాక్టర్లను పెట్టాలని పోలసీగా నిర్ణయించిందని చెప్పారు. ఆర్ ఎంపి డాక్టర్సు గ్రామాలలో చాలా కాలం నుంచి ఉన్నారు. వారు విడిగా కాకుండా అవసరమైన లేటెస్టు శిక్షణ నిచ్చి, వారిని పిహెచ్‌సిలలో నియమిస్తే గ్రామాలలో కొంచెమైనా డాక్టర్సు కొరత లేకుండా ఉంటుందని మనవి చేస్తున్నాను. కాబట్టి వీలైనంతమంది ఆర్ఎంపిలను అప్‌గ్రేడ్ చేసి, పిహెచ్‌సిలలో నియమిస్తే డాక్టర్సు కొరత లేకుండా ఉంటుంది. అలాగే హోమియో గాని, ఆయుర్వేదం గాని అందరినీ ఒకే పరిధిలోనికి తెచ్చే ఆలోచన చేస్తారా?

శ్రీ చుక్కా రామయ్య : ఆయుష్ డిపార్టుమెంటుకు ఉన్న నిధులను నీటిపారుదల డిపార్టు మెంటుకు తరలిస్తున్నారని వార్తలు వస్తున్నాయి. అది నిజమేనా?

శ్రీ వనమా వెంకటేశ్వర రావు : అధ్యక్షా, రాజ్యలక్ష్మి గారు చెప్పినట్లు ఎక్కడా మందులకు కొరత లేదు. ఇందాక నేను మనవి చేసినట్లుగా ఆయుష్‌ను బలోపేతం చేయడానికి నిధులు కేటా యించబడుతున్నాయి. డాక్టర్సును నియామకం చేయడానికి ప్రయత్నం జరుగుతోంది. దానితో బాటు ఉన్న హాస్పిటల్సును, డిస్పెన్సరీలను బలోపేతం చేయడానికి చర్యలు తీసుకుంటున్నాం. ఎయిడ్సు విషయానికి వస్తే ఇది నా దృష్టికి వచ్చింది. కాని వారితో చెప్పాను, స్పెసిఫిక్‌గా ఒక వైద్య బృ ందంతో చర్చించవలసి వస్తుంది. అప్పుడే ఒక ఆలోచన చేసి, దానికి కావలసిన చర్యలు తీసుకోవలసి ఉంటుందని చెప్పడం జరిగింది. ఈ విషయంలో తప్పకుండా చర్య తీసుకుంటాము.

రెండవది, ఆయుష్‌ను, హోమియోను, యునానిని అన్నిటినీ ఒకచోటుకు చేరిస్తే బాగుంటుందని చెప్పారు. దీనిని పరిశీలన చేస్తాము.

అలాగే రామయ్య గారు అడిగేరు, ఆయుష్ డిపార్ట్‌మెంట్ నిధులను నీటిపారుదల రంగానికి నిధులు మళ్లిస్తున్నారా అని. అటువంటి ప్రతిపాదనలు ఏమీ లేవు అధ్యక్షా.

శ్రీ షేక్ హుసేన్ : అధ్యక్షా, ఆయుర్వేదం మీద, దాని ప్రాధాన్యత మీద ఒకే ఒక్క నిముషం మాట్లాడతాను. 15 వ శతాబ్దం నాటి వైద్య పద్ధతుల గురించి వివరిస్తాను.

ఉ.11.00

శ్రీ చుక్కా రామయ్య : మంత్రి గారు అంగీకరించారు. 2006వ సంవత్సరంలో 1689 జి.ఓ. జారీ కాబడింది. దాని ప్రకారం గా మళ్లింపు జరిగింది. 2007 మరియు 2008 వ సంవత్సరంలో జరి గింది. ఇవన్నీ ఫైనాన్స్ వారి జీఓ.లు. ఒకసారి వీటిని చూస్తారా?

శ్రీ వనమా వెంకటేశ్వరరావు : తప్పకుండా ఇవన్నీ పరిశీలన చేస్తాము.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, మంత్రి గారు నిధులు డైవర్ట్ చేయలేదని చెప్పారు. నిధులు డైవర్ట్ చేసినట్లు గౌరవ సభ్యులు చెప్పారు. దానికి సరైన సమాధానం పరిశీలించి ఎల్లుండికల్లా సమా ధానం చెపుతారా?

శ్రీ వనమా వెంకటేశ్వరరావు: అవసరం లేదు. హెల్త్ పాలసీ పై మాట్లాడినప్పుడు చెపుతాము.

శ్రీ గండ్ర వెంకటరమణారెడ్డి : అధ్యక్షా, ఆయుర్వేదం, యునాని గురించి చెప్పారు. మూలి కల చెట్ల పరిరక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతోందా. ఫారెస్ట్‌లు అంతరిస్తున్నాయి. ఔషధా లకు సంబంధించిన మెడిసినల్ ప్లాంట్స్ గురించి ఏదైనా ప్రత్యేకమైన చర్యలు తీసుకొంటుందా? ఇటు

వంటి చెట్లు పెంచే వారికి ఏమైనా రాయితీ కల్పిస్తుందా? కొన్ని ప్రైవేటు కంపెనీలు మాత్రమే బై బ్యాక్ పాలసీలో తీసుకొంటున్నాయని వింటున్నాము కానీ, ప్రభుత్వం నుండి ఎటువంటి ప్రోత్సాహము ఇస్తు న్నారో మంత్రి గారు చెప్పాలి.

శ్రీ వనమా వెంకటేశ్వరావు : ఈ విషయం మా దృష్టికి కూడా వచ్చింది. మూలికల చెట్లు పెంచ డానికి ఆల్‌రెడీ చర్యలు తీసుకొంటున్నాము. ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్‌తో కలిసి స్టాల్‌ని ఏర్పాటు చేశాము. మేము ఈ చెట్లను పెంచుతున్నాము. ఇంకా పెంచడానికి ప్రయత్నం చేస్తున్నాము.

శ్రీమతి గల్లా అరుణకుమారి : అధ్యక్షా, ఫారెస్ట్ శాఖ గిరిజనులకు ఇచ్చిన భూములు ఆల్‌రెడి మూలికలు పెంచడానికి పర్మిషన్ ఇచ్చింది. వారు పెంచుతున్నారు. మా చిత్తూరు జిల్లాలో చాలా చెట్లు పెంచారు. నేను వెళ్లి చూశాను.

## RENEWAL OF RECOGNITION TO SCHOOLS

Q.No. 126 (909)
Sri B. Mohan Reddy,
Sri Gade Srinivasulu Naidu

Will the Minister for School Education be please to state :

(a) Whether it is a fact that there is no necessity for renewal of recognition once granted for Government High Schools.

(b) If so, will the Government adopt the same procedure for ZP and Municipal Schools also?

MINISTER FOR SECONDARY EDUCATION (SRI C. DAMODAR RAJA NARASIMHA)

(a) Yes Sir.

(b) The recognizing authorities in Andhra and Rayalaseema Regions are according to renewals of recognition from time to time to local body schools, but the said procedure is not a in vogue in Telangana region.

It is under consideration of Government for according permanent recognition to all Municipal and Zilla Parishad High Schools in the State.

శ్రీ బి.మోహనరెడ్డి : ప్రభుత్వ పాఠశాలలు ఒకసారి గుర్తించిన తరువాత, వాటి కంటిన్యుయే షన్ జరుగుతూ ఉంటుంది. జిల్లాపరిషత్ స్కూల్స్‌లో మునిసిపాలిటి ఇతర పాఠశాలల్లో ప్రతి సంవత్స రము మేము గుర్తించినట్లుగా ఆదేశాలు ఇవ్వాలి. తెలంగాణాలో పదవతరగతి పరీక్షలప్పుడు, నామి నల్ రోల్స్ పంపించేప్పుడు హెడ్‌మాస్టర్స్ ఇబ్బందులు ఎదుర్కొంటారు. ఆర్.జె.డి., డి.ఇ.ఓ.లు, డైరె క్టర్లు ఇది గవర్నమెంట్ స్కూలే కదా ప్రతి సారి పర్మిషన్ ఎట్లా ఇస్తామని అంటూ పర్మిషన్ ఇవ్వడం లేదు. కాబట్టి రాష్ట్రమంతా ఒకే విధానం ఉండాలి. ఒకసారి గుర్తించిన తరువాత ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాల కానీ, జిల్లా పరిషత్ స్కూల్ కానీ, మునిసిపాలిటీ స్కూల్ కానీ, ఫుల్లీ ఎయిడెడ్ స్కూల్స్‌కి కానీ మొత్తం గ్రాంట్ మనం ఇస్తున్న స్కూల్స్ కోసం ఒకసారి గుర్తింపు ఇస్తే, అది పర్మనెంట్‌గా ఉండాలి. అదే నెంబరు కోట్ చేస్తే సరిపోతుంది. ప్రతి సంవత్సరం గుర్తింపు కార్యక్రమం తీసుకొంటే, అడ్మినిస్ట్రేటీవ్ ఇబ్బందులు అవుతున్నాయి. మేము మంత్రి గార్ని సూటిగా సమాధానం చెప్పాల్సిందిగా కోరుతు

న్నాము. మేము ఒకటి అడిగితే సార్ మరొకటి చెపుతున్నారు. ఎయిడెడ్ స్కూల్స్ అడిగితే మంత్రి గారు అలా మాట్లాడుతున్నారు. మంత్రి గారు సూటిగా సమాధానం చెప్పాలని అడుగుతున్నాను.

శ్రీ సి. దామోదర రాజనర్సింహ : అధ్యక్షా, మోహన్‌రెడ్డి గార్కి సూటిగానే జవాబు ఇస్తాను. త్వరలో, అతి త్వరలొ రాష్ట్రంలో ఉన్న ముడు ప్రాంతాలైన తెలంగాణా, రాయలసీమ, కోస్తా జిల్లాలో ఎక్క డైతే జిల్లా పరిషత్ హై స్కూల్స్, గవర్నమెంట్ హై స్కూల్స్ అప్రూవ్ అయిన స్కూల్స్ ఉన్నాయో వీటన్ని టికి యూనిఫామిటీ మెయింటెన్ చేస్తూ, ఒకసారి ఇస్తే సరిపోయేట్లు ఆర్డర్స్ త్వరలొనే ప్రభుత్వం జారీ చేస్తుందని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

MR.CHAIRMAN : Q.No.127 (965) No Member present. Next Question 128.

## కనకదుర్గ ఆలయం ఘాట్‌రోడ్డులో తొక్కిసలాట

ప్రశ్న నెం. 128 (1190)
సర్వశ్రీ దాడి వీరభద్రరావు, ఎలమంచిలి వెంకటబాబు రాజేంద్ర ప్రసాద్, బొమ్మిడి నారాయణరావు, చిగురుపాటి వరప్రసాద్

గౌరవనీయులైన దేవాదాయ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;
అ) విజయవాడ కనకదుర్గ దేవాలయంలో త్రొక్కిసలాటలో భక్తుల దుర్మరణ సంఘటనకు సంబంధించి, శ్రీ ఐ.వి. సుబ్బారావు విచారణ జరిపిన మాట వాస్తవమేనా ;
ఆ) అయితే, నివేదిక ప్రతిని సభా సమక్షంలో ఉంచుతారా ;
ఇ) ఈ విషయంతో సంబంధం ఉన్న వారిపై తీసుకున్న చర్య ఏమిటి ;
ఈ) అట్టి సంఘటనలను నివారించడానికి, తీసుకోవాలని ప్రతిపాదించిన చర్యలు ఏమిటి

<u>దేవాదాయ శాఖ మంత్రి (శ్రీ జె. రత్నాకరరావు )</u>

అ) అవునండి.
ఆ) ఇ)-ఈ) నివేదికను సమర్పించిన వెంటనే ప్రతిని సభాసమక్షంలో ఉంచడమవుతుంది.

★★★

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్ష, మంత్రి గారి సమాధానం ఇన్‌కంప్లీట్‌గా ఉంది. విచారణ జరిపిన మాట వాస్తవమని అంటున్నారు. అయితే, నివేదిక ప్రతిని సభా సమక్షంలో ఉంచుతారా అంటే, నివేదికను సమర్పించిన వెంటనే ప్రతిని సభాసమక్షంలో ఉంచడమవుతుందని అన్నారు. ఈ విషయంలో సంబంధిత అధికారులపై తీసుకొన్ని చర్యలేమిటి? వీటిని నివారించడానికి ఏమి చర్యలు తీసుకొంటు న్నారంటే సమాధానం లేదు. మంత్రి గారు దీనిపై సంతకం పెట్టేప్పుడు సమాధానం చూశారో లేదో. ఇంత అసంపూర్తిగా సమాధానం ఉంటే ఎట్లా? ఆఫీసర్స్ ఇచ్చిన దానిపై కేవలం సంతకాలు పెట్టి సభలో సబ్మిట్ చేస్తే what is the purpose of questioning? దీంట్లో రిటెన్‌గా ఇవ్వాలి కదా? వారేమో

ఇన్‌కంప్లీట్‌గా వ్రాస్తే అదే హౌజ్‌లో పెడితే ఎట్లా? మీరు యాక్షన్ తీసుకొన్నారు, దాని ట్రస్ట్ బోర్డుని సస్పెండ్ చేశారు. రెనోవేషన్ కమిటిని సస్పెండ్ చేశారు. యింక్వైరీ చేస్తున్నారు. ఇవన్నీ చెప్పాలి కదా.

MR. CHAIRMAN: You ask your supplementary we

శ్రీ జె. రత్నాకరరావు : అధ్యక్షా, 3.1.2008 తెల్లవారుజామున సుమారు 4.30 గం. లకు జనం త్రొక్కిసలాట వల్ల విజయవాడ శ్రీ కనకదుర్గ అమ్మ వారి ఆలయం ప్రాంగణంలో దుర్ఘటన చోటు చేసుకుంది. ఈ త్రొక్కిసలాటలో ఆరుగురు మృతి చెందగా పది మందికి గాయాలు అయినవి. సంఘటన జరిగిన వెను వెంటనే ప్రభుత్వం జిల్లా కలెక్టరు నుండి దేవాదాయ శాఖ నుండి ప్రాథమిక సమాచారం తెప్పించుకొనడం జరిగింది. ఆలయ అదికారులు మరియు ట్రస్ట్ బోర్డు, జిల్లా యంత్రాంగం మధ్య సమన్వయ లోపం వల్ల ఈ ప్రమాదం జరిగిందని ప్రభుత్వం ఒక నిర్ణయానికి వచ్చింది. దేవాలయ నిర్వహణ ట్రస్ట్ బోర్డు యొక్క ప్రధాన కర్తవ్యం కావున, యాత్రికుల సౌకర్యం గురించి తగు జాగ్రత్తలు సకాలంలో తీసుకొనలేదు. కనుక ఈ సంఘటన జరిగిందని ప్రభుత్వం భావించి మరియు దీనిని తీవ్రంగా పరిగణించి సెక్షన్ 135 ఆం.ప్ర. దేవాదాయ ధర్మాదాయ చట్టం అనుసరించి ప్రభుత్వం జి.ఓ. ఆర్‌టి నెం. 49, 3.1.2008, జారీ చేస్తూ విజయవాడ కనకదుర్గ అమ్మ వారి దేవస్థానం పాలకమండలిని మరియు G.O.Rt.No. 49, 3.1.2008 ని జారీ చేస్తూ సదరు దేవాలయ రెనవేషన్ కమిటీని కూడా రద్దు చేయడం జరిగింది.

ఉ.11.10

సుబ్బారావు కమిటీ రిపోర్టు ఇంకా రాలేదు. ఆ రిపోర్టు గురించి కొంత వివరణ చెప్పడానికి సిద్ధంగా ఉన్నాము. రిపోర్టు వచ్చేక మేము టేబుల్ మీద పెట్టడానికి ప్రయత్నం చేస్తాము. ఈ సంఘటన జరిగినపుడు నేను కరీంనగరులో ఉన్నాను. దీనిని గురించి ఉదయం టీవీలో చూసిన వెంటనే హైదరాబాదు వచ్చాను. ఆ జిల్లాకు సంబంధించిన మంత్రులు కోనేరు రంగారావు, వెంకటేశ్వరరావు గార్లను ఇద్దరినీ తీసుకుని సాయంత్రం 4.30 – 5.00 గంటలకు సంఘటనా స్థలానికి చేరడం జరిగింది. అక్కడ ప్రమాదం జరిగిన ప్రతి ఒక్కరినీ కలిసి, వారితో మాట్లాడటం జరిగింది. వారికి రూ.10 వేలు ఇవ్వడం కూడా జరిగింది. విజయవాడకు చెందిన మహిళ ఎవరైతే చనిపోయిందో, వారింటికి కూడా వెళ్లాము. మేము వెళ్లేటప్పటికి ఆమెకు దహనం కూడా కాలేదు. వారింటికి వెళ్లి, రూ.1 లక్షా 50 వేల చెక్కు కూడా ఇచ్చి వచ్చాము. వారింటిలో ఒక నిరుద్యోగి అయిన అబ్బాయి ఉన్నాడు. అతనికి దేవాలయంలో ఉద్యోగం ఇచ్చే ఏర్పాటు చేయడం జరిగింది. అక్కడ జరిగిన సంఘటన కేవలం, పోలీసు డిపార్టుమెంటు వారికి, అక్కడి వారికి మధ్య కొంత సమన్వయ లోపమే. మళ్లీ ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకుంటాము. అక్కడున్న కమిటీని రద్దు చేసి, జిల్లా కలెక్టరుకు, అక్కడున్న అధికారులకు రోడ్డు పని అప్పగించడం, రోడ్డు వెడల్పు చేయడం కూడా జరుగుతుంది. మిగతా జాగ్రత్తలన్నీ కూడా తీసుకుంటున్నాము. ఆ రిపోర్టు వచ్చేక వెంటనే వీలైనంత వరకూ సభకు ఇవ్వడానికి ప్రయత్నిస్తాము.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, ప్రతి రోజూ 50-60 వేల మంది హాజరవుతున్నటువంటి మందిరం ఇది. ఇక్కడ సరైన ఏర్పాట్లు చేయకపోవడం వల్లనే ఇది జరిగిందని సుబ్బారావు గారు అక్కడ స్పాట్‌లో చెప్పడం జరిగింది. 6 గురు చనిపోయి, 20 మంది గాయపడిన సందర్భంలో ఏదో

వారికి ఆర్థిక సహాయం చేస్తామని చెప్పి, చేతులు దులుపుకునే పరిస్థితి కాకుండా దాని మీద క్రిమినల్ చర్యలు ఏమైనా తీసుకున్నారా? తీసుకోకపోతే ఎందుకు తీసుకోకూడదు? ఎందుకంటే, ఒక చిన్న సంఘటన జరిగితే, దానికి బాధ్యులైన వారి మీద మనం క్రిమినల్ చర్యలు తీసుకుంటున్నాము. క్రిమినల్ యాక్షను దీని మీద ఇనీషియేట్ చేయాలి.

రెండవది, జనవరి 6న ఎంక్వయిరీ జరిగింది . వారం రోజుల లోపు రిపోర్టు సబ్మిట్ చేస్తామని సుబ్బారావు గారు తెలియపరిచారు. ఈ రోజుకి రెండు నెలలు దాటిపోయింది. ఇటువంటి విషయాల మీద ఎంక్వయిరీ అయిపోయిన తర్వాత కూడా రిపోర్టు ఇవ్వడంలో ఇంత ఆలస్యం ఎందుకు జరిగిందో మీరేదైనా పరిశీలన చేశారా? ఈ టెంపులే కాదండీ, మిగతా పెద్ద టెంపుల్సులో కూడా సరైన పర్యవేక్షణ లేక బందోబస్తు లేక చాలామంది ఇబ్బందులు పడుతున్న పరిస్థితి ఉంది. అది వాస్తవమేనా? అన్ని టెంపుల్సునీ మేము పరిశీలిస్తామని చెప్పడం జరిగింది. మిగతా పెద్ద టెంపుల్సు అన్నింటిలో ఇటువంటి పరిస్థితులే వస్తున్నాయి. ఒక్క మరణాలు జరగడం లేదు తప్ప, ఈ విధమైన ప్రాణాపాయ పరిస్థితులు రావడం జరుగుతోంది. ఇటువంటి వాటి మీద మీరు ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు?

శ్రీ జె. రత్నాకర రావు : అధ్యక్షా, నేను ఇంతకు ముందే వివరం గా చెప్పడం జరిగింది. అయినా వారు అడుగుతున్నారు. రిపోర్టు కూడా వచ్చింది. కావాలంటే నేను రెండు మూడు రోజులలో ఇస్తాను. రిపోర్టు మాకు అందిస్తామని సుబ్బారావు గారు చెప్పారు. నిన్ననే వారిని నేను అడగటం జరిగింది. ఆ వివరాలు వారికి అందజేయడం జరుగుతుంది. అవసరమైన చర్యలు ఏవైతే ఉన్నాయో అవి తీసుకుంటున్నాము. అక్కడ ఉన్న ఇ.వో.ను ట్రాన్స్‌ఫర్ చేయడం జరిగింది. అక్కడ ఉండే ట్రస్టు బోర్డును, మిగతా అరేంజ్‌మెంట్సు కమిటీని రద్దు చేయడం జరిగింది. పోలీసు అధికారులను విచారణ చేయమని చెప్పాము. ఇదీ కాకుండా టీటీడీలో గాని, ఇతర పెద్ద పెద్ద దేవాలయాలలో ఇటువంటి సంఘటనలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నాము. వారేమైనా తగు సూచనలు ఇస్తే పాటించడానికి ప్రయత్నం చేస్తాము. తిరుపతితో సహా అన్ని దేవాలయాలలో పాటించడానికి ప్రయత్నం చేస్తాము.

**హృదయ శస్త్ర చికిత్సలు**

ప్రశ్న నెం. 129 (1155)

డా. శ్రీమతి కె. రాజ్యలక్ష్మి

గౌరవనీయులైన వైద్య విద్యా, ఆరోగ్య భీమా శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ,

అ) పిల్లల గుండె ఆపరేషన్లు, ఆసుపత్రులలో రిజిస్ట్రేషను, డయాగ్నసిస్ తరువాత చాల ఆలస్యం చేస్తున్న విషయం వాస్తవమేనా,

ఆ) ఆపరేషన్ తేదీకి సంబంధించి పేషెంట్లకు సమాచారాన్ని ఇవ్వడం జరుగుతున్నదా,

ఇ) ప్రభుత్వ, ప్రయివేటు ఆసుపత్రులలో ఎన్ని ఆపరేషన్లు నిర్వహించారు,

ఈ) ఆపరేషను తరువాత ఉచితంగా వ్యయంపై పేషెంట్లకు మందులు సరఫరా చేయడం జరుగుతున్నదా,

ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి (శ్రీమతి గల్లా. అరుణకుమారి)

అ) లేదండీ.

ఆ) అవునండీ.

ఇ) వివరాలు సభాసమక్షంలో ఉంచడమయింది. (అనుబంధము)

ఈ) అవునండీ.

శ్రీమతి కె. రాజ్యలక్ష్మి : అధ్యక్షా, ఈ రోగ నిర్ధారణ పరీక్షల సముదాయం పూర్తి అయిన తర్వాత చికిత్స అవసరమా లేదా తేలుతుంది. అందుకు గాను, దాదాపు 6 నెలల నుంచి 7 నెలల సమయం పడుతుందని మా దృష్టికి వచ్చింది. అయితే క్రాంతి హాస్పిటల్‌లో ఈ పేషంట్సును అందరినీ చూసి, మీరు లోపలికి వెళ్లండి, నిమ్సుకు వెళ్లండి, ఫలానా హాస్పిటలుకు వెళ్లండి అని వారు నిర్ధారిస్తారు. ఆ తర్వాత తిరిగి ఆ హాస్పిటల్‌కు వెళ్లిన తర్వాత ఇపుడు బెడ్సు ఖాళీలు లేవు, తర్వాత రండి అని రోగులను అంటున్నారు. దాదాపు 6-7 నెలలు డిలే అవుతోంది అధ్యక్షా. ఈ డిలేను కొంచెం తగ్గిస్తే బాగుంటుంది. 6 నెలల లోపు మీరు ఫలానా రోజున రావాలని, రోగులకు చెప్పినట్లయితే, ఆ రోగుల తల్లిదండ్రులు అందరూ ఊళ్ల నుంచి రావడం జరుగుతోంది.

మూడవది, ప్రైవేటు హాస్పిటల్సులో చికిత్సకు ఎంత అవుతోంది అధ్యక్షా? ప్రభుత్వ హాస్పిటల్సులో చేసే చికిత్సకైతే ఈ ఆపరేషను అయిపోయిన తర్వాత రోగిని చూసుకోవలసిన బాధ్యత హాస్పిటల్‌కు ఉంది. మందులు కూడా ఇవ్వవలసి ఉంటుంది. ప్రభుత్వ హాస్పిటల్సులో రోగికి కావలసిన మందులు ఫాలో అప్ జరుగుతుంది. కాని ప్రైవేటు హాస్పిటల్‌కు వెళ్లేసరికి, ఆపరేషను అయిపోయిన తర్వాత పేషెంటు డిశ్చార్జి అయిన తర్వాత రోగికి ఏ విధమైన సదుపాయాలూ ఉండవు. మళ్లీ తిరిగి వెళ్లినపుడు డబ్బు లిస్తారా అని అడగటం జరుగుతోంది. ఆపరేషను అయిపోయిన తర్వాత కొన్ని నెలల వరకూ మందులు ఇవ్వవలసిన బాధ్యత మన మీద ఉంది. అదీ కాకుండా ప్రభుత్వ హాస్పిటల్‌లో నిన్న చెప్పినట్లుగా కొంతమంది డాక్టర్సు 1600 కేసులు ప్రభుత్వ హాస్పిటల్సులో జరిగితే, దాదాపు 4 వేల కేసులు ప్రైవేటు హాస్పిటల్సులో జరుగుతున్నాయి. వార్తా పత్రికలలో ఇది వచ్చింది. నేను చదవ లేదు గానీ, చెప్పింది విన్నాను. దానిని గురించి మినిస్టరు గారు చెబుతారనుకున్నాను. శస్త్ర చికిత్సలు జరిగిన వారిలో 78 మంది పిల్లలు చనిపోయారని రిపోర్టు వచ్చింది. అయితే వారు వేరే కేసులలో చనిపోయి వుండవచ్చు. కారణాలు ఏమైనా అటువంటి ఇన్ఫర్మేషను మీ వద్ద ఉందా? శస్త్ర చికిత్సలు చేయించుకున్న వారంతా బాగున్నారా? వారికేమైనా ఫాలో అప్ ఉందా? పిల్లలకు హార్ట్ ఆపరేషన్సు చేస్తున్నాము గాని, కొన్ని కార్పొరేట్ హాస్పిటల్స్‌లో పీడియాట్రిక్ సెక్షన్సు లేవు. అందువల్ల పిల్లలకు ఏదైనా వస్తే వారు చూసుకోడానికి ఇబ్బంది అవుతోంది. కాబట్టి, ఆ అవకాశం కూడా మనం కల్పించవలసి ఉంది. శస్త్ర చికిత్సలు చేస్తేనే మనం డబ్బులిస్తున్నాం. కాని అధ్యక్షా, హృదయానికి సంబంధించిన మిగతా వ్యాధులు కూడా ఉంటాయి. వాటి గురించి కూడా మనం ఆలోచించాలని, ఈ విషయమై మంత్రి గారిని సమాధానం చెప్పాల్సిందిగా కోరుతున్నాను.

అధ్యక్షా, గౌరవ సభ్యురాలు రాజ్యలక్ష్మి గారు త్వరగా ఆపరేషన్సు చేయకపోవడానికి గల కారణాలు అడిగేరు. పౌష్టిక ఆహార లోపం వల్ల 10 కేజీల కన్నా తక్కువ బరువు ఉన్న చిన్న పిల్లల్లో వారు తిరిగి తగినంత బరువు పట్టే వరకూ శస్త్ర చికిత్స చేయలేరు. ఆ విధంగా వారికవసరమైన పౌష్టికాహారం పొందడానికి గాను సలహాలను, మెడికల్ ట్రీట్‌మెంటును ఇస్తున్నారు. ఈ పథకంలో చేరిన కొన్ని కార్డియాక్ సెంటర్సులో పుట్టుకతో వచ్చే క్లిష్టమైన గుండె జబ్బులకు అవసరమైన

అనుభవజ్ఞులైన శిశు వైద్యులు నియోనేటల్ కార్డిక్ పేరసిస్ సర్జన్సు లేరు. ఏ పిల్లవానికైనా శ్వాస సంబంధిత ఇన్ఫెక్షన్సు ఉన్నా లేక హార్ట్ ఫెయిల్యూర్ లేక ఆర్టియాసిస్ వంటి గుండె జబ్బులు ఉన్న చిన్న పిల్లలు తిరిగి కోలుకునే వరకు ఈ శస్త్ర చికిత్సలు చేపట్టరు. వారు కోలుకున్న తర్వాతనే చేస్తారు. ASD , VSO మైటల్ వాల్వు వంటి గుండె జబ్బులు PDA వంటి గుండె జబ్బులకు వెంటనే శస్త్ర చికిత్స చేయనవసరం లేదని చెప్పడం జరిగింది. అలాంటి కేసులను పీడియాట్రిక్స్ పరిశీలిస్తారు. అవసరమైన సమయంలో రోగి యొక్క వయసును బట్టి, సర్జికల్ ఇంటరేక్షను జరుపుతారు. ఇలాంటి కేసులలో కొన్నింటికి శస్త్ర చికిత్సల అవసరం ఉండదు. అలాగే గుండెకు ఏర్పడిన చిన్న రంధ్రాలు వాటంతట అవే మూసుకునే అవకాశం కూడా ఉంది.

చిన్న పిల్లల గుండెలలో రంధ్రాలు ఉన్నపుడు మందులిచ్చి శస్త్ర చికిత్స లేకుండా కొన్నాళ్ల మందులతో వారి ఆరోగ్యాన్ని నియంత్రించడం ద్వారా వారికి ఈ ఆపరేషను చేయడంలో కొంత ఆలస్యం అవుతోంది. అత్యంత సంక్లిష్టమైన గుండె జబ్బులలో సర్జికల్ ఇంటర్వెన్షన్ ప్రమాదకరం అవుతుంది. అటువంటి కేసులలో కార్డియో థొరాసిక్ సర్జన్సు సర్జరీ చేయకుండా మెడికల్ మేనేజ్‌మెంటు ద్వారానే చికిత్స జరుపుతారు. అదే విధంగా ఈ ప్రైవేటు హాస్పిటల్సులో చికిత్స చేయించుకున్నవారికి రెఫరల్ హాస్పిటల్సులో ఫాలో అప్ ట్రీట్‌మెంటు కోసం ఇప్పుడు మందులు సరఫరా చేయడం జరుగుతోంది.

ఆపరేషను అయిన తర్వాత హాస్పటల్‌లో చనిపోయిన వారి వివరాలు ప్రస్తుతం నా వద్ద లేవు. సదరు సమాచారం గౌరవ సభ్యులకు విడిగా తెలియజేయడం జరుగుతుంది. అదే విధంగా ఈ గౌరవ సభ్యురాలు హార్టు డిసీజెస్ మాత్రమే కాకుండా ఇంకా ఎన్నో ఇతర పిల్లల వ్యాధులు ఉన్నాయి, వాటికి కూడా చికిత్స చేయడం జరుగుతోందా అని అడిగేరు. ఇంతకు ముందు గుండె జబ్బులున్న వారికి అందరికీ హైదరాబాదులో ఒక ర్యాలీ పెట్టి నపుడు గౌ. ముఖ్యమంత్రి గారు ఆ ర్యాలీని సంద ర్శించి, వారి హృదయం స్పందించి, ఇటువంటి కేసులకు తప్పనిసరిగా చికిత్స చేయాలని, రూ.20 కోట్లు ప్రభుత్వం తరపున శాంక్షను చేయడం జరిగింది.

ఉ. 11.20

ఇంతవరకు ప్రభుత్వ ప్రయివేటు హాస్పటల్స్‌లో 8,315 చిన్నపిల్లల గుండె జబ్బులకు శస్త్ర చికిత్స జరిగింది. ప్రభుత్వ హాస్పటల్స్‌లో టీచింగ్ హాస్పటల్స్‌లో 783, నిమ్స్ హాస్పటల్లో 294, స్విమ్స్ హాస్పటల్లో 219 మొత్తం 3096 ఆపరేషన్లు జరిగినాయి. ప్రయివేటు హస్పటల్స్‌లో 5,219 అంతా కలిపి 8,315 ఆపరేషన్లు జరిగినాయి. ఇంకా కొన్ని అపోలో హాస్పటల్లో, నిమ్స్ హాస్పటల్లో, కేర్ హాస్పటల్లో, కిమ్స్ హాస్పటల్లో, ఉస్మానియా హాస్పటల్లో, గాంధీ హాస్పటల్లో వీటి అన్నింటిలో కలిపి 640 కేసులు ఇంకా వెయిటింగ్‌లో ఉన్నాయి. వీటిలో చాలావరకు గుండెలో రంధ్రాలు ఉన్న కేసులు చాలా ఎక్కువ ఉన్నాయి. కొన్ని పౌష్టిక ఆహారం వల్ల బరువు తగ్గిన కారణంగా, బరువును పెంచడానికి కూడా శ్రద్ధ తీసుకునేదానికి కొన్ని వెయిటింగ్‌లో ఉండడం జరుగుతూవుంది.

ఇంకొక విషయం గౌరవ సభ్యురాలు అడిగారు. చిన్నపిల్లలకు సంబంధించి గుండె జబ్బులకేనా ఇంకా ఏమైనా జబ్బులకు వైద్యం చేయడం జరుగుతుందా అని కూడా అడిగారు. ఈ

గుండె జబ్బులకు ఎక్కువగా డబ్బు ఖర్చు అవుతుంది కాబట్టి, గుండె జబ్బులకే పెట్టడం జరిగింది. చిన్నచిన్న జబ్బులు, ఇప్పుడు ప్రభుత్వం ఎన్నో రకాలుగా, పావలా వడ్డీ రుణాల ద్వారా, జాతీయ ఉపాధి హామీ పథకం క్రింద, రైతులకు రుణాలు ఇవ్వడం ద్వారా, వీటిద్వారా అందరు కూడా ఎంతోకొంత డబ్బులు సంపాధించుకుంటున్నారు కాబట్టి. ఆ చిన్న చిన్న జబ్బులు వారే చూసుకోగలరు. హార్ట్ పేషెంట్స్‌కి మాత్రం చాలా ఎక్కువ డబ్బు ఖర్చు అవుతుంది కాబట్టి, దీనిని ముఖ్యంగా తీసుకోవడం జరిగింది. అదేవిధంగా, ఇప్పుడు జరిగిన ఆపరేషన్లే కాకుండా, 8 జిల్లాలలో ఆరోగ్య శ్రీ పథకం పెట్టడం జరిగింది. ఇంకా ఏప్రిల్ 4 నాటికి అన్ని జిల్లాలలో ఆంధ్ర దేశం మొత్తం కూడా ఆరోగ్య శ్రీ పథకం ప్రవేశపెట్టడం జరుగుతుంది. ఇంకా మిగిలిపోయిన వాళ్లు ఎవరైనా ఉంటే కూడా రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం క్రింద ఆపరేషన్స్ చేయడం జరుగుతుంది.

**నీటిపారుదల ప్రాజెక్టుల కాంట్రాక్టర్లకు అదనంగా చెల్లింపులు**

ప్రశ్న నెం. 130 (1214)

సర్వశ్రీ పల్లె రఘునాథరెడ్డి, అనుముల రేవంత్‌రెడ్డి, చెన్నాడి సుధాకర్ రావు, పొగాకు యాదగిరి, శ్రీమతి మసాల పద్మజ:

గౌరవనీయులైన భారీ, మధ్యతరహా సాగునీటి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) ప్రాజెక్టుల నిర్మాణంలో జాప్యం చేసిన ఎవరేని కంట్రాక్టర్లపై జరిమానాలను విధించారాః అయితే, ప్రాజెక్టు వారీచ కాంట్రార్టు వారీ వివరాలేమిటిః

ఆ) వారు చేపట్టిన ప్రాజెక్టుల నిర్మాణంలో జాప్యం అయినందున జరిమానాను విధించడానికి బదులుగా సిమెంటు, ఇనుము, ఇతర మెటీరియల్‌ల ధరలు పెరిగినందున కొంతమంది కాంట్రాక్టర్‌లకు పరిహారాన్ని చెల్లించిన విషయం వాస్తవమేనాః

ఇ) పరిహారాన్ని చెల్లించడానికి సంబంధించి పనులతో కలిపి కాంట్రాక్టువారీ చెల్లించిన పరిహార మొత్తమెంత?

అ) అవునండి. వివరాలను సభా సమక్షంలో వుంచడమయింది. (అనుబంధము)

ఆ) లేదండి.

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ పల్లె రఘునాథ రెడ్డిః అధ్యక్షా, మంత్రిగారు ఇచ్చిన సమాధానంలో 11 ప్రాజెక్టులకు రూ.5,97,80 వేలు జరిమానా విధించినామని చెప్పారు. వీటిలో ఇంతవరకు ఎన్ని కోట్లు రికవరీ చేసినారు. అదేవిధంగా, కాంట్రాక్టర్ మొత్తంలో 10 శాతం మేరకు చెల్లింపులు పూర్తి అయిన తరువాత కాంట్రాక్టర్ల నుంచి మొబిలైజేషన్ అడ్వాన్సులు రికవరీ చేయాలి. ఇంతవరకు ప్రభుత్వం ఎన్ని కోట్ల మొబిలైజేషన్ అడ్వాన్స్‌లు రికవరీ చేసింది.

కాంట్రాక్టర్లకి జరిమానా విధించే విషయంలో ప్రభుత్వం ప్రాజెక్ట్ ప్రాజెక్ట్‌కోరీతిలో వ్యవహరిస్తుంది, పక్షపాత దోరణీ అవలంభిస్తావుంది. దేవాదుల ప్రాజెక్టు కాట్రాక్టర్ల నుండి రూ.35 కోట్లు వసూలు

చేశారు. తాడిపూడి, పుష్కర ఎత్తిపోతల పథకంలో ఒక లక్ష రూపాయలు మాత్రమే వసూలు చేసే ప్రయత్నం ప్రభుత్వం చేస్తుంది. ఈ విధంగా కాకుండా కాంట్రాక్టర్లకు జరిమానా విధించే విషయంలో యూనిఫామిటీ ఉండేవిధంగా ప్రభుత్వం ఏమైనా నిర్ణయం తీసుకుంటుందా? ఈ ప్రాజెక్ట్ నిర్మాణంలో అవినీతి జరుగుతా వుంది, అవకతవకలు ఉన్నాయి. పర్యవేక్షణ సరిగా లేదని మాజీ విజిలెన్స్ కమీషనర్ సమాల్ చేసిన వ్యాఖ్యల మీద ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

శ్రీ ఏ.రేవంత్ రెడ్డిః అధ్యక్షా, మంత్రిగారు 11 కంపెనీలకు పెనాల్టీ వేసినట్లు చెప్పారు. దీంట్లో ఎన్ని కంపెనీలకు ఇ.పి.సి విధానంలో కాంట్రాక్ట్ ఇచ్చారు, అది ఒకటి స్పష్టంగా చెప్పాలి. ఒకవేళ ఇ.పి.సి విధానంలో ఇందులో ఉండే కంపెనీలకు ఏమైనా కాంట్రాక్ట్ ఇచ్చి ఉంటే, ఇ.పి.సి విధానంలో డీటెల్ ఎస్టిమేట్స్ ఇవ్వకుండా, ఏమాత్రం పేమెంట్స్ ఇచ్చే అవకాశం లేదు. ఒకవేళ పేమెంట్స్ ఇచ్చిఉంటే ఏవిధంగా ఇచ్చారో అది ఒకటి చెప్పాల్సిన అవసరం వుంది. మంత్రిగారు సిమెంట్, స్టీలు రేట్లు ఏమి పెంచలేదంటున్నారు. మహబూబ్ నగర్ జిల్లాలో రాజీవ్ బీమా ప్రాజెక్ట్‌లో, ప్రాజెక్ట్ కాస్ట్ రూ.1400 కోట్లయితే, సిమెంట్, స్టీలు రేట్లు పెరిగినవని చెప్పి, దాదాపుగా రూ.700 కోట్లు ప్రాజెక్ట్ కాస్ట్ ఎస్టిమేషన్స్ పెరిగినవని, ప్రభుత్వం ఈ మధ్యనే ఉత్తర్వులు ఇచ్చినట్లు మేము పత్రికలలో చూడడం జరిగింది. ఈ విషయంలో కూడా మంత్రిగారు స్పష్టమైన సమాధానం చెప్పాల్సిందిగా అడుగుతున్నాము.

శ్రీ పొన్నాల లక్ష్మయ్యః అధ్యక్షా, మొబలైజేషన్ అడ్వాన్స్ విషయంలో డిడక్ట్ చేశారా అని అడిగారు. ప్రస్తుతం నాదగ్గర వివరాలు లేవు. మొబలైజేషన్ అడ్వాన్స్ 10 శాతం వర్క్ అయిన తరువాత ప్రతి బిల్లులో కూడా మెబిలైజేషన్ అడ్వాన్స్ డిడక్ట్ చేయబడుతుంది. ఇప్పటివరకు రఫ్ ఎస్టిమేట్ I can not be accurate on the floor of the House, But దాదాపు more than 55 percent amount over all State లో రికవరీచేయడం జరిగింది. Depending on the progress of the individual Projects. ఇక రెండవది, జరిమానా డిఫరెంట్ విధాలుగా దేవాదులకు వేరే పుష్కర ఎత్తిపోతలకు వేరే వుంది అన్నారు ఆ ప్రశ్న నాకు అర్థం కాలేదు. నాకు అర్థం కాలేదు, అర్థం కాలేదుకాబట్టి, అర్థం కాలేదంటే బాగుంటుంది.

శ్రీ పల్లె రఘునాథ రెడ్డిః అధ్యక్షా, జరిమానాలు విధించే విషయంలో ప్రభుత్వం పక్షపాత ధోరణి ప్రదర్శిస్తావుంది. దేవాదుల ప్రాజెక్టు కాంట్రాక్టర్ల నుండి రూ.35 కోట్లు వసూలు చేశారు. తాడిపూడి, పుష్కర ఎత్తిపోతల పథకంలో ఒక లక్ష రూపాయలు మాత్రమే సానుభూతితో వసూలు చేసే ప్రయత్నం ప్రభుత్వం చేస్తుంది. ఒక కాంట్రాక్టర్‌కి ఒకవిధంగా ఇంకోకాంట్రాక్టర్ ఇంకోవిధంగా ఎందుకు ప్రవర్తిస్తావుంది. యూనిఫామింటీ ఏమైనా వుందా, యూనిఫామిటీని అవలభించేదానికి ప్రభుత్వం ఏమైనా చేస్తావుందా?

శ్రీ పొన్నాల లక్ష్మయ్యః అధ్యక్షా, గౌరవ సభ్యులు పత్రికలలో వచ్చిన వార్తలను నిజమనుకొని, ప్రభుత్వం పక్షపాత ధోరణితో వుందనే మాట అంటున్నారు. ఇందులో ఏమాత్రం యదార్థం లేదు. లిక్విడెటెడ్ డ్యామేజస్ వసూలు చేయడంలో ఏమాత్రం సందేహం లేదు. దాని వివరాలు సభా సమక్షంలో వున్నాయి. 11 ప్రాజెక్టులలో లిక్విడేటెడ్ డ్యామేజస్ వివిధ ప్యాకేజీలలో ఇచ్చింది చాలా డిటేయిల్స్ ఇచ్చాను. ఇందులోలేని విషయాలను తీసుకువచ్చి అందులో చేశారని చెప్పడం ఒకటైతే,

రెండవది, వ్యత్యాసం ఉంది, పక్షపాతం వుందనడం మరొకటి. నేను సభా సమక్షంలో 11 ప్రాజెక్టులలో వివిధ ప్యాకేజీలలో ఏరకంగా చేశారు అనేది నేను చాలా స్పష్టంగా ఇచ్చాను.

శ్రీ పల్లె రఘునాథ రెడ్డిః మంత్రిగారు సభను తప్పుత్రోవ పట్టిస్తున్నారు.

శ్రీ పొన్నాల లక్ష్మయ్యః మిమ్ములను త్రోవబట్టించడానికే ప్రయత్నం చేస్తున్నాను, తప్పుత్రోవ అసలే పట్టించను.

శ్రీ పల్లె రఘునాథ రెడ్డిః 11 ప్రాజెక్ట్‌ల వివరాలు ఇచ్చారు, మిగతా ప్రాజెక్టుల పరిస్థితి ఏమిటి?

శ్రీ పొన్నాల లక్ష్మయ్యః మిగతా ప్రాజెక్ట్‌లలో లిక్విడేటెడ్ డ్యామేజస్ ఇప్పటివరకు వసూలు కాలేదు.

శ్రీ పల్లె రఘునాథ రెడ్డిః లేదు మీరు వసూలు చేశారు.

శ్రీ పొన్నాల లక్ష్మయ్యః లిక్విడేటెడ్ డ్యామేజస్ పాయింట్ జీరో ఫైవ్ పర్సెంట్ అన్నీ ప్రాజెక్ట్‌లలో, అన్నీ ప్యాకేజీలలో యూనిఫామ్‌గా చేస్తాము. కాని గౌరవ సభ్యులు పత్రికలలో చూశారో, కలొచ్చిందో, ఎంకెవరన్నా చెప్పారో, ఆరోపణలు చేయడానికి చేస్తున్నారో, నాకైతే తెలియదు. నాకు ప్రభుత్వ పరంగా సమాచారం వచ్చేనాటికి, విగతా దేంట్లోకూడా లెవి కాలేదు. ఒకవేళ్ల ఈ రెండు మూడు రోజుల్లో ఏదైనా చేసి వుంటే, తప్పనిసరిగా రేపు ఈపాటికి సభలో ఉంచుతాను.

శ్రీ పల్లె రఘునాథ రెడ్డిః దేవాదుల మీద వేసినారా? లేదా?

శ్రీ పొన్నాల లక్ష్మయ్యః లేదు అని చాలా స్పష్టంగా చెప్పాను. దేవాదుల మీద వేయలేదు ఇంతవరకు అని చాలా స్పష్టంగా చెప్పాను. పత్రికలలో వచ్చిన వార్తల మీద సభలో అడుగుతున్నారు కాబట్టి, సమాల్ దగ్గర నుంచి మాకైతే డిపార్ట్‌మెంట్‌కి సమాచారం ఏమి రాలేదు. దాని మీద నేను వ్యాఖ్యానించడం సబబుకాదు. అందుకోసం ఏరిపోర్టు వచ్చినా, ప్రభుత్వ యంత్రాగం అప్పుడుగాని, ఇప్పుడుగాని ఒకే పద్ధతిలో ఉంటుంది. ప్రభుత్వ పరంగా తీసుకునే చర్యలు తప్పనిసరిగా తీసుకుంటాము.

శ్రీ పల్లె రఘునాథ రెడ్డిః ఆ జరిమానాలు ఎంత కలెక్ట్ చేశారు?

శ్రీ పొన్నాల లక్ష్మయ్యః పాయింట్ జీరో ఫైవ్ పర్సెంట్ అంటున్నాను కదా.

శ్రీ ఏ.రేవంత్ రెడ్డిః రూ.5 కోట్ల 97 లక్షల 80 వేలు అన్నారు కదా, దాంట్లో ప్రభుత్వం ఇంతవరకు కాంట్రాక్టర్ల నుండి రికవరీ చేసిన అమౌంట్ ఎంత అని అడుగుతున్నాము.

శ్రీ పొన్నాల లక్ష్మయ్యః లిక్విడేషన్ డ్యామేజస్ వేసే సందర్భం ఎప్పుడు అంటే బిల్లు పేమెంట్ చేసేటప్పుడే, బిల్లులు పేమెంట్ చేయకముందే ఈ లిక్విడేషన్ డ్యామేజస్ వేసి, అది రికవరీ చేసినది తగ్గించి, మిగతా బిల్లును ఇస్తారు. అందుకోసం రూ.5 కోట్ల 97 లక్షల 80 వేలలో నూటికి నూరు శాతం ప్రభుత్వం వసూలు చేసింది. చేసిన తరువాతే మిగతా పేమెంట్స్ ఇచ్చేది.

తరువాత ఈ 11 ప్రాజెక్టులలో, ఇ.పి.సిలో ఎన్ని ఉన్నాయి అంటున్నారు. దాదాపు హండ్రెడ్ పర్సెంట్ 11 ప్రాజెక్టులలో ఇ.పి.సి విధానంలోనే అవుతున్నది. ఇక రెండవది, రాజీవ్ బీమాలో ...... (మైక్ కట్ అయ్యింది).

శ్రీ ఎ.రేవంత్ రెడ్డిః ఇ.పి.సి విధానంలో డీటెయిల్ ఎస్టిమేట్స్ ఇవ్వకుండా పేమెంట్స్ ఇవ్వకూడదనే కండీషన్ ఉన్నదా లేదా? దీంట్లో ఎంతమంది డీటేయిల్ ఎస్టిమేట్స్ ఇచ్చారో, ఇవ్వకుండా కూడా ఎవరికైనా పేమెంట్స్ ఇవ్వడంగాని, వర్క్ చేయడం జరిగిందా? అని దానిమీద సమాధానం అడుగుతున్నాము. అది చెప్పిన తరువాత రాజీవ్ బీమాకి వెళ్లదాము.

శ్రీ పొన్నాల లక్ష్మయ్యః ఓ.కె, మీరు చాలా డిటేయిల్‌గా అడుగుతున్నారు. ఈ ప్రశ్న 74 ప్రాజెక్టులలో ఒకటైన ఒక ప్రాజెక్ట్. మీరు అడిగిన లిక్విడేషన్ డ్యామేజస్ ఇజ్ ఏ జనరల్ క్వశ్చన్. ఈ జనరల్ క్వశ్చన్‌లో ఒక ప్రాజెక్ట్‌లో ఒప్పందంలో ఏమి ఉంది అని, ఆ ఒప్పందానికి భిన్నంగా చేశారన్నది. మరి పూర్తి సమాచారం కావాలంటే I have to wait from there.

శ్రీ ఎ.రేవంత్ రెడ్డిః మంత్రిగారు ప్రశ్నను పూర్తిగా అర్థంచేసుకోలేకపోతున్నారు.

శ్రీ పొన్నాల లక్ష్మయ్యః 74 ప్రాజెక్టులలో ఒక ప్రత్యేక ప్రాజెక్ట్‌మీద డిటేయిల్స్ అడుగుతున్నారు. అది కూడా ఒప్పందాల విషయంలో అడుగుతున్నారు. ఇప్పుడు నాకు వచ్చిన సమాచారం మీకు అందజేస్తాను అధ్యక్షా. There is no condition for detailed project report and estimates.

(ఇంటరప్షన్స్)

ఉ. 11.30

శ్రీ పొన్నాల లక్ష్మయ్య:-అధ్యక్షా, నేను నిలబడే ఉన్నాను . సమాధానం చెప్పడానికే నేను ప్రయత్నం చేస్తున్నాను . అందుకోసం నేను కూర్చున్న తర్వాత మీకేదైనా ప్రశ్న ఉంటే బాగుంటుంది కానీ మధ్యలో చెప్పడం మంచిది కాదు . నేను చాలా స్పష్టంగా ఇప్పుడు వచ్చిన సమాచారం there is no condition for detailed project report and on estimates అని నేను చదివాను అధ్యక్షా . ఆ estimates విషయంలో detailed estimates ఉండాలి అనే కండీషన్ లేదు . ఆ కండీషన్‌లో ఒప్పందాలు చాలా వివరంగా ఉంటాయి, its a volume of couple of 100 pages. ఒకవేళ specific గా ఈ ప్రశ్న మీద ఇంకా ఏదైనా సమాచారం కావాలంటే మళ్లీ ఒక ప్రశ్న వేయండి . I am always ready. నేను డిబేట్‌కు కూడా రెడీనే కానీ ఇది డిబేట్‌కు సందర్భం కాదు .

**స్వల్ప వ్యవధి ప్రశ్నలు**

**ఎస్.ఆర్.హెచ్.ఎమ్.ఏ స్కీం క్రింద కేంద్ర ప్రభుత్వ నిధులు**

ప్రశ్న నెం . 130A,
శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి,

గౌరవనీయులైన ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈక్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) గ్రామీణ ప్రాంతాలలోని ప్రజల ఆరోగ్య పరిస్థితులను మెరుగు పరచడానికి ఎన్ఆర్హెచ్ఎం క్రింద రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం రూ.850 కోట్లు మంజూరు చేసిన విషయం వాస్తవమేనా?
ఆ) ప్రభుత్వం ఈ నిధులను ఇతర పథకాలకు మళ్లిస్తున్న విషయం వాస్తవమేనా?
ఇ) అయితే, అందుకు కారణాలేమిటి?

**ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి(శ్రీ సంభాని చంద్రశేఖర్)**

అ) కేంద్ర ప్రభుత్వం ఇప్పటి వరకు 2005-06 నుండి 2007-08 వరకు జాతీయ గ్రామీణ ఆరోగ్య మిషన్ క్రింద రూ.81099.12 లక్షలు మంజూరు చేసి, రూ.71468.85 లక్షలను విడుదల చేసింది .
ఆ) లేదండీ
ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు .

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి:- అధ్యక్షా, UPA ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వైద్య రంగానికి ఎక్కువ ఫోకస్ ఇచ్చి నేషనల్ రూరల్ హెల్త్ మిషన్ అనే కార్యక్రమం పెద్ద ఎత్తున తీసుకొని చేస్తున్న నేపద్యంలో ఇది గ్రామీణ రంగానికి ముఖ్యంగా PHCs నేను గౌరవ మంత్రిగారిని మీ ద్వారా అడిగేది ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు కొద్దిగా అరకొర సేవలు అందిస్తున్నాయి కొన్ని చోట్ల, డాక్టర్లు అలసత్వం ప్రవర్తిస్తున్నారు . ఎక్కువ నిధులు ఏదైతే norms ప్రకారం National Health Rural Machine కి norms and proceedure ప్రకారం డీవియేట్ అవుతున్నది ఇక్కడా అక్కడా అన్నది కొన్ని వార్తలు వస్తున్నాయి . బ్రహ్మాండమైన కార్యక్రమాలు రాజీవ్ ఆరోగ్యశ్రీ కానీ , 104, 108 సర్వీసులు కానీ ఇవన్నీ రాజశేఖర్రెడ్డి గారి సారథ్యంలో బాగా జరుగుతున్నాయి కానీ కేంద్ర ప్రభుత్వం నేషనల్ రూరల్ హెల్త్ మిషన్కు పెద్ద యెత్తున ఫోకస్ ఇచ్చింది . చిన్న చిన్న జబ్బులకు పెద్ద కార్పోరేటు హస్పటల్కు వచ్చే పరిస్థితి లేదు కనుక గ్రామాలలో వైద్యం అందివ్వాలన్న ఉద్దేశ్యంతో ఎక్కువ నిధులు ఇచ్చి ఈ బడ్జెట్లో కూడా పెద్ద ఎత్తున నిధులు ఇచ్చారు. దానికి ప్రత్యేకమైన అభినందనలు చెబుతూ గౌరవ మంత్రిగారిని నేననేది దీని మీద ఫోకస్ ఇచ్చి ఏమన్నా నిదులు డైవర్టు అవుతున్నాయా అంటే లేదు అన్నారు లేకపోతే సంతోషం కానీ the very purpose true letter and spirit దానితో దీనికి ఇంప్లిమెంటు చేయవలసిందిగా దాని తదనంతరం కార్యక్రమాలు ముఖ్యంగా PHCs మీద ఎక్కువ ఫోకస్ ఇచ్చి దాని మీద ఎక్కువ శ్రద్ధ చూపిస్తే బాగుంటుంది . ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు చేస్తుంది, in addition to that ఇన్ని వందల కోట్లు ఇచ్చేటప్పుడు దీన్ని పద్ధతి ప్రకారం ఉపయోగించుకోవలసిందిగా కోరుతూ మరొకటి దీనికి రిలేటెడ్ కాకపోయినా మా ఖమ్మం జిల్లా నుంచి ఇద్దరు మంత్రులు ఉన్నారు అధ్యక్షా . హెడ్ క్వార్టర్ హస్పుటల్ సూపర్ స్పెషాలిటీ హస్పటల్గా దీంట్లో గౌరవ మంత్రిగారు చొరవ తీసుకొని, ముఖ్యమంత్రిగారితో మాట్లాడి పెద్ద ఎత్తున దాని స్థాయిని పెంచడానికి కృషి చేయవలసిందిగా నేను కోరుకుంటున్నాను .

శ్రీ సంభాని చంద్రశేఖర్:- అధ్యక్షా, జాతీయ ఆరోగ్య మిషన్ 12th April, 2005 న కేంద్ర ప్రభుత్వం ప్రారంభించడం జరిగింది . దీని ముఖ్య ఉద్దేశ్యాలు IMR, MMR లు తగ్గించడం అధ్యక్షా మరియు PFR తగ్గించడం, అంటు వ్యాధులు మరియు ఇతర వ్యాధులను రాకుండా చూడటం, సమగ్రమైనటువంటి ప్రాథమిక ఆరోగ్య పరిరక్షణ సేవలు అందుబాటులోకి తేవడం, ఆరోగ్యకరమైన జీవన విధానంను ప్రోత్సహించే ఒక ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం తీసుకురావడం జరిగింది . దీనిలో ముఖ్య భాగాలుగా RCH (Re-productive child health ) ప్రాజెక్టు అధ్యక్షా . అదే విధంగా ఇంకొకటి ఇమినైజేషన్ ప్రోగ్రామ్స్ చేయడం, గ్రామీణ హెల్త్ అండ్ సానిటేషన్ పరిరక్షణ కార్యక్రమాలను చేపట్టడం, జాతీయ వ్యాధి నిరోధక కారక్రమాలను అమలు చేయడం, ఇతర ప్రభుత్వ విభాగాల కార్యక్రమాలను NRI లతో అనుసంధానం చేయడం అనే భాగాలుగా ఉన్నాయి అధ్యక్షా . ఒక లక్ష్యాన్ని పెట్టుకొని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం NRIG ని ఉపయోగించుకుంటుందని గౌరవ సభ్యులకు నేను తెలియజేస్తున్నాను . ముఖ్యంగా IMR విషయానికొస్తే ప్రస్తుత స్థితి ఇండియాలో యావరేజ్ 57 అయితే మన దగ్గర 53 అధ్యక్షా. దీన్ని 2012 నాటికి 30 కి తగ్గించాలని టార్గెట్ ఉంటే ఆంధ్రప్రదేశ్ కూడా అదే టార్గెట్‌లో ఉంది . అదే విధంగా MMR 301 అయితే ఆంధ్ర రాష్ట్రం 195 అధ్యక్షా . 2012 నాటికి వంద కావాలనే లక్ష్యంతో పని చేస్తున్నాం . TFR కూడా 2.7 ఇండియా లెవల్ అయితే మనది 1.8 . 2012 నాటికి 2.1 లక్ష్యం పెట్టుకుంటే మనం మాత్రం 1.5 లక్ష్యం పెట్టుకొని పని చేస్తున్న విషయాన్ని మీకు తెలియజేస్తున్నాను . ఇతర నేషనల్ డిసీజ్ కంట్రోల్ ప్రోగ్రామ్స్‌లో కూడా టీ.బీ విషయానికొస్తే 2012 నాటికి 80% తగ్గించడం లక్ష్యంగా పెట్టుకున్నాం . లెప్రసీ 2012 నాటికి పది వేల జనాభాకు పాయింట్ 43 ను లక్ష్యంగా పెట్టుకున్నాం అధ్యక్షా . కంటి ఆపరేషన్‌లు 2012 నాటికి ఆరు లక్షలు చేయాలని ఒక లక్ష్యంగా పెట్టుకున్నాం . మలేరియా మరణాలు 2012 నాటికి 60% శాతం తగ్గించాలనే లక్ష్యంగా, ఫైలేరియా కూడా 80% తగ్గించాలని పెట్టుకోవడం జరిగింది అధ్యక్షా .

ఉ.11.40

2005-06 నుండి 2007-08 వరకు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా బడ్జెటు మనకు రూ.810.99 కోట్లు మనకు ప్రపోజ్ చేస్తే, విడుదల చేసింది రూ.714.68 కోట్లు. ఇవన్నీ కూడా రకరకాల కార్యక్రమాలను పరిగణనలోనికి తీసుకుని లక్ష్యాలను సాధించడంలో పెద్ద యెత్తున అంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేస్తున్నదనే విషయాన్ని మీకు సవినయంగా తెలియజేస్తున్నాను. అదే కాకుండా యన్‌ఆర్‌హెచ్‌యం ఇంట్రవెన్షన్స్‌లో ప్రధానంగా 70,700 మంది ఆశ కార్యకర్తలను గ్రామీణ ప్రాంతాలలో ఏర్పాటుచేసి, ఆ కార్యకర్తలు ఇమ్యూనైజేషన్ ప్రొగ్రాంలో గాని, డెలివరిస్‌లో వీటన్నిట్లో, antenatal check upలో కాని తీసుకువచ్చేటుటవంటి కార్యక్రమాలు వీళ్లు చేస్తున్నారు. అదే విధంగా 21,916 గ్రామాల్లో హెల్త్ అండ్ శానిటేషన్ గ్రామ కమిటీలను ఏర్పాటు చేసి, ప్రతి కమిటీకి కూడా నిధులను కేటాయించడం జరిగింది. ఆ నిధుల మొత్తం దరిదాపు రూ.22.00 కోట్లు ఇప్పటివరకు గ్రామీణ ప్రాంతాల్లో విడుదల చేయడం జరిగింది. మరి 17 పిహెచ్‌సిలు, హస్పిటల్స్‌కు డెవెలప్‌మెంట్ సొసైటీలను కూడా ఏర్పాటు చేయడం జరిగింది. వీటికి లక్ష నుండి ఐదు లక్షల రూపాయల వరకు హస్పిటల్ స్థాయిలో మొత్తాన్ని రిలీజ్ చేయడం జరిగింది. జననీ సురక్షా యోజన క్రింద ఏడు లక్షల గర్భిణీ స్త్రీలకు రూ. 70.00 కోట్లు పంపిణీచేయడం జరిగింది ఈ మూడు

సంవత్సరాలలో. ఎనిమిది లక్షల మంది antenatal check up గురించి గర్భిణీ స్త్రీలకు ఉచిత బస్ పాసులను ఇవ్వడం జరిగింది. 151 First Referral Unitsకు Simoom Centers కేంద్రాలుగా ఏర్పాటు చేసి ఇన్స్టిట్యూషన్ డెలివరీస్‌కు ప్రమోట్ చేసే కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్న విషయాన్ని కూడా మీకు తెలియజేస్తున్నాను. 1570 పిహెచ్‌సిలలో సగం దాదాపు అంటే 800 పిహెచ్‌సిలను 24 గంటల ఆసుపత్రులతో కూడా గ్రామీణ ప్రాంతాలల్లో ఏర్పాటు చేసి యంయంఆర్, ఐయంఆర్ ఇన్ని టిఎఫ్‌ఆర్ రెడ్యూస్‌కి ప్రయత్నం చేస్తున్నాయి. 21 బ్లడ్ బ్యాంక్సును 27 బ్లడ్ స్టోరేజి సెంటర్స్‌ను కూడా ఏర్పాటు చేయడం జరిగింది. అప్పుడే పుట్టిన బిడ్డల సంరక్షణ కొరకు రెండు లక్షల గ్లూ కేర్ కిట్స్‌ను కూడా పంపిణి చేయడం జరిగింది. ప్రస్తుతమున్న 192 అర్బన్ హెల్త్ సెంటర్స్‌కు అదనంగా 116 యన్‌ఆర్‌హెచ్‌యంలు మరి పట్టణాలల్లో వుండే స్లమ్‌లల్లో వుండేటటువంటి పేద ప్రజల గురించి హెల్త్ సామాగ్రిని కూడా తక్కువ ధరకే పర్‌చేజ్ చేస్తువున్నారు. మరి గిరిజన ప్రాంతాలలో కూడా సాండి క్లినిక్స్‌కు కూడా శిబిరాలను ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఐటిడిఎ ప్రాంతాలల్లో హెల్త్ హెల్పింగ్ గ్రూప్స్‌ను కూడా ఏర్పాటుచేయడం జరుగుతుంది. ప్రస్తుతం 502 అంబులెన్సులు, 108 ఎమర్జన్సీ సర్వీసులకు కూడా కొంత నిధులను దీంట్లో కేటాయించడం జరిగింది. అదే విధంగా 104 హెచ్‌ఎహెచ్‌ఎల్, ఫిక్స్‌డ్ డే హెల్త్ సర్వీసెస్‌కు కూడా దీంట్లో తీసుకొవడం జరిగింది. ఇవి కాకుండా పార్లమెంటు సభ్యులకు, శాసన సభ్యులకు వారి, వారి నియోజకవర్గాల్లో హెల్త్ మేళాలను పెట్టుకోవడానికి కూడా ఈ యన్‌ఆర్‌హెచ్‌యం క్రింద తీసుకోవడం జరుగుతుందనే విషయాన్ని తమ ముందు ఉంచుతున్నాను. ఇలాంటి అనేక కార్యక్రమాలు మరి యన్‌ఆర్‌హెచ్‌యం క్రింద తీసుకుని గ్రామీణ మరియు పట్టణ ప్రాంతములలో వున్నటువంటి బీద ప్రజలకు అనేక వైద్య సౌకర్యాలను అందించడంలో యన్‌ఆర్‌హెచ్‌యం పాత్ర చాలా ప్రధానంగా వుందనే విషయాన్ని కూడా తమతో మనవి చేస్తు సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పొంగులేటి సుధాకర రెడ్డి: సార్, చక్కగా అన్ని వివరాలు విశదీకరించారు. but, so far, అంటువ్యాదులు, సానిటేషన్ మీద కొద్దిగానే తెలిపారు. మంత్రి గారు చాలా డీటైల్డ్‌గా సమాధానం ఇచ్చారు. దానికి, వారికి కృతజ్ఞతలు చెబుతున్నాను మీ ద్వారా.

**డి.ఇ.ఓ కార్యాలయాలకు స్పాట్ వ్యాల్యూయేషన్ కేంద్రాలకు భవనాలు**

Q.No. 130-B(16-1)

**Sri B.Mohan Reddy,**
**Gade Srinivasulu Naidu,**

Will the Minister for School Education be pleased to state:

(a) Whether there is any proposal to construct own building complexes for District Educational Officers Office and Spot Valuation Centres in each district;
(b) whether there are any permanent buildings for Spot Valuation and conference Halls for Head Masters in each District Headquarters;
(c) if so, the number of such permanent and temporary buildings together with expenditure on temporary buildings; and
(d) whether any budget allocation is made for Vidya Sadan Building Fund to the Districts where permanent buildings are not available; if so, the details thereof together with the guidelines framed therefor?

MINISTER FOR SCHOOL EDUCATION(SRI C.DAMODARA RAJANARSIMHA)

(a) Yes sir, Government building complexes are being built for District Educational Officers with space for Spot Valuation Centres etc.

(b) no Sir.

(c) Does not arise Sir.

(d) Government have provided an amount of Rs.5.00 Crores in 2007-08 for construction of buildings. Allocation has also been made in 2008-09 budget. Buildings for D.E.O. office complex have been sanctioned for District Educational offices at Nellore, East Godavari, Guntur and Nizamabad. Further, proposals for construction of buildings for District Educational Office, Visakhapatnam and Ananthapur Districts are under examination. It is planned to ensure that all Districts have own buildings for D.E.O. office complexes in a phased manner.

శ్రీ బి.మోహన్‌రెడ్డి: అధ్యక్షా, జిల్లా విద్యా శాఖాధికారి కార్యాలయము లేని చోట కిరాయి భవనాలలో కార్యాలయాలు పనిచేస్తున్నాయి. ఇప్పుడు సొంత బిల్డింగులు కట్టడం ప్రారంభించినట్టు పాఠశాల విద్యాశాఖా మంత్రిగారు చెప్పినారు. అవి ఎప్పటిలోపల పూర్తి అవుతాయి? అదే విధంగా స్పాట్ వాల్యుయేషన్ సెంటర్లకు జిల్లా కేంద్రాలల్లో సొంత భవనాలు లేకపోవడంవల్ల ప్రభుత్వానికి ప్రైవేటు స్కూళ్లను, ఎయిడెడ్ స్కూళ్లను బ్రతిమలాడి కాన్వెంటు స్కూళ్లల్లో పేపర్లు దిద్దే కార్యక్రమము జరుగుతుంది. అక్కడ చిన్న గదులు. చీకటి వుంటుంది. వెలుతురు వుండదు. కరెంటు వుండదు, ఫ్యాన్లు వుండవు. పిల్లలు కూర్చుండే టేబుల్స్‌పైన పెద్ద టీచర్లు కూర్చొని పేపర్లు దిద్దాల్సివస్తుంది. నా ఉద్దేశంలో పెద్ద టీచర్లు అంటే కొంచెం లావు, ఎత్తు వుండే వాళ్లు పేపర్లు దిద్దాలంటే వారు ఇబ్బందులకు గురై, విద్యార్థులకు జరుగవలసిన న్యాయం జరగడం లేదనే విషయాన్ని నేను ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను. కాబట్టి సొంత బిల్డింగులను విశాలంగా కట్టుకుంటే ప్రతి సంవత్సరం పేపర్లు దిద్దేటటువంటి కార్యక్రమము వుంటుంది కాబట్టి, ఆ స్పాట్ వాల్యుయేషన్ అయిపోయిన తరువాత ఆ బిల్డింగును విద్యా సదస్సులకు కానివ్వండి, హెడ్ మాస్టర్లు, లేడి టీచర్లు పేపర్లు దిద్దేందుకు కాని, వేరే పని నిమిత్తం జిల్లా కేంద్రాలకు వచ్చినపుడు నివాసంగా వుండడానికి గెస్టుహౌస్ రూపంలో వాటిని ఈ విధంగా మూడు, నాలుగు రకాలుగా ఉపయోగించుకోవడానికి బిల్డింగులు పర్మనెంటుగా అవసరం కాబట్టి ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకుంటే యస్‌యస్‌సి స్పాట్ వాల్యుయేషన్ కూడా చాలా సులభముగా నిర్వహించడానికి వీలుంటుందని చెప్పి మీ ద్వారా విద్యా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ జి. శ్రీనివాసులు నాయుడు: అధ్యక్షా, మీ అనుమతితో ఈరోజు గ్రాడ్యుయేట్స్ ఎం.ఎల్.సి.లు, టీచర్స్ ఎం.ఎల్.సి.ల ఎన్నికకు సంబంధించిన పత్రాలను ఈరోజు తీసుకున్నాం మేము. అందరికి మీ ద్వారా అభినందనలు తెలియజేస్తున్నాను. రెండవ విషయము ఏమంటే శాశ్వత భవనాలు అవసరం . ఈరోజు మన రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాలల్లో స్పాట్ వాల్యుయేషన్స్ ప్రతి సంవత్సరం జరగడం అనేది నిత్యం జరిగే కార్యక్రమము. విద్యా శాఖా ద్వారా ఎంతో మంది చిన్న పిల్లల యొక్క అవసరాలను తీర్చడం కోసం నిత్యం వచ్చే కార్యాలయం జిల్లా విద్యా శాఖాధికారి కార్యాలయం . కాని దురదృష్టం ఏమంటే మన రాష్ట్రంలో ఏ జిల్లా కేంద్రంలో కూడా సొంత భవనాలు కాని, ఈ స్పాట్ వాల్యుయేషన్ చేసుకునే సదుపాయాలు కాని లేకపోవడం చాలా ఇబ్బందిగా వుంది. ఇప్పటికైనా బడ్జెటును కేటాయించామని చెప్పి మంత్రి గారు తెలియజేయడం సంతోషం . అయితే అన్ని జిల్లా కేంద్రాలల్లో తప్పనిసరిగా విద్యా సదనం పేరిట ఒక ఐదు అంతస్తుల భవనాలు కట్టినట్లయితే అందులోనే

స్పాట్ వాల్యుయేషన్స్ జరుపుకొని, అందులోనే ఈ హెడ్‌మాస్టర్సుకు ఈగైడెన్స్ ఇచ్చేటటువంటి మీటింగ్, సమావేశ మందిరాలు, అదే విధంగా అందులోని ఒక పేద పౌరుడు ఆ కార్యాలయానికి వచ్చినప్పుడు అతనికి అన్ని వివరాలు కూడా విద్యా పరంగా ఇచ్చేటటువంటి విధంగా ఏర్పాట్లు చేయాలని చెప్పి మీ ద్వారా గౌరవ మంత్రి గారికి కోరుతున్నాను.

శ్రీ సి. దామోదర రాజనరసింహ: ఛైర్మన్ సార్, గౌరవ సభ్యులు, మోహన్ రెడ్డి గారు చాలా చక్కటి ప్రశ్న వేశారు. ముఖ్యంగా ప్రతి జిల్లాలో ఈ విద్యా సదనం అనే భవనం వుండాలి. అందులోపలనే ఈ స్పాట్ వాల్యుయేషన్ కార్యక్రమము ఒక ఫ్లోరులో వుండాలి. స్పాట్ వాల్యుయేషన్ జరిగిన తరువాత దానిని ఒక కాన్ఫరెన్సు హాల్‌గా గాని, అకామడేషన్ గా గాని వాడుకోవచ్చు. అధ్యక్షా, రాష్ట్రంలో వున్న 23 జిల్లాలకు గాను, పది జిల్లాలల్లో సొంత భవనాలు వున్నాయి. అందులో ఆరు పాత భవనాలు, క్రొత్తవి నాలుగు భవనాలు. కలెక్టర్స్ కాంప్లెక్సులతో ఐదువున్నాయి. నిర్మాణంలో ఐదు వున్నాయి. రెంట్ ఫ్రీలో రెండు వున్నాయి. రెంటెడ్ ఒకటి వున్నది. టోటల్‌గా 23 వున్నాయి. ఇకపోతే, బడ్జెటు ఐదు కోట్ల రూపాయలు గత సంవత్సరం కేటాయించడం జరిగింది. ఈ సంవత్సరం రూ.3.50 కోట్లు కేటాయించడం జరిగింది. ప్రతి జిల్లాకు ఒక విద్యా సదన్, కాన్ఫరెన్సు హాల్, స్పాట్ వాల్యుయేషన్ కొరకు వాడుకునేటట్లుగా అంచెలంచెలుగా వచ్చే ఒకటి, రెండు సంవత్సరాల కాలంలో ఈ విద్యా సదన్‌లను పూర్తి చేస్తామని చెప్పి మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

ఉ. 11.50

శ్రీ డి. రామిరెడ్డి : హైదరాబాదు జిల్లా గురించి మినిస్టరు గారు చెప్పలేదు. హైదరాబాదులో డి.ఇ.ఓ. ఆఫీసుకు స్వంత భవనం లేదు. ఒక స్కూలును ఆక్రమించుకుని నడుస్తోంది.

శ్రీ సి. దామోదర రాజనరసింహ : ఛైర్మన్ సార్. ఈ జిల్లా ఆ జిల్లా అని మెన్షన్ చేయలేదు. నేను 23 జిల్లాలు అన్నాను. ఎక్కడైతే రెంట్ ఫ్రీ, రెంటెడ్, పాత భవనాలు, కొత్త భవనాలు నిర్మాణం చేస్తున్నారో అవి చెప్పాను. హైదరాబాదులో రెంటెడ్ బిల్డింగ్‌లో ఉంది. అవును, స్కూలును ఆక్ర మించుకున్నది. హైదరాబాదు, వైజాగ్, తూర్పు గోదావరి అని కాదు రాష్ట్రంలో 23 జిల్లాలకు సంబంధించి స్వంత భవనాల నిర్మాణాలను ప్రభుత్వం చేపడుతుంది. అందులో స్పాట్ వాల్యుయేషన్, కాన్ఫరెన్సు హాల్ ఏర్పాటు చేస్తామని మీ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

**సభా సమక్షములో ఉంచిన పత్రములు**

MR.CHAIRMAN: All the papers are deemed to have been laid on the Table of the House.

1. A copy in each of the Notifications issued in G.O.Ms.No. 51 & 52, General Administration (HRC) Department, dated 30.1.2008, as required under Section 41(3) of the Protection of Human Rights Act, 1993.

2. A copy of the Notification issued in G.O.Ms.No. 59, General Administration (Spl.C) Department, dated 4.2.2008, as required under Section 20(3) of the A.P. Lokayukta Act, 1983.

3. A copy of the 16th, 17th, 18th and 19th Annual Reports of the Andhra Pradesh Technology Services Limited for the years 2001-2002, 2002-2003, 2003-2004 and 2004-2005 together with reasons for delay in compliance with Section 619-A (3) of the Companies Act, 1956.
4. A copy of the 28th Annual Report of the Andhra Pradesh State Civil Supplies Corporation Limited for the year 2002-2003, in compliance with Section 619-A of the Companies Act, 1956.
5. A copy of the Notification issued in G.O.Rt.No. 166, Transport, Roads & Buildings (TR.1) Department, dated 31.1.2008, as required under Section 9(2) of the Andhra Pradesh Motor Vehicle Taxation Act, 1963.

MR.CHAIRMAN: The House is adjourned for 15 minutes for tea break.

(The House was then adjourned for tea break at 11-52 A.M.for 15 minutes.)

( తే నీటి విరామానంతరం సభ మ.12.16 ని.లకు తిరిగి సమావేశమైంది. మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

MR.DY.CHAIRMAN : Now, Rule 311

శ్రీ పల్లె రఘునాథరెడ్డి : అధ్యక్షా, స్పెషల్ మెన్షన్.

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ : తరువాత తీసుకొందాము.

**311 నియమము క్రింద సభ దృష్టికి తీసుకురాబడిన అంశము**
**విషయము:తిరుమలలో యాత్రీకులకు కనీస సదుపాయాలను సమకూర్చడాన్ని గురించి**

శ్రీ జె. రత్నాకరరావు : అధ్యక్షా, రద్దీ రోజులలో సగటున 80 నుండి 90 వేల మంది యాత్రికులు, సాధారణ రోజులలో 50 నుండి 60 వేల మంది యాత్రికులు తిరుమలను సందర్శిస్తున్నారు. తిరుమల/తిరుపతిలో టిటిడి యాజమాన్యం క్రింద వివరించిన విధంగా అన్ని సదుపాయాలను సమకూర్చడానికి అత్యంత శ్రద్ధను కనబరుస్తున్నది.

రైల్వే స్టేషను, బస్ స్టేషను నుండి అలిపిరి వరకు, మరల వెనకకు యాత్రికులను తీసుకొనివెళ్లడానికి ఎపిఎస్ఆర్టిసి నుండి అద్దెకు తీసుకొని టిటిడి రెండు ఉచిత బస్‌లను నడుపుతున్నది. వివిధ ప్రదేశాలలో లగేజితో పాటు యాత్రికులను తరలించేందుకు పది నిమిషాల వ్యవధిలో తిరుమలలో ఎనిమిది ఉచిత బస్సులను నడుపుతున్నది.

తిరుపతిలో స్థానికి దేవాలయాలను, చుట్టుప్రక్కల గల టిటిడి పురాతన దేవాలయాలను సందర్శించడానికి యాత్రికుల సౌకర్యం కోసం టిటిడి నాలుగు బస్‌లను నడుపుతున్నది. తిరుపతి/తిరుమలలో వివిధ ప్రదేశాల వద్ద ఏడు అంబులెన్సులను టిటిడి నడుపుతున్నది.

తిరుమల కొండలను కాలి నడకన పైకి వెళ్లే యాత్రికులు, అలాగే దిగే యాత్రికుల లగేదీని అలిపిరి నుండి తిరుమలకు, తిరుమల నుండి అలిపిరికి ఉచితంగా రవాణా చేయడమవుతున్నది.

246 లాకర్ల సదుపాయంతో రెండు వేల మంది యాత్రికులకు వసతి కల్పించే రెండు డార్మిరీలకు అదనంగా, యాత్రికుల వసతిని సమకూర్చేందుకోసం 767 ఉచిత గదులు, వివిధ రేట్లతో 548 అద్దె గదులు/అతిథి గృహాలు తిరుపతిలో అందుబాటులో ఉన్నాయి.

మ. 12.20.

దాదాపుగా 35,000 మంది యాత్రికులకు వసతిని సమకూర్చడానికి తిరుమలలో మూడు పిల్‌గ్రిమ్ ఎమినిటీస్ కాంప్లెక్స్‌లకు అదనంగా 554 ఉచిత గదులు, 5348 సూట్లు/కాటేజీలు అందుబాటులో వున్నాయి. యాత్రికుల సౌకర్యార్థం టిటిడి అడ్వాన్సు రిజర్వేషను వసతి సదుపాయాన్నీ కూడా సమకూరుస్తున్నది.

తిరుమలలో కళ్యాణకట్ట కాంప్లెక్స్ వద్ద 24 గంటలు యాత్రికులకు ఉచితంగా తలనీలాలను అర్పించే సదుపాయాన్ని కల్పిస్తున్నది. కాటేజీలలో తల ఒక్కింటికి రూ. 10/- ల చెల్లింపుపై ఈ సదుపాయాన్ని కల్పిస్తున్నది. ఇటీవలే మహిళా యాత్రికులు, బాలల తలనీలాలు అర్పించడానికి మహిళా బార్బర్లను కూడా నియమించడమయింది. మహిళా యాత్రికులు, బాలల కోసం ప్రత్యేక కళ్యాణకట్ట వుండేలా చూడడమయింది.

ఒకేసారి, 25,000 మంది యాత్రికుల సామర్థ్యంతో రెండు వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌ల ద్వారా భగవంతుని దర్శనం ఏర్పాటు చేయడమయింది. పై కాంప్లెక్సులలో స్నానపు, మరుగుదొడ్డి సదుపాయాలను సమకూర్చడమయింది. వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లలో వైద్య సదుపాయాలకు అదనంగా టిఫిన్/ఆహార పదార్థాలు, పాలను యాత్రికులకు సరఫరా చేయడమవుతున్నది. కంపార్ట్‌మెంట్లలో వేచి వున్న యాత్రికుల వినోదం కోసం మతపరమయిన/దేవాలయ కార్యక్రమాలను ప్రదర్శించేందుకు టివీలను సమకూర్చడమయింది. సగటున 30 నుండి 50 వేల మంది యాత్రికులకు భగవంతుని దర్శనాన్ని కల్పించడమవుతున్నది. యాత్రికుల వేచి వుండే సమయాన్ని తగ్గించడానికి, అలాగే రద్దీ రోజులలో తక్షణ దర్శనాన్ని కల్పించడానికి మహా లఘుదర్శనాన్ని ప్రవేశపెట్టడమయింది. తత్ఫలితంగా సగటున 60 నుండి 75 వేల యాత్రికులకు దర్శనాన్ని కల్పించడమవుతున్నది.

టిటిడి ఆర్జిత సేవల అడ్వాన్సు, రిజర్వేషను సదుపాయాన్ని కల్పించింది. యాత్రికులు లభ్యతకు లోబడి నేరుగా తిరుమల వద్ద విజయ బ్యాంక్ కౌంటర్ ద్వారా వివిధ రకాల ఆర్జిత సేవల టిక్కెట్లను పొందగలుగుతారు. గంటల తరబడి కంపార్టుమెంట్లలో వేచి వుండడంలో గల ఇబ్బందిని

నివారించడానికి యాత్రికులకు సులభంగా భగవంతుని దర్శనాన్ని కల్పించడానికి తిరుపతిలోను, అంతేకాకుండా వెలుపల ప్రదేశాలలో సుదర్శన్ టోకెన్ సిస్టంను టిటిడి ప్రవేశపెట్టింది.

- యాత్రికుల సౌకర్యం కోసం టిటిడి ఇ-దర్శనం/ఇ-హుండీ సౌకర్యాలను కల్పిస్తున్నది.

- ప్రతీ రోజు టిటిడి ద్వారా తిరుమల వద్ద సగటున 30 నుండి 35 వేల మంది యాత్రికులకు ఉచిత అన్నదానం సమకూరుస్తున్నది.

- దైవ దర్శనం తరువాత యాత్రికులకు అన్న ప్రసాదం/లడ్డు ప్రసాదం పంపిణీ చేయడమవుతుంది. విక్యూసి-2 తిరుమల ద్వారా సర్వదర్శనం కోసం వెళ్లే ప్రతి యాత్రికునికి ఒక ఉచిత లడ్డూను, 175 గ్రాముల బరువుగల ఇంకో లడ్డూను రూ. 5/- చెల్లింపుపై ఇవ్వడమవుతున్నది.

- యాత్రికుల ప్రయోజనాల కోసం తిరుపతి/తిరుమల వద్ద మంచి పారిశుద్ధ్యాన్ని నిర్వహించేందుకోసం మెసర్స్ సులభ్ ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీతో పాటు ఆరోగ్య అధికారి పర్యవేక్షణలో వివిధ కేటగిరీలలో సుమారు 1200 మంది హెల్త్ వర్కర్లు రాత్రింబవళ్లు పనిచేస్తున్నారు.

- యాత్రికుల చికిత్స కోసం బిఐఆర్‌ఆర్‌డి., సిమ్స్, ఎస్‌విఆర్‌ఆర్ ప్రభుత్వ ఆసుపత్రులతో పాటు, తిరుపతి/తిరుమల వద్ద టిటిడి (అలోపతి/ఆయుర్వేదిక్) ఆసుపత్రులను నిర్వహిస్తున్నది.

- 28-1-2008 తేదీ, ప్రధాన పరిపాలన (పోల్.ఎ) శాఖ జి.ఓ.ఎం.ఎస్.నెం. 44 ద్వారా ప్రభుత్వం జారీ చేసిన ఉత్తరువుల ప్రకారం, శాసన సభ సభ్యులతో సమానంగా శాసన పరిషత్తు సభ్యులకు ప్రొటోకాల్/మర్యాదలు/వసతులు విస్తరింప చేయడమవుతున్నది.

శ్రీ కె.ఆర్. అమోస్: అధ్యక్షా, యాత్రికులకు ఇవ్వవలసిన సదుపాయాలన్నీ సమకూర్చినట్లు మంత్రి గారు చెప్పారు. ఇవన్నీ చేస్తున్నా కూడా ఇంకా సరైన పద్ధతిలో అక్కడ యాత్రికులకు సదుపాయాలు సమకూర్చలేకపోతుందనే భావం ఇప్పటికి ఉంది. దీన్ని ఏ విధంగా సరిదిద్దుతే బాగుంటుందనేది ఒక విషయమండి.

శ్రీ బి. చెంగల్‌రాయుడు: అధ్యక్షా, ప్రపంచ ప్రఖ్యాతి గాంచినటువంటి తిరుమలలో వసతులు కల్పించడంలో చాలా ముందున్నటువంటి విషయం వాస్తవం. అందులో ఏమి అనుమానం లేదు. దాంతో మంత్రి గారు ఇచ్చినటువంటి విషయాలను కూడా కొన్ని తీసుకుంటే ఇంకా మెరుగైనటువంటి సేవలు భక్తులకు అందించవలసినటువంటి అవసరం ఎంతైనా వుందని, వాటిలో రెండు, మూడు ఐటమ్స్‌ను మీ ముందు నేను పెట్టే ప్రయత్నం చేస్తాను. రెండు, మూడు సెలవులు వచ్చినట్లయితే తిరుమలకు వస్తే తిరుమలలో భక్తుల యొక్క రద్దీ విపరీతంగా పెరిగిపోతున్నది. అక్కడ మంచి నీటి

వసతికి కూడా ఒక లీటరు బాటిల్ నీళ్లు పది రూపాయల విలువగలది ముప్పై అయిదు రూపాయలకు కూడా అమ్ముకునే పరిస్థితి వున్నది. అధ్యక్షా, గుండు చేయించుకుంటే ఒక రేటు, గుండు చేయించుకోకపోతే ఒక రేటు. గడ్డం పెంచుకుంటే ఒక రేటు. గడ్డం వుంచుకుంటే ఒక రేటు. ఆ మాదిరిగా ఉంది. అక్కడ వ్యాపారస్థులు కేజి బొరుగులు భక్తులకు నలభై రూపాయల ప్రకారం అమ్ముతున్నారు. 250 గ్రాముల బొరుగులు ఆ లెక్కన తీసుకుంటే నలభై రూపాయల ప్రకారం అమ్ముతున్నారు. గుండు చేయించుకుని పోతే మామూలుగా గుండు చేయించుకోకుండా పోతే బొరుగులు కేజి పది రూపాయలకే దొరుకుతున్నాయి. సార్, మంత్రిగా పనిచేసిన బాపిరాజుగారు క్లారిఫై చేయమంటున్నారు. అన్న గారు ఇదే మాదిరిగా మీసాలు పెంచుకుని పోతే ఒక రేటు, మీసాలు తీసేసిపోతే ఒక రేటు. బొరుగులు రేటు మాదిరిగానే. (సభలో నవ్వులు) అంటే గుండు చేయించుకుంటే ఒక రేటు. అంటే గుండు చేయించుకున్న వారి మీద ఎక్కువ ధరలతో అమ్మకాలు వుంటాయి. భోజన హోటళ్లల్లో రూ.150/-లకు కూడా భోజనం అమ్ముతున్నారు. ఒక ప్రక్క ఉచిత భోజనం దేవస్థానం వారు కల్పిస్తున్నా కూడా, ఆక్షన్ పెట్టించి క్యాంటీన్‌లను ఏర్పాటు చేసిన వారు, ఆ క్యాంటిన్ ఏర్పాటు చేసిన దాని వల్ల అధికంగా అక్కడ స్టార్ హోటల్స్ రేట్ల మాదిరిగా రూ. 150/-లకు భోజనాలు అమ్ముతున్నారు. ప్రస్తుతం క్యూలో నిలబెట్టి అక్కడ భోజనాలు పెడుతూ ఉన్నారు. అక్కడ హోటళ్లను అదుపు చేయవలసిన అవసరం వుందా లేదా? అక్కడ, తిరుమలలో కూడ వచ్చినటువంటి ప్రతి యొక్క భక్తునికి ఉచిత భోజనం పెట్ట లేనటువంటి పరిస్థితిలో మనం వున్నామా? అక్కడ కూడా అందరికి ఫైవ్ స్టార్ భోజనాలు పెట్టిద్దామా? దీనికి ఒక చిన్న సలహా. తిరుమలకు వచ్చినటువంటి ప్రతి యొక్క భక్తునికి త్రాగినన్ని నీళ్లు, త్రాగినన్ని పాలు, తిన్నంత భోజనం అన్ని ఉచితంగా ఇవ్వడానికి కొన్ని సూత్రాలు మీ దగ్గర వున్నాయి. దాతలు ముందుకు వస్తున్నారు. మేము డబ్బులు ఇస్తాం. మీరు ఖర్చు పెట్టండి అని అంటున్నారు. ఆ డబ్బును అన్నదానానికి ఉపయోగించండి. అధ్యక్షా, ఉదాహరణకు షిర్డిని తీసుకొండి.

షిర్డికి ప్రివిలేజ్ కమిటిలో వెళ్లాం. మీరు ఆ కమిటి టూరు రాలేదు. (సభలో నవ్వులు) ఎవరైన భక్తులు షిర్డి సంస్థాన్‌లో భోజనం చేస్తే, కేవలం నాలుగు రూపాయలకే దొరుకుతుంది. అలాగే కాణిపాకంలో మేడం వారు శ్రీమతి గల్లా అరుణకుమారి గారు ప్రాతినిథ్యం వహిస్తున్నటువంటి చోట, అక్కడ వసతులు అన్ని కల్పించినపుడు, తిరుమలకు వస్తున్నటువంటి ప్రతి ఒక్క భక్తునికి వసతితో పాటు అక్కడ వున్నటువంటి అన్ని సౌకర్యాలు కల్పించాలి. మన దగ్గర దాని మీద ఒక నీతి కూడా వుంది అధ్యక్షా మన సాంప్రదాయంలో. యాత్రకు పోయినవాడు పాత్ర తెచ్చుకుంటాడని. గుండు చేయించుకోవాలంటే, పాత్ర సామాను రేటు, కేజి రూ. 120/-ల విలువ గలది రూ. 280/-లు. గుండు చేయించుకోకుండా కొనడానికి పోతే ఒక రేటు. ఈ విధంగా దేవస్థానం తరుపున కొబ్బరి కాయ రేటు రూ.30/-లు. ఒక ప్రక్క కోనసీమ వాసులు కొబ్బరి రేటు మాకు మూడు రూపాయలు కూడా లేదని వాళ్లు అంటున్నారు. ఇక్కడేమో కొబ్బరి కాయకు రూ.30/-లు ఖర్చు పెట్టి దేవుడికి సమర్పించుకుంటున్నారు. తరువాత దేవుడి దగ్గరకు వ చ్చిన భక్తునికి ఉచితంగా లడ్డు ఇస్తామంటున్నారు. అందులో తప్పు లేదు. లడ్డు దేవస్థానం వారు ఉచితంగా ఇస్తున్నారు. భక్తులు తీసుకుంటున్నారు కూడా.అక్కడ ప్రసాదం ఇస్తున్నారు. తీసుకుంటున్నారు. తిరుమలకు వస్తున్నటువంటి ప్రతి ఒక్క భక్తునికి అన్ని సౌకర్యాలు కల్పించాలి. టోల్ గేటు ట్యాక్స్ కారుకైతే తారురోడ్డు మీద ప్రయాణం చేయడానికి పదహేను రూపాయలు, మొత్తం ముప్పై రూపాయలు. అది

కూడా అవసరమా అధ్యక్షా? ఇవన్ని తీసివేయాలి. కారుకు ట్యాక్స్ వసూలు చేయకూడదు. బస్సులకు వసూలు చేయకూడదు. మీరు బస్సులు పెడుతున్నారు. దానికి డబ్బు వసూలు చేస్తున్నారు. ఖర్చులకు కావలిసినన్ని నిధులు దాతలు ఇవ్వడానికి సిద్ధంగా వున్నారు. వారి వద్ద తీసుకుని భక్తులకు ఉచితంగా భోజనాలు పెట్టాలి. ఉచితంగా నీళ్లు ఇవ్వాలి. ఉచితంగా షెల్టర్ ఇవ్వాలి. ఉచితంగా పాలు ఇవ్వాలి. పిల్లలకు అవసరమైన వసతులు, సౌకర్యాలు ఉచితంగా కల్పించాలి. భక్తుడు మిగిలిన డబ్బులు మాత్రం హుండీలోనే వేస్తాడు కాని ఇంటికి తెచ్చుకోడు అనేటటువంటిది నాకు ప్రధానమైన నమ్మకం అధ్యక్షా. ఇవన్నీ, తిరుమలకు వెళ్లితే అన్ని సౌకర్యాలు కూడా ఉచితంగానే జరుగుతున్నాయనేటటువంటి విషయాన్ని అందరూ తెలుసుకోవాలి. మీరు చేయాలి. ఇకపోతే అధ్యక్షా, కళ్యాణా లు జరుగుతున్నాయి. సంవత్సరానికి రెండు సార్లు కళ్యాణాలు జరుగుతున్నాయి.

వివాహం చేయదలచుకున్న వాళ్లు తిథి, వారం, నక్షత్రం, లగ్నం పెట్టుకుంటారు. ఆ లగ్నం ప్రకారం తిరుమలకు వచ్చినటువంటి ప్రతి ఒక్క భక్తునికి ఆ డేటులో వాళ్లు కళ్యాణం చేయించుకోవడానికి వారికి తిరుమలలో కాని, అవసరమైతే తిరుచానూరులో కాని పెళ్లిళ్లు చేయించేదానికి సంవత్సరానికి రెండు సార్లు చేసే విధంగా కాకుండా స్వామి వారికి చేస్తున్నట్లుగానే నిత్యం కళ్యాణం జరుపడానికి, నిత్యకళ్యాణం పచ్చ తోరణం అనే నానుడి మాదిరి, నిత్యం కళ్యాణం చేసుకునేవారికి అక్కడ ఏర్పాట్లు చేయవలసిందిగా మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ జి. తిప్పే స్వామి: అధ్యక్షా, ఈ ప్రపంచంలోనే ఏ దేవస్థానానికి రానటువంటి ఆదాయం తిరుమలలో వెంకటేశ్వర స్వామి దేవస్థానానికి వస్తుంది. మరి ఆ దేవస్థానం ద్వారా ఈ రోజు చాలా చక్కటి కార్యక్రమాలు జరుగుతున్నాయి. అటువంటి కార్యక్రమాల్లో కళ్యాణమస్తు అనే కార్యక్రమంలో బీదలకు పెళ్లిళ్లు చేసేటటువంటి కార్యక్రమం అయితేనేమి, అటువంటిదే దళిత గోవిందం అనే కార్యక్రమం అయితేనేమి. మరి ఈ విధంగా ఆధ్యాత్మిక సంపదను పెంచే విధంగా ఈరోజు అనేకమైనటువంటి కార్యక్రమాలను తిరుమల తిరుపతి దేవస్థానం వారి ద్వారా జరుగుతున్నాయి. మరి ఇటువంటి సందర్భంలో ఎంతో ఆదాయం కలిగినటువంటి దేవస్థానం మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వుండడం మన రాష్ట్రానికే గర్వ కారణం.

మ. 12.30

మరి ఇటువంటి సందర్భంలో ఎంతో ఆదాయం కలిగినటువంటి దేవస్థానం మన ఆంధ్రప్రదేశ్‌లో ఉండడం మన ఆంధ్రప్రదేశ్‌కే గర్వకారణం. అక్కడకు వచ్చేటువంటి భక్తులందరూ ధనవంతులు వస్తారా అంటే కేవలం చార్జీకి లేనివాళ్లు, పోయేటువంటి చార్జీకి, ఒక్క చార్జీ ఉన్న వాళ్లు కూడా తిరుపతికి వస్తున్నారు. తిరుగు ప్రయాణం కొరకు వాళ్లతో పది రూపాయిలు, వీళ్లతో పది రూపాయలు తీసుకొని వారి ఊరికిపోయే పరిస్థితులు తిరుమలలో ఉన్నాయి. ఇటువంటి సందర్భంలో అక్కడకు వచ్చే భక్తుల ద్వారా ఒక్క తలనీలాల ద్వారానే సంవత్సరానికి రూ.200 కోట్లు ఆదాయం వస్తుందంటే....(మైక్ కట్ అయ్యింది)

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ః డిమాండ్, డిమాండ్ ఏమి కావాలి?

శ్రీ జి.తిప్పే స్వామిః ఒకటి, అక్కడకి వచ్చే భక్తులకు ఫ్రీగా ఉచిత భోజనం ఏర్పాటు చేయాలి. ప్రక్కనున్న కాణిపాకం గురించి ఇంతకుముందు చెప్పినారు, షిరిడీలో నాలుగు రూపాయలని చెప్పినారు, కర్నాటకలో ధర్మ స్థలం ఉంది, ఇంత ఆదాయం అయితే అక్కడ లేదు. కాని లక్షల మందిపోయినా కూడా ఫ్రీగా భోజనం పెడుతున్నారు. వాళ్లు ఎట్లా పెడుతున్నారో దేవస్థానము వాళ్లకు తెలుసు. అయినా ఈరోజు కోట్ల కొలది ఆదాయ వచ్చే తిరుమల దేవస్థానంలో ఎందుకుగానో ఫ్రీ భోజనం పెట్టలేకపోతున్నారు, దయచేసి భక్తులందరికీ ఫ్రీగా భోజనం ఏర్పాటు చేయండి.

అదేవిధంగా, గత ఒక సంవత్సరం నుంచి తిరుమలలో సేవ టికెట్‌లు అందుకోలేనివిధంగా పెంచేశారు. ఉదాహరణకు వస్త్రం రూ.12 వేలు ఉండేది, ఈరోజు రూ.50 వేలు చేసినారు. అంటే భక్తాదులు ఆయొక్క సేవ చేయాలనా? లేకపోతే రేట్లు ఎక్కువ చేస్తే సేవ చేయకూడదని పెంచినారో మాకైతే అర్థం కావడం లేదు. ధనిక వర్గాలను దృష్టిలో పెట్టుకోకుండా, కనీస మధ్యతరగతి వర్గానికి అనుకూలంగా ఆ సేవా టికెట్‌లను తగ్గించే విధంగా మన ఎండోమెంట్ శాఖ మంత్రిగారు తప్పకుండా కృషిచేయాలి. ఈరోజు చాలామంది సేవల్ని, ఆ రేట్లను చూసి వెనక్కిపోతున్నారు. ఇంతకుముందు రూ.200 ఉండేది, రూ.500, రూ.1000లకి పెంచినారు. రూ.12 వేల ఉండేది, రూ.50 వేలకు పెంచినారు, రూ.12 వేలు ఉన్నది కనీసం రూ.24 వేలకు పెంచవచ్చు కదా? ఆవిధంగా ఊహకు అందనివిధంగా సేవా టికెట్స్ పెంచినారు, దానిని కూడా తగ్గించవలసిన అవసరం వుంది.

ఈరోజు ఎండోమెంట్ మినిష్టర్ గారు ఇక్కడ ఉన్నారు. వారికి నా మనవి ఏమిటంటే, తిరుమల తిరుపతి దేవస్థానం ద్వారా హిదువులకు పెళ్లిచేసే కార్యక్రమం చేస్తున్నారు. అదేవిధంగా బీదవాళ్లు ముస్లింలలో ఉన్నారు, క్రిష్టియన్స్‌లో ఉన్నారు. వాళ్లకు కూడా ప్రభుత్వం తరపున పెళ్లి చేస్తారా, ఇంకొక సంస్థ తరఫున చేస్తారా నాకైతే తెలియదుగాని, బీదవాళ్లైన ముస్లింలకు, క్రిష్టియన్లకు కూడా పెళ్లి చేసే కార్యక్రమాన్ని చేపట్టాలని ఈసందర్భంగా కోరుతున్నాను.

మిష్టర్ డెప్యూటీ ఛైర్మన్ః తిప్పే స్వామిగారు తిరుమలలో దేవుడికి దగ్గరగా ముస్లీంలు, క్రిష్టియన్సు బైబులు, ఖురాను పెట్టి చేయడానికి ధర్మ సత్రం ఉంది.

శ్రీ జి. తిప్పే స్వామిః అధ్యక్షా, అదే పద్దతిలో మైనారిటీసుకు, క్రిష్టియన్స్‌కు ఉచితంగా పెళ్లి చేసే కార్యక్రమాన్ని రూపొందించండి. నేను తిరుమల తిరుపతి దేవస్థానం దగ్గర చేయమని అడగడం లేదు.

మిష్టర్ డెప్యూటీ ఛైర్మన్ః అడగండి.

శ్రీ జి. తిప్పే స్వామిః అదేవిధంగా కాటేజస్ సౌకర్యం చాలా తక్కువ ఉంది. ఇంతకుముందు సభ్యులు చెప్పినట్లు, హాలిడేస్ వచ్చినప్పుడు పోతే ఫుట్ పాత్ లో ఉండడానికి కూడా వీలు లేదు, అటువంటి ఇబ్బంది ఉంది. కాబట్టి, కాటేజస్ సౌకర్యం పెంచాలి, ఫ్రీగా ఉచిత భోజనం ఏర్పాటు చేయాలి. సేవా టికెట్లు ఏవైతే అబ్‌నార్మల్‌గా పెంచినారో వెంటనే తగ్గించి అల్పాదాయ వర్గాలకు,

మధ్యతరగతి ఆదాయవర్గాలకు తిరుమల స్వామియొక్క సేవ చేసుకునే విధంగా మంత్రిగారు చేయాలని తమరిద్వారా కోరుతున్నాను.

శ్రీ జె.రత్నాకరరావుః అధ్యక్షా, సభ్యులు చెంగలరాయుడుగారు, తిప్పేస్వామిగారు, ప్రత్యేకంగా వీరడిగిందల్లా తిరుమల తిరుపతి దేవస్థానంలో భోజనం గురించి, తదుపరి అక్కడికి పోయే యాత్రికులకు ఇబ్బంది జరుగుతుందనే విషయం ఒకటి. రెండవది ఏమిటంటే వాళ్లు చెప్పింది నాకేమి అర్థం కాలేదు, నాకేమి తెలియదు గాని. గడ్డమున్నవాళ్లకు, తలనీలాలు వాళ్లకు వేరే చేశారని......(మైక్ కట్ అయ్యింది)

మిష్టర్ డెపూటీ ఛైర్మన్ః చార్జెస్ ఎక్కువ చేస్తున్నారని.

శ్రీ జె.రత్నాకరరావుః నాకు మాత్రం అది తెలవదుసార్, రూ.10 మాత్రమే తీసుకొని చేస్తున్నాము. అంతకంటే ఎక్కువ తీసుకోవడం లేదు.

శ్రీ విటపు బాలసుబ్రమణ్యంః గ డ్డం గీపించుకున్నట్లయితే వాడు బయటివాడు భక్తుడని గుర్తించి, వాడిని మోసం చేస్తున్నారు, లేకుంటే లోకల్ వాళ్లకి న్యాయమైన రేటు తీసుకుంటున్నారు, అది వారు చెప్పింది.

శ్రీ జె.రత్నాకరరావుః అయితే, ఇక్కడ తిరుమల తిరుపతి దేవస్థానంలో ఏదైతే క్షౌరం వుందో, అక్కడ ఉచితంగానే చేస్తున్నాం. దాని తరువాత ఎవరన్నా కాటేజ్‌కి రమ్మని పిలిచినప్పుడే రూ.10 చార్జ్ చేస్తున్నాము, అంతకన్నా ఎక్కువ లేదు. ప్రత్యేకంగా సౌకర్యం, యాత్రికులు దర్శనం కొరకు రోజూ 60 నుంచి 70 వేల మంది వస్తున్నారు. వీళ్లందరికీ దర్శనానికి ఇబ్బందవుతుంది. ఇబ్బందైనప్పుడు ఏమి చేస్తున్నామంటే, లఘు దర్శనం అని చెప్పి దూరం నుంచి సందర్శించి, పంపించే ఏర్పాటు కూడా చేస్తున్నాము. ప్రతిరోజు 30 వేల మందికి ఉచిత భోజనం కూడా పెడుతున్నాము. అక్కడికి ఎవరు వచ్చినా, భోజనం లేదనే సమస్యలేదు. చాలామంది, పెద్దవాళ్లు వస్తున్నారు మీ అందరికీ తెలుసు. కార్లల్లో వస్తారు, వచ్చిన వాళ్లు అందరు కూడా హోటల్‌కి పోయి రూ.150 ఇస్తారో, రూ.100 ఇస్తారేమో నాకు తెలియదు. నేనెప్పుడూ భోంచేయలేదు. అయితే, అక్కడ మాత్రం ఎక్కువ డబ్బులు తీసుకుంటున్నారనే మాట వాస్తవం కావచ్చు, నేను కాదనడం లేదు. నేను కూడా ఒకసారి, రెండుసార్లు ఉచిత భోజనం చేశాను. మంచి భోజనం పెడుతున్నారు. మంచి బియ్యం, మంచి సాంబారు, ఒక కూర పెడుతున్నారు. మజ్జిగ కూడా ఇస్తున్నారు, కాబట్టి అటువంటి ఇబ్బంది లేదు. ఎంతమంది వచ్చినా ఉచితంగా భోజనం పెట్టే ఏర్పాటు మాత్రం తప్పకుండా చేస్తాం.

కాణిపాకంలో గౌరవ సభ్యులు చెప్పినట్లు, వాస్తవంగా అక్కడ కూడా భోజం పెడుతున్నారు గాని, ఇక్కడ వచ్చినంతమంది యాత్రికులు అక్కడ రావడం లేదు. రోజూ 2 వేలు నుండి 4 వేల వరకు వస్తున్నారు. ఇక్కడ రోజు లక్షమంది వస్తున్నారు. లక్షమందికి పెట్టడానికి సిద్ధంగా ఉన్నాము.

వచ్చినవారందరికీ సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నాము సార్, ఎవరైతే రాత్రి వస్తున్నారో పడుకుంటున్నారో వాళ్లందరికి కూడా ఉచితంగా సౌకర్యాలు కూడా ఏర్పాటు చేస్తున్నాము. ఇవికాకుండా కొన్ని విషయాలు అడిగారు, ఏమిటంటే సెలవులు ఎక్కువున్నప్పుడు రద్దీ ఉందని, వాస్తవం సార్, మొన్న నాలుగు రోజులు సెలవులున్నాయి, విపరీతంగా లక్షమంది యాత్రికులు వచ్చినారు. ముఖ్యంగా రెండు రోజులు రాత్రింబవళ్లు వర్షం బాగా పడింది. వచ్చినవాళ్లు లోపలికి పోయే పరిస్థితి లేదు, లోపలి వాళ్లు బయటకు వెళ్లే పరిస్థితి లేదు. చాలా మంది ఇబ్బంది పడింది వాస్తవమే. కాని అప్పుడప్పుడు ఇటువంటివి జరుగుతాయి, ఇప్పటివరకు 37 వేల మందికి సౌకర్యం ఉంది. ఇంకో 15 వేల మందికి కూడా సౌకర్యం ఏర్పాటు చేస్తున్నాము, వీలైనంత తొందరలో అదికూడా పూర్తి చేస్తాము. తదుపరి శ్రీశైలంగాని, కాణిపాకం గాని అక్కడ ఎంతమంది వచ్చిన ఉచితంగా భోజం పెడుతున్నారు. ఎందుకంటే, అక్కడ తక్కువ రష్ ఉంది. చిన్నచిన్న దేవాలయాలలో కూడా ప్రతి స్థలములో ఉచితంగా భోజనాలు ఏర్పాటు చేస్తున్నాము. ఎవరొచ్చినా కూడా ఉచితంగా భోజనం పెట్టే కార్యక్రమం చాలా దేవాలయాలలో ఏర్పాటు చేసినాము. కొబ్బరికాయ రూ.30 అన్నారు సార్, కొబ్బరి కాయ మేము దేవస్థానం పక్షాన రూ.5 లకే అమ్మాలనే నిబంధన పెట్టినాము. చాలా చోట్ల నేను పోయిదగ్గర చోట కూడా కొబ్బరి కాయ రేటు అడుగుతున్నాను సార్.

తిరుపతిలో అంటే టికెట్ బాగా పెంచినారు, వస్త్రం రేటు పెంచినారన్నారు సార్. మీకు తెలుసు అందరికీ తెలుసు అది ఒక అటానమస్ బాడీ అక్కడ వారు కూర్చోని రిజల్యూషన్ పాస్ చేస్తారు, కాపీలు మాత్రమే మాకు పంపుతారు కాబట్టి, అక్కడ ఎదైతే వస్త్రం అన్నారో సార్ వస్త్రం గురించి 10 నుంచి 15 సంవత్సరాల సీరియల్ ఉంది సార్, 15 సంవత్సరాల క్రితము వారు కూడా ఇప్పుడు వస్తున్నారు. ఎవరైనా అక్కడకు వచ్చి మాకు కావాలని గట్టిగా అడిగినప్పుడు, వాళ్లు ఈ రద్దీని తగ్గించేదానికొరకు రూ.40 వేలో నుండి రూ.50 వేల వరకు టికెట్ పెట్టినారు. అది కూడా వారానికి ఒకసారి, ఒకళ్లో ఇద్దరో వచ్చిపోయే పరిస్థితి గాని, మిగతాది ఉల్లంఘించే సమస్యలేదు.

మ. 12.40

వాళ్లకు అటువంటి అవకాశం కూడా ఏర్పాటు చేశాం సార్ . వెంట్రుకలు 250 గ్రాములు రూ.40/-కి అమ్ముతున్నామన్నారు. అటువంటి సమస్య లేదు సార్ . మా దగ్గర వెంట్రుకలు ఉన్నా అవన్నీ తీసుకెళ్లి స్టోరేజీ చేస్తాము . ఓపెన్ టెండర్ పిలిచి ఆక్షన్ చేయడం జరుగుతుంది . తద్వారా కొంత డబ్బు రావడం జరిగింది . తిరుమల తిరుపతిలో ఏ అవసరం ఉన్నా ఏమైనా బస్ సౌకర్యం కానీ ఇతర సౌకర్యాలు కానీ ఎంత వీలైతే అంత బాగా చేసే ప్రయత్నం చేస్తాం సార్. ఇంకా వారేదో అడిగినారు మీరు చెప్పండి నేను చెబుతాను .

శ్రీ బి. చెంగలరాయుడు:- అధ్యక్షా, మంత్రిగారికి నేను మీ ద్వారా ఒక్కటి చెప్పదల్చుకున్నాను. టి.టి.డి అనేది అటానమస్ బాడీ అని మంత్రిగారు అన్నారు . దానికన్నా పెద్ద బాడీ మంత్రిగారు అని నేను భావిస్తున్నాను . మంత్రిగారు ఏమని భావిస్తున్నారో నాకు తెలియదు . So, let him clarify?

రెండవది రద్దీని తగ్గించే దానికి లక్ష రూపాయలు పెట్టామన్నారు . మీరు అయిదు లక్షలు పెట్టినా కూడా పోదు అది. What is this wrong signal. ప్రజల్లోకి ఏమని పోతాది. కోటీశ్వరులను బాగు చేయడానికి మీరు లక్షలు పెట్టారు, కోట్లు పెట్టారు అంటారు . ఈ రాంగ్ సిగ్నల్ పంపించేదానికేనా మనం ఉన్నది . చిన్న దేవాలయాల్లో ఉచితంగా భోజనాలు పెడుతున్నాం అని అంటున్నారు .చిన్న దేవాలయాల్లో ఉచితంగా భోజనం పెట్టినప్పుడు పెద్ద దేవాలయాల్లో ఎందుకు పెట్టరు అధ్యక్షా? తిరుమల కొండ మీద వచ్చిన ప్రతి ఒక్క భక్తుడికి ఉచితంగా భోజనం పెట్టాలి . రెండవది ఒకవేళ మీరు పెట్టలేని పరిస్థితి వస్తే నాలుగు రూపాయల రేటు ఫిక్స్ చేసి అయినా భోజనం పెట్టాలి . కొందరికి ఉచితంగా పెడుతున్నారు, మిగతా వారికి స్టార్ భోజనం స్టైల్లో పెట్టడం ఏమిటి? కొండ మీద పవిత్రమైన స్థానంలో ఈ తాంతమ్యం ఎందుకోసం? కాణిపాకంలో పది రూపాయలకు భోజనం పెడుతున్నారు. షిర్డీలో నాలుగు రూపాయలకు పెడుతున్నారు. అందరం వెళ్లి చూద్దాం . అక్కడ పెట్టేది మనం ఇక్కడ పెట్టలేమా?

శ్రీ జె. రత్నాకర రావు:- సార్, వారితో నేను మాట్లాడింది ఏమిటంటే ఇందులో తిరుపతి దేవస్థానం వాళ్లు నాకంటే గొప్ప లేకపోతే నేను వాళ్లకన్నానా *అని నేను చెప్పలేదు . అది ఒక అటానమస్ బాడీ . వాళ్లకు బాడీ ఉన్నది . అక్కడి సమస్యలు వాళ్లు వీలైనంత వరకు వాళ్లకే నిర్ణయించే అధికారం ఉన్నది . తద్వారా మా దగ్గరకు వస్తాయి . ఇప్పుడు మీరు చేసినటువంటి సూచనలకు మేం తప్పకుండా వాళ్లకు పంపే అధికారం మాకు వుంది . మేం తప్పకుండా అది చూస్తాం . కానీ ఒకటి సార్ వారు మాట్లాడారు లక్ష రూపాయలు అని నేను ఎప్పుడూ అనలేదు . నేను మాట్లాడింది ఏమిటంటే ఏదైతే క్యూ ఉందో ఆ క్యూ క్రమంగానే ఇస్తున్నాం తప్ప వేరే కాదు . మీరు కూడా చిట్టీలు రాస్తారు సార్ వీరికి ఎలాగైనా ఇప్పియ్యండని చెప్పి మీరందరు కూడా అప్పుడప్పుడు అవసరం ఉన్నప్పుడు చిట్టీలు వ్రాసినప్పుడు మేం వీలైనంత వరకు సౌకర్యం కల్పించడంలో తప్పు లేదని నా భావన సార్ . మేం అటువంటి కార్యక్రమాలు చేస్తున్నాం . లక్ష మంది వచ్చినా మేం ఉచితంగా భోజనం పెడతాం సార్. అందులో ఏం లేదు, డబ్బు చూసుకొని పెట్టే సమస్య కూడా లేదు .*

*శ్రీ బి . కమలాకర రావు:-*అధ్యక్షా, మీరు పిలిచినప్పుడు నేను లేనందుకు క్షమించవలసిందిగా కోరుతున్నాను. మన చైర్మన్‌గారు ఉన్న ఒక్క మీటింగులో నేను ఉండవలసిన పరిస్థితులలో నేను ఇక్కడకు రాలేకపోయాను .

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్:- మీరు ఆర్గ్యూ చేయొద్దు . మీరు రూల్స్ చదువుకుని రండి, ప్రశ్న అడగండి.

*శ్రీ బి . కమలాకర రావు:-* అధ్యక్షా, "నీదు మనంబు నివ్వ నవనీత సమానంబు, పలుకు ధారుణాఖండల శస్త్రతుల్యము...." మాట గట్టిగా ఉంటుంది కాబట్టి అంటున్నారు కానీ మనసు చాలా గొప్పది. అందుకొరకే మీరు నేను లేకున్నా క్షమించి నాకు సమయం ఇచ్చారు. మీ మనసు ఎంత సున్నితమైందో చెప్పటానికి నాకు టైం ఇచ్చారు . నేను మీకు ధన్యవాదాలు తెలుపుతున్నాను . అధ్యక్షా, తిరుపతి దేవస్థానాల వ్యవహారాలు ప్రపంచ వ్యాప్తంగా హిందూ మతాన్ని గౌరవించే వాళ్లంతా రోజు రోజునా గమనిస్తూనే ఉన్నారు . అన్ని ఛానల్స్‌లో కార్యక్రమాలు రావడం ద్వారా చాలా విస్తృతంగా

అవేర్‌నెస్ పెరిగింది. డిమాండులో రెండు మూడు చెబుతాను అధ్యక్షా, ఎందుకంటే క్వశ్చన్ చేసింది నేను అదొక రకంగా చెబితే మంత్రిగారి దగ్గర నుండి జవాబు రాదేమోనని ఇంకో విధంగా చేసేసి మిగతా అందరూ మాట్లాడితే బాగుంటుందని నా ద్వారానే మిగతా మిత్రులు వచ్చారు . అందుకొరకు నాకు టైం ఇవ్వాలని కోరుకుంటున్నాను .

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్:- కమలాకర్‌రావుగారు మినిస్టర్ గారు స్టేట్‌మెంటు ఇచ్చారు, దాని మీద క్లారిఫికేషన్ అంటారు . ఉపన్యాసం కాదు, క్వశ్చన్ అడుగండి .

*శ్రీ బి . కమలాకర రావు*:- ఈ దర్శనం గురించి అధ్యక్షా, మనం రోజు రోజుకు పెరుగుతున్న యాత్రీకులను క్రమబద్ధీకరించడానికి అందరికీ సరిసమానమైన అవకాశాలు దొరకడానికి ప్రపంచంలో కొత్త వినూత్నమైన లాజిస్టిక్ సైన్సు వచ్చింది . దాన్ని వివిధ యూనివర్సిటీలలో చెబుతున్నారు . అధ్యక్షా, ఈ సప్లై చేయని మేనేజ్‌మెంట్ అన్న ప్రక్రియ హైదరాబాద్‌లో జన్మించిన సంజయ్ అనే ఒక ఇంజనీరు ప్రపంచ వ్యాప్తంగా తీసుకు వచ్చాడు . అసలు లాజిస్టిక్ సైన్సు అంటే ఏంటిదో ప్రపంచానికి తెలిపినది మన హైదరాబాదు ఇంజనీరు . దీన్ని ప్రపంచ వ్యాప్తంగా దిద్దుకుటున్నారు . బాంబేలో డబ్బావాలాలు అందరికీ సరిసమానమైన సమయానికి భోజనాలు దొరికే ప్రక్రియలో అది పకడ్బందీగా జరుగుతుంది కాబట్టి అలాంటి మన ప్రక్రియను తిరుపతి దేవస్థానం ప్రవేశపెట్టి సామాన్యులకు దర్శన భాగ్యంతోపాటు ఈ లడ్డూలు మిగతా ప్రసాదాలు అందరికీ సరిసమానం చేసే ప్రక్రియలో జరుగుతుందా అని అడుగుతున్నాను .

శ్రీ జె. రత్నాకర్ రావు:-కమలాకర్‌రావుగారు మేధావి కాబట్టి వారు చెప్పింది నాకు అర్థం కాలేదు . అయితే వారు ఎవరైనా ఇంటలెక్చువల్స్ ఉంటే పంపియ్యమనండి తప్పకుండా మేం దాని గురించి ఆలోచన చేస్తాం .

**సభా కార్యక్రమం**

**(వివిధ టి.వి ఛానల్స్‌లలో క్రైం స్టోరీస్ ప్రసారం గురించి)**

శ్రీ దాడి వీరభద్రరావు:- సార్ ఇక్కడ ఇద్దరు మంత్రులు ఉన్నారు . హోం మినిస్టర్‌గారు, ఇన్‌ఫర్‌మేషన్ డిపార్టుమెంటు మంత్రులు ఉన్నారు . వారిద్దరూ బయటికి వెల్తారేమోనన్న ఉద్దేశ్యంతో నేను రిక్వెస్ట్ చేశాను . సార్ ఈ టి.వి ఛానెల్స్‌లో గతంలో డిస్‌కషన్ వచ్చింది . ఆ టి.వి ఛానెల్స్‌లో ప్రతివారు ఒకరిమీద ఒకరు పోటీపడి క్రైం గురించి స్టోరీస్‌ను ప్రతి రోజు చూపిస్తున్నారు . అది నిజంగా జరిగినటువంటి సన్నివేశాలను తీసుకొని ఆ సన్నివేశాలను ఆ పోలీస్ స్టేషన్‌లో తీసుకుంటున్నారో, యస్.ఐ పాత్రలు వేస్తున్నారు, గవర్నమెంటు ఆఫీసర్సు క్యారెక్టర్స్‌ను కూడా అందులో exhibit చేస్తున్నారు, చేసిన తర్వాత అంతా చెప్పిన తర్వాత ఇది కల్పితం, ఇది నిజం కాదు అని చెబుతున్నారు . స్టోరీ మాత్రం జరిగినటువంటి స్టోరీని చూపించేటటువంటి పరిస్థితి . అక్కడ మీకు రూల్స్‌కి విరుద్ధంగా ఏదైతే ఇన్ఫర్మేషన్ డిపార్ట్‌మెంటు రూల్స్ ఉన్నాయో ఆ ప్రచార నిబంధనలకు వ్యతిరేకంగా వాళ్లు సీన్స్ చూపిస్తున్నారు . మరి డెడ్ బాడీస్‌ను చూపించనివ్వండి , వాళ్లు ఏరకంగా రేప్ చేశారు, ఏ రకంగా మర్డర్లు చేశారు, ఏ రకంగా ట్రాప్ చేశారు ఇవన్నీ కూడా చూపించి సమాజం మీద దుష్పరిణామం తీసుకురావడం జరుగుతుంది . ఎవరు చూసినా సరే ఏంటిది దీన్ని ఎలా అలో చేస్తున్నారు? దీన్ని ఎలా

అరికట్టాలి అనేటటువంటిది సమాజంలో అందరు కూడా ఆలోచన చేసేటటువంటి పరిస్థితి ఇవ్వాళ ఉంది . కాబట్టి దీని మీద ఏదో ఒక చర్య తీసుకోవలసిన నెసెసిటీ ఉంది . ఇది మంత్రిగారు ఉన్నప్పుడు ఒక సభ్యుడు కూడా చెప్పడం జరిగింది . యు.పి.ఏలో కూడా దీని మీద బ్యాన్ విధించడం జరిగింది . ఇటువంటి సీన్స్ పెట్టడానికి వీలు లేదు క్రైం బాక్సు మీద చేయడానికి వీలు లేదు అనేటటువంటి దానితో . కాబట్టి ఈ రెండు దృష్టిలో పెట్టుకుని ఇటువంటి క్రైం సీన్స్‌ను చూపించకుండా ఉండటానికి ప్రభుత్వం వారు చర్యలు తీసుకోవాలని నేను కోరుతున్నాను .

మ. 12.50

**వివరణ: మత్స్యకారుల కుటుంబ సంక్షేమమునకై ప్రభుత్వం తీసుకున్న నిర్దుష్టమైన చర్యలను గురించి:**

**(వ్యవసాయ శాఖ మంత్రి)**

శ్రీ యన్.రఘువీరారెడ్డి: అధ్యక్షా, మత్స్యకారులు వారి కుటుంబ సంక్షేమం కొరకు ప్రభుత్వము తీసుకున్న కొన్ని నిర్దిష్ట చర్యల గురించి గౌరవ ముఖ్యమంత్రి గారు అసెంబ్లీలో ఇందాక స్టేటుమెంటు చేసినారు. వారి తరపున, మీ అనుమతితో నేను ఇక్కడ స్టేటుమెంటు చేస్తున్నాను.

చేపలు పట్టుకునే వృత్తిలో జీవనం సాగించే మత్స్యకారులు, వారి కుటుంబ సభ్యుల ఇబ్బందులను నివృత్తి చేయుటకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ఇతర చర్యలతో బాటు కొన్ని నిర్ధిష్టమైన చర్యలు తీసుకొనడమైనది.

1. (అ) భారత ప్రభుత్వ కేంద్ర ప్రతిపాదిత పథకము (50% రాష్ట్ర ప్రభుత్వము ప్రీమియం చెల్లింపు) క్రింద జాతీయం చేయబడిన ఇన్సూరెన్స్ కంపెనీల ద్వారా ప్రమాదవశాత్తు చనిపోయిన మత్స్యకారుల కుటుంబానికి రూ. 50,000/-లు ఆర్ధిక సహాయము అందించుచున్నది. భారత ప్రభుత్వము ఈ బీమా మొత్తమును రూ.50,000/-ల నుండి రూ. 1,00,000/-లకు 2008 సం. నుండి పెంచుటకు నిర్ణయించినది.(ఈ పథకము అమలు చేయు తేదీ నిర్నయించవలిసి యున్నది.)

ఇంతలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము పైన పేర్కొన్న రూ.1,00,000/- లకు అదనంగా మరియొక లక్ష రూపాయిలు ఎక్స్‌గ్రేషియా గా చెల్లించుటకు నిర్నయించడమైనది. ఇది తేది 1-4-2008 నుండి అమలు లోనికి వస్తుంది.

ఈ పథకము ద్వారా 4,02,742 మంది క్రియాశీలక మత్స్యకారులు లబ్దిపొందుతారు. ఈ పెంపుదల కొరకు మత్స్యకారులు చాలా కాలము నుండి కోరుతున్నారు. ఈ పెంపుదల చనిపోయిన మత్స్యకారుల కుటుంబ సభ్యులకు ఎంతో ఊరట కలిగిస్తుంది.

1. (ఆ) ఇప్పటివరకు కనబడకుండా పోయిన మత్స్యకారుల కుటుంబ సభ్యులకు బీమా మొత్తము అందించడంలో జరుగుతున్న జాప్యము వలన వారు ఎన్నో ఇబ్బందులు పడుచున్నారు అంటే ఏడు సంవత్సరములు పడుతున్నారు ఇప్పటి వరకు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము కనబడకుండా పోయిన మత్స్యకారుల కుటుంబాలకు కూడా ఒక్కొక్కరికి రూ.1,00,000/-లు ఎక్స్‌గ్రేషియా చెల్లింపు వర్తింపచేయడానికి నిర్ణయించింది. ఇది తేదీ 1-4-2008 నుండి అమలు లోనికి వస్తుంది.

ఎక్స్‌గ్రేషియాలో 10% అనగా రూ. 10,000/-లు వెంటనే చెల్లించడము జరుగుతుంది. మిగిలిన 90% అనగా రూ.90,000/-లు ఒక సంవత్సరము తర్వాత ప్రభుత్వ ఉత్తరువులు నెం . 54, పశుసంవర్ధన, పాడిపరిశ్రమ మరియు మత్స్యశాఖ తేది. 30-01-2008లో పేర్కొన్న నియమ నిభంధనలు అనుసరించి చెల్లించడం జరుగుతుంది.

చనిపోయిన మత్స్యకారుల కుటుంబాలు ఇబ్బందులు పడకుండా వుండడానికి గాను ఈ నిర్ణయము తీసుకోబడింది. ఇంతే గాక, మత్స్యశాఖ ద్వారా ఇన్సూరెన్స్ కంపెనీలపై క్లెయిములు చెల్లించడానికి దావాలు వేయడము జరుగుతుంది. చనిపోయిన మత్స్యకారుల కుటుంబాలకు క్లెయిములు పరిష్కారము అయిన తర్వాత వచ్చే ఇన్సూరెన్స్ మొత్తము కూడా చెల్లించడము జరుగుతుంది.

1. (ఇ) చనిపోయిన మరియు కనపడకుండా పోయిన 214 మంది మత్స్యకారుల భీమా క్లెయిములు ఒక్కొంటికి రూ. 50,000/-లు చొప్పున భీమా కంపెనీల వద్ద 1997-98 సంవత్సరముల నుండి పరిష్కారం కాకుండా వున్నది. భీమా కంపెనీలు క్లెయిములు పరిష్కారము చేయుటతో సంబంధం లేకుండా రూ. 1.07 కోట్లను వెచ్చించి ఈ 214 మంది క్లెయిముల పరిష్కారానికి భీమా మొత్తానికి సరిపడ రూ. 50,000/-లను ఎక్స్‌గ్రేషియా గా చెల్లించుటకు ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది.

1.మత్స్యకారులకు మరియు మత్స్యకారుల సహకార సంఘాలకు మత్స్యశాఖ మరియు ఆంధ్రప్రదేశ్ మత్స్య సహకార సంఘముల ఫెడరేషన్ ద్వారా 1982 నుండి ఋణ సదుపాయం కలుగ చేసియున్నది. వివిధ కారణాల వలన మత్స్యకారులు ఈ ఋణములు చెల్లించలేకపోవుచున్నారు.

మత్స్యకారుల కుటుంబాల సంక్షేమమే ఈ ప్రభుత్వం యొక్క ప్రధాన ధ్యేయంగా వారి అభివృద్ధికై నిరంతరము పాటు పడుచున్నది. ఋణగ్రస్థులైన 28,270 మంది మత్స్యకారులను అప్పుల బారి నుండి విముక్తి కలిగించుటకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము రూ. 40.70 కోట్ల మొత్తము బకాయిలను రద్దుపరచుటకు నిర్ణయించడమైనది.

1.మత్స్యకారులు సముద్రంలో వేటకు ఉపయోగించే మర పడవలు మరియు మోటారు పడవలకు వినియోగించు డీజిల్ పై అమ్మకము పన్ను మినహాయింపు (రూ. 6.03 లీటరు ఒక్కొంటికి) ఇవ్వబడుచున్నది. ఈ పథకము అమలులో మిగిలియున్న క్లెయిముల మొత్తము రూ. 10.24 కోట్లను విడుదల చేయడానికి ప్రభుత్వము నిర్ణయము తీసుకున్నది. (చప్పట్లు).

MR.DEPUTY CHAIRMAN: Statement by the Minister for Infrastructure, Investment and Ports, on utilization of Begumpet Air Port for domestic purpose.

**311 నియమం క్రింద సభ దృష్టికి తేబడిన అంశం**
**వివరణ: బేగంపేట విమానాశ్రయాన్ని దేశీయ విమానాశ్రయంగా ఉపయోగించుట గురించి**

శ్రీ మోపిదేవి వెంకట రమణా రావుః (మౌలిక సదుపాయాల కల్పన, పెట్టుబడి, ఓడరేవుల శాఖ మంత్రి):

అధ్యక్షా, 2004, డిసెంబరులో కేంద్రప్రభుత్వ పౌర విమానయాన మంత్రిత్వ శాఖ, హైదరాబాదు ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు లిమిటెడు (హెచ్ఐఎఎల్) సంతకాలు చేసిన రాయితీల ఒప్పందంలోని 5.5 క్లాజు ప్రకారం - - -

(అ) హెచ్.ఐ.ఎ.ఎల్. తాము ఎయిర్‌పోర్టును ప్రారంభించదలచిన తేదీని, అది ప్రారంభం కావడానికి ఆరు (6) నెలల ముందుగా కేంద్రప్రభుత్వానికి తెలియపరచాలి.

(ఆ) ఎయిర్‌పోర్టు ప్రారంభమయిన తేదీ నుండి, ఆ తేదీ లగాయతు కేంద్రప్రభుత్వం ప్రస్తుతమున్న ఎయిర్‌పోర్టును పౌర విమానయాన కార్యకలాపాల కోసం తెరవకుండా ఉండేలా లేదా లభ్యం కాకపోయేలా చూస్తుంది.

(ఇ) ఎయిర్‌పోర్టు ప్రారంభమయిన తేదీ నుండి, ఆ తేదీ లగాయతు, కేంద్రప్రభుత్వం ప్రస్తుతమున్న ఎయిర్‌పోర్టును పౌర విమానయాన కార్యకలాపాల కోసం ఇక ఏ మాత్రం తెరవడం గాని లేదా లభ్యంగా ఉంచడం గాని చేయదని పేర్కొంటూ తగిన ప్రకటనను జారీ చేసి, ప్రచురిస్తుంది. (ఈ మాటలో, ఈ కార్యకలాపాల కోసం, జాతీయ అత్యవసర పరిస్థితిలో లేదా (ఏదైనా సమయంలో) ఇండియన్ ఎయిర్‌ఫోర్సు లేదా భారతదేశ ఇతర ఆర్మ్‌డ్ ఫోర్సులు లేదా భారత దేశ పారా మిలిటరీ ఫోర్సులు లేదా పోలీసులు లేదా అట్టి అధారిటీలు స్వంతమైన లేదా వారిచే లేదా వారి కోసం ఆపరేటు చేసిన ఎయిర్‌క్రాఫ్ట్ ద్వారా ఎయిర్ పోర్టు కార్యకలాపాల కోసం లేదా ప్రత్యేక ప్రభుత్వ స్వంతమైన, కౌలుకిచ్చిన లేదా అద్దెకు తీసుకున్న వి.ఐ.పి. ఎయిర్‌క్రాఫ్ట్ ద్వారా ప్రముఖ వ్యక్తుల యొక్క రవాణా కోసం ఉపయోగించడమనేది చేరి వుండదు). ప్రస్తుత ఎయిర్‌పోర్టు యొక్క అంతర్జాతీయ కోడ్ (Hyderabad International Air Port) (హెచ్.వై.డి.) ను హెచ్.ఐ.ఎ.ఎల్, అందు కోసం అవసరమయిన నియమ నిబంధనలు, ఏవైనా వున్నట్లయితే, వాటిని పాటించడానికి లోబడి, ఈ ఎయిర్‌పోర్టుకు బదిలీ అయ్యేలా చూస్తుంది.

(ఈ) సాధారణ విమానయాన సర్వీసులు (కమర్షియల్ ఎయిర్‌క్రాఫ్ట్, చార్టర్ ఫ్లయిట్లు, వాణిజ్యపరమయిన ఏర్పాట్ల క్రింద అద్దెకు తీసుకున్న లేదా ఆపరేటు చేసిన ఎయిర్‌క్రాఫ్ట్‌కు సంబంధించినవి కాకుండా) పై (ఆ), (ఇ) పేరాగ్రాఫ్‌లను పురస్కరించుకొని కమర్షియల్ ఎయిర్‌క్రాఫ్ట్‌కు దాని మూసివేతతో నిమిత్తం లేకుండా ప్రస్తుత ఎయిర్‌పోర్టులో సమకూర్చడం కొనసాగించవచ్చును.

శ్రీ పొంగులేటి సుధాకర్‌రెడ్డి: అధ్యక్షా, గౌరవ మంత్రిగారు బేగంపేట ఎయిర్‌పోర్టు మూసివేతపైన చెప్పారు. రాజీవ్‌గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు రావడం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి గర్వకారణం . చాలా మంచిది. వరల్డ్ క్లాస్ ఎయిర్‌పోర్టు. సోనియా గాంధీ గారిచే inaugurate చేయబడ్డది. అందులో ఏమి సందేహం లేదు. అందరం సంతోషించాలనేటటువంటి ఈవెంటు. భారత దేశంలోనే the best air port కాగలదు. మాయొక్క అప్పీలు ఏమంటే ఇప్పుడు infrastructure, roads, bridges ఇవన్నీ కూడా కంప్లీట్ కావడానికి at least ఇంకొక సంవత్సర కాలం పడుతుంది. డొమెస్టిక్ పర్పస్ కొరకు బేగంపేట ఎయిర్‌పోర్టును మరొక సంవత్సర కాలం కంటిన్యూ చేయడానికి నేను గౌరవ మంత్రి గారి ద్వారా, కేంద్ర మంత్రిత్వ శాఖకు సంబంధించిన మంత్రి గారికి కూడా నేను inauguration రోజున కూడా రెప్రజంట్ చేయడం జరిగింది. సాధారణ ప్రయాణికులు కూడా చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఇవాళ ట్రాఫిక్ ఏ పరిస్థితులల్లో చూసినా హైదరాబాదులో బాగా పెరిగింది. నిన్నటికి నిన్న కూడా రెండు, రెండు గంటలు ఢిల్లీకి పోవడానికి డిలే జరిగింది. ప్రజలు ఇబ్బందులు పడుతున్నటువంటి పరిస్థితి. ప్రైవేటు టాక్సీలు ప్రయాణికులను exploit చేసే పరిస్థితి వుంది. సరైన రవాణా వ్యవస్థ లేదు. కాబట్టి జియంఆర్ సంస్థ ఏమి కండిషన్‌తో చేసింది. గవర్నమెంట్ ఆఫ్ ఇండియాతో ఏ అగ్రిమెంట్ చేసింది. అవన్నీ టెక్నికాలిటీస్‌లోకి నేను పోకుండా ప్రజల తరఫున ఈ హౌస్ నుండి నేను కోరేది ప్రయాణికులకు అసౌకర్యం కల్గిస్తున్నటువంటి నేపథ్యంలో, ప్రభుత్వం పునరాలోచించి, రాష్ట్ర ప్రభుత్వం మరొకసారి అప్పీలు చేసి at least సంవత్సరం పాటు బేగంపేట ఎయిర్‌పోర్టును డొమెస్టిక్ పర్పస్‌కు యాజ్‌టీజ్‌గా వుంచవలసిందిగా నేను మీ ద్వారా గౌరవ మంత్రి గారి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఎన్నో ఇబ్బందులు, ఇక్కట్లు ఉన్నాయి. పేపర్లలోనే కాదు స్వయంగా నేను చూడడం కూడా జరిగింది. సాధారణ ట్రాఫిక్‌లో ఎంత టైమ్ పడుతుంది? ట్రాఫిక్ జామ్ వుంటే ఎంత టైమ్ పడుతుంది? దీనిని గమనించాలి . ఇబ్బందులు కూడా చాలా వస్తున్నాయి. మరి అనవసరమైనటువంటి ఆందోళన ఉంది. ఇంత బ్రహ్మాండంగా వరల్డ్ క్లాస్ ఎయిర్‌పోర్టు పెట్టారు. ఇప్పటికే వెయ్యి రూపాయలు యూజర్ చార్జెస్ వేయడం జరిగింది. మరి డొమెస్టిక్ యూజర్ చార్జెస్ కూడా వేసే ఆలోచన వుందని కూడా వారు చెప్పారు. దానిని మేము తీవ్రంగా ప్రతిఘటిస్తాం . అట్లాంటి పరిస్థితి రానివ్వం .

మ.1.00

ఈ హౌస్ తరఫున మా కోరికను మన్నించి, ఒక సంవత్సరం తర్వాత వచ్చినా వాటిని విత్‌డ్రా చేసుకోవాలి. ఇప్పుడు రూ.1000 ఇంటర్నేషనల్ మీద వెయ్యడం కూడా మంచిది కాదు. దాన్ని సగా నికి సగం తగ్గించడం మంచిది.

ఇప్పుడు ప్రైవేట్ టాక్సెస్, క్యాబ్స్ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది. మరొకసారి ఆలోచించి కేంద్ర మంత్రిత్వశాఖను ఒప్పిస్తారా? లేక లీగాలిటీస్ చేస్తారా? రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుని ప్రస్తుతం ఉన్న పరిస్థితులలో ప్రయాణీకులకు వీలుగా సౌకర్యాలు చేపట్టాలి. ఉదాహరణకు విజయవాడ పోవా లంటే 4 గంటలలో చేరుకోవచ్చు. శంషాబాద్ పోయి, విమానం ఎక్కిపోవాలంటే చాలా టైము పడు తుంది. ప్రభుత్వం చేస్తున్న డెవలప్‌మెంటును అప్రీషియేట్ చేస్తూ, రాజశేఖర రెడ్డి గారి చొరవతో రాజీ వ్‌గాంధీ ఇంటర్నేషనల్ ఏర్‌పోర్టు రావడాన్ని అభినందిస్తూ, ఈ రోజు డొమెస్టిక్ ఏర్‌పోర్టుగా బేగంపేటను కంటిన్యూ చేయాల్సిందిగా సహృదయంతో ఆలోచించాలని కోరుతున్నాను. ప్రయాణీకులు ఇబ్బంది

పడుతున్నారు. చాలా అన్‌రెస్టుగా ఉంది. ఆలోచించి దానిని టేకప్ చేయాల్సిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ దాడి వీరభద్రరావు : సుధాకర రెడ్డి గారు చాలా చక్కగా డిమాండు చేశారు. మంత్రి గారిని అడుగుతున్నాను, తమ ద్వారా. ఇది తెలుగుదేశం ప్రభుత్వ హయాములో శ్రద్ధ తీసుకుని ఈ ఇంటర్నేషనల్ ఏర్‌పోర్టును నెలకొల్పడానికి చర్యలు తీసుకోవడం జరిగింది. ఈ వేళ పరిస్థితి చూస్తే, రోడ్డు లేదు. శంషాబాద్ పోవడానికి ట్రాఫిక్ జాం అవుతున్న పరిస్థితి ఉంది. ఇటువంటి పరిస్థితులలో డొమెస్టిక్ ఏర్‌పోర్టుని ఇక్కడ కంటిన్యూ చేయడానికి చర్యలు తీసుకోవాలని ప్రజలంతా కోరుతున్నారు. ఇటీవలే గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుంచి ఏచూరి సీతారాం గారి ఆధ్వర్యంలో ఒక కమిటీ వచ్చింది. ఆ కమిటీ కూడా రికమెండ్ చేసింది. 2001 స్టాటిస్టిక్సుని బట్టి ఆనాడు అగ్రిమెంటు చేసుకుని వుంటారు. ఈవేళ స్టాటిస్టిక్సు మారిపోయాయి . ఎక్స్‌పెక్ట్ చేసిన ఫ్లైట్ ట్రాఫిక్ కంటే, టోటల్‌గా డబుల్ ద ట్రాఫిక్ వచ్చింది ఈ రోజు. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని డొమెస్టిక్ ఏర్‌పోర్టుని సెపరేట్‌గా కంటిన్యూ చేయాల్సిన నీడ్ ఇప్పుడుంది. ఉన్న ఇంటర్నేషనల్ ఏర్‌పోర్టు కూడా ఫ్యూచర్ నీడ్స్‌కు సరిపోదు. దానిని ఎక్స్‌పాండ్ చేయాలి. దానితో బాటు డొమెస్టిక్ ఏర్‌పోర్టు ను కంటిన్యూ చేయాల్సిన అవసరం ఉంది కాబట్టి చెప్పడం జరిగింది. అవసరమైతే జిఎంఆర్‌కు డ్యామేజెస్ చెల్లించి, అగ్రిమెంటు రాసుకున్నారు కాబట్టి, వయొలేషన్ జరుగుతుంది కాబట్టి, డ్యామేజెస్ చెల్లించి, దీనిని డొమెస్టిక్ ఏర్‌పోర్టుగా కంటిన్యూ చేయాల్సిన అవసరం ఉందని పార్లమెంటరి కమిటీ రికమెండ్ చేసింది. దీనిని దృష్టిలో ఉంచుకుని ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియాతో సయోధ్య జరిపి, డొమెస్టిక్ ఏర్‌పోర్టుగా దీనిని కంటిన్యూ చేయడానికి చర్యలు తీసుకోవాలి. ఈ ఏర్‌పోర్టుకు గాని, పైన గాని 200 ఎకరాలు ఉంది. ఇది గవర్నమెంట్ ఆఫ్ ఇండియా చేతిలో ఉంది కాబట్టి, దానిని లీజ్‌కు ఇస్తారని న్యూస్ పేపర్సులో వచ్చింది. అటువంటిది ఏమీ లేకుండా టోటల్‌గా ఏర్‌పోర్టుప్లేస్, గవర్నమెంట్ ప్లేస్ కలిపి, బేగంపేట స్థలాన్ని ప్రిజర్వ్ చేయాలి. డొమెస్టిక్ ఏర్‌పోర్టు ఫ్యూచర్ నీడ్స్‌కి పనికివచ్చేలా ఎప్పుడు పడితే అప్పుడు సరిపోయేట్లు డిస్టర్బు చేయకుండా కంటిన్యూ చేయడానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ బి.కమలాకర్ రావు : అధ్యక్షా, బేగంపేట ఏర్‌పోర్టును ఇంకో సంవత్సరం ఉపయోగిస్తే బాగుంటుందని, సర్వత్రా సర్వజనీనంగా వచ్చిన డిమాండు. ప్రయాణీకులు ఎంతో ఇబ్బంది పడుతున్నారు. పార్టీలకు అతీతంగా వర్గాలకు అతీతంగా అన్ని వైపుల నుంచి వచ్చిన డిమాండు కనుక గవర్నమెంటు ఇనీషియేట్ తీసుకుని, టెక్నికల్ అగ్రిమెంటు చేసుకున్నారు, అది కూడా మన తెలుగువాడు జిఎంఆర్ కావడం వలన గర్వపడుతున్నాం. పాత గవర్నమెంటు, ఇప్పుడు మా గవర్నమెంటూ కూడా వారికి కావలసిన సదుపాయాలు ఇచ్చాము. ప్రజలు ఇబ్బంది పడుతున్నందున జిఎంఆర్ ఆర్గనైజేషన్ని, సెంట్రల్ గవర్నమెంటుని ఒప్పించడానికి, there cannot be any problem. దీనిని దృష్టిలో ఉంచుకుని గవర్నమెంట్ ఆఫ్ ఇండియాతో మన ఏ.పి. గవర్నమెంట్ ఇనీషియేట్ చేసి జిఎంఆర్ ఆర్గనైజేషన్‌తో ఇంకొక సంవత్సరం ఏదైనా రెవెన్యూ లాస్ ఉంటే, వచ్చే కాలంలో కాంట్రాక్టు పీరియడ్‌ను ఇంకొక సంవత్సరం పొడిగించే ప్రక్రియ పెడితే లాస్ట్ ఇయర్స్‌లో జిఎంఆర్ ఆర్గనైజేషన్‌కి ఇంకా బాగా రెవెన్యూ వస్తుంది, ఇంట్రెస్టుతో సహా ఇంకా ఎక్కువ లాభం వస్తుంది. లాస్ట్ క్లోజింగ్ సంవత్సరం ఇంకో

సంవత్సరం ముందుకి జరిపితే, వాళ్లు కూడా ఒప్పుకుంటారు. ఆ అవకాశం ఉంది. ఆ విధంగా చేయాలని గవర్నమెంటును కోరుతున్నాను.

శ్రీ గండ్ర వెంకట రమణా రెడ్డి : అధ్యక్షా, గౌరవ సభ్యులు అందరూ అంతర్జాతీయ విమానాశ్రయం హైదరాబాదులో వచ్చినందుకు సంతోషం వ్యక్తం చేస్తూనే, ఈ రోజు అది ప్రారంభం కాగానే ప్రయాణీకులు పడుతున్న ఇబ్బందులను ముఖ్యంగా ఇక్కడ నుంచి ఏర్‌పోర్టుకు పోవాలంటే రోడ్డు పరిస్థితులు, ట్రాఫిక్ పరిస్థితుల దృష్ట్యా చాలా సమయం పడుతుంది కాబట్టి, ఇంటర్నేషనల్ ఏర్‌పోర్టును కేవలం ఇంటర్నేషనల్ విమానాలకే వాడుతూ, డొమెస్టిక్ ఫ్లైట్స్ కు బేగంపేటను కొనసాగించాలని సభ యునానిమస్‌గా తీర్మానం చేయాల్సిన అవసరం ఉందని మీ దృష్టికి తెస్తున్నాను.

జిఎంఆర్‌తో చేసుకున్న ఒప్పందం మార్పు చేయడానికి గాని, చట్టాలను మార్పు చేయడానికి గాని అధికారం ఉన్నపుడు ఆ ఒప్పందాన్ని మరొకసారి సమీక్ష చేయాలని కోరుతూ, ఈ రోజు, ఇంతకు ముందు మిత్రులు చెప్పినట్లు, విజయవాడకు పోవడానికి ఫ్లై ట్ కన్నా కూడా రోడ్డు ద్వారానే త్వరగా వెడుతున్నామని, అలాగే బెంగళూరు కూడా అదే పరిస్థితి ఉందని, బెంగళూరులో దిగి రెండు గంటలు మళ్లీ సిటీలోకి రావడానికి టైము పడుతుందని మనవి చేస్తున్నాను. మా డిమాండు ఏమిటంటే, ఈ ఏర్‌పోర్టును కొనసాగించాలని, వాళ్లకు వచ్చే లాసెస్‌ను ఇక్కడ వచ్చేదానికి కన్వర్టు చేసి అయినా చేయాలని, పి.వి. నరసింహారావు ఎక్స్‌ప్రెస్ హైవే పనులు, ఫ్లైవోవర్ పనులు ఇంకా జరుగుతున్నాయి కాబట్టి అది పూర్తి అయ్యేలోగా అంతవరకూ అయినా దీనిని కొనసాగించాలని సభ అంతా యూనానిమస్‌గా తీర్మానం చేయాలని, ప్రజలు ఇబ్బంది పడుతున్నారు కాబట్టి, వారి ఇక్కట్లను తొలగించాలని మనవి చేస్తున్నాను.

శ్రీ జి. తిప్పేస్వామి : అధ్యక్షా, నేను వారితో ఏకీభవిస్తున్నాను. మంత్రి గారున్నారు. పార్టీలకు అతీతంగా ముక్తకం ఠంతో అందరూ డిమాండు చేస్తున్నారు. డొమెస్టిక్ ఏర్‌పోర్టును బేగంపేటలో కంటిన్యూ చేయండి. యునానిమస్‌గా రిజాల్వ్ చేసి, మంత్రిగారు హామీ ఇస్తే బాగుంటుంది.

మ.1.10

శ్రీ మోపిదేవి వెంకటరమణా రావు : అధ్యక్షా, గౌరవ సభ్యులందరూ ప్రస్తావించిన సమస్య ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో కొంచెం ఇబ్బందికరమైంది. శంషాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టుని ప్రిస్టేజియస్‌గా తీసుకొని, ఇంత పెద్ద మేజర్ ప్రాజెక్టుని మూడు సంవత్సరాల్లోపు పూర్తి చేశారు.

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ : డిమాండ్ ఏమిటంటే, బేగం పేట ఎయిర్‌పోర్టు డొమెస్టిక్ ఎయిర్‌పోర్టుగా ఉంచే విధంగా సెంటర్‌కి స్టేట్ గవర్నమెంట్ వ్రాయాలన్నది వారి డిమాండ్.

శ్రీ మోపిదేవి వెంకటరమణా రావు : ఇది పెద్ద ప్రాజెక్టు చేసినప్పుడు కనెక్టివిటీకి సంబంధించి కొంత కాలయాపన జరిగింది. బేగంపేట ఎయిర్‌పోర్టుని డొమెస్టిక్ ఎయిర్‌పోర్టుగా కంటిన్యూ చేయాలని సభ్యులంతా కోరడంజరిగింది. ఇదే విషయాన్ని గౌరవ సభ్యులు దాడి వీరభద్రరావు గారు చెప్పినట్లు పార్లమెంటరీ కమిటి కూడా దీని కనెక్టివిటీని ఫుల్‌ఫ్లెడ్జ్‌గా వచ్చే వరకు ప్రయాణికుల సౌకర్యార్థం బేగంపేట ఎయిర్‌పోర్టుని డొమెస్టిక్ పర్పస్‌కి ఉపయోగించాలని కోరడం జరిగింది. అక్కడ ఉన్న పరిస్థి

తుల్లో జి.ఎమ్.ఆర్. ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టుకి సంబంధించిన మేనేజ్‌మెంట్ వారు, మినిస్ట్రీ ఆఫ్ సివిల్ ఏవియేషన్ వారితో కుదుర్చుకొన్న ఒప్పందం ప్రకారం ఇనాగరేషన్ అయిన సెకండ్ మినిట్ నుండే దీని యాక్టివిటీలు షిఫ్ట్ చేసి జి.ఎమ్.అర్ ద్వారానే నడపాలని ఉన్నప్పటికి అక్కడ ఉన్న స్థానిక సమస్యలను దృష్టిలో పెట్టుకొని కనెక్టివిటీకి కొంత ఇబ్బంది, డిలే కావడం వల్ల ఇబ్బందులు ఎదురయ్యాయి. అవి లేకుండా చేయడానికి గౌరవ ముఖ్యమంత్రి గారు రెగ్యులర్‌గా ప్రతి పదిహేను రోజుల కుఒకసారి కనెక్టివిటీకి సంబంధించిన ప్రోగ్రెస్ విషయమై అధికారులందరితో మానీటర్ చేయడం జరుగుతోంది. ఆ పనులు స్పీడప్ చేస్తున్నారు. బేగంపేట ఎయిర్‌పోర్టు డొమెస్టిక్ సర్వీసెస్‌లో ఉంచాలన్నది పూర్తిగా సివిల్ ఏవియేషన్‌కి సంబంధించింది. ఎయిర్‌పోర్టు ఇనాగరేషన్‌కి వచ్చినప్పుడు కొంత మంది సభ్యులు శ్రీ ప్రఫుల్‌పటేల్, సివిల్ ఏవియేషన్ మంత్రి గార్కి రిప్రజంటేషన్ కూడా ఇవ్వడం జరిగింది. ముఖ్యమంత్రి గార్ని కూడా బేగం పేట నుండి డొమెస్టిక్ సర్వీసెస్ నడిచేట్లు చేయాలని కోరడం జరిగింది. కానీ మినిస్ట్రీ ఆఫ్ సివిల్ ఏవియేషన్ వారితో ఉన్న ఒప్పదం ప్రకారం ప్రస్తుతం అది సాధ్యమయేట్లు కనిపించడం లేదు. యూజర్ ఛార్జీల గురించి సభ్యులు మాట్లడడం జరిగింది. ట్రాఫిక్‌లో కొంత సందిగ్ధత ఉంది. ప్రస్తుత పరిస్థితులో డొమెస్టిక్ పర్సన్ యూజర్స్‌పై యూజర్ ఛార్జీలు వేస్తే తీవ్రమైన వ్యతిరేకత వచ్చే పరిస్థితులు ఉన్నాయి కాబట్టి ప్రస్తుతం ఆ కండిషన్‌ని వారు వాయిదా వేసుకొన్నారు. వెయ్యి రూపాయల సర్వీస్ ఛార్జీలను ఇంటర్‌నేషనల్ ప్యాసింజర్ నుండి విధించడానికి నిర్ణయించడం జరిగింది. బేగంపేట ఎయిర్‌పోర్లుకి సంబంధించిన స్థలం విషయం రాష్ట్ర ప్రభుత్వం చేతిలో లేదు. పూర్తిగా కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన పరిధిలో ఉంది. సందర్భం వచ్చినప్పుడు తప్పకుండా సభ్యుల డిమాండ్ అయిన డొమెస్టిక్ సర్వీసెస్ బేగం పేట నుండి కంటిన్యూ చేయాలన్న దాన్ని మినిస్ట్రీ ఆఫ్ సివిల్ ఏవియేషన్ వారితో, జి.ఎమ్.ఆర్. వారితో మాట్లాడి పరిశీలన చేస్తామని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ పి. సుధాకరరెడ్డి : అధ్యక్షా, ప్రయాణీకులు ఇబ్బంది పడుతున్న దృష్ట్యా, ఇది ప్రభుత్వం తరపున సీరియస్‌గా ఇది ఆందోళనకరమైన సమస్య కాబట్టి, మన కౌన్సిల్ తరపున యునానిమస్‌గా మినిస్ట్రీ ఆఫ్ సివిల్ ఏవియేషన్ వారికి తెలియజేయాలి.

**70 వ నియమం క్రింద సభ దృష్టికి తేబడిన అంశం**

**విషయంః అకాల వర్షాల కారణంగా పంటలు దెబ్బ తిన్న రైతులకు పంట నష్టం చెల్లింపు గురించి**

శ్రీ ధర్మాన ప్రసాదరావు : అధ్యక్షా, (అనుబంధం)

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, నిన్న ఇంత నష్టం జరిగితే న్యూస్ పేపర్స్‌లో 'వరుణ దేవునికి మళ్లీ వందనాలు' అని ప్రకటనలు ఇవ్వడం కరెకా?

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటి ఛైర్మన్ : కూర్చోండి. పేపర్‌ని పట్టుకొని, సభలో మాట్లాడటం సబబుకాదు.

(అంతరాయం)

నోటీస్ ఇవ్వాలి కదా. ఇచ్చారా?

శ్రీ టి.జి. వి. కృష్ణారెడ్డి : అధ్యక్షా, గౌరవ రెవెన్యూ శాఖ మంత్రి గారు, వర్షపాత వివరాలు, వర్షాభావం వల్ల చనిపోయిన వారి సంఖ్య ఇచ్చారు. వ్యవసాయ శాఖ పంట నష్టాన్ని తుది మదింపు చేసే విషయంలో.... భారీ నష్టం ఈ వర్షాల వల్ల ఏర్పడింది. వ్యవసాయ సంబంధిత పంటల్లో నష్టాన్ని మదింపు చేయడానికి, వ్యవసాయ శాఖ వారు కాకుండా రెవెన్యూ శాఖ వారు కూడా ఇందులో పాత్ర వహించి, సరైన లెక్కలు తయారుచేసి సకాలంలో నష్టపరిహారమే కాకుండా ఇన్‌పుట్ కూడా ఇవ్వాల్సిన ఆవస్యకత ఉంది. అది రెవెన్యూ మంత్రి గారు ఇచ్చిన స్టేట్‌మెంట్‌లో పంట నష్టాన్ని మదింపు చేసి ఇచ్చారే కానీ, ఇన్‌పుట్ సబ్సిడీ గురించి వివరించలేదు. దాని గురించి కూడా చెప్పాలని కోరుతున్నాను. పంట నష్టం జరిగింది కేవలం పొలంలోనే కాకుండా, ఉదాహరణకు మొక్క జొన్న, మిర్చి ఆరబెట్టిన ప్పుడు కూడా పంట నష్టం జరిగింది. నేను 21 వ తేదీన గుంటూరు నుండి రావడంజరిగింది. మిర్చి పంట నీళ్లలో తేలియాడుతూ కనిపించింది.

మ. 1.20

అందువల్ల మదింపు చేసేటప్పుడు పంట చేల నుంచి వచ్చి ఆరబెట్టిన దానికి కూడా నష్టపరిహారం చెల్లించాలి. అలాగే, పంట చేలలో ఉన్నదానికి నష్టమే కాకుండా పంట ఆరబెట్టడానికి కూడా నష్టం మదింపు చేయాలి. అలాగే నష్టాన్ని తగ్గించేందుకు సముచితమైన విధానాలపై వ్యవసాయ శాఖ రైతులకు సలహాలు ఇవ్వాలన్నారు, కరక్టే. కాని, వ్యవసాయ శాఖ రైతులకు ఎంత సలహాలు ఇచ్చినా, భారీ వర్షాల మూలంగా కలిగిన నష్టాన్ని ఏ సలహా కూడా పూడ్చలేదు. కాబట్టి, తగిన సమయంలో వెంటనే ప్రభుత్వం వారు స్పందించి, రైతులకు నష్టపరిహారమే కాకుండా ఇన్‌పుట్స్ కూడా ఇవ్వాలని మీ ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ సిద్ధా రాఘవరావు : అధ్యక్షా, ఇటీవల కురిసిన వర్షాల వల్ల ప్రకాశం, కృష్ణా, ఖమ్మం, వరంగల్, కర్నూలు జిల్లాలలో పంటలు మిర్చి, మొక్కజొన్న, వరి, వేరుశనగ, పసుపు, మామిడి విపరీతంగా దెబ్బ తినడం జరిగింది. దానిలో భాగంగా ఈస్టు, వెస్టు గోదావరి జిల్లాలలో వరి పంట నీళ్లలో మునిగిపోయి, రైతులకు ఇబ్బంది కలిగే పరిస్థితి ఏర్పడింది. కృష్ణా జిల్లాలో వరి కోతలు కోసి, పెట్టిన తర్వాత అవి తడిసిపోయి, బాగా కుళ్లిపోయే పరిస్థితి ఏర్పడింది. వెస్టు గోదావరి అప్‌ల్యాండులో మామిడి పంట బాగా దెబ్బ తింది. ప్రకాశం జిల్లా త్రిపురాంతకం మండలంలో ప్యాడీ బాగా దెబ్బ తినడం జరిగింది. ఏది ఏమయినప్పటికీ ఇంతకు ముందు పడిన వర్షాలతో రైతాంగం ఇబ్బందులలో ఉన్నపుడు ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా ప్రకాశం, గుంటూరు జిల్లాలలోని శనగ, వరి పంటలకు సంబంధించి కొనుగోలు చేస్తామని మన ముఖ్యమంత్రి గారు హామీ ఇవ్వడం జరిగింది. కాని ఈ రోజు వరకు ఈ మార్క్‌ఫెడ్‌కు సంబంధించిన వారెవరూ రైతుల వద్ద కొనుగోలు చేసిన పరిస్థితి లేదు. ఏదో విధంగా నారమ్స్ ప్రకారం పోవాలనే పద్ధతిలో పోవడం వల్ల కొనుగోలు జరగక రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. అందువల్ల సంబంధిత గుంటూరు, ప్రకాశం జిల్లాలలో గాని మార్క్‌ఫెడ్ ఆర్గనైజేషను సుమారు ఎన్ని వేల టన్నులు కొన్నారో సంబంధిత మంత్రి గారిని వివరాలు ఇవ్వవలసిందిగా కోరుతున్నాను. అలాగే ఉప్పు కొట్టాలకు సంబంధించి ప్రకాశం జిల్లాలో కూడా వారికి సహాయ సహకారాలు అందిస్తామని, ప్రభుత్వం చెప్పడం జరిగింది. అయినా ఈ రోజు వరకూ కూడా ఎటువంటి సహాయ సహకారాలు అందజేయబడలేదు. ఈ లోపు మళ్లీ అకాల వర్షాలు రావడం,

మిర్చి, వరి, మొక్కజొన్న మామిడి పంటలన్నీ దెబ్బ తిన్నాయి కాబట్టి ప్రభుత్వం వీటన్నింటికి ఎన్యూమరేషను చేయించి, వెంటనే రైతులను ఆదుకుని, నష్టపరిహారం ఏ విధంగా ఇవ్వాలో మంత్రి గారికి తెలియపరచి, ప్రభుత్వం వెంటనే రైతులను ఆదుకోవాలని తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ సిహెచ్. సీతారాములు : ఈ అకాల వర్షాల వల్ల లాభం కన్నా నష్టమే ఎక్కువ కలిగినట్లు అనిపిస్తోంది. కొన్ని లక్షల ఎకరాలలో ఈ పంట నష్టం జరిగినట్లు తెలుస్తున్నది. సుమారు 27 మంది చనిపోయారు. అదీ యాక్సిడెంట్సులో గాని, విద్యుదాఘాతంలో గాని, ఇతరత్రా గాని వారు చనిపోయారని పత్రికలలో వార్తలు వచ్చాయి. అన్నిటికన్నా ముఖ్యమైన విషయం మిరపకాయలు, పల్లీ, వరి ఇవన్నీ చేతికి వచ్చే సమయానికి చేజారిపోయాయి. మిరప కాయలైతే ఏరడానికి సిద్ధంగా ఉన్న సమయంలో పోయాయి. మొత్తం రంగు మారిపోయాయి. నా విజ్ఞప్తి ఏమిటంటే, ఈ రంగు మారిన మిరప, పల్లి, వరి, లేదా ఇతర ధాన్యాలు గానీ అన్నింటినీ ప్రభుత్వమే కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని. అదీ తక్కువ ధరకు కాకుండా ప్రభుత్వం మద్ధతు ధర చెల్లించి, వారి నుంచి కొనుగోలు చేయాలని తమ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

అలాగే ఇప్పుడు చనిపోయిన కుటుంబాల వారికి ఇస్తున్న ఎక్స్‌గ్రేషియా ఇంకా పెంచాలని కూడా తమ ద్వారా కోరుతున్నాను. ఎక్స్‌గ్రేషియాను ఎక్కువ చేయాల్సిన అవసరం కూడా ఉంది. ఈ నష్ట పరిహారం కూడా ఎప్పుడో ఇవ్వడం కాదు. నివేదికలు రావడం గురించి మనకు తెలుసు. అవి రావడానికి చాలా సమయం పడుతుంది. అధికార యంత్రాంగం చాలా డిలే చేసే పరిస్థితి ఉంది. కాబట్టి, డిలే కాకుండా త్వరగా నివేదిక తెప్పించుకుని, నిబంధనల ప్రకారం రైతాంగానికి నష్టపరిహారం ఇప్పించాలని తమ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ రుద్రరాజు పద్మరాజు : అధ్యక్షా, గడచిన నాలుగు రోజులుగా ఈ రాష్ట్రంలో సంభవించిన అకాల వర్షాల వల్ల రాష్ట్రంలో ఉన్న కొన్ని జిల్లాలలో ముఖ్యంగా తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, ప్రకాశం, నెల్లూరు, ఖమ్మం, కరీంనగరు జిల్లాలలో సంభవించిన నష్టాన్ని చూస్తే చాలా బాధాకరంగా ఉంది. అధ్యక్షా, మీకూ తెలుసు రైతాంగం యొక్క ఆవేదన ఏ విధంగా ఉంటుందో. ఆరుగాలం కష్టించి, పని చేసిన రైతు పంట తన చేతికి వచ్చే సమయంలో ఈ అకాల వర్షాల వల్ల కలిగిన నష్టం చేతి వద్దకు వచ్చిన కూడు కోల్పోయిన బాధ వర్ణనాతీతం. ప్రస్తుతం రైతాంగం ఆ విధంగా బాధ పడుతున్నది. ఈ రాష్ట్ర ప్రభుత్వం అటువంటి అకాల వర్షాలు వచ్చినపుడు తక్షణం స్పందించడం సంబంధిత మంత్రి గాని, ముఖ్యమంత్రి గారు గాని, సంబంధిత ప్రాంతాలను పర్యటించి, రైతాంగాన్ని వెన్ను తట్టి, ఈ ప్రభుత్వం ఉందని తక్షణమే దానికి కావలసిన సహాయ సహకారాలను అందించిన ఘనత వారికే దక్కింది. గడచిన రబీలో అటువంటి సంఘటన దృష్టాంతంగా ఉంది. రెండు నెలల క్రితం అదే విధంగా వచ్చిన అకాల వర్షాలకు సంబంధించిన నష్టాలకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ప్యాకేజి ఈ రాష్ట్ర చరిత్రలో, దేశ చరిత్రలో ఎప్పుడూ కూడా రైతాంగానికి నష్టం జరిగినపుడు ఈ విధంగా ప్యాకేజి ఇవ్వలేదని ఈ సందర్భంగా చెప్పడానికి నేను అదృష్టంగా భావిస్తున్నాను. ఇది రైతు ప్రభుత్వం. ఈ ప్రభుత్వం రైతాంగానికి వారి కష్టాలలో పాలు పంచుకున్న ప్రభుత్వము అని మనవి చేస్తున్నాను. ఈనాడు వారికిచ్చిన ప్యాకేజి కూడా ఇంతవరకూ ఎవరూ, ఏ ప్రభుత్వమూ ఇవ్వలేదని తెలియజేస్తున్నాను. సుమారు 7గురు చనిపోయారు. అదే విధంగా 47 వేల హెక్టార్ల పంట భూమి

ఈ అకాల వర్షాల వల్ల నష్టపోయింది అని మంత్రి గారు మనకు చెప్పడం జరిగింది. దీనికి తక్షణమే కావలసిన ఎస్టిమేషను అన్నీ తయారు చేసి, ఎన్యూమరేషను చేయడం ద్వారా వారికి కావలసిన విధంగా ఆర్థిక ఇబ్బందులు లేకుండా చూస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆ తడిసిపోయిన పంటలను రాష్ట్ర ప్రభుత్వం తరఫున మార్క్‌ఫెడ్ ద్వారా కొనడం ద్వారా రైతులకు కొంత ఊరట కలిగించేలా చేయూత నివ్వాలని మనవి చేస్తున్నాను. అలాగే నష్టపోయిన వారికి మరింతగా సహాయం అందించాలని మీ ద్వారా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : అధ్యక్షా, ఇలాంటి కెలామిటీస్ సందర్భంలో ఎక్కడా కూడా ప్రభుత్వాలు నష్ట పరిహారాన్ని ఇవ్వడం లేదు. దేశంలో ప్రపంచంలో ఎక్కడా నష్టపరిహారం ఇవ్వడం లేదు. మన దేశ సాంప్రదాయం ప్రకారం అన్ని రాష్ట్ర ప్రభుత్వాలూ ఇన్‌పుట్ సబ్సిడీ అనేది కొంత ఇచ్చి, వారిని ఆదుకోవడం అనే కార్యక్రమం మాత్రమే జరుగుతోంది. వాతావరణ శాఖ ఈ రోజు కూడా చెదురుమదురుగా అక్కడక్కడ వర్షాలు పడే అవకాశం ఉందని తెలియజేస్తోంది. సభ్యులు నెల్లూరు ప్రాంతం నుంచి, ఈ రోజు ఉదయం కూడా వర్షం పడినట్లు చెబుతున్నారు. ఎన్యూమరేషను వర్క్ వర్షం కొంత తెరిపి ఇస్తే చేయగలుగుతారు. రూల్ 70 లో చాలా పరిమితమైన సమాచారాన్ని మాత్రమే నేను ఇవ్వగలుగుతాను. పూర్తి ఎన్యూమరేషను జరిగిన తర్వాత ఎవరికి ఏమి ఇస్తున్నాము, ఎలా జరిగింది అన్న వివరాలు మరింత డీటెయిల్సు వస్తాయి. లాస్ట్ టైము వచ్చిన భారీ వర్షాల వల్ల నెల్లూరు, గుంటూరు ప్రాంతాలలో ధాన్యాన్ని ఎఫ్‌సిఐ కొనుగోలు చేసింది. కేంద్ర ప్రభుత్వం ఎఫ్‌సిఐకి పర్మిషను కూడా ఇచ్చింది.

మ. 1.30

తరువాత మార్క్‌ఫెడ్ ఇంటర్వెన్షన్ ఎలా ఉంటుందంటే, ప్రతిదీ మార్క్‌ఫెడ్ కొనడానికి కాదు. మార్క్‌ఫెడ్‌ని ఎందుకుపెడతామంటే, ఒక రేటు ఫిక్స్ చేసి, అంతకంటే రేటు పడిపోకుండా నిలబెట్టే కార్యక్రమం మార్క్‌ఫెడ్ చేస్తుంది. మార్క్‌ఫెడ్ కూడా ఈ రాష్ట్రంలో ఉత్పత్తి చేసిన అన్నీ ఆహారపు గింజలు, ఏదైనా సందర్భంలో కొనేంత సత్తువ, శక్తి ఉన్నవికావు. అయితే, ఏదైనా ఒక పర్టికులర్ ప్రొడ్యూస్ మీద మినిమమ్ రేటు ఇచ్చేటువంటి ఇంటర్వెన్షనే జరుగుతుంది. నేడు కూడా ప్రకాశం జిల్లాలో, మనం ఫిక్స్ చేసిన రేటుకంటే, అదనపు రేటుకు వెళ్లుతుంది గనుక, మార్క్‌ఫెడ్ అవసరం లేదు. ఎన్ని కొన్నారు అనేదాని గురించి ఇంకా సంబంధిత మంత్రి ఎప్పుడైనా వేరే సందర్భంలో అడిగితే చెపుతారు. నాదగ్గర దీనికి సంబంధించి సమాచారం లేదుగాని. మార్క్‌ఫెడ్ పని అది. ఎన్ని కొనడం అనేది ముఖ్యం కాదు. ఆ మినిమమ్ ప్రైస్ అనేది నిలబెట్టాలన్న ప్రయత్నమే ఇంటర్వీన్ అవుతూవుంటుంది మార్క్‌ఫెడ్.

తరువాత క్రిష్ణారెడ్డిగారు ఇతర విషయాలు మాట్లాడుతూ అర్జెంటుగా ఇవ్వమని చెప్పారు, అర్జెంటుగానే ఇద్దాము. ఎక్స్‌గ్రేషియాకు సంబంధించి ఎన్యూమరేషన్ కంప్లీట్ అయిపోయిన వెంటనే ఎక్స్‌గ్రేషియా ఇస్తారు. ఇన్‌పుట్ సబ్సిడీస్ కూడా లాస్ట్ టైమ్ కంటే ఈ మూడు సంవత్సరాలలో సి.ఆర్.ఎఫ్ నారమ్స్, కెలామిటీ రిలీఫ్ ఫండ్ నారమ్స్ కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నారమ్స్ మీద రెండుసార్లు గతములో 25 శాతం, 25శాతం ఇంక్రీజ్ చేయడం జరిగింది. లాస్ట్ టైమ్ ప్రకాశం, గుంటూరు ఇతరు ఆరు, ఏడు జిల్లాలు దెబ్బతింటే, నార్మల్‌గా ఆంధ్రప్రదేశ్‌లో ఇంక్రీజ్ చేయడం

జరిగింది. నిజానికి, ఆంధ్రప్రదేశ్‌లో ఉంటే కెలామిటీకి సంబంధించిన నిధులు సరిపోకపోయినా, ఇతర రాష్ట్ర ప్రభుత్వాల నిధుల నుంచి మీటవ్వాలని ముఖ్యమంత్రిగారు డెసిషన్ తీసుకొని పెద్దఎత్తున రైతాంగానికి ఇవ్వడం జరిగింది. అది పంపిణీ కార్యక్రమం బహుశా ఏప్రిల్ ఫస్ట్ నుంచి పూర్తిగా అందరికీ జరుగుతుంది. ఇంకా ఎన్యూమరేషన్ పూర్తి కాలేదు. మిరప ఇట్లాటి పంటలు, సి.ఆర్.ఎఫ్ నారమ్స్‌లో స్పష్టంగా వున్నాయి. 50 శాతం అదనముగా దెబ్బతింటే ఎలా. రైతులకి డిపార్ట్‌మెంట్ ఏమి సలహాలిస్తుందంటే, తప్పనిసరిగా సలహాలు అవసరం. ఇప్పుడు మామిడి కాయ వుంది. మామిడికాయ వర్షం పడితే, నల్లగా అయిపోతుందటి. నల్లగా అయిపోకుండా ఉండడానికి ఫస్ట్‌సైడ్ వెంటనే స్ప్రే చేయాల్సిన అవసరం ఉంటుంది. అందుకోసం అది జరిగిపోయన నష్టం జరిగిపోతే, తరువాత జరిగిన నష్టాన్ని తగ్గించడానికి, డిపార్ట్‌మెంట్ ఎప్పుడూ అవసరం ఉంటుంది.

అలాగే, ఇతర పంటల మీద మిరప విషయాన్ని, ఉన్నటువంటి మార్క్‌ఫెడ్ ఇతర సంస్థలను ఇన్వాల్వ్ చేసి కొనేదానికి exercise చేస్తున్నారు. పూర్తి వివరాలతో వచ్చినప్పుడు, సరైన సందర్భంలో ఇంకా మరిన్ని వివరాలు ఇవ్వగలము, అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నాం. నేను ఒక్కటే చెప్పదలచుకున్నాను. ఇతర రాష్ట్రాలలో ఎక్కడా కూడా కెలామిటీ రిలీఫ్‌కి ఆంధ్రప్రదేశ్ ఇచ్చినంత పెద్దమొత్తం ఎక్కడా ఇవ్వడం లేదు. ఆంధ్రప్రదేశే పెద్దఎత్తున ఇస్తుంది. ఇలాంటి సందర్భంలో అక్కడక్కడ ఒకటీ, రెండూ సంఘటనలు మరచిపోవడం. అక్కడ చేసినటువంటి అధికారులు పొరపాటు చేయడం, ఏదైనా సందర్భంలో అక్కడ ఉన్నవాళ్ల దృష్టికి తీసుకుపోవడం జరిగితే. అవన్నీ కూడా మళ్లీ పరిశీలించి తీసుకుంటాం. అట్లాటివి ఏవైనా ఉంటే, సభ్యులు ఎప్పుడైనా ఆ సంబంధిత జిల్లా కలెక్టర్స్‌కి గాని, లేదంటే ఇక్కడ డిజాస్టర్ మేనేజ్‌మెంట్స్‌కి గాని ఎక్కడ తెలియజేసినా గాని ఇంక్లూడ్ చేసి, నిష్పాక్షికంగా అందరికీ చేయాలనేటువంటి అదేశాలు ఉన్నాయి. కలెక్టర్లందరినీ అలర్ట్ చేశాము, ఎన్యూమరేషన్ వర్క్ జరుగుతుంది. మూడు, నాలుగు రోజులలోనే, పూర్తి సమాచార నివేధిక ప్రభుత్వానికి వస్తుంది. తదుపరి ఆదేశాలు ఇవ్వడం జరుగుతుంది. స్టూడెంట్స్‌కి సంబంధించింది ఒక ఇబ్బంది వచ్చినట్లుగా టీచర్ ఎం.ఎల్.సీలు కొంతమంది ఇప్పుడే మా దృష్టికి తీసుకువచ్చారు. 10 th class ఎగ్జామినేషన్ వ్రాయలేకపోయిన వారికి ఎలాగా అన్నదానిగురించి సంబంధిత మంత్రిగారితో మాట్లాడతాను.

MR.DEPUTY CHAIRMAN: Minister for Co-operation regarding Nizam's Sugar Factory.

వివరణ

నిజాం షుగర్ ఫ్యాక్టరీ అప్పటి జనరల్ మేనేజర్(ఫైనాన్స్) చేసినట్లుగా వచ్చిన అవినీతి చర్యలకు సంబంధించి :

శ్రీ మహ్మద్ ఫరీదుద్దీన్: అధ్యక్షా, నిజాం షుగర్స్ లిమిటెడ్ నాలుగు యూనిట్లు ప్రయివేటీకరణ విషయంలో సభా సంఘం వివిధ అంశాలపై 28 సిఫార్సులు చేసింది. సభా సంఘం చేసిన 5వ నంబర్ సిఫార్స్ లో Senior Transaction Financial Advisor, General Manager Fianance, Nizam Sugars Limited, Managing Director, Nizam Sugars Limited పై కఠిన చర్యలు తీసుకోవలసిందిగా సిఫార్స్ చేసింది. సభాసంఘం చేసిన సిఫార్సులు పరిశీలనలో ఉన్నాయి. అతిత్వరలో చర్య తీసుకోవడం జరుగుతుంది. సభా సంఘం చేసిన 5వ నంబర్ సిఫార్స్ పై తుది నిర్ణయం తీసుకోవడానికి గాను D.G. Vigilance &

Enforcement, Nizamabad Collector, Nizam Sugars Limited, Chief Engineer నివేధికలు పరిశీలించడం జరుగుతున్నది. MLA లు, MLC లు సమర్పించిన వ్రాతపూర్వక విజ్ఞాపనలను నిజాం షుగర్స్ లిమిటెడ్‌కి పంపించడం జరిగింది. సిఫార్స్‌ల పై ప్రభుత్వం ఒక తుది నిర్ణం తీసుకున్న తరువాత సభా సంఘం సిఫార్స్‌లపై తదుపరి చర్య తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ పాల్వాయి గోవర్థన్ రెడ్డిః అధ్యక్షా, మంత్రిగారు ఎంతసేపు సభా సంఘం మీద మేము నిర్ణయం తీసుకునేది ఉన్నది, తీసుకుంటాం అన్నారు. నేను చెప్పేది ఏమిటంటే, ఈ శర్మ he is a criminal. ఇతని విషయంలో కలెక్టర్ చెప్పినాడు, విజిలెన్స్ కమీషన్ చెప్పింది. అందరూ చెప్పిన తరువాత why Government is tolerating him. తరువాత ఇంకొక ఏమింటంటే, ఈ శర్మ, జనరల్ మేనేజర్ ఫైనాన్స్ ఎన్.ఎఫ్.సిలో ఉండేవాడు. రిటైరైపోయిండు, 2002లో బెనిఫిట్స్ తీసుకున్నడు. తరువాత, re-employment ద్వారా M.D N.S.L ఇచ్చినారు, month to month ఇస్తారు. ఈ మంత్ అయిపోతే నెక్ట్స మంత్ ఆర్డర్ ఇస్తారు. ఈ విధంగా మస్టర్ రోల్ ఎంప్లోయి ఈయన. 5 years నుంచి నిజాం షుగర్ ఫ్యాక్టరీలో ఇదేవిధంగా పనిచేస్తున్నాడు. ఈయన పే ఎంత అంటే, నెలకు రూ.25 వేలు. He is the most corrupt employee who caused more than 100 crores loss to the Nizam Sugars Limited Government by giving wrong reports on the finance and evaluation assets. Senior Officers to him were ignored for giving this employment. ఎవరు ఇది చేసిందంటే, the great Banwar Garu. Private party managed his re-employment by the Management he received Rs. 15 lakhs so far from NSL as his pay.

కాబట్టి, హౌస్ కమిటీ రికమండేషన్ నెంబర్ 5 లో చెప్పినారు. విజిలెన్స్ డి.జి, నిజామాబాద్ కలెక్టర్, సి.ఇ, నిజాం షుగర్స్ లిమిటెడ్, వాళ్లు కన్ఫమ్ చేసినారు. Sharma has transferred Rs. 50 Crores equipment to private party without showing this item in the Office list. ఇది ఉంటేగాదా సార్, దాంట్లో చూపించలేదు. No action was taken there so far. కలెక్టర్ గారు, విజిలెన్స్ డి.జిగారు, సి.ఇ గారు చెప్పిన తరువాత కూడా నో యాక్షన్. He is in collusion with a party. He arranges bribe to the Officers from private party, M.D. of NSL or in his pocket. చాలా కాలం ఎం.డి లేనేలేదు అధ్యక్షా. ఎం.డి గారి పోస్ట్ వేయగానే పారిపోవడం. తరువాత అక్కడ ఏందంటే, టెంపరరీ అతను ఎవరో ఉంటారు. ఈవిధంగా only part time M.D ఉండే ఇదివరకు. తరువాత ఈయనకు ట్రాన్సిమిషన్ చేయాలి. He should go to jail, for doing all these illegal things remove him today itself from the service. తరువాత ఇంకొకటి, he has band official records of NSL. ఇంతకంటే దారుణం ఇంకేమి ఉంది. Sharma daily wages fellow executed 75 Crores worth sales deed for transfer of factory four units and 200 acres of land in Bhodan without any authorization. అధ్యాక్షా మీరిక్కడ గమనించాలి, 299 ఆర్టికల్ కాన్స్టిట్యూషన్ ఏమిచెపుతుంది అధ్యక్షా. అంటే Government should authorize somebody. ఇక్కడ ప్రిన్సిపల్ సెక్రటరీ గాని ఎవరూ కూడా ఈయనను ఆథరైజ్ చేయలేదు, only M.D authorise చేసినాడు.

మిష్టర్ డెపూటీ ఛైర్మన్: డిమాండ్ చెప్పండి.

శ్రీ పాల్వాయి గోవర్ధన్ రెడ్డి: అధ్యక్షా, ఇప్పుడు డిమాండ్ చెపుతున్నాను, అతనిని ఇమీడియట్‌గా రిమూవ్ చేయాలి. ఇంకొకటి ఏమిటంటే, జైలుకు కూడా పంపించాలి. నేను ఇంకొకటి కూడా చెపుతున్నాను. తరువాత దీంట్లోనే, మన చిన్నారెడ్డిగారు హౌస్ కమిటీ మెంబర్. ఆ కాలంలో He was also M.L.A. మన గౌరవ మంత్రి గీతారెడ్డిగారికి రెండు ఉత్తరాలు రాసారు. రాస్తే, మంత్రిగారు, రెండు ఉత్తరాలకు కూడా జవాబిచ్చారు. ఏమి చెప్పారంటే, I have received your 2 letters regarding termination of contract services of Mr. M.J.R. Sharma,G.M. Finance NSF and termination of services of Sri G.Krishna Murthy. ఈ విధంగా, ఫైల్లో ఏమి చెప్పారంటే, Not verifying the assets valuation report soon after receipt from the valuers and take corrective steps chapter No.9. దాంట్లో ఏమిచెప్పారంటే, furnishing misleading wrong information to the Government and House Committee in respect of financial assistance of Rs. 238 crores from the Government. The amounts repaid against the said loans to the extent of 163 crores along with the ఇంట్రస్ట్ పే చేసినా, డెలిబరేట్లీ గవర్నమెంట్‌కి చూపించలేదు. రూ.238 కోట్లు రీపేమెంట్ చేయాలని కోరారు. Therefore thus exaggerating the Government assistance from created the bad impression about the Company which is also one of the reason that led to the decision to sell away the company. When the House Committee provided a proforma then only the M.D. N.S.L. furnished the correct information.

మ. 1.40

That is one of the reason that they had taken this decision to sell away the factory. When the House Committee provided a proforma, then only the M.D. submitted the correct information. దాని వల్ల బయటకు వచ్చింది అధ్యక్షా, నిజాం షుగర్ ఫ్యాక్టరీ బ్యాడ్ కండీషన్‌లో లేదు . ఆ రోజున తెలుగుదేశం ప్రభుత్వం నిజాం షుగర్ ఫ్యాక్టరీకి 15, 18 శాతం తీసుకుని అప్పు ఇచ్చారు . *చివరికి ఏం చేశారంటే నిజాం షుగర్ ఫ్యాక్టరీ అప్పు ఉందన్న ఉద్దేశ్యంతోని అప్పు క్రింద బిల్డింగ్ తీసుకున్నారు . తర్వాత ముషీరాబాద్‌లో ఉండే వ్యాల్యూయబుల్ ల్యాండు తీసుకున్నారు . ఈ విధంగా తెలుగు దేశం గవర్నమెంటు నిజాం షుగర్ ఫ్యాక్టరీని ఎన్ని ఇబ్బందులు పెట్టాలో అన్ని ఇబ్బందులు పెట్టింది . తర్వాత ఇంకొక్కటే విషయం చెబుతాను చెరుకు ఉత్పత్తిదారులు మూడు నెలలనుంచి* పేమెంటు ఇవ్వడం లేదు . కేన్ తీసుకుంటున్నారు, వీళ్లు కట్ చేస్తున్నారు, షుగర్ తయారు చేస్తున్నారు, అమ్ముకుంటున్నారు అన్నీ చేస్తున్నారు కానీ 70 కోట్ల రూపాయలు చెరుకు ఉత్పత్తిదారులకు ఇవ్వాలి అధ్యక్షా. తర్వాత 49 శాతం గవర్నమెంటు షేర్ ఉన్నటువంటి షుగర్ కూడా అమ్ముకున్నారు . ఈ విధంగా మేము గవర్నమెంటుకు, సి.యస్ గారికి, సి.యం గారికి లెటర్ పంపినాము . ఇవి కూడా సి.యం గారి దృష్టికి పోకుండా దీనియొక్క సీరియస్‌నెస్‌ను సి.యం గారికి చెప్పకుండా వారిని మిస్‌గైడ్ చేస్తున్నారు . మేం కొంత మంది ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పోయి ముఖ్యమంత్రిగారికి చెప్పిన తర్వాత నిజాం షుగర్ ఫ్యాక్టరీలో ఈ విధంగా ధర్నాలు జరుగుతున్నాయని తెలిసి వారు వెంటనే ఒక ఆఫీసర్‌ను తీసివేసినారు. ఇంకా శర్మ అనే అతన్ని కూడా తీసివేయకుండా మన ప్రిన్సిపాల్ సెక్రటరీ అడ్డం పడుతున్నాడు . కాబట్టి ఇవన్నీ

వీళ్లకు ఇవ్వలేదు కానీ హనుమాన్ జంక్షన్ ఫ్యాక్టరీలో మాత్రం ఈ రోజు వరకు ఒక్క బకాయి లేకుండా పేమెంట్ చేశారు . ఈ విధంగా నిజాం షుగర్ ఫ్యాక్టరీని అన్యాయం చేయడం కాదు గవర్నమెంటును మిస్‌లీడ్ చేస్తున్నారు . కాబట్టి ఇవన్నీ విషయాలు దయచేసి మన మంత్రిగారు నోట్ చేసుకోవాలి . By to-morrow itself, Mr. Sharma should be dismissed from the service. Otherwise, ఈ గవర్నమెంటులో ఉండేటటువంటి కొంత మంది పెద్దలు కూడా వాళ్లతో కుమ్మక్కవుతారని నేను అనుకుంటున్నాను .

SRI K. YADAVA REDDY : Mr. Deputy Chairman, Sir. my senior colleague has covered the whole subject. My specific demand would be that Mr. Sharma, who was appointed after his VRS, as a daily wage employee, according to the norms. He has indulged in such irregularities, he shifted the machinery from the Bodhan Factory to some other unit and he has sold away 200 acres of land from that area. According to the norms, any such major decision, the Government has to authorize some employee to take action. This is as he rightly mentioned , this provision is in the Art,. 299 of the Constitution of India. If the Government authorized him, I have no problem. I want the Minister to clarify whether the Government has authorized Mr.Sharma to take such a major decision. If the Government has not given such an authorisation , it is a clear cut violation of Art. 299. I want the Government to come out with categorical statement whether the Government has authorized him to sell the factory. In case, the Government has not authorised , he should be immediately terminated from service and he should be arrested and sent to jail. This is my specific demand..

SRI B. KAMALAKAR RAO : To further strengthen the case made by my colleagues I would only go back to the Constitution of India which is a Bible, Bhagavat Gita and Khuran to us. I request the concerned authorities to go to the Art. 243 of the Constitution of India. Mr. Sharma who has executed the work is not constitutionally authrorised . He has violated the Constitution, he has disrespected the Governor. In the name of the Governor, he has executed the contract, So, he should be suitably punished. Not only he, who ever has facilitated to contribute such a crime, must also be punished as far as my knowledge goes. I would only request the Government to go into all these things, You were also the Minister for Sugar, please give me more time so that the pointed issues will come out We have been telling these things to the concerned Secretary to Government by loosing our lunch hour by sitting with a lady and explaining all the issues, but nothing has come out. Our clarification is violation of the Constitution, violation of democracy, violation of confidence imposed in the officers. I request the Minister to attend all these things

శ్రీ యస్ .ఇంద్రసేన్ రెడ్డి:- అధ్యక్షా, మన మంత్రి గారిని కోరేదేమిటంటే I would like the Minister to put time limit that within a week or ten days , action would be taken .యాక్షన్ తీసుకుంటారా లేదా అనేది చెప్పాలి, చెప్పనిచో then we the senior congress leaders have to go to Dharna then it will become a regional issue. So, I request the Hon'ble Minister to take action within a week .

శ్రీ మహమ్మద్ ఫరీదుద్దీన్:- అధ్యక్షా, I am not in council hall but I am feeling as if I am in court hall. Regarding Sarma,General Manager(finance) sir, ఈయన ఒక చిన్న ఉద్యోగి . *ఈయనకు అన్ని అధికారాలు లేవు . ఈయనంతట ఈయన మొత్తం ట్రాన్స్‌ఫర్*

*చేయడం, అమ్మివేయడం అంతేకాకుండా sale deed executed by Mr.Sarma on authorization of NSI but not on his own. ఈ డెసిషన్ అనేది క్యాబినెట్ సబ్ కమిటీలో తీసుకోవడం జరిగింది, in the presence of the then C.M చంద్రబాబునాయుడు . సబ్ కమిటీ మీటింగులో నిర్ణయం తీసుకోవడం జరిగింది . Group of Ministers chaired by the then C.M Chandrababu Naidu. ఆ రోజు ఆ నిర్ణయం తీసుకోవడం జరిగింది . 30 కోట్లకు సంబంధించిన* అస్సెట్స్‌ను ఈయన హన్‌మాన్ జంక్షన్‌కు ట్రాన్స్‌ఫర్ చేయడం జరిగిందని చెబుతున్నారు . అధ్యక్షా, వాస్తవంగా ఒక టర్బైన్ అన్‌యూజ్ ఉంటే అటువంటి బర్బైన్‌ను హన్‌మాన్ జంక్షన్‌కు లీజ్‌పైన ఇవ్వడం జరిగింది . పర్ మంత్ 1 లక్ష 9 వేల 620 రూపాయల చొప్పున అది లీజ్‌పై ఇవ్వడం జరిగింది . The decision was taken in the Board of Directors Meeting. ఆ విధంగా ట్రాన్స్‌ఫర్ చేసి లీజ్‌కు ఇచ్చారు. వాళ్లు రెంటు కూడా నెల నెలా రిసీవ్ చేసుకుంటున్నారు . కానీ ఆక్షన్ తీసుకోవడం దానిపైన ఇప్పుడు హౌజ్ కమిటీ రికమండేషన్స్ 28 ఉన్నాయి . విడి విడిగా ఒక్కొక్క దానిపైన యాక్షన్ తీసుకోవాలంటే సాధ్యపడదు . Total in toto there are 28 house committee recommendations. They are under the active consideration of the government , within a short period the Hon'ble C.M will take a decision subject to the out-come of the legal decision.

మ. 1.50

మిస్టర్ డిప్యూటి ఛైర్మన్ : మీరు ఇంకా ఏమైనా అడగాలంటే మీరు ప్రశ్న ద్వారా ఇంకొక రూపములో రండి. అవకాశం ఇస్తాను.

Now the House is adjourned to meet again at 4.30 P.M. today.

(Then the House adjourned at 1.52 P.M. to meet again at 4.30 P.M. on 25.03.2008)

సా.4.30

( సభ సాయంత్రం 4.30 గంటలకు తిరిగి సమావేశమైనది. గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానం వహించారు.)

**ప్రభుత్వ బిల్లులు**

**2008, ఆంధ్రప్రదేశ్ భూ సంస్కరణల (సవరణ) బిల్లు**

**( వ్యవసాయ కమతాలపై గరిష్ఠ పరిమితి )**

**(ఆంధ్రప్రదేశ్ శాసన సభ ఆమోదించిన విధంగా)**

SRI DHARMANA PRASAD RAO: Sir, I beg to move:

"That the Andhra Pradesh Land Reforms (Ceiling on Agricultural Holdings ) (Amendment Bill), 2008 be taken into consideration."

శ్రీ ధర్మాన ప్రసాదరావు:- సార్, ఈ రాష్ట్రంలో 1973లో భూస్వాముల దగ్గర నుంచి మిగులు భూమిని సేకరించి, పేదలకు పంపిణీ చేయాలన్న లక్ష్యంతో తీసుకువచ్చిన చట్టానికి, తెచ్చిన

చిన్న సవరణ. నా ఉద్దేశ్యం, చట్టంలో బీదలకు మిగులు భూములను పంపిణీ చేశాక, పంపిణీ చేసిన భూమి ఎలాట్మెంట్ పొందిన బీదలకు నాడు శిస్తులో మెట్ట భూమికి రూ.1250, పల్లపు భూమి కైతే రూ.3250 సుమారుగా చెల్లించి మాత్రమే టైటిల్ పొందే అవకాశం చట్టంలో ఉంది. ఆనాడు చట్టం అమలు చేస్తున్నపుడు 6 లక్షల ఎకరాల మిగులు భూమిని సేకరించి పంపిణీ చేసే కార్యక్రమం జరిగింది. నాడు పంపిణీ చేసిన లబ్ధిదారులు చెల్లించవలసిన నామినల్ మొత్తం చెల్లించలేని ఆర్థిక స్థితిలో ఉండటం మూలంగా సుమారు 4 లక్షల ఎకరాల భూమికి అధికారులు ఎలాట్‌మెంటు ఆర్డరు అయితే ఇచ్చారు గాని, టైటిల్ డీడ్సు వారికి ఇవ్వలేకపోయారు. అలాంటి సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున భూమిని పేదలకు పంపిణీ చేసి, యజమానులను చేసే కార్యక్రమం రాష్ట్రంలో కొనసాగుతోంది కనుక ఇట్లాంటి భూమికి వసూలు చేస్తున్న నామినల్ మొత్తాన్ని పూర్తిగా రద్దు చేయాలన్న ఉద్దేశ్యంతో రద్దు చేసి, free of cost వారికి టైటిల్ ఇవ్వాలన్న లక్ష్యంతో తీసుకువచ్చిన ల్యాండ్ సీలింగు చట్టానికి సవరణ ఇది.

ఇంకో చిన్న సవరణ. ఈ చట్టం కింద పంపిణీ చేసిన భూమి అనర్హుల చేతికిందకు వెడితే అలాంటి భూమిని రెస్యూం చేసుకోడానికి రెవిన్యూ డివిజినల్ అధికారికి మాత్రమే అధికారం ఉంది. వారి పరిధి విస్తృతం కనుక జాప్యం జరుగుతుంది కనుక కొన్ని సందర్భాలలో ఆర్‌డిఓకి బదులు తహసిల్దారును తీసుకువస్తూ, ఒక చిన్న క్లాజుకు సవరణ చేయడం జరిగింది. చాలా చిన్నది. విశాలమైన ప్రయోజనాలకు సంబంధించింది. సుమారు 3 లక్షల చిల్లర లబ్ధిదారులకు ఈ సవరణ ద్వారా ప్రయోజనం కల్పించే అవకాశం ఉంది. అందుచేత గౌరవ సభ్యులు యధాతథంగా ఆమోదించాలని సభ దృష్టికి తెస్తున్నాను. దీనిని యాక్సెప్ట్ చేయాలని గౌరవ ఛైర్మన్ గారిని కోరుతున్నాను.

శ్రీ దాడి వీరభద్రరావు : సార్, ఈ బిల్లులో ముఖ్యంగా షెడ్యూల్డు కులాలు, తెగలు, బ్యాక్‌వర్డు క్లాసెస్ మొదలైన వారు అన్నారు. బహుశా అందరికీ అనే అభిప్రాయం అయివుంటుంది. కాబట్టి, 3 లక్షల మందికి ఉపయోగం ఉండేలాగా ఈ బిల్లు పనికి వస్తుందని మినిస్టరు గారు చెప్పారు. మంచిదే. కోనేరు రంగారావు గారి కమిటీ సిఫారసు చేసారు, గతంలో ఉండే ఫీజును మినహాయింపు చేసి, ఫీజు లేకుండా వీళ్లందరికీ టైటిల్ డీడ్ ఇచ్చే కార్యక్రమం చేపట్టడం జరిగింది. దాని ప్రకారం ప్రభుత్వం వారు ప్రధానంగా ఫీజును తొలగించడం, రెండవది, అది దుర్వినియోగం అయితే ఆర్‌డిఓ కి బదులుగా తహసిల్దారుకు దానిని రెస్యూం చేసుకునే అధికారం కల్పించడం జరిగింది.

రెండు బిల్సులోనూ అభ్యంతరం పెట్టేవి ఏమీ లేవు. ఈ రెండు బిల్సూ ఆమోదించవలసినవే. బహుళ ప్రయోజనం కలిగిన చట్టంగా ఈ రెండింటినీ మేము ఆమోదిస్తున్నాము. దీనికి టైం బౌండుగా చట్టాలు తెస్తున్నాము తప్ప, ఆ చట్టాలు ఎంతవరకూ అమలు జరుగుతాయో చూడాలి. అధికారులతో ఒక టైంబౌండు అంటే, 3 లక్షల మంది అంటే it is not a small thing. మొత్తంగా వారికి ఒక ప్రోగ్రాం ఇచ్చి, ఇన్ని రోజులకు, ఇన్ని నెలల లోపల అని వారిని మోటివేట్ చేసి, అప్లికేషన్సు వారి చేత పెట్టించి, టైటిల్ డీడ్సు ఇప్పించవలసిన అవసరం ఉంది. పూర్తి స్థాయిలో చేపట్టడానికి మినిస్టరు గారు తగిన చర్యలు తీసుకోవాలి. ముఖ్యంగా ప్రయారిటీస్ అన్నింటినీ తీసుకుని, ఇందులో తహసిల్దార్సు మిస్‌యూజ్ చేసే పరిస్థితి రాకూడదు. ముఖ్యంగా షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగలు ఉన్నాయి. వారి పేరు మీద ఇతరులు ఆ భూములను ఎంజాయ్ చేసే పరిస్థితి చాలా చోట్ల కనిపిస్తోంది.

దానిని ఎగ్జామిన్ చేయాలి. యాక్చ్యువల్‌గా ఫీల్డులో లేకుండా ఉండి, అసలు ఆ మనిషి ఉన్నాడా, ఎంజాయ్ చేస్తున్నాడా లేదా ఆ ప్రాపర్టీని, ఇవన్నీ పరిగణన లోకి తీసుకుని దరఖాస్తు వచ్చింది కదా అని టేబుల్ మీదనే పేరు చూసి, ఇచ్చే పరిస్థితి కాకుండా on ground ఎవరు ఆ వ్యవసాయ భూమిని, హౌస్ సైట్సును ఎంజాయ్ చేస్తున్నారో దానిని తనిఖీ చేసి, ముఖ్యంగా పేద వర్గాల వారు అనుభవిస్తున్నారా లేదా అనేది టైటిల్ డీడ్ ఇచ్చే ముందు చూడాలి. దానికి తగిన గైడ్‌లైన్సు ఎమెండుమెంటుతో బాటు ప్రిపేర్ చేసి, మిస్యూజ్ కాకుండా ఎక్కడా సరైన ఎలిజిబుల్ పర్సన్స్‌కు అన్యాయం జరగకుండా గైడ్‌లైన్సును ప్రిపేర్ చేయాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ జి. తిప్పేస్వామి : అధ్యక్షా, 1973 అగ్రికల్చర్ ల్యాండ్ సీలింగ్ చట్టానికి తీసుకువచ్చిన సవరణను స్వాగతిస్తూ డా. రాజశేఖర రెడ్డి గారి నాయకత్వంలో ప్రభుత్వమే ప్రధానంగా భూ పంపిణీ కార్యక్రమం పెద్ద ఎత్తున ఈ లొసుగులను గమనించి, గతంలో లక్షలాది మంది టైటిల్ డీడ్సు రాని పరిస్థితిలో శిస్తు కట్టలేని పరిస్థితిలో బ్యాంకు నుంచి గాని, ఇతర సంస్థల నుంచి గాని రుణాలు పొందని పరిస్థితిలో ఉంటే, ఈ రోజు డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారు, ధర్మాన ప్రసాదరావు గారు గమనించి అటువంటి సిస్టంను రద్దు చేయాలని, ఈ బిల్లును తీసుకురావడం జరిగింది.

మనకు తెలుసు, భూమి సాగు ఒకరు చేస్తే, పట్టా మరొకరి చేతిలో ఉంటుంది. ఎన్ని జతల చెప్పులు అరిగిపోయినా ఆర్‌డిఓ వద్ద వ్యాజ్యం తేలదు. అందువల్ల ఈ అధికారాన్ని ఆర్‌డిఓ నుంచి తప్పించి, మండల కేంద్రంలో ఉండే తహసిల్దారుకు ఇవ్వడం గొప్ప నిర్ణయం.

సా. 4.40

2007వ సంవత్సరంలో కోనేరు రంగారావు చేసిన సిఫార్సులలో ఒక భాగంగా దాన్ని ఆర్‌డిఓ కోర్టు నుండి తప్పించి తహసీల్దారు స్థాయికి ఇవ్వడాన్ని స్వాగతిస్తున్నాము. ఈ రెండు సవరణలు అత్యంత ప్రాధాన్యమైనవి. ఈ రెండు విషయాలు ప్రభుత్వం గమనించి సిఫార్సులు తీసుకువచ్చినందుకు సమర్థిస్తూ, ఈ బిల్‌కి మద్దతు తెలియజేస్తున్నాను.

శ్రీ సిహెచ్. సీతారాములు : అధ్యక్షా, ఈ రెండు అంశాలు చాలా ఉపయోగమైనవిగా భావిస్తున్నాము. దీన్ని మేము బలపరుస్తున్నాము. అసైన్ చేసిన భూములు ముంపుకు గురౌతున్న సందర్భంలో ప్రైవేటు వ్యక్తులకు ఇచ్చిన డబ్బు, ఈ అసైన్డ్ భూములకు ఇవ్వాల్సిన అవసరం లేదని మేము ఇవ్వమని అధికాయలు మాట్లాడడం జరిగింది. ఈ విషయంలో మంత్రి గారు చెప్పాలి. గవర్నమెంట్ తీసుకొన్న సందర్భంలో, ఇందులో క్లాజ్ బాగానే ఉంది. వారి అభిప్రాయాన్ని కోరే విధంగా డబ్బు ఇచ్చేదగ్గర మాత్రం అధికారులు అభ్యంతరం చెపుతున్నారు. మరి ఇప్పటి నుండి ఎట్లా ఉంటుందనే విషయాన్ని మంత్రి గారు చెప్పాలని కోరుతున్నా ను. కోనేరు రంగారావు కమీషన్ రిపోర్టు అమలు చేస్తామని చెప్పిన విషయాన్ని, అది కూడా ఇంకా తగిన విధంగా కమీషన్ వేయడం కానీ, అమలు చేయడం గానీ అందులో ఇంకా నిర్లక్ష్యం జరుగుతున్న పరిస్థితి ఉంది. ఆ విషయంలో మంత్రి గారు సమాధానం చెప్పాలి. ఈ అసైన్డ్ భూములను మూడు మాసాల్లో ప్రభుత్వం స్వాధీనం చేసుకొని పేద వారికి పంపిణీ చేస్తారా? మూడు మాసాల్లో వాళ్లే స్వయంగా స్వాధీనం చేసుకోకపోతే చట్టపరంగా చర్యలు తీసుకొంటామని గత శాసనసభ సమావేశాల్లో గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పారు. ఆ వివరాలు ఇంతవ

రకు రాలేదు. స్పష్టమైన ప్రకటనా రాలేదు. ఈ విషయంలో కూడా మంత్రి గారు సమాధానం చెపితే బాగుంటుంది. ఈ బిల్‌ని పేదలకు ఉపయోగపడే విధంగా తీసుకువచ్చిందుకు చాలా సంతోషం.

శ్రీ బి. మోహనరెడ్డి : అధ్యక్షా, ఈ బిల్‌ని ప్రవేశపెట్టినందుకు అభినందిస్తున్నాను. భూమి లేని వారికి టైటిల్ డీడ్ ఇవ్వడం, వారి జీవితంలో ఒక మధుర స్వప్నంగా మిగిలి పోతుంది. దీనిని పది సంవత్సరాల వరకు అమ్ముకోకుండా వారు ఉంచుకొనేట్లు కండీషన్ పెడితే ఆ పేద వారు అమ్మకుండా వారే ఇల్లు కట్టుకొడాని కి, సాగు చేసుకోడానికి ఉపయోగించుకొనే విధంగా అమ్మడానికి వీల్లేని పద్ధతిలో చేస్తే బాగుంటుందని కోరుతున్నాను. ఈ బిల్‌ని సమర్థిస్తున్నాను.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : అధ్యక్షా, గౌరవ ప్రతిపక్ష నాయకులు, టైమ్ బౌన్డ్ ప్రోగ్రామ్ ఉండాలని అన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం ఇప్పటికి నాలుగు విడతల భూమి పంపిణీ చేసిన విషయం అందరికీ తెలుసు. ఐదవ విడత కూడా భూమి పంపిణీ చేసే కార్యక్రమాలు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ సవరణల వల్ల లబ్ది పొందుతున్నారో, టైటిల్ డీడ్స్ పొందుతున్నారో, వారికి ఐదవ విడతలో ఇవ్వడానికి ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తోంది. తప్పకుండా ఈ టైటిల్స్ వారికి అతి త్వరలో వీరికి అందించడానికి కార్యక్రమాలు చేస్తామని తెలియజేస్తున్నాను. సీతారాములు గారు, తిప్పేస్వామి, మోహన్‌రెడ్డి గార్లు సలహాలు ఇచ్చారు. సీతారాములు గారు ఈ సవరణలకు సంబంధించి కాకుండా రెండు విషయాలు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం కొంత మందికి ఇంకా క్లారిటీ లేదు. ప్రభుత్వ అవసరాల కోసం, ఇతర ప్రజా ప్రయోజనాల కోసం ఎక్కడైనా అసైన్డ్ చేయబడ్డ భూమిని వెనక్కు తీసుకొంటే on par with private land నష్ట పరిహారం ఇవ్వడం జరుగుతుంది. ఇది ఒక ఆర్డర్ ద్వారా అందరు అధికారులకు, ల్యాండ్ అక్విజేషన్ అధికారులకు కలెక్టర్స్‌కి ఆదేశాలు ఇవ్వడం జరిగింది. చాలా మంది ఇది గమనించ లేదు. ప్రభుత్వం కోర్టు ముందు వాదిస్తుంది కేవలం అసైన్డ్ చేయబడ్డ భూముల్లో ఆ భూములు, ఆ భూములకు సంబంధించిన హక్కులు on par with private land తీసుకొనే విషయాన్ని మీ ద్వారా సభ్యుల దృష్టికి తీసుకువస్తున్నాను. ఇందులో ఇతర అభ్యంతరకరమైన విషయాలు లేవని సభ్యులు చెప్పినందుకు, రాష్ట్ర ప్రభుత్వాన్ని అభినందించినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈ బిల్ పాస్ ంచేయాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

MR.CHAIRMAN: Now the question is:

"That the Andhra Pradesh Land Reforms (Ceiling on Agricultural Holdings ) Amendment Bill 2008 be taken into consideration."

(Pause)

The Motion was adopted and the Bill was considered.

**CLAUSES 2 , 1, ENACTING FORMULA AND LONG TITLE**

MR.CHAIRMAN: The question is :

"That the Clauses 2, 1, Enacting Formula and Long Title do stand part of the Bill".

(Pause)

Motion was adopted and Clauses 2, 1, Enacting Formula and Long Title were added to the Bill".

SRI DHARMANA PRASAD RAO: Sir, I beg to move:

"That the Andhra Pradesh Land Reforms (Ceiling on Agricultural Holdings ) (Amendment) Bill 2008 be passed."

MR.CHAIRMAN: Motion moved. Now the question is:

"That the Andhra Pradesh Land Reforms (Ceiling on Agricultural Holdings ) (Amendment) Bill 2008 be passed."

(Pause)

The motion was adopted and the Bill was passed.

**II. 2008, ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనాల పన్ను విధింపు(సవరణ) బిల్లు (ఆంధ్రప్రదేశ్ శాసన సభ ఆమోదనించిన విధంగా)**

SRI KANNA LAKSHMINARAYANA: Mr. Chairman Sir, I beg to move.

"That the Andhra Pradesh Motor Vehicles Taxation (Amendment) Bill, 2008 be taken into consideration"

MR.CHAIRMAN;- Motion moved. Now the Minister will explain the salient features of the bill.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ : అధ్యక్షా, ఈ బిల్‌లో మూడు భాగాలు ఉన్నాయి. ఫస్ట్ పార్ట్‌కి వచ్చే వరకు ఇంతకు ముందు ట్యాక్సీ కోటా మిస్ యూజ్ అవతోందని ట్యాక్సీ కోటా తీసేసి, ఖరీదు మూడు లక్షలకు పైన ఉన్న వెహికిల్స్‌కి లైఫ్ ట్యాక్స్ క్రిందకు తీసుకు రావడం జరిగింది. దాని తరువాత మూడు న్నర లక్షల ఖరీదు ఉన్న వెహికిల్స్‌లో కూడా మిస్ యూజ్ ఎక్కువగా జరుగుతోందన్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చింది. ట్యాక్సీ కోటా లేకుండా అన్ని లైఫ్ ట్యాక్స్ సిస్టం క్రిందకు తెచ్చేది ఫస్ట్ పార్ట్. తరువాత ఈ రోజు వరకు ఉన్న పాత వెహికిల్స్ బస్స్టాండు దగ్గర రైల్వే స్టేషన్స్ దగ్గర ఎప్పుడో కొను గోలు చేసిన పాత అంబాసిడర్ వంటి వాటి వల్ల ఈ పాత వెహికిల్స్‌కి ఈ పాత సిస్టమ్ కంటిన్యూ చేయా లని ముఖ్యమంత్రి గార్కి వచ్చిన రిప్రజంటేషన్స్‌ని దృష్టిలో పెట్టుకొని ప్రాస్పెక్టీవ్‌గా ఈ రోజు నుండి కొనుగోలు చేసిన వెహికిల్స్‌కి ఇది వర్తించే విధంగా-ఈ బిల్ యొక్క అమెండ్‌మెంట్ ఫస్ట్‌పార్ట్ తీసుకురా వడం జరిగింది. సెకండు పార్ట్‌కి వచ్చే సరికి, ఈ బిల్‌లో నాన్ ట్రాన్స్‌పోర్టు వెహికిల్స్ ఎవరైతే కంపేనీలకు వెహికిల్స్ పర్చేజ్ చేస్తున్నారో వారికి instead of 9% life tax 12% tax చేసేట్లు ఇందులో పెట్టాము. అది సెకండ్ పార్ట్. థర్డ్ పార్ట్‌కి సంబంధించింది చెపుతాను. ట్రాఫిక్ విపరీతంగా పెరిగింది. ఒక్క సింగిల్ ఓనర్ రెండు, మూడు, నాలుగైదు వెహికిల్స్ పర్చేజ్ చేయడం వల్ల మనకు ఉన్న రోడ్డు కండీషన్స్, ట్రాఫిక్ జామ్స్ విపరీతంగా పెరుగుతున్న దాన్ని డిస్‌కరేజ్ చేయడానికి సింగిల్ ఓనర్ more than

one vehicle purchase చేస్తే దానికి కూడా తొమ్మిది శాతం బదులు 12 శాతం వేయాలన్న ఉద్దేశ్యంతో ఈ బిల్ తీసుకురావడం జరిగింది. ఇది చిన్న బిల్ దీనిపైన చర్చ లేకుండా పాస్ చేయాలని గౌరవ సభ్యులను మీ ద్వారా కోరుతున్నాను.

సా. 4.50

Because it is a small bill. నేను మీ ద్వారా గౌరవ సభ్యులను రిక్వెస్ట్ చేస్తున్నాను దీని మీద పెద్ద చర్చ లేకుండా బిల్ పాస్ చేయాలని కోరుతున్నాను .

శ్రీ ఎ. రేవంత్ రెడ్డి:- అధ్యక్షా, బడ్జెట్‌లో ఈ ప్రభుత్వం ఏ రకమైన ట్యాక్స్‌లు పెంచడం లేదు. ప్రజల మీద ఏ మాత్రం పన్ను భారం మోపడం లేదు అని చెప్పడం జరిగింది . కాని మంత్రిగారు దాదాపు 15 కోట్ల రూపాయలను అదనంగా ఈ రాష్ట్ర ప్రజల మీద పన్ను మోపే విధంగా సవరణలో చెప్పడం జరిగింది అధ్యక్షా . ముఖ్యంగా ఒక ఓనర్‌కు రెండు వెహికిల్స్ అనేది ప్రభుత్వం దగ్గర ఎక్కడ నుంచి డాటా ఉందో చెప్పలేదు. ఆ యొక్క డాటా ఏ విధంగా కలెక్ట్ చేస్తున్నారు? ఒకవేళ నాలుగు, అయిదు, ఆరు సంవత్సరాల క్రితం కొనుక్కున్న వాటిని కంప్యూటరైజ్డ్ చేశారా లేదా అనేది కూడా స్పష్టంగా లేదు . ఈ విధంగా చేయడం వల్ల ఇందులో mis-use జరిగే అవకాశం కూడా ఎక్కువ ఉన్నది . కాబట్టి ప్రభుత్వం ఎక్కడినుంచైనా cut of dates పెట్టుకుని తీసుకుంటుందా? ఓనర్‌షిప్ అనేది లేకపోతే పాత రికార్డు అంతా కంప్యూటరైజ్డ్ చేసిన తర్వాత అమలు చేస్తుందా ఎట్లా చేస్తుంది అనేది చెప్పాలి అధ్యక్షా .

రెండవది 9 శాతం నుంచి 12 శాతం పెంచడం అనేది almost 3 శాతం అందరికీ పెంచుతున్నారు . అంటే 3 శాతం ట్యాక్స్ అడీషనల్‌గా all vehicles మీద second additional vehicle ఎవరు కొనుక్కున్నా కూడా పెంచుతున్నారు. ఏ విధమైన కంపెనీలు అయినా, సొసైటీలు అయినా కానీ వీటిని కొనుక్కునే దానిలో include చేయడం అనేది కొంచెం ఇబ్బందికరమైందే అధ్యక్షా. ఎందుకంటే కొన్ని సర్వీస్ ఓరియంటెడ్ ఆర్గనైజేషన్స్ ఉంటాయి . అలా సర్వీస్ ఓరియంటెడ్ ఆర్గనైజేషన్స్‌కు గానీ, అంబులెన్సులు కొనడంలో ఎమర్జెన్సీ సర్వీసు చేసే వాటికి ఏం exemption ఇవ్వకుండా ప్రభుత్వం ట్యాక్స్‌లు వేయడం అనేది సరైంది కాదు. కాబట్టి, ఒకసారి ఈ విషయమై ఆలోచన చేయాల్సిన అవసరం ఉన్నది . సూపర్ లగ్జరీ కార్లకు గానీ హయ్యర్ రేట్సుకు కార్లు కొనుక్కున్న వాళ్లకు ట్యాక్స్‌లు వేస్తే ఫర్వాలేదు కానీ, ఇప్పుడు మీరు చేస్తున్నది అలా వుండటం లేదు. ట్యాక్సీకి మామూలు లైఫ్ టైం కోటా పెట్టారు. ఓనర్సు ఆ విధంగా కొనుక్కున్నప్పుడు వాళ్లకు సర్వీస్ ఓరియంటెడ్ చేసే విధంగా, టాక్సు తగ్గించాల్సిన అవసరం ఉన్నది . ఒక్కసారి మీరు ఈ విషయమై ఆలోచన చేయాల్సిన అవసరం ఉన్నది .

అగ్రికల్చర్‌కు సంబంధించి కూడా రెండవ వెహికిల్ కొనుక్కుంటే more than Rs.3,50,000/- రేటు ఒకవేళ ఉన్నదనుకుంటే , ఇప్పుడు అగ్రికల్చర్ ట్రాక్టర్లకు కూడా దాదాపు రూ.5 లక్షల పైననే రేటు ఉంది . కేవలం సిటీ ట్రాఫిక్‌ను దృష్టిలో పెట్టుకొని, సిటీ అడ్రస్‌లో ఉండే వాళ్ల మీదనే ఈ ట్యాక్స్ లోడ్ చేస్తున్నారు . ఎందుకంటే మంత్రిగారు మాట్లాడుతూ, ట్రాఫిక్ జామ్ అవుతోంది, రోడ్ ట్రాన్స్‌పోర్టు చాలా ఇబ్బందికరంగా వుంది కాబట్టి, ఈ సవరణ తెస్తున్నామని

అన్నారు . ట్రాఫిక్ జామ్‌లు అనేవి కేవలం పట్టణాలలోనే ఉన్నాయి . విలేజెస్‌లో కాని డిస్ట్రిక్ట్ హెడ్ క్వార్టర్స్‌లో కాని ఈ ట్రాఫిక్ జామ్‌లు అనేవి లేవు . హైదరాబాదు, విజయవాడ మరియు విశాఖపట్నం వంటి ప్రాంతాలలోనే ఈ యొక్క ట్యాక్స్‌ను అమలు చేస్తారా? లేకపోతే అన్ని గ్రామాలలో వెహికల్సు కొనుక్కునే వాళ్లకు అమలు చేస్తారా? ఎందుకంటే గ్రామాలలో ట్రాఫిక్‌జామ్ అయ్యే అవకాశం లేదు కదా అధ్యక్షా . కాబట్టి ట్రాఫక్ నారమ్సు అనే ఒక బేస్ పెట్టుకొని టాక్స్ ఏమైనా పెంచుతున్నారా ? లేకపోతే ఏమిటి? అందువల్ల దీన్ని కూడా సరిదిద్దాల్సిన అవసరం ప్రభుత్వానికి ఉందని, ఆ దిశగా ప్రభుత్వం ఒకసారి ఆలోచన చేయాలని కోరుతున్నాను.

శ్రీ టి.జి.వి.కృష్ణారెడ్డి:- అధ్యక్షా, ఈ బిల్లు ముఖ్య ఉద్దేశ్యం 3 లక్షల 50 వేలు ఖరీదుకు తక్కువ ఉన్న వెహికిల్స్ కూడా లైఫ్ టైం ట్యాక్స్‌లోకి తీసుకురావడం. అందులో యూనిఫామిటీ మెయిన్‌టైన్ చేయడంి . ఆ విధంగా యూనిఫామిటీ మెయింటైన్ చేసినప్పుడు ట్యాక్స్ పెంచడమే కాకుండా, క్వార్టర్లీగా ఈ టాక్సు చెల్లిండం కష్టం . కాబట్టి ఒకేసారి లైఫ్ టైం ట్యాక్స్ చెల్లించడమనేది అందరికీ సులభతరమౌతుంది . అంతేకాదు, ఇందులో mis-use కూడా తగ్గుతుంది . ఇప్పుడు ఏవైతే వెహికిల్స్ ఉన్నాయో దీన్ని మళ్లీ టాక్స్ క్రింద కొంత మంది ఉపయోగిస్తూ దీన్ని మళ్లీ లైఫ్ టైం ట్యాక్స్ కట్టకుండా mis-use చేసేటువంటి అవకాశం కూడా తగ్గేటటువంటి అవకాశం ఉంది . అలాగే కంపెనీ owned vehicles, మిగిలినవి non-transport vehicles ఏవైతే ఉన్నాయో వాటిని కుడా యూనిఫామిటీలోకి తీసుకువచ్చేందుకు గాను ఈ బిల్లు ఉద్దేశించబడింది.

మహారాష్ట్ర మరియు మిగతా రాష్ట్రాలలో కూడా institutions, societies, company owned vehicles కు కూడా లైఫ్ టైం ట్యాక్స్ చెల్లిస్తున్నారు . అందువల్ల యూనిఫామిటీ తీసుకు వచ్చి తర్వాత వేరే రాష్ట్రాల నుంచి వచ్చే వెహికిల్స్‌ను కూడా ఈ క్యాటగిరీలోకి తీసుకు వచ్చినట్లయితే బాగుంటుంది. ప్రతి వెహికిల్‌కు లైఫ్ టైం ట్యాక్స్ చెల్లించే అవకాశం కల్గుతుంది . పైగా ఇది ఎక్కువ అమౌంటు కూడా ఉద్దేశించింది కాదు అధ్యక్షా . కాస్టులో 9 శాతం నుంచి 12 శాతంకు ఉద్దేశించినది . రోడ్డుకు స్థలం రాను రాను తగ్గుతోంది, అది మనందరం చూస్తూనే వున్నాం. ఈనాడు ట్రాఫిక్ జామ్‌లు ఎక్కువవుతున్నాయి . రాను రాను రోడ్డులో బండ్లు నిలబడడానికే కష్టమవుతోంది . అలాంటప్పుడు ఒకే ఓనరుకు అనేక బండ్లు వుండకుండా ఉండేందుకు కూడా ఈ బిల్లు ఉద్దేశించబడింది .

ఇప్పుడు ప్రస్తుతానికి registration of vehicles అన్నీ కూడా కంప్యూటరైజ్డ్ అయ్యాయి కాబట్టి ఒక్క వెహికిల్ ఉన్నవారు ఎవరో, రెండు వెహికిల్స్ ఉన్నవారు ఎవరో కనుక్కోవడం అంత కష్టమైన పని ఏమీ కాదు . అది కూడా కంప్యూటరైజ్డ్ చేశారు కాబట్టి ఒక్క వెహికిల్ కంటే ఎక్కువ ఉండే వాళ్లను కూడా ఈ పరిధిలోకి తీసుకురావడమనేది ఎంతైనా ముఖ్యం . ఈ బిల్లును వేరే సభ్యులు చేసిన సూచనలు ఏమీ లేకుండా యధాతథంగా అప్రూవ్ చేయాలని మీ ద్వారా సభ్యులను కోరుతున్నాను .

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణ:- గౌరవ సభ్యులు రేవంత్‌రెడ్డి గారికి వచ్చిన doubt లో it is only for additional vehicle. ఇందులో కంప్యూటరైజేషన్ అంతా జరిగింది . రేపు ముఖ్యమంత్రి గారు

కూడా పైలట్ ప్రాజెక్టు క్రింద three tyre system కూడా మా ఆఫీసులోనే అంతా కంప్యూటరైజ్డ్ చేసి పైలట్ ప్రాజెక్టు క్రింద మీకు కడప, కృష్ణా, హైదరాబాదు three tyre system online services అందించే విధంగా చేశారు . కాకపోతే ఈ బిల్లులోకి వచ్చే సరికి second vehicle in prospective. ఇక నుంచీ పర్చేజ్ చేసే వెహికిల్స్‌ను కంప్యూటరైజ్డ్ చేసి డాటాకు సంబంధించిన విషయం . So, 9% company owned vehicles genral గా company depreciation పరంగా కానీ, ఇంకో దాని పరంగా కానీ income tax లో వాళ్లకు కొంత వెసులు బాటు కలిగే పరిస్థితి వస్తుంది . దీని వల్ల 9%, 12% vehicles non-transport vehicles. ట్రాక్టర్స్‌కు కానీ అంబులెన్సులకు కానీ అప్లికబుల్ అయ్యే పరిస్థితి కాదు . సర్వీస్ ఆర్గనైజేషన్స్ ఉంటే ఎప్పటికప్పుడు మాకు రిప్రజెంటేషన్స్ పెడుతున్నారు అధ్యక్షా . Non-profitable organisations అయి ఉండి వాటికి ఫండింగ్ ఎక్కువ లేకుండా ప్రాఫిట్స్ లేకుండా ఉన్న ఇన్‌స్టిట్యూషన్సుకు tax exemption ఇచ్చే వెసులు బాటు ప్రభుత్వం దగ్గర already ఉంది . అటువంటిది చేస్తున్నాం అధ్యక్షా .

ఆ తర్వాత సెకండ్ వెహికిల్ గురించి అడిగారు . సెకండ్ వెహికిల్ జనరల్‌గా గ్రామాలలో ఎవరూ కూడా కొనే పరిస్థితి కాదు. అన్నీ కూడా పట్టణాలలో కొనేవాళ్లే తప్ప సెకండ్ వెహికిల్ గ్రామాలలో ఒక ఓనర్ రెండు వెహికిల్స్‌ను కొని తిరగడం అంటే మరి రేవంత్ రెడ్డి గారు కొని తిరగాల్సిందే తప్ప 9% టాక్స్ అనేది వాళ్ల ప్రభుత్వంలో ఉండే టాక్స్ అధ్యక్షా . ఇవ్వాళ మేము 9% ను 12% not for all the vehicles second additional vehicles, company owned vehicle, company owned vehicles కూడా అది non-transport vehicles కంపెనీ మేనేజర్సు కానీ, కంపెనీ డైరెక్టర్స్ కానీ, కంపెనీ డ్యూటీ డైరెక్టర్సు కానీ అదే institutions లో ఉండే కాలేజీ సెక్రటరీస్‌కు గానీ, ప్రిన్సిపాల్స్ గానీ వీళ్లందరూ కూడా ఎవరైతే కంపెనీ పేరు మీద, ఇన్‌స్టిట్యూషన్ పేరు మీద కొనుక్కున్న వెహికిల్స్‌కు instead of 9% 12% అన్నారు కానీ మామూలుగా ఉన్న ఓనర్సుకు ఎవరికి కూడా వాళ్ల టైంలో ఎంతైతే 9% ఉందో ఇప్పుడు కూడా అదే 9% continue చేస్తున్నాం . ఈ విషయంలో మాత్రం అడీషనల్ బర్డెన్ ఏం వేయడం లేదు . ఎక్కడైతే కంపెనీ వెహికిల్స్ ఓన్ చేసుకుని ఉన్నాయో, అలాగే ఎక్కడైతే సింగిల్ ఓనర్ సెకండ్ వెహికిల్ కొనడం జరిగిందో, వారు ఆ సెకండ్ వెహికిల్‌కి ఈక్వే 12% టాక్సు కట్టాలని అంటున్నాం తప్ప, స్కూల్ బస్సులకు మరియు ఇతర వెహికిల్స్‌కు ఇది వర్తించదు . Owned vehicles తప్ప non transport vehicles కు ఇది వర్తించదు . అందుకని గౌరవ సభ్యులను మీ ద్వారా బిల్లు పాస్ చేయాల్సిందిగా కోరుతున్నాను .

శ్రీ ఎ. రేవంత్ రెడ్డి:- అధ్యక్షా, గ్రామాలలో సెకండ్ వెహికిల్ కొనలేరు అని మంత్రిగారు అనుకుంటున్నారు కాని కొనే వాళ్లు చాలా మందే ఉన్నారు . నేను గ్రామాలలోనే ఉంటాను మరి నాకు మూడు వెహికిల్స్ ఉన్నాయి అధ్యక్షా . కాబట్టి దానికి క్లియర్ కట్‌గా క్యాటగిరీ ఏమైనా డివైడ్ చేసి మీరు ఏమైనా చేస్తారా? దానికి సంబంధించి ఏమైనా సవరణలు చేస్తారా అని మీ ద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను . అంటే మీరు వాళ్ల స్టేటస్‌ను అంచనా వేయడం, గానీ వాళ్లకు రెండవ వెహికల్ కొనే స్టేటస్ లేదు అని మీరు అనుకోకండి అధ్యక్షా, రెండవ వెహికల్ కలిగి వున్న వాళ్లు చాలా మందే ఉన్నారు . ట్రాఫిక్ జామ్‌ల ఎక్కువగా వున్నాయని, అందుకే మీరు పర్సెంటేజ్ ఆఫ్ ట్యాక్స్ పెంచామన్నారు. ఇది almost 25% of the tax . అంటే 9% ను 12% చేస్తున్నారు. అంటే alsmost 30% enhance చేస్తున్నారు అధ్యక్షా . కాబట్టి 30% tax enhance చేసేటప్పుడు మీరు

దాని మీద రీజనబుల్‌గా ఆలోచన చేసి ఏమైనా సవరణలు చేసే అవకాశం ఉంటే మంత్రిగారిని సవరణ చేయాలని కోరుతున్నాను. ఆ విధంగా సవరణ చేసిన తర్వాత అప్రూవల్ చేయమని మీ ద్వారా కోరుతున్నాను అధ్యక్షా .

శ్రీ టి.జి.వి.కృష్ణారెడ్డి:- Actual గా పేమెంటు తీసుకునేటట్లైతే అధ్యక్షా, Life time tax ఎప్పటికి కూడా మామూలుగా క్వార్టర్లీగా చెల్లించే ట్యాక్స్ కంటే కూడా చాలా తక్కువగా ఉంటుంది . అది క్యాలిక్యులేషన్ చేసి చూడండి . క్వార్టర్లీ ట్యాక్స్ చెల్లిస్తే సంవత్సరానికి కానివ్వండి, పది సంవత్సరాలకు కానివ్వండి, ఇరవై సంవత్సరాలకు కానివ్వండి Life time of the vehicle తీసుకున్నట్లైతే ఎంత పడుతుంది? Life time tax అయితే కాస్ట్ ఎంత పడుతుంది ?

సా. 5.00

అంతేగాని మన సభ్యులు చెప్పినట్లుగా దానికి వచ్చే 3 శాతాన్ని కూడా కలిపి చేసినా గాని లైఫ్ టైమ్ ట్యాక్స్ ఎప్పటికికూడా తక్కువగా ఉంటుందని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

శ్రీ చేరుపల్లి సీతారాములుః అధ్యక్షా, ఈ బిల్లులో తెలివిగా ప్రజల మీద భారము వేసే విధంగా ఉంది. ఎందుకంటే రూ.3.50 లక్షల లోపు ఉన్న వాహనాల మీద, లైఫ్ ట్యాక్స్ వేయడం అనేది ఒకటి. తరువాత సంస్థలు, ఆర్గనైజేషన్స్, కంపెనీలు వీటికి సంబంధించిన వాటిమీద, అది ఒకటికన్నా ఎక్కువ వాహనాలు కొనుగోలు చేసిన వాళ్లమీద పన్నువేయడం అనేది జరుగుతా వుంది. మొత్తం మీద సుమారు రూ.15 కోట్ల అదనపు భారం ప్రజల మీద పడుతుంది. నేను మంత్రిగారిని తమరి ద్వారా అడుగుతున్నాను. ఈ భారం ముఖ్యంగా సంస్థలు, ఆర్గనైజేషన్స్, కంపెనీలు ఇట్లాటి వాటి మీద పడ్డప్పుడు, వీళ్లు ప్రజల మీద వేయకుండా ఎవరిమీద వేస్తారు. రూ.15 కోట్లు మనం పెంచితే, వాళ్లు ఇంకో మూడు రెట్లు వేసుకొని రూ.45 కోట్ల విలువ కలిగిన భారం ప్రజల మీద వేస్తారు. ఆ విధంగా ప్రజల మీద భారాలు పడే పద్ధతి అనుసరించడం అనేది మంచిది కాదు. ఇది ఉపసంహరించుకోవాలని నేను కోరుతున్నాను. నిన్ననే మంత్రిగారు పండుగలు, జాతరలు ఇట్లాటి సందర్భంగా 50 శాతం, 30 శాతం అదనముగా ప్రజల మీద భారాలు వేస్తున్నాం అని చెప్పారు. నేను సమాధానం అడిగితే అబ్బే మీ అందరి మీద పడడంలేదు కదా, సూపర్ డీలక్స్‌ల మీద పడుతున్నది కదా, మామూలు బస్సులకు కూడా సూపర్ డీలక్స్ బోర్డు పెట్టి డబ్బులు వసూలు చేస్తున్నారని చెప్పాము. అనగానే ప్రజలమీద ఎట్లా భారాలు వేయాలి, మనస్సు నొప్పించకుండా ప్రజలను ఎట్లా లాగేసేయాలనే ఆలోచన ఈ బిల్లులో అగుపడుతున్నది. అందుకని ఈ బిల్లును ఉపసంహరించుకోవడం మంచిది. ఈ భారాలను ఉపసంహరించుకోవాలని నేను కోరుతున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీ నారాయణః అధ్యక్షా, సభ్యులు సీతారాములు గారు మూడున్నర లక్షల వెహికల్స్ వరకు లైఫ్ ట్యాక్స్ వరకే మాట్లాడతారని నేను అనుకున్నాను. ఎందుకంటే, కమ్యునిస్టులు ఎప్పుడు కూడా ఉన్నవాళ్ల మీద, సంపన్నుల మీద పన్నులు వేయండి, పేదవాళ్ల మీద కాదు అనే సిద్ధాంతం కాబట్టి. కాని ఇది రివర్స్‌లో వచ్చేటప్పటికీ నాకు ఆశ్చర్యం అయ్యింది. ఎందుకంటే, సంపన్నుల మీద పన్ను వేయడం అనే దానిని వారు వ్యతిరేకిస్తున్నారు అంటే, వారి సిద్ధాంతంలో మార్పు వచ్చిందా? లేకపోతే ఏమిటి? ఒకటి మాత్రం చెప్పగలను, మూడున్నర లక్షల వరకు ట్యాక్స్ కోటా

అనేది, జనరల్‌గా సభ్యులు క్రిష్టా రెడ్డిగారు చెప్పినట్లు, లైఫ్ ట్యాక్స్ కన్నా కూడా, క్వాటర్లీ ట్యాక్సే ఎక్కువ అవుతుంది దాంట్లో ఏమి సందేహం లేదు. జనరల్‌గా వెహికల్ లైఫ్ టైమ్ తీసుకుంటే తక్కువ ఉంటే పరిస్థితి, దానివల్ల, అదనముగా బర్డెన్ పడుతుంది. కాకపోతే ఒకసారే కడతాము గనుక, అదనమైన బర్డెన్ మాత్రం కాదు.

ఎందుకంటే, ఇది చాలామంది ట్యాక్సీ ఖాతా క్రింద తీసుకొని, మిస్ యూజ్ జరగడం, మళ్లా కేసులు రాయడం పట్టుకోవడం, ఎన్‌ఫోర్స్‌మెంట్‌లో కొంచెం ఎక్కువ భాగం కూడా ఆగినప్పుడు own vehicles owner తీసుకొని, ట్యాక్సీ కోటా క్రింద తీసుకొని సొంతవాళ్లు వాడడం జరుగుతుంది. సభ్యులు సీతారాములు గారు ఇది ఎవరైతే కంపెనీ owned vehicles దానికేమి పెద్ద 3 శాతం, దానివల్ల మీరు చెప్పేటంత బర్డెన్ ఉండదు. అందుకని పెద్దగా అదనముగా వచ్చే బర్డెన్ ఏమి ఉండదు గనుక అందుకని నేను మిమ్ములను రిక్వెస్టు చేస్తున్నాను, బిల్లు పాస్ చేయాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ చేరుపల్లి సీతారాములుః అధ్యక్షా, మంత్రిగారు వారి ఇబ్బందులు చెపుతున్నారు సార్, ఆ ఇబ్బందుల పరిష్కారానికి మార్గాలు వెతకాలి గాని, దానికోసం ప్రజల మీద భారాలు వేసే పద్ధతి ఏమి పద్ధతి సార్. మంత్రిగారు అంటున్నారు అది పెద్ద భారం కాదు, లక్ష రూపాయలకు కారు వస్తుంది అని చెపుతున్నారు. సాధరణంగా డబ్బువిలువపడిపోయిన తరువాత కోరుకోవడం సహజం అధ్యక్షా. వస్తున్నటువంటి మార్పులను, టెక్నాలజీని వాడుకోవాలని మేము కోరుకుంటున్నాము. నేడు సెల్ ఫోన్స్ వచ్చినాయి మామూలు సాధారణమైన వ్యక్తులు కూడా వాడుకుంటున్నారు. అది అవసరం కాబట్టి, మేము దానిని వద్దని కమ్యునిస్టులు ఎక్కడ చెప్పలేదే, అభివృద్ధికి వ్యతిరేకంగా ఎక్కడా మాట్లాడలేదే, కాకపోతే లోపాలు, ప్రజల పై భారాలు పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవడంతోబాటు, అభివృద్ధి చేయమని కోరినాము తప్పా, కమ్యూనిస్టులు ఎక్కడా అభివృద్ధికి వ్యతిరేకంగా మాట్లాడలేదు.

మిష్టర్ ఛైర్మన్ః మార్పురాలేదు అంటారు.

శ్రీ చేరుపల్లి సీతారాములుః అధ్యక్షా, ప్రజలకు ఉపయోగపడే మార్పు వచ్చింది, పేద ప్రజలకు ఉపయోగపడే మార్పులు చేసుకుంటున్నాము. ఇబ్బంది కాదు, ప్రజలకు ఉపయోగపడాలని, ఈ మార్పు పేరుతో పెద్దవాళ్లకు లాభం జరిగి, పేదవాళ్లకు నష్టం జరగే పరిస్థితి రాకూడదని మేము కోరుకుంటున్నాము.

శ్రీ ఎ.రేవంత్ రెడ్డి ః అధ్యక్షా, రూరల్ ఏరియా, అర్బన్ ఏరియా క్రింద డివైడ్ చేసి, అర్బన్ ఏరియాకి 12 శాతం వేసినా, కనీసం రూరల్ ఏరియాకి 9 శాతం యధావిధిగా ఉంచమని తమరి ద్వారా మంత్రిగారిని సవరణ చేయమని అడుగుతున్నాను.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణః అధ్యక్షా, రూరల్‌లో వెహికల్ కొన్న వ్యక్తి, రూరల్‌లోనే వెహికల్ వాడతారని నమ్మకం ఏమి ఉంది. ఆయన సిటీకి , టౌన్‌కి రారని, అంతవరకే ఆయనను restrict చేసి, ఇవన్నీ అయ్యేది కాదు. ఫస్ట్ వెహికల్‌కి ఏమి ట్యాక్స్ వేయడం లేదు, అదనముగా రెండవ

వెహికల్ కొనుక్కుంటే అన్నాము తప్పా, దానికి ఇంకా, రూరల్ అర్బన్ అని అంటే, గ్రామంలో వెహికల్ కొన్న వ్యక్తిని నీవు టౌన్‌కి రావద్దయ్య, గ్రామంలోనే ఉండమని ఎట్లా చెప్పగలం.

శ్రీ ఎ.రేవంత్ రెడ్డి : అదనముగా కొన్న వెహికల్స్ మీద వెసులు బాటు కల్పించమని కోరుతున్నాము.

MR.CHAIRMAN: Motion moved. Now the question is

"That the Andhra Pradesh Motor Vehicles Taxation (Amendment) Bill, 2008 be taken into consideration"

(Pause)

The Motion was adopted and the Bill was considered.

**CLAUSES 2 to 5, CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE**

MR.CHAIRMAN:. The question is :

"that the Clauses 2 to 5 Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill".

(Pause)

Motion was adopted and Clauses 2 to 5, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill".

SRI KANNA LAXMINARAYANA: Mr.Chairman Sir, I beg to move:

"That the Andhra Pradesh Motor Vehicles Taxation (Amendment) Bill, 2008 be passed".

MR.CHAIRMAN: Motion moved. Now the question is:

"That the Andhra Pradesh Motor Vehicles Taxation (Amendment) Bill, 2008 be passed".

(Pause)

Motion was adopted and the Bill was passed.

సా. 5.10

**III. 2008, జవహర్‌లాల్‌నెహ్రూ సాంకేతిక విశ్వ విద్యాలయం (సవరణ) బిల్లు**
**(శాసన సభ ఆమోదించిన విధంగా)**

SRI R.CHENGA REDDY:- Sir, I beg to move "that Jawaharlal Nehru Technological University (Amendment) Bill, be taken into consideration".

MR.CHAIRMAN:-Motion moved. Now the Minister will explain the salient features of the bill.

శ్రీ ఆర్. చెంగారెడ్డి:- ఇతర యూనివర్సిటీలు అన్నీ కూడా వారి నియమ నిబంధనలకు అనుకూలంగా లేకుండా వారి ప్రొసీడింగులో ఏదైనా వేరే ఆలోచన చేసినప్పుడు ఆ యొక్క ప్రొసీడింగ్సును రద్దు చేయడానికి ఛాన్సలర్సుకు అధికారం ఉంది . చాన్సలర్ జనరల్గా నోటీసు ఇచ్చి దాన్ని రద్దు చేయడం జరుగుతుంది . కానీ ఈ జవహర్లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీలో ఆ ప్రొవిజన్ లేదు . అందుకనే ఈ అమెండ్మెంట్ ఆ అధికారాన్ని కల్పించుకోవడం ఒకటి , రెండవది ఈ యూనివర్సిటీలో ఎవరైనా అగ్రీవుడు పర్సన్ స్టూడెంట్ కానీ ఎంప్లాయీ కానీ వారికి ఏమైనా అన్యాయం జరిగినప్పుడు వారు అప్పీల్ చేసుకోవడానికి ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్కు అధికారం ఇవ్వబడుతుంది . అందువల్ల It is therefore decided suitably to amend the JNTU Act, 1972 providing the Chancellor powers to analyse the proceedings of the University which are not in accordance with the Act, statue and ordinances after giving notice to the University and a right to appeal to employee or student of the University before the Executive Council University. కాబట్టి ఇది చాలా చిన్న సవరణ. ఈ యూనివర్సిటీస్లో ఉన్నాయి. జవహర్లాల్ నెహ్రూ యూనివర్సిటీలో లేదు కాబట్టి ఈ అమెండ్మెంట్ తీసుకురావడం జరిగింది . దీన్ని అందరు కూడా ఏకగ్రీవంగా ఆమోదిస్తారని నెను ఆశిస్తున్నాను .

శ్రీ పల్లె రఘునాథరెడ్డి:- Sir, జవహర్లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ 1972వ సంవత్సరం 16 వ చట్టం ద్వారా స్థాపించబడింది అని మంత్రిగారు అంటున్నారు . మిగతా యూనివర్సిటీస్లో విద్యార్థికి గానీ లేదా ఎంప్లాయీకి గానీ అన్యాయం జరిగిందని భావిస్తే ఆయన అప్పీల్ చేసుకోవడానికి అవకాశం ఉంది . ఈ జవహర్లాల్ నెహ్రూ టెక్నాలజీ యూనివర్సిటీలో ఈ అవకాశం లేదు, కల్పిస్తామని చెప్పారు. ఇప్పటికైనా దాదాపు 46 సంవరత్సరాలు అయింది . ఇప్పటికైనా ఇదన్నా పెట్టినందుకు we are very happy, మేం పూర్తిగా సమర్థిస్తున్నాం .

శ్రీ రుద్రరాజు పద్మరాజు:- అధ్యక్షా, ఈ జవహర్లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ అమెండ్మెంట్ బిల్లును నేను సంపూర్ణమైన మద్దతు తెలియజేస్తున్నాను . ఈ జవహర్లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ బిల్లుని ప్రవేశపెట్టిన మంత్రివర్యులకు నా సంపూర్ణమైన వద్దతు తెలియజేస్తూ మీరు మిగిలిన జేశంలో ఉన్నటువంటి విశ్వ విద్యాలయాలు చూసినట్లయితే అక్కడ వైస్ ఛాన్సలర్ కానీ సంబంధిత అధికారులు కానీ అక్కడ పని చేసే ఎంప్లాయీస్ మీద కానీ, స్టూడెంట్స్ మీద కానీ ఏ విధమైన చర్య తీసుకోనప్పుడు వారు ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్కి అప్పీలు చేసుకునే అవకాశం అందులో పొందుపర్చబడింది . అక్కడ కక్ష సాధింపు వల్ల కానీ లేకపోతే కొన్ని వేరే కారణాల వల్ల కానీ అక్కడ పని చెస్తున్న ఉద్యోగులు కానీ అక్కడ చదుకుంటున్నటువంటి విద్యార్థుల మీద కొన్ని చర్యలు తీసుకున్నప్పుడు వారికి ఆ హక్కు అందులో పొందుపర్చడం ఎంతైనా అభినందనీయం . కానీ 1972 వ సంవత్సరంలో మరి ఆ సంవత్సరంలో ప్రవేశపెట్టిన జవహర్లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ was established in 1972 according to Act 60. దానిలో ఈ విధమైన ప్రొవిజన్ లేకపోవడం

తదుపరి సుమారుగా మిత్రులు చెప్పినట్లుగా 40 సంవత్సరాల నుంచి ఆ ప్రొవిజన్ లేకపోవడం వల్ల ఆ యూనివర్సిటీలో ఉన్నటువంటి కొంత మంది అధికారులు గానీ, కొంత మంది ఆఫీసర్స్ గానీ సంబంధిత ఉద్యోగుల మీద గానీ విద్యార్థుల మీద గానీ కొన్ని కఠినమైన చర్యలు తీసుకున్నప్పుడు వారు ఎవరికి అప్పీల్ చేయాలనేటటువంటి ఆవేదన చెందుతున్న తరుణంలో ఇప్పటికైనా ప్రభుత్వం గుర్తించి ఈ చక్కని అమెండ్‌మెంట్ దాంట్లో పొందుపర్చడం ద్వారా అక్కడ చదువుతున్న విద్యార్థులకు గానీ ఉద్యోగులకు గానీ రక్షణ కల్పించే విధంగా ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్‌కు అప్పీల్ చేసుకునే విధంగా అవకాశం కల్పించినందుకు ప్రత్యేకంగా నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను . ఈ బిల్లుకు నా పరిపూర్ణమైన మద్దతు తెలియజేస్తున్నాను .

శ్రీ బి. మోహన్‌రెడ్డి :- అధ్యక్షా, ఈ విషయంలో చెంగారెడ్డి గారిని మనసు నిండా అభినందిస్తున్నాను . ఉద్యోగికి ఒక స్టూడెంటుకి అన్యాయం జరిగితే అర్థం చేసుకునే అవకాశం ఉండాలి. ఈ జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీలో లేదు, ఇప్పుడు కల్పిస్తున్నందుకు నేను అభినందిస్తూ దీన్ని బలపరుసుస్తున్నాను .

శ్రీ బి.చంగల్‌రాయుడు :- అధ్యక్షా, ఈ అమెండ్‌మెంట్ అప్పీల్ కల్పించే అవకాశం కల్పించడం అంటే ఎన్నో విధాలుగా బాధ పడుతున్నటువంటి, శిక్షించబడుతున్నటువంటి లేకపోతే అది ఏ విధంగానైతే వాళ్లకు అప్పీల్ పోవడానికి అవకాశం కల్పించడం ప్రజాస్వామ్య వ్యవస్థలో మీరూ న్యాయవాదిగా నేనూ న్యాయవాదిగా మున్సిఫ్ మ్యాజిస్ట్రేట్ కోర్టులో గనుక చ్చుపెట్టి *పై కోర్టుకు అప్పీల్ చేసుకునే విధంగా, ఇలాంటి అప్పీల్ ప్రొవిజన్ తీసుకురావడం అనేది చాలా గర్వించదగ్గ విషయం . ఇది 1972 లో తీసుకువ్చనప్పటికి* కూడా ఇప్పుడు మిగిలిన యూనివర్సిటీస్‌లో ఉన్నటువంటి ప్రొవిజన్ తీసుకువచ్చి ఒక పెద్ద వెసులుబాటును తీసుకువచ్చినటువంటి ఈ గవర్నమెంటు చర్యను సమర్థిస్తూ బలపరుస్తున్నాను .

శ్రీ జి.శ్రీనివాసులు నాయుడు :- 1972 లో 16 వ చట్టం ద్వారా జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వ విద్యాలయం స్థాపించబడి నేటికి 36 సంవత్సరాలు పూర్తి అయ్యాయి . ఇప్పుడు ఈ విధమైన చట్టం చేయడం ద్వారా భవిష్యత్తులో విద్యార్థులకు గానీ ఉద్యోగులకు గానీ తమ ప్రజాస్వామిక హక్కు ద్వారా సంక్రమించిన అధికారాలు వినియోగించుకోవడానికి గానీ తమకు వస్తున్న ఇబ్బందులను ధైర్యంగా వైస్ ఛాన్సలర్ గార్కి తెలియజేసుకొని పాలక మండలి ద్వారా న్యాయం పొందడానికి అవకాశం కల్పించినందుకు రెడ్డిగారి చెంగారెడ్డిగారి ద్వారా మనస్ఫూర్తిగా అభినందిస్తూ గతంలో ఏమైనా కేసులు పెండింగు ఉండి ఇటువంటి అన్యాయమైనటువంటి విద్యార్థులు గానీ, ఉద్యోగులు గానీ పాలక మండలికి అప్పీలు చేసుకోవడానికి లేకపోతే వాళ్లకు కూడా అవకాశం వచ్చేదానికి సవరణలు చేసి ఇవ్వవలసిందిగా మీద్వారా నేను కోరుతున్నాను .

శ్రీ యం.వి.యస్.శర్మ:- అధ్యక్షా, ఈ అవకాశం ఉద్యోగులకు ఈ చట్టం ద్వారా కల్పించడం అనేటటువంటిది ఆహ్వానించదగ్గది . అయితే అదే సమయంలో మొత్తం యూనివర్సిటీ ఉద్యోగులు పాలక మండలిలో అప్పీలు చేసుకునేదే తప్ప పాలక మండలిలో ఒకరిని ఉద్యోగుల తరఫున తీసుకునే దానికి ప్రతిపాదన అనేది చాలా కాలం నుంచి ఉద్యోగ సంఘాలు చేశాయి . దాన్ని ప్రభుత్వం ఈ

సందర్భంగానైనా పరిశీలిస్తుందేమోనని మేం ఆశించాం . ఇప్పుడైనా మంత్రిగారు ఆ విషయం మీద ఏమైనా ప్రకటన చేస్తారేమోనని జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ సెపరేట్ కాబట్టి దీంతోపాటు ఉద్యోగులకు పాలక మండలిలో ఒక ప్రాతినిధ్యం ఉండేదానికి ప్రభుత్వం మైనా సానుకూలంగా స్పందిస్తుందా దాని మీద కూడా ప్రభుత్వం వివరణ ఇస్తే బాగుంటుందని కోరుకుంటున్నాము .

శ్రీ చుక్కా రామయ్య:- అధ్యక్షా, జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ ఏర్పడి ఇంచుమించు 30, 36 సంవత్సరాలు అయింది . అయినా గానీ దీనియొక్క స్వరూపం యొక్క ఫంక్షనింగే మారిపోయింది . అది ఏర్పాటు చేసినప్పుడు అది అఫిలియేటింగ్ యూనివర్సిటీ కాదు . అది యూనిటరీ యూనివర్సిటీ చేయాలని, టెక్నాలజీని డెవలప్ చేయాలనే ఉద్దేశ్యంతోని జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీని తీసుకురావడం జరిగింది . కానీ కాలక్రమేణ అది మామూలు యూనివర్సిటీగా మారిపోయింది . దీని వలన అఫిలియేటింగ్ యూనివర్సిటీకి ఎన్ని లక్షణాలు వచ్చాయో దీనికి కూడా అన్నీ అవకాశాలు ఏర్పడ్డాయి కానీ యాక్ట్‌లో మాత్రం మనం మార్పు చేస్తలేము. కనీసం ఇప్పటికైనా ఒక్క మార్పు తీసుకువచ్చినందుకు నేను వారిని అభినందిస్తాను . కానీ చాలా మార్పులు రావలసి ఉన్నాయి . ఎందుకోసమంటే జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ ఈనాడు 350 కాలేజెస్‌ను అఫిలియేట్ చేస్తున్నది . అయినా కాని దాని మిషినరీ మాత్రం మీకు ఒక్క కాలేజీకి తగినంత మాత్రమే ఉన్నది . కాబట్టి దీన్ని దృష్టిలో పెట్టుకుని స్టాఫ్‌ని పెంచాలి, మోనిటరింగ్ సెక్షన్ పెంచాలి దానియొక్క డైరెక్షన్ యొక్క స్థితిని మార్చవలసి ఉన్నది . కేవలం ఈ యొక్క సవరణతోని పై పూతలు జరుగుతున్నాయి కానీ మొత్తం యాక్ట్ మీరు మార్చనంతవరకు దీని యొక్క వ్యవస్థ మార్పు చెందదని నేను అనుకుంటున్నాను . ఇంకొక సవరణ తీసుకు వచ్చినందుకు నేను అభినందిస్తున్నాను . దీన్ని ఆసరా చేసుకుని మొత్తం యాక్ట్‌ను మీరు మార్చడానికి ఏదైనా కమిటీని వేస్తారని నేను ఆశిస్తున్నాను .

సా. 5.20

శ్రీ దాచూరి రామిరెడ్డి: అధ్యక్షా, మా మిత్రులు చెప్పినట్లుగా ఈ సవరణవల్ల ఇబ్బందులపాలైన ఉద్యోగస్థులకు ఉపయోగం జరుగుతుంది. అంతవరకు నేను కూడా ఈ సవరణను బలపరుస్తున్నాను. సెక్కండ్ అప్పీలు ఎవరికి చేసుకోవచ్చు? కేవలం అప్పీలు చేసుకోవడానికి ఈ కౌన్సిల్‌కు మాత్రమే అధికారం ఇచ్చారు. కానీ ఇప్పుడు వున్నటువంటి పద్ధతిలో అటనమస్ బాడీస్ నిరంకుశంగా వ్యవహారిస్తున్నాయి. అప్పీలు చేసుకునే హక్కు వుంది కాని, దాని మీద ఏమి జరుగుతుందో కూడా తెలియదు కాబట్టి సెక్కండ్ అప్పీలు మళ్లీ గవర్నమెంటుకు కూడా పెట్టుకోవడానికైనా ప్రయోజనం కల్పిస్తే బాగుంటుంది. ఎట్లాగూ అప్పీలుకు మొదటిసారిగా ఓపెన్ చేశారు కాబట్టి, దీని తరువాత అటాక్ జరిగిందని ఎవరన్నా భావిస్తే, మళ్లీ కోర్టుకు పోకుండా గవర్నమెంటుకు ఏమైనా అప్పీలు చేసుకునే విధంగా ప్రయోజనం కల్పిస్తారా?

శ్రీ ఆర్. చెంగారెడ్డి: అధ్యక్షా, సుమారు ఎనిమిది మంది గౌరవ సభ్యులు, సర్వశ్రీ పి. రఘునాధరెడ్డి గారు, ఆర్. పద్మరాజుగారు, బి.చెంగలరాయుడు గారు, బి.మోహన్ రెడ్డిగారు, జి.శ్రీనివాసులు నాయుడు గారు, యం .వి.యస్. శర్మ గారు, చుక్కా రామయ్య గారు మరియు డి.

రామిరెడ్డి గారు తదితరులు మాట్లాడారు. ముఖ్యంగా ఈ సవరణ మిగిలిన యూనివర్సిటీలలో లేదు. ఇప్పుడు ఈ యూనివర్సిటీలో పెట్టడం జరుగుతుందని చెప్పి ముందే చెప్పడం జరిగింది. దీనికి తగినట్టు మిగితా వాళ్లను కూడా దీనిలో చేర్పించి ఎంప్లాయిస్‌గా ఉండే వాళ్లను గాని, యూనివర్సిటీలో వుండే వాళ్లందరిని కూడా దీనిలో చేరుస్తారా అని అడిగారు. ముఖ్యంగా the authorities of the Universityలో Executive Council వుంది. దానిలో Academic Senate, Faculties, Board of Studies such other bodies as may be the status may declare to the authorities of the University. తరువాత Ex-Officio Members కూడా వున్నారు. దీనిలో Vice-Chancellor వీళ్లందరు కూడా వుంటారు. Rector, Secretary to Government, Finance Department, The Director of Technical Education, తరువాత Senior Professors of the University College should to be nominated by the Government. One Principal of the University College to be nominated by the Government. One Principal of the affiliated Colleges to be nominated by the Government. One Teacher from among the Teachers of the University be nominated by the Government. Teachers వాళ్లను కూడా తీసుకోవడం జరిగింది. One Teacher from among the Teachers of Official Colleges if any, nominated by the Government. Four eminent persons representing the Industry, Research Development, Engineering and Technology, Architecture, Fine Arts, Physical and Social Sciences and Public Life etc. are to be nominated by the Government. దీనిలో ముఖ్యంగా the Vice-Chancellor shall be the Chairman of the Council and shall preside over the meeting. కాబట్టి ఎంప్లాయిస్‌గా వుండే వాళ్లను కూడా దీనిలో చేర్చడం జరుగుతూ వుంది. have the Registrar shall act as the Secretary of the Council. The Business of the Council shall be conducted in such a manner and according to such rules and procedure as made from time to time be prescribed by the statute of the University. ఇదంతా ఎందుకు చెబుతున్నానంటే మన గౌరవ సభ్యులు చుక్కా రామయ్య గారు కూడా చెప్పారు. దీనిలో ఎటువంటి ఇబ్బంది జరుగకుండా బాగా యూనివర్సిటి జరిగేటట్టు అందరికి ఆమోదయోగ్యంగా వుండాలి. అందరికి న్యాయం జరగాలని చెప్పి వారు అడిగారు. అందుకే నేను ఇవన్ని కూడా చెప్పడం జరుగుతుంది. No person has become or has been nominated as the Member of the Council as the holder of the particular appointment or Office shall continue to be the member of the Council on the seizing to be the holder of the particular appointment office. ఈ విధంగా ఇవన్ని కూడా ఈ యాక్ట్‌లో రూపొందించబడింది. కాని, ఈ ల్యాప్స్ వుండిన దాని వల్ల అది కూడా సవరణ తీసుకుని వచ్చి ఈ యూనివర్సిటీ ని పకడ్బందిగా చేయడం జరిగింది. చాలా గౌరవ సభ్యులందరూ కూడా దీనిని స్వాగతించారు. వారికి నా హృదయపూర్వకమైనటువంటి ధన్యవాదాలు అర్పిస్తూ దీనిని ఏకగ్రీవంగా ఈ బిల్లు ను పాస్ చేయువల్సిందిగా కోరుతున్నాను.

MR.CHAIRMAN : Motion moved. Now the question is:

"That the Jawaharlal Nehru Technological University (Amendment) Bill, 2008 be taken into consideration".

(Pause)

The motion was adopted and the bill was considered.

MR.CHAIRMAN: Now the Minister for Law and Technical Education will move for passing the bill.

SRI. R. CHENGA REDDY: Sir, I beg to move

"That the Jawaharlal Nehru Technological University (Amendment) Bill, 2008 be passed"

MR,CHAIRMAN: Motion moved. Now the question is

"That the Jawaharlal Nehru Technological University (Amendment) Bill, 2008 be passed"

(PAUSE)

The Motion was adopted and the Bill was passed.

MR.CHAIRMAN: Now the Bill No.2 of 2008

**IV. 2008, ఆంధ్రప్రదేశ్ వైద్య సేవలలోని వ్యక్తుల, వైద్య సేవా సంస్థల (హింస, ఆస్తి నష్టముల నిరోధము) బిల్లు**

**(ఆంధ్ర ప్రదేశ్ శాసన సభ ఆమోదించిన విధంగా)**

SMT.G.ARUNA KUMARI:-Chairman sir, I beg to move:

"that the A.P.Medicare service persons and Medicare service institutions (prevention of violence and damage to property) Bill, 2008 be taken into consideration.

MR.CHAIRMAN:- Motion moved.
Now the Minister will explain the salient features of the bill.

శ్రీమతి గల్లా అరుణ కుమారి: అధ్యక్షా, ఈ మధ్య కాలంలో ఆసుపత్రులను సందర్శించే ప్రజల్లో కొందరు ఆసుపత్రుల ఆవరణల్లోనే పలు సందర్భములలో జూనియర్ డాక్టర్లను మరియు వైద్య సిబ్బందిని బెదిరించడం మరియు వారిపై దాడులకు పాల్పడడం జరిగింది. వాటి మూలంగా హైదరాబాదు పట్టణంలో సాఫీగా అందజేయుబడుతున్న వైద్య సేవలకు ఆటంకం కలిగిస్తూ, జూనియర్ డాక్టర్లు మరియు సిబ్బంది సమ్మె చేశారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో కొద్దిపాటి వ్యవధిలోనే ఒకదాని తరువాత మరొకటి రెండు సంఘటనలు జరిగాయి. ఈ పరిణామాలు వైద్య రంగంలో ఉన్న వారందని ఆందోళనకు గురిచే యడం, వారు తమ నిరసనను తెలియజేయుటకై మరియు విధి నిర్వహణలో ఉన్న వారికి రక్షణ కల్పించవలసిన అవసరాన్ని తెలియజేయుట కొరకు వారందరు సమ్మె చేయడం జరిగింది.

జూనియర్ డాక్టర్లు సమ్మె చేస్తున్న కాలంలో శ్రీ ఎస్.రాజు గారిచే దాఖలు చేయబడిన 2007లోని రిట్ పిటీషన్ నెం . 25954లో గౌరవనీయమైన ఉన్నత న్యాయ స్థానం, ఇతర విషయములతో పాటు జూనియర్ డాక్టర్లకు ప్రభుత్వ సేవకుని హోదా కల్పించుటకై ఓ అధ్యాదేశాన్ని జారీ చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడుతూ, దానిని జారీ చేయుట ఎప్పటిలోగా వీలవుతుందో తెలియజేయమని 13-12-2007 తేదీ నాటి తమ మధ్యకాలీన ఉత్తరువులో సమాచారము కోరడం జరిగింది.

పైన తెలిపిన పరిస్థితి దృష్ట్యా, వైద్య సేవలలో ఉన్న వ్యక్తులపై, అనగా ఆసుపత్రులు, ప్రసూతి గృహములు మరియు నర్సింగ్ హోమ్‌లలో విధి నిర్వహణలో నిమగ్నమై ఉన్నట్టి వైద్యులు, వైద్య విద్యార్థులు, నర్సింగు విద్యార్థులు మరియు ఇతర పారా మెడికల్ సిబ్బందిపై జరిగే దాడులను మరియు ఆయా సంస్థల ఆస్తులను మరియు పరికరములను ధ్వంసం చేయుటనూ నిషేధించుటకు మరియు అలా హింసకు పాల్పడిన వ్యక్తులను కఠినంగా శిక్షించుట కొరకు ఓ అధ్యాదేశాన్ని జారీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. సదరు అపరాధమును సంజ్ఞేయమైనది గాను మరియు జామీనుకు వీలులేనట్టిదిగాను చేయడమైనది. అంతేకాక ఆస్తికి మరియు పరికరములకు వాటిల్లిన నష్టాన్ని అపరాధి నుండి వసూలు చేసుకోవడం జరుగుతుంది.

రాష్ట్ర శాసన మండలి అప్పట్లో అధివేశనావసానమై సమావేశములో లేనందున మరియు పై నిర్ణయములను వెంటనే అమలు చేయాలని నిర్ణయించినందున, గవర్నరు ఆంధ్రప్రదేశ్ వైద్య సేవలలోని వ్యక్తుల మరియు వైద్య సేవా సంస్థల (హింస మరియు ఆస్తి నష్టముల నిరోధము) అధ్యాదేశము, 2007 (2007 లోని 16వ ఆంధ్రప్రదేశ్ అధ్యాదేశము) ను 2007, డిసెంబరు, 18వ తేదీన జారీ చేశారు.

వైద్య రంగంలో వున్న వారి రక్షణకై, వైద్య వృత్తికి నైతిక బలాన్ని పెంపొందించే దిశగా వైద్య సేవల లోని వ్యక్తులు మరియు వైద్య సేవా సంస్థల (హింస మరియు ఆస్తి నష్టముల నిరోధము) అధ్యాదేశము, 2007ను ప్రభుత్వం జారీ చేసింది. ఈ ఆర్డినెన్స్‌ను భారత దేశములోనే మొట్టమొదట మన రాష్ట్రంలోనే తీసుకురావడం జరిగింది. వైద్య వృత్తికి నైతిక బలాన్ని పెంపొందించేదిశగా ప్రజలకు, వైద్యులకు మధ్యన మంచి వాతావరణం పెంచేదిశగా దేశంలోనే మరెక్కడ లేని విధంగా వైద్య రంగం లోని వారి రక్షణ కొరకు ఈ ఆర్డినెన్సును తీసుకురావడం జరిగింది. ఈ ఆర్డినెన్సును ఎంతో సాహసోపేతంగా మరి ఎంతో మంచి హృదయంతో గౌరవ ముఖ్య మంత్రి గారైన శ్రీ వై.యస్.రాజశేఖరరెడ్డి గారు ఈ దేశంలోనే మరెక్కడ లేని విధంగా ఆంధ్రప్రదేశ్‌లో తీసుకురావడం చాలా సంతోషించదగ్గ విషయం . ప్రస్తుతం ఈ బిల్లుపై ఆర్డినెన్స్ మరి స్థానంలో ప్రవేశపెట్టుటకు ఉద్దేశించబడింది. ఇది చాల మంచి ఆర్డినెన్సు. మంచి వాతావరణంలో ఆసుపత్రులలో మరి మంచి వైద్యం జరగడానికి వైద్యులందరూ కూడా సంతోషంగా ఈ వైద్య వృత్తిని చేపట్టడానికి చేసినటువంటి బిల్లు కాబట్టి, గౌరవ సభ్యులందరు కూడా దీనిని మంచి సుహృద్భావముతో ఆదరించి ఈ బిల్లును పాస్ చేయడానికి తోడ్పడాలని కోరుతున్నాను.

సా. 5.30

డా. మసాల పద్మజ : అధ్యక్షా, వైద్య సేవలలో ఉండే వ్యక్తులపై జరిగే హింసలో వైద్య సేవలను అందిస్తున్న సంస్థల ఆస్తులను ధ్వంసం చేయడం నిషేధించడం కోసం ఈ బిల్లును ప్రవేశపెట్టడం చాలా సంతోషం. సంఘంలో ఈ రోజు డాక్టర్లకు ఒక ప్రముఖ స్థానం ఉంది. వైద్యో నారాయణో హరి అన్నారు. డాక్టర్లు పగలనక, రాత్రనక, ఎండనక, వాననక, అహర్నిశలూ పేషెంటు కొద్ది గంటలలో చని పోతాడని తెలిసినప్పటికీ కూడా చివరి నిముషం వరకూ అతడు బ్రతికేలా ప్రయత్నం చేస్తాడు. అటు వంటి డాక్టర్ల మీద ఇటీవలి కాలంలో దాడులు చేయడం ఎక్కువైపోయింది. ఉదాహరణకు నీలోఫర్ హాస్పిటల్, నయాపూల్ హాస్పిటల్ సంఘటనలు. నయాపూల్ హాస్పిటల్ సంఘటన అయితే, చాలా

దారుణం. ఒక పేషెంటు చనిపోతే వాళ్ల బంధువులు మహిళ అయిన ఒక జూనియర్ డాక్టరును చెప్పులతో కొట్టడం, సెలైన్ స్టాండుతో తల పగిలేటట్టు కొట్టడం చాలా దారుణం. నీలోఫర్ హాస్పిటల్‌లో ఒక ప్రజాప్రతినిధి జూనియర్ డాక్టరు మీద దాడి చేశారు. మనకెన్నో చట్టాలున్నాయి. ఐపిసి, సిపిసి వంటివి. ఒక వ్యక్తిని ఇంకొక వ్యక్తి కొడితే కేసు పెడతాం. ఒకరి ఇంటిని, ఆస్తిని ధ్వంసం చేస్తే కేసులు పెడతాం. మరి ఈ ప్రజాప్రతినిధి దౌర్జన్యం చేసి కొడితే అతడిపై కేసు పెట్టడానికి ఎందుకు జంకుతున్నారు? ఆ రోజే సమగ్రమైన చర్యలు తీసుకుని వుంటే ఈ రోజు ఇంతదాకా వచ్చేది కాదు.

ఈ రోజు మనం చట్టాలు చేస్తున్నాం. బిల్లులు పెడుతున్నాం. కాని యాక్ట్యువల్‌గా ఆల్‌రెడీ ఉన్నాయి. ఉన్న చట్టాలను మనం ఎఫెక్టివ్‌గా ఇంప్లిమెంటు చేస్తే చాలు. కొత్త చట్టం తెచ్చారు. సంతోషమే. ఇది కూడా ఎంతవరకూ ఎఫెక్టివ్‌గా ఇంప్లిమెంట్ చేస్తారన్నది సందేహమే.

వైద్య విద్యాసంస్థలలో పని చేస్తున్న రిజిస్టర్డు వైద్య వృత్తిదారులు అని ఉంది. దీనిలో ఇన్‌క్లూడ్ అయిన వాళ్లు ఎవరు? దీని కిందకు ఎవరెవరు వస్తారు? పట్టణాలలో కాదు, గ్రామాలలో ఆర్ఎంపి, పిఎంపి డాక్టర్సు ఉంటారు. మనకందరకూ తెలిసిన ఓపెన్ సీక్రెట్ ఏమిటంటే, గ్రామాలలో డాక్టర్సు సరిగ్గా ఉండరు. డాక్టర్సు కొరత చాలా తీవ్రంగా ఉంది. అటువంటి సమయంలో ఆర్ఎంపి డాక్టర్లే పేషెంట్సును చూసే పరిస్థితి ఉంది. కాని ఫెసిలిటీస్ సరిగా లేక పేషెంటు చనిపోతే, వైద్యుడిపై దాడి జరిగే అవకాశం ఉంది. అందువల్ల వారు కూడా ఇందులో ఇన్‌క్లూడ్ అయ్యారా? స్పష్టంగా చెప్పాలి.

ఇంకొకటి, ఆసుపత్రులలో ఇలాంటి యాక్టు ఒకటి ఉన్నదని అక్కడి వారికి అవేర్‌నెస్ ఉండాలి. అందువల్ల దీనిని గురించి డిస్‌ప్లే పెడితే బాగుంటుందని నా సూచన.

శ్రీమతి సిహెచ్. గంగాభవాని : అధ్యక్షా, సమాజంలో డాక్టర్లకి చాలా గౌరవ స్థానం ఉంది. ఒక మెడిసిన్ చదవాలంటే, దానిలో సీటు రావాలంటే చాలా కష్టసాధ్యమైన విషయం. ఎంతో కష్టంతో అత్యంత శ్రద్ధతో అకుంఠిత దీక్షతో చదివితేనే మెడిసిన్‌లో సీటు వస్తుంది. అనాటమీ పాస్ కావడం చాలా కష్టం. అవన్నీ దాటుకుని డాక్టరవుతాడు. ప్రతి డాక్టరు ఉద్దేశ్యం పేషెంటుకు సేవ చేయాలనే ఒక సద్భావన కలిగిన వారే. అందుకే ఆ కోర్సులోకి వెడతారు. అలాంటి పరిస్థితులలో ఈ రోజు వైద్య విద్యార్థుల మీద, వైద్యుల మీద, ఆసుపత్రుల మీద దౌర్జన్యాలు జరగడం వల్ల వాళ్లలో అభద్రతాభావం పెరిగి, వారంతా నిరాశానిస్పృహలతో ఉన్నారు. నీలోఫర్, నయాపూల్ హాస్పిటల్సులో డిసెంబరులో జరిగిన ఈ సంఘటనల తర్వాత పరిస్థితి ఎలా వుందంటే, భవిష్యత్తులో బిపిసి తీసుకోవడం వ్యర్థం అని, ఎంతో కష్టపడి మెడిసిన్ చదివితే వచ్చే పరిస్థితి ఇదా అనే నిరాశకు పిల్లలు రావడం చాలా దురదృష్టకరమైన విషయం. ఇందాకా సోదరి అన్నట్లు, వైద్యో నారాయణో హరి: అనిపించుకోవలసిన వారు. ప్రతి డాక్టరుకూ ఆత్మతృప్తి అనేది ఉంటుంది. పేషెంటును మంచిగా చూడాలని, ఏ డాక్టరూ కూడా తెలిసి గాని, తెలియక గాని పేషెంటును అలక్ష్యం చెయ్యడు.

ఒక వైద్యుని భార్యగా నాకొక ఎక్స్‌పీరియెన్సు. నిద్రలో కూడా పేషెంటు గురించి కలవరించే అనుభవం చూశాను. అలాంటి పరిస్థితులలో ఈ రోజు వైద్య విద్యార్థుల మీద దాడి చెయ్యడం చాలా దురదృష్టకరమైన విషయం. నాకు కూడా చాలా బాధ అనిపించింది. డాక్టర్సు ఆఖరుకు ఏ పరిస్థితికి వచ్చారంటే, మా డిగ్రీలు చింపేసుకుంటాం, మేమింక చేయలేం అనే పరిస్థితులు ఉంటే, ముఖ్యంగా

నయాపూల్ లో ఆమె చాలా చిన్న అమ్మాయి. ఆమెకు దీనితో ఎలాంటి సంబంధమూ లేదు. ఆమెను సెలైన్ తీసుకుని కొడితే నుదుటి మీద రక్తం కారింది. చూసిన వారికి హృదయం ద్రవించిపోయింది.

ఇటువంటి విషయాలలో డాక్టరు అయిన మా ముఖ్యమంత్రి గారు స్పందించి, అలాగే మా సోదరి గల్లా అరుణ కుమారి గారు దేశంలో ఎక్కడా లేని విధంగా ఆర్డినెన్సు ను తీసుకువచ్చినందుకు మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. అదే విధంగా హాస్పిటల్సులో డాక్టరు మీద, నర్సులు, ఇతర సిబ్బంది పైన దాడులు చేసిన వారి మీద బెయిలు కూడా రాకుండా పకడ్బందీగా ఆర్డినెన్సు తేవడం చాలా చక్కని చర్య కనుక ఈ బిల్లును మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను.

డాక్టర్లు ఉద్యమం చేసిన ఆ పరిస్థితులలో శ్రీమతి గల్లా అరుణ మంత్రి కావడం, రాష్ట్ర వ్యాప్తంగా వారు సమ్మె చేయడం వల్ల హాస్పిటల్సులో విపత్కర పరిస్థితులు ఏర్పడటంతో వారు ముఖ్య మంత్రి గారిని ఒప్పించడం, వారు కూడా సహృదయంతో అంగీకరించి బిల్లును ప్రవేశపెట్టడం, పైగా వాళ్లు చేసిన డ్యామేజిని వాళ్ల నుంచే వసూలు చేసేలా చక్కని బిల్లును తెచ్చినందుకు, ఈ బిల్లును సమ ర్థిస్తున్నాను.

శ్రీ బి. చెంగల్రాయుడు : అధ్యక్షా, వైద్య చరిత్రలోనే ఇది ఒక నూతన అధ్యాయం. బాధతో, కడుపు నొప్పితోనో, పంటి నొప్పితోనో వచ్చిన వ్యక్తికి వైద్యం చేసి, ఆనందంగా ఇంటికి పంపించే వ్యక్తి డాక్టరు. ఇంతకు ముందు సోదరి చెప్పినట్లు వైద్యో నారాయణో హరి: న్నారు. ఇక్కడ డాక్టరు విష్ణువు పాత్ర వహిస్తున్నాడు. He is a protector. He is a creator. Destroyer. ఇక్కడ వైద్యుడు ప్రొటెక్టర్ స్థానంలో ఉండి, మానవాళి మనుగడకు తాను చేస్తున్న కృషికి ప్రతిఫలంగా ఈ మధ్య కొందరు చేసిన దౌర్జన్యాలను చూసి చలించిన ప్రభుత్వం చట్టాలకు సవరణలు తెచ్చింది. డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారు, మంత్రి గల్లా అరుణ గార్లను అభినందించవలసిన విషయం అని తెలియజేస్తు న్నాను.

దీనికి ముందు ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు మెడికల్ కేర్ ఎస్టాబ్లిష్మెంట్ అండ్ రిజిస్ట్రేషన్ యాక్టు, 2002 లో హాస్పిటల్‌లో గాని మనిషి చనిపోతే ఆ వైద్యుడికి 7 సంవత్సరాల శిక్ష ఉండేది. దానిని ప్రవేశ పెట్టింది 2002 లో అని మనకు తెలుసు. ఇప్పుడు ఏదైనా కాస్తంత నెగ్లిజెన్సు పార్టు ఉంటే ఉండవ చ్చును గాని, మోటివ్ ఏమీ ఉండదు. డాక్టర్ తన వంతు కృషి చేస్తున్నప్పటికీ, ఉదాహరణకు ఒక విషయం చెప్పదలచుకున్నాను.

ఈనాడు సినిమాల ప్రభావం మనుష్యుల మీద చాలా ఉంది. ఈ చేతితో రక్తం తీస్తూ, పక్కనే మరొకడికి రక్తం ఎక్కిస్తూ వుంటారు. ఫ్రిజ్‌లోంచి తీసిన రక్తాన్ని నార్మల్ టెంపరేచర్ వరకూ తెచ్చే వరకూ ఆపి, బ్లడ్ ఎక్కించవలసిన పరిస్థితి ఉంటుంది. ఈ బ్లడ్ సక్రమంగా ఎక్కించి వుంటే, నా బిడ్డ బ్రతికేది అంటూ ఒకామె రోదన. ఇంకొకాయన వచ్చి, హాస్పిటల్ అద్దాలు పగలుకొట్టడం. సినిమాలలో హీరో రక్తం ఇస్తూ వుంటే, హీరోయిన్ తీసుకుంటూ వుంటుంది. ఇలాంటి సీన్లు చూసి చూసి, ప్రాక్టిక ల్‌గా కూడా రియల్ లైఫ్‌లో ఇలాగే ఉంటుందనుకుని ఇలాంటి గొడవలకు పూనుకుంటున్నారు. సిని మాలలో కొట్టినట్లే కొడుతున్నారు. మొన్న విశాఖపట్నం కె.జి.హెచ్.లో గాని, ఇక్కడ గాంధీ మెడికల్

కాలేజీలో గాని, తిరుపతి హాస్పిటల్‌లో గాని, నీలోఫర్లో గాని డాక్టర్సు దెబ్బలు తిన్నాక తమ బిడ్డలను మెడిసిన్ చదివించడానికి తల్లిదండ్రులు వెనుకంజ వేస్తున్నారు. ఊపిరుంటే ఉలవకాయలు అమ్ము కుని బతకొచ్చు, డాక్టరు పని మాత్రం చేయలేము అనుకుంటున్నారు. డాక్టర్సు కొరత పెరిగింది.

ఒక గౌరవ సభ్యుడు : ఉలవ కాయలా ఉప్పా అమ్ముకునేది?

శ్రీ బి. చెంగల్రాయుడు : సముద్రం పక్క నున్న వాళ్లు ఉప్పు అమ్ముకుని అంటారు. మేము రాయలసీమలో ఉలవలమ్ముకుని అని అంటాం.

సా. 5.40

ఇక్కడ పనిచేస్తున్న డాక్టర్లు, జూనియర్, సీనియర్, స్టూడెంట్ డాక్టర్స్, నర్సులు, స్టూడెంట్ నర్సెస్, ప్యారామెడికల్ స్టాఫ్ వీరంతా దీంట్లో బాధితులే. సిస్టర్ అని పేరుపెట్టి పిలిస్తే, మనం తెలుగులో అక్కో, చెల్లెలో అని పిలిచేవారం. చెంపపెట్టున చెళ్లు మని వేసే పరిస్థితులు నేడు వారికి ఉన్నాయి. వారు చేస్తున్న పని, ఊరు కానీ ఊరు వదులుకొని ఇక్కడకు వచ్చి, ఇక్కడ చదివి, ఇక్కడ పనిచేస్తున్న వారికి కూడా దెబ్బలు పడుతున్నాయి. ఇది ధర్మమా? దీనిని నిరోధించడానికి ఒక మంచి చట్టాన్ని సవ రణ తీసుకు వచ్చారు. డాక్టర్స్‌పై జరుగుతున్న ఈ అలజడులను అరికట్టడానికి, చట్టసవరణ తీసుకు రావడం గుర్తించదగిన విషయమని తెలియజేస్తున్నాను.

హాస్పటల్స్‌లో కాలక్రమేణా జరుగుతున్న పరిణామాల దృష్ట్యా, డాక్టర్లకు రక్షణ కల్పించాలన్న ఆవశ్యకతను దృష్టిలో పెట్టుకొని, స్వయంగా డాక్టరైన మన ముఖ్యమంత్రి గారు ఈ సవరణను చేసిన ప్పుడు చాలా ఆనందించాము. డాక్టర్లు వారి హక్కుల నిమిత్తం హంగర్ స్ట్రైక్స్‌లోనో, స్ట్రైక్ అనో పార్టిసి పేట్ చేస్తుంటే, పేషంట్స్‌కి ఇబ్బంది కల్గిస్తుంటె, హైకోర్టు ఇచ్చిన డైరెక్షన్ ప్రకారం, మంత్రి గారు ఇచ్చిన సమాచారం ప్రకారం, హై కోర్టు ఇచ్చిన డైరెక్షన్‌ని ప్లేజ్ చేయడానికి, డాక్టర్లకు ప్రొటెక్ట్ చేయడానికి ఈ చట్ట సవరణ చేసినందుకు మంత్రిగార్ని అభినందిస్తున్నాను. ఇంతకు ముందు చట్టం చేసినప్పుడు, ఆరోగ్య శాఖ మంత్రిగా రోశయ్య గారు ఉన్నారు. డాక్టరు జైలుకి వెళ్లరాదు, డాక్టర్లకు శిక్ష పడరాదని ముఖ్యమంత్రి గారు, పెద్దలు రోశయ్య గారు ఇద్దరు కూర్చొని ఆ చట్టాన్ని పూర్తిగా తొలగించే విధంగా చేశారు. ఇప్పుడు ఎవరైతే ముద్దాయి అని అంటున్నారో, డాక్టర్‌పై చేయి చేసుకొనే వారికి ఈ చట్టం ద్వారా మంచి రక్షణ కలుగుతుందని తెలియజేస్తున్నాను. డాక్టరు స్టెతస్కోప్ ఉంటే ఆనందం అను కొంటాడు. చేతిలో సిరెంజ్ ఉంటే రోగం నయం చేస్తాను అనుకొంటాడు. కానీ ఈనాడు డాక్టర్లు వారి రక్షణ నిమిత్తం హోం మంత్రిని రివాల్వర్ ఇవ్వమని కోరుకొంటున్నారు. లేకపోతే మాకు సెక్యూరిటీ ఇవ్వండని కోరుకొంటున్నారు. మేము హాస్పటల్‌కి వెళ్లాలంటే, మీకు మల్లేనే మాకు సెక్యూరిటీ ఇవ్వండి అని అడుగుతున్నారు. ఇవన్నీ మనం పేపర్స్‌లో చూశాము. ఇటువంటి పరిస్థితుల్లో డాక్టర్స్‌కి రక్షణ కల్పించడం చాలా చాలా ధర్మమైన విషయం. ఈ విషయంలో కాగ్నిజబుల్ అండ్ నాన్ బెయిలబుల్....

(అంతరాయం)

కొన్ని చోట్ల డాక్టర్స్ సరిగా డ్యూటీకి రావడం లేదని అంటారు. కొందరు అంటారు ఉపాధ్యాయులు బడికి సరిగా రావడం లేదని అంటారు. మీవల్ల 10% బళ్లు మూసేశామని అంటారు. ఎక్కడైనా మంచి ఉంటే మనం మంచిని తీసుకొందాము. ప్రతి చట్టంలోను ఎక్కువ పాళ్లు ఉన్న మంచిని తీసు కొందాము, తక్కువ పాళ్లు ఉన్న చెడుని వదిలేద్దాము. ఇక్కడ మనం మంచిని తీసుకొందాము. ఈ చట్టాన్ని బలపరుస్తున్నాను.

శ్రీ విట పు బాల సుబ్రహ్మణ్యం : అధ్యక్షా, వైద్యం వృత్తి పట్ల కానీ, ఆ వృత్తిని కాపాడే విష యంలో ఎవరికీ భిన్నాభిప్రాయలు ఉండాల్సిన అవసరం లేదు. ఈ బిల్లు వచ్చిన నేపద్యం మాత్రం పరిశీ లించాల్సి ఉంది. ఎందుకు నీలోఫర్, నయాపూల్, కింగ్ జార్జ్ వంటి ప్రభుత్వ ఆసుపత్రులపై మాత్రమే దాడులు జరుగుతున్నాయి. ఈ రాష్ట్రంలో ఉన్న కార్పోరేటు ఆసుపత్రులపై, ప్రైవేటు ఆసుపత్రులపై ఎందుకు దాడులు జరుగలేదు.ఈ దాడులకు మాత్రమే ఎందుకంత రికగ్నిషన్ ఇచ్చి, ఇస్యూ తీసుకురా వాల్సిన పరిస్థితి వచ్చింది. నీలోఫర్ ఆసుపత్రిపై దాడి చేయడం, అందునా ప్రజా ప్రతినిధులే దాడి చేయడం బాధాకరమైన విషయం. అదే సందర్భాన్ని ఆసరాగా తీసుకొని, వారికి రక్షణ కావాలి అని ప్రజాభిప్రాయం ఒకవైపు వారికి అనుకూలంగా మారుత్ను సందర్భంలో, వెంటనే ప్రైవేటు డాక్టర్లు అందరూ సమ్మె చేసీ, సమ్మె చేస్తున్నట్లు అనిపించుకొని,ఈ ఆర్డినెన్స్ తీసుకురావడంలో వారి పాత్ర కుడా వారు పోషించారు. ఇప్పుడు ప్రభుత్వాసుపత్రులకే కాకుండా, మొత్తం ప్రైవేటు ఆసుపత్రుల డాక్ట ర్లకు కూడా ఈ సూత్రం వర్తింపచేసే విధంగా ఇది వచ్చింది. బాగానే ఉంది. సమాజంలో వృత్తి గౌరవ ప్రదమైనంత మాత్రానా, ఆ సమాజంలో ఉన్న పరిస్థితులను బట్టి మాత్రమే గౌరవాలు ఉంటాయి. ఈ రోజు అందరూ అవునన్నా, కాదన్నా వైద్యం పెద్ద వ్యాపారంగా తయారైంది. ఏ డాక్టరు కూడా నమ్మ కంగా వైద్యం చేసే పరిస్థితి పేషంట్‌కి లేదు. వైద్యో నారాయణో హరి అనే మాట భారతదేశంలొ అని పించుకొన్న డాక్టర్లు దాడికి గురయ్యారన్న పరిస్థితులు వస్తున్నాయంటే దీని విషయంలో మనం కూడా కొంత ఆలోచించాలి. ఇప్పుడు రెండవ ప్రమాదానికి దారి తీసే అవకాశం ఉంది. ఇప్పటి వరకు ఫర్వా లేదు. రేపు ప్రొద్దున పేషంట్స్ ఎడల డాక్టర్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే, వార్కి చెప్పుకోడానికి ఏమాత్రం అవకాశం లేకుండా, వారు చిన్న నిరసన వ్యక్తం చేసినా, నాన్ బేలబుల్ కేసులు పెట్టి జైళ్లకు పంపించే ప్రమాదం వస్తుంది. ఖచ్చితంగా రాబోతోంది. అప్పుడు పేషంట్స్‌కి ఏ హక్కులు మీరు ప్రసాదిస్తారు? డాక్టర్లకు హక్కులు మీరు ఇచ్చారు. బాగానే ఉంది. మరి కన్స్యూమర్ యాక్ట్ క్రింద ,డాక్టర్లను తీసుకు వచ్చి వారిని బోను ఎక్కించే అవకాశం కల్పించినప్పుడు దాని విషయంలో కుడా పెద్ద రగడా డాక్టర్ల వైపు నుండి జరిగింది. పేషంట్స్‌కి హక్కులు లేవా? డాక్టర్లకే హక్కులు ఉన్నాయా? దీన్ని మనం గమనంలో పెట్టుకోకపోతే పెద్ద ప్రమాదకరమైన పరిస్థితులకు దారి తీస్తుందని అభిప్రాయపడుతున్నాను. దీని వరకు బలపరుస్తాము. నేనుచెప్పిన కాంటెక్స్ట్‌లో మీరు చూడకపోతే ఇబ్బంది అవుతుందని తెలియజేస్తు న్నాను.

శ్రీ పొంగులేటి సుధాకరరెడ్డి : అధ్యక్షా, ఈ బిల్‌ని మేము బలపరుస్తున్నాము తోటి సభ్యుడు చెప్పిన విషయాలతో నేను కూడా ఏకీభవిస్తున్నాను. డాక్టర్స్‌కి ఎంత ప్రొటెక్షన్ అవసరమో, పేషంట్స్‌కి ప్రొటెక్షన్ అంతే అవసరం. బి.పి. పేషంట్ డాక్టర్ దగ్గరకు వెళితే ఏ కారణంతోనైనా ఆర్గ్యుమెంట్ జరి గితే ఈ బిల్లు ప్రకారం యాక్ట్ అప్లై చేస్తామని డాక్టర్ అంటే బి.పి. పెరిగిపోయి ఢామ్ అనే పరిస్థితి ఉంటుంది. దీంట్లో రెండు మూడు ఇన్సిడెంట్స్ కోట్ చేశారు. ప్రజా ప్రతినిధులు ఇలా చేశారు అదీ

తప్పు. వైద్యో, నారాయణో హరి అన్నారు బాగానే ఉంది. సభ్యులు చాలా విషయాలు చెప్పారు. ఇది ప్రజల కోసం ఉన్న ప్రభుత్వం. వైద్యునితో బాటు పేషంట్స్ ప్రొటెక్షన్ కూడా చూడాలి. దీని విషయం ఏమి ఆలోచిస్తున్నారు. ఈ యాక్ట్‌ని మిస్‌యూజ్ చేసే అవకాశం ఉంది. దీని మెకానిజం కూడా ఇందులో పొందుపరచాలని కోరుతున్నాను.

శ్రీ బి. మోహన్‌రెడ్డి : అధ్యక్షా, ఈ బిల్ చాలా ప్రమాదకరమైంది. ఇది మేము సమర్థించకపోయినా ఆగేది కాదు. డాక్టర్లను మనం గౌరవించాలి. వారు దేవునితో సమానము. డాక్టర్లకు ఇటువంటి చట్టాలు తెస్తారని కలలో కూడా ఊహించ లేదు. ఇప్పటికే డాక్టర్లు వినడం లేదు. ఈ చట్టం వచ్చినాక అస్సలు వినరు. నిమ్స్‌కి మారువేషాల్లో మీరు వెళ్లండి. మీరు బయటకు రారు. రోశయ్య గార్ని ఒకసారి వెళ్లమనండి, పరిస్థితులు ఏవిధంగా ఉన్నాయో తెలుస్తాయి. మంత్రులు వెళితేనే ఒక రిపోర్టుకి బదులు మరో రిపోర్టు ఇస్తారు. అసలు రెస్పాన్స్ ఉండదు. పళ్ల గురించి అడిగితే బయటకు వెళ్లి టెస్ట్ చేయించుకోండని చెపుతారు. చెంగళరాముడు గారు మాట్లాడుతూ, టీచర్స్ పై పడతాడు. టీచర్లు ప్రభుత్వాలను మార్చారు. టీచర్స్‌ని అవమానం చేస్తే బరాబర్ పరిస్థితిని ఎదుర్కోవాల్సిన పరిస్థితి వస్తుంది. టీచర్స్ లేకపోతే మంత్రి పదవి ఉండేదికాదు, రోశయ్య గార్కి ఆర్థిక శాఖ మంత్రి కాలేరు.

సా. 5.50

మీరు టీచర్సును ఉదాహరణగా తీసుకున్నారు. కాదండీ, మీరు డాక్టర్ల మీద మాట్లాడి, టీచర్సు మీద మాట్లాడితే ఎలా? పెట్టండి, దాని మీద మాట్లాడదాం . టీచర్సు కూడా మనుషులే దేవలోకం నుండి రాలేదు. అలాకాదు సార్, మాట్లాడితే టీచర్సు అని చెప్పి అవమానపరుస్తారు వీళ్లు. మినిస్టర్సులో కూడా 10 మంది పనికిరాని వాళ్లున్నారు. ఎమ్మెల్యేలలో కూడా 10 మంది పనికి రాని వాళ్లున్నారు. టీచర్సులో కూడా 10 మంది ఉంటారు.

(అంతరాయం )

మిస్టర్ ఛైర్మన్ : మోహన్ రెడ్డి గారూ మీరు డీవియేట్ అవుతున్నారు.

శ్రీ బి. మోహన రెడ్డి : అధ్యక్షా, మీరు మాకు రక్షణ కల్పించాలి. మా విషయం మాట్లాడేప్పుడు మీరు మాకు సంబంధం లేదండీ అని కాదు. మీరు మాకు రక్షణ కల్పించాలి. మాకు రక్షణ కల్పిస్తే మాకు ఆనందంగా ఉంటుంది. మమ్మల్ని ఇన్సల్టు చేసే హక్కు వారికి లేదనే విషయాన్ని చెంగ్రాయుడు గారి దృష్టికి తీసుకు వస్తున్నాను.

రెండవది అధ్యక్షా, ఈ రోజు డాక్టర్లకు ఏ విధంగా అయితే, ప్రొటెక్షన్ పెట్టి ఇక్కడ బిల్లు తీసుకు వచ్చారో మేడం గారు, మరి పేషెంట్సు గురించి ఏమిటి? వారి హక్కుల గురించి, వారి రక్షణ గురించి ఏమిటి? పేషెంటు ఈ రోజు నిర్లక్ష్యం చేయబడుతున్నాడు. పేమెంటు గుంజుతున్నారు కార్పొరేట్ హాస్పటల్సుకి పోతే, ఈ రోజు ఠాగూరు సినిమా చూశాము, చచ్చిపోయిన పేషెంటు బ్రతికి ఉన్నాడని చెప్పి పైసలు గుంజుతూ ఉంటారు. పాపం వాళ్లు అమాయకంగా డబ్బులు కడుతూ పోతూవున్నారు. వాస్తవంగా ఎప్పుడో చనిపోయిన పేషెంటును , కార్పొరేట్ హాస్పటల్స్‌లో ఠాగూరు

సినిమా ద్వారా ఆ విధంగా చేస్తున్నట్లు మన కళ్లకు కట్టినట్లు చూపించడం జరిగింది. నిజంగా కూడా చాలా వరకూ కార్పొరేట్ హాస్పటల్సులో ఆ విధంగా జరుగుతూ ఉన్నాయి. అటువంటి వారిపై ఈ రోజు ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి. కాబట్టి , ఈ రోజు ఈ బిల్లు వచ్చిన తర్వాత ఏ డాక్టరూ ఇక మాట వినడు. కాబట్టి డాక్టర్సు ఆ విధంగా చర్యలు తీసుకుంటున్నపుడు , పేషెంట్సు యొక్క హక్కులు కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వం వహించవలసిన అవసరం వుంది. ఆ పద్ధతిలో బిల్లు మార్పు చేయాలని నేను కోరుతున్నాను.

శ్రీ ఎం.వి.ఎస్. శర్మ : అధ్యక్షా, నేను ఎక్కువ సమయం తీసుకోను. మీరేదో అన్నారు, వారేదో అన్నారు అయిపోయింది. In the statement and objectives, it is mentioned that the Hon'ble High Court of Andhra Pradesh in its interim orders observed the need to issue an ordnance giving the status of the Public Servant to the Junior Doctors. జూనియర్ డాక్టర్సుకి, పబ్లిక్ సర్వెంట్ స్టేటస్ ఇచ్చి, రక్షణ కల్పించాల్సిన అవసరాన్ని హైకోర్టు మెన్షన్ చేసింది. అయితే ఈ చట్టంలో జూనియర్ డాక్టర్ల పరిధి లేక ప్రభుత్వ సర్వీసులలో సేవలలో ఉన్న వారి పరిధిని including any private hospitals or any private maternity homes అని మొత్తం వైద్య రంగానికి దీనిని విస్తరింప చేశారు. ఇది అనుచితమని నేను భావిస్తున్నాను. హైకోర్టు ఇచ్చిన రెండు కారణాలలో మొదటి అబ్జర్వేషన్సు ఒక ప్రత్యేకమైనట్టి కాంటెక్స్టులో ఇచ్చారు. ప్రభుత్వం వెర్సస్ ప్రజలు అన్నపుడు ప్రభుత్వం, ప్రభుత్వ సేవలు చేసే వారిని రక్షించడం వాళ్ల బాధ్యత. ప్రైవేటు నర్సింగ్ హోమ్స్ వెర్సస్ పీపుల్ అంటే అందులో పీపుల్ అంటే ఒకదానికి ప్రొటెక్షను ఇచ్చి, రెండవ వైపు ఓపెన్‌గా ఎక్స్‌పోజ్ చేయడం అన్నది చట్టపరంగా న్యాచురల్ జస్టిస్‌కి వ్యతిరేకమని నేను భావిస్తున్నాను. కాబట్టి, ఆ రీత్యా ఇందులో ప్రైవేటు నర్సింగ్‌హోమ్సు, ప్రైవేటు హాస్పిటల్సు, వైద్యులు, వారికి సంబంధించిన భాగాన్ని మినహాయించకపోతే చట్ట పరంగా అది చెల్లదేమో నని నా అభిప్రాయం. ఆ భాగాన్ని తొలగించడం అనేది అవసరం. ప్రభుత్వ సేవలలో ఉన్నటువంటి వారికి ప్రొటెక్షను ఇవ్వాలనేటటువంటి కాంటెక్స్టు వేరు. గవర్నమెంటు సర్వెంటు ప్రొటెక్షను గవర్నమెంటు బాధ్యతగా భావించడం లేదు. ప్రతి ప్రైవేటు సేవ గవర్నమెంటు బాధ్యతగా చేయడం ఏ రకమైన అఫెన్సులో నైనా ఇరికించడానికి వారికి పూర్తి స్వేచ్ఛ ఉంటుంది. వారి మీద ఎటువంటి కంట్రోలు లేదు. గవర్నమెంటు డాక్టరు అంటే, గవర్నమెంటు రూల్సుకి లోబడి ఉంటారు. ప్రైవేటు డాక్టరు వాళ్లెవరికీ లోబడి ఉండరు. ఆ విధంగా లోబడి ఉండని వారికి మనం ప్రొటెక్షను ఇస్తున్నాము. ప్రొటెక్షను ఇవ్వవలసిన వాళ్లు అక్కడి సామాన్య ప్రజలు. ప్రభుత్వ సర్వీసులో ఉన్న వారికి ప్రొటెక్షను ఇవ్వాలి because they are bound by the Government rules. కాని ఆ ఇద్దరినీ కట్టడం సముచితం కాదు. కాబట్టి ఈ చట్టాన్ని మార్పు చేసి, తిరిగి ప్రవేశ పెట్టవలసింది అని తమ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ సిహెచ్. సీతారాములు : అధ్యక్షా, డాక్టర్లకు సంబంధించిన చట్టాలు డాక్టర్లకు రక్షణ కల్పించవలసిన అవసరం ఉంది. డాక్టర్ల మీద దాడి చేయడం, హాస్పిటల్సు మీద దాడి చేయడం అనేది మంచి సంప్రదాయం కాదు. అది ఎవరూ సపోర్టు చేయాల్సిన అవసరం లేదు. కాని అనేక సందర్భాలలో డాక్టర్ల మీద హాస్పిటల్సు మీద ఎందుకు దాడులు జరుగుతున్నాయో కారణాలు పరిశీలించాలి. డాక్టర్లు ఆ విధంగా ఉన్నారు. అందరు పేషంట్సూ తగాదా పడటానికి సిద్ధంగా ఉన్నారు. ఈ చట్టం రానపుడు ఎలా వుంది? అందుకే అందరినీ ఒకే గాటన కట్టడం సబబు కాదు. ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలి. చర్యలు తీసుకోకుండా చట్టం ద్వారా ప్రభుత్వ హాస్పిటల్సులో

నిమ్సు గాని, ఉస్మానియా గాని, మనం వెళ్లినట్లయితే ఎంత రద్దీగా ఉందో తెలుస్తుంది. అక్కడ విపరీతమైన జనం ఎంటర్ అవుతున్నారు. అందులోకి వెళ్లిన వారికి బెడ్సు ఉండవు. డాక్టర్సు ఉండరు. మందులు ఉండవు. కావలసిన ఫెసిలిటీస్ ఉండవు. అక్కడికి పోయేవారంతా సామాన్య ప్రజలే. డబ్బు కలిగిన వారు పోతే, మంచి రాచమర్యాదలే జరుగుతున్నాయి. సాధారణ మైన ప్రజలు పోతే పట్టించుకునే వారు లేరు. చికాకు పడుతున్నారు. చీదరించుకుంటున్నారు. డబ్బులిస్తే పని చేస్తామంటున్నారు. అధికారులను అడిగితే మాకు కావలసింది చట్టాలు కాదయ్యా, ఉద్యోగం అంటున్నారు. బెడ్సు పెంచాలి, మెడిసిన్స్ పెంచాలి, బడ్జెటులో ఉన్న నిధులు పెంచాలి. అక్కడకు వచ్చిన ప్రజలకు కావలసిన సౌకర్యాలు కల్పించాలని తప్ప, దాని వల్ల సమస్య పరిష్కారం అవుతుంది తప్ప, వాటిని పక్కకు పెట్టి, ఇలాంటి చట్టాలు తెస్తే లాభం ఉంటుందని మేము భావించడం లేదని వారంటున్నారు. ఈ విషయాన్ని పరిగణన లోకి తీసుకోవాలి. ప్రభుత్వం తగినటువంటి బాధ్యతను తీసుకోవాలి. ప్రభుత్వ హాస్పిటల్సు అనగానే పట్టించుకోకపోవడం జరుగుతోంది. ప్రైవేటు హాస్పిటల్సు అనగానే సౌకర్యాలు పెట్టుకుంటున్నారు. డబ్బులు వసూలు చేస్తున్నారు. అవసరమైతే, పోలీసులను ఆశ్రయిస్తున్నారు. చట్ట పరంగా చర్యలు తీసుకుంటున్నారు. ఆ భయం ఉంది. కాని ప్రభుత్వ హాస్పిటల్సులో ఏం భయం ఉంది? అసలక్కడ ఏ విధమైన సేవ అమలు జరుగుతోంది సామాన్య ప్రజలకు? ఈ విషయం చాలా మంది సభ్యులు చెప్పారు. మారు వేషంలో నిమ్సు, ఉస్మానియా హాస్పిటల్సుకు పోతే అసలక్కడ ప్రజలు ఎన్ని రకాలుగా ఇబ్బంది పడుతున్నారో మనకు తెలుస్తుంది. అక్కడ మన నియోజకవర్గాల నుంచి వచ్చిన ప్రజల బాధలు మనకు తెలుస్తాయి. ఆ పరిస్థితిని చూసి మనం ఏడవవలసిన పరిస్థితి ఉంది. మనకు కోపం వస్తుంది. ఈ డాక్టర్లను ఏమైనా అంటే బాగుంటుందా? ఉద్యోగస్థులను ఏమైనా అంటే బాగుంటుందా? కాని అనాలన్న ఆవేశం వస్తుంది. అలాంటి సందర్భాలు చాలా వస్తున్నాయి. ఆ విధమైన చర్యలు చేపట్టకుండా అసలు సమస్యలు పరిష్కారం చేయకుండా ఇలాంటి చట్టాలు తెస్తే, ఏముంది అధ్యక్షా? ఇంట్లో ఎలుకలు ఉంటే ఇల్లు తగలబెట్టుకుంటామా? ఎలుకలు ఉంటే, ఎలుకల మందు పెట్టాలి. ఎలుకలు లేకుండా చేయాలి. చాలా మంది ప్రజల అభిప్రాయం ఇది. అదే విధంగా పేషెంట్సుకి రక్షణ అనేది చాలా ముఖ్యమైనది. ఈ చట్టం వస్తే పేషెంట్సుకి రక్షణ లేకపోయే ప్రమాదం ఉంది. ఈ చట్టం రావాలి కానీ, అదే సమయంలో పేషెంట్సుకి కూడా జవాబుదారీ తనం గా ఉండాల్సిన అవసరం ఉంది. అది లేనపుడు పేషెంట్సుకి అన్యాయం జరగకుండా పేషెంట్సుని నిలదీసి అడిగే విధంగా చట్టం ఉండాలి. కోర్టులో అపీల్ చేసే అధికారం కూడా వారికి ఉండాలి. అదే విధంగా వచ్చే నష్టపరిహారం రాబట్టే విధంగా జీవోలో ఉండాలి. డాక్టర్సుని, ఇటు పేషెంట్సుని సమ దృష్టితో చూసే బాధ్యత ప్రభుత్వానికి ఉంది. ఎవరికీ నష్టం కలిగించని విధంగా చట్టాన్ని తీసుకురావాలి. ఆ విధమైన ఆలోచన చేయాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ఎ. రేవంత్ రెడ్డి : అధ్యక్షా, ప్రభుత్వ సర్వీసు చేసే వారిని, వ్యాపారం చేసే వాళ్లను ఇద్దరినీ ఒకే గాటను కట్టే ప్రయత్నం చేస్తున్నారు. ప్రభుత్వ హాస్పిటల్‌లో పని చేసే డాక్టర్సు సర్వీసు చేస్తున్నారు. ప్రైవేటు హాస్పిటల్స్‌లో పని చేస్తున్న డాక్టర్సు వ్యాపారం చేస్తున్నారు. రేపు ఈ బిల్లు as it is గా పాసైతే, కార్పొరేట్ హాస్పిటల్సులో వాళ్ల ఇష్టం వచ్చినట్లుగా బిల్సు వేసుకుంటారు అధ్యక్షా. ఈ బిల్లు ఇలా ఎందుకు వేశారని అడిగినా నీవు కడతావా లేదా అని, లేకపోతే నీ మీద కేసులు పెడతామని ఈ చట్టాన్ని దుర్వినియోగం చేసే అవకాశం కూడా ఉంది అధ్యక్షా. కాబట్టి, ప్రభుత్వ డాక్టర్సుకు సెపరేట్‌గా

ఒక చట్టం పెట్టి, ప్రైవేటు డాక్టర్సుకు సెపరేట్‌గా ఒక చట్టం పెట్టి, డీలింగ్ చేసే విధంగా చేసే అవసరం ఉందని మీ ద్వారా మంత్రి గారిని అడుగుతున్నాను.

సా. 6.00

శ్రీ పాటూరి సుధాకర్ రెడ్డి : అధ్యక్షా, హైదరాబాదులో రెండు ఆస్పత్రులలో జరిగిన దాడులను పురస్కరించుకొని మంత్రిగారు ఈ బిల్లును ప్రవేశపెడుతున్నట్లు వారు ఉపోద్ఘాతంలో తెలియజేశారు. కాని ఆ దాడులు ఎందుకు జరిగినాయి, మన ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం గల్లా అరుణ కుమారి గారు, ఆలోచించండి. ప్రజలకు సంబంధించిన వారి యొక్క మనో భావాలను దెబ్బతినకుండా, మన ప్రభుత్వం ప్రవర్తించవలసి ఉంటుంది. అధికారులు హైకోర్టు ఇచ్చిన తీర్పును అనుసరించి కేవలం ప్రజా అవసరాల దృష్ట్యా ప్రజల యొక్క బాగోగులు చూసేటువంటి ఉద్యోగులకు ఎటువంటి రక్షణ ఉన్నదో, ఆ రక్షణను మాత్రం కల్పించమన్నారుగాని, విశేషమైన అధికారాలు డాక్టర్లకు అప్పగించమన్నట్లుగా చట్టము తెమ్మని చెప్పలేదు.

కాబట్టి, అధ్యక్షా, మిమ్ములను కోరేది ఒక్కటే, ఏవిధంగానైతే డాక్టర్లకు ప్రొటెక్షన్ ఇస్తున్నారో, అదేమాదిరిగా పేషెంట్లకు కూడా ప్రొటెక్షన్ ఉండాలి. కాని ఈ చట్టాన్ని ఆధారంగా చేసుకొని డాక్టర్లు విచ్చలవిడిగా ప్రవర్తించే అవకాశం ఉన్నది. స్వయంగా నేను నిమ్స్ హస్పటల్‌కి వెళ్లితే డాక్టర్‌కి, నేను ఒక శాసన మండలి సభ్యుడినని చెప్పినప్పటికీ కూడా ఇంతవరకు ఖాతరు చేయని పరిస్థితి ఉన్నది. సామాన్యమైన జనము యొక్క పరిస్థితి ఏమిటమ్మా? మీకు తెలయదా? మీరు అన్నీ కూడా తెలిసినటువంటి వాళ్లు.

అందుకొరకే చట్టం దుర్వినియోగం కాకుండా ఉండేటట్లుగా, ప్రజలకు న్యాయం జరిగేటట్లుగా, ఆవిధంగా చట్టం అమలయ్యేటట్లుగా చట్టాన్ని రూపకల్పన చేయ్యాలి. కేవలం డాక్టర్లకు రక్షణ కల్పించేటట్లుగా మీ చట్టమున్నది. కాబట్టి, ఆ చట్టాన్ని సవరణ చేయాలి. ఇటు డాక్టర్లకు రక్షణ ఉండేటట్లు, అటు పేషెంట్లకూ రక్షణ ఉండేటట్లుగా సమన్వయంతో కూడుకున్న రూపకల్పన జరగాలని ఆ మేరకు చట్టాన్ని సవరిస్తూ క్రొత్త చట్టాన్ని రూపకల్పన చేయవలసినదిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ టి.జి.వి.క్రిష్ణా రెడ్డి : అధ్యక్షా, ప్రసంగంలో జరిగినటువంటి పనికి రాని మంత్రులు, పనికిరాని ఎం.ఎల్.ఏలు అనే అసందర్భ, అసంఘటిత విషయాన్ని రికార్డుల నుండి తొలగించాలని తమరిని అభ్యర్థిస్తున్నాను. Please check the records.

శ్రీ బి.మోహన్ రెడ్డి: అధ్యక్షా, నేను తెలియక ఏమీ మాట్లాడ లేదు. ఇప్పటికీ కూడా దానిపై స్టాండు అవుతున్నాం .

శ్రీ పాటూరి సుధాకర రెడ్డి: అధ్యక్షా, మేము తెలియకేమీ మట్లాడ లేదు. మేము మాట్లాడినప్పుడు మాత్రమే, సభ్యులు శ్రీ చెంగల్ రాయుడు గారికి ఈ ఉపాధ్యాయులు కూడా పనికిరాని వాళ్లు అనే మాట ప్రస్తావనకు ఎట్లా వస్తుంది?

(అంతరాయం)

మిస్టర్ చైర్మెన్: సుధాకర్ రెడ్డి గారు, మోహన్ రెడ్డి గారు..........

(అంతరాయం)

SRI PATURI SUDHAKAR REDDY: I am not merely a teacher's representative, but I am a public representative.

(అంతరాయం)

శ్రీ పోచంరెడ్డి సుబ్బారెడ్డి : నేను మాట్లాడిన వెంటనే ఉపాధ్యాయులు పనికిరాని వాళ్లు అనే మాట ఎందుకు వస్తుంది?

(అంతరాయం)

MR.CHAIRMAN: I will go through the records and correct it.

శ్రీ బి. మోహన్ రెడ్డిః మేము కూడా చూసుకుంటాము సార్, ఏమౌతది తేల్చుకుంటాము. ఉపాధ్యాయులంటే ఏమిటో చూపిస్తాం. తప్పుచేస్తే శిక్షించండి, అవమానిస్తే భరించలేము. నన్ను తిట్టండి పర్వాలేదు, టీచర్స్ని అంటే మాత్రం ఒప్పుకోము.

MR.CHAIRMAN: I will go through the records and correct it.

శ్రీ ఆర్.దామోదర్ రెడ్డిః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది ఏదైతే ఉందో, పనికిమాలిన మంత్రులు, పనికిమాలిన ఎం.ఎల్.ఏలు అనే మాటలు రికార్డుల నుండి తీసేయండి సార్.

శ్రీ బి.మోహన్ రెడ్డిః ఆయనది తీసేస్తే, మాది తీసేయండి.

శ్రీ ఆర్.దామోదర్ రెడ్డిః ఇది కండీషన్ కాదు మోహన్ రెడ్డిగారు, గౌరవప్రదంగా ఉంటది, సభా గౌరవం ఉంటది, అది తీసేయండి, ఇది తీసేయండి సార్.

MR.CHAIRMAN: I will go through the records.

శ్రీ దాడి వీరభద్రరావుః అధ్యక్షా, You are PHD in LAW. Law అనేటువంటిది యూనివర్సల్గా అందరికీ సమానంగా ఉండాలి. కొన్నాళ్లయ్యేసరికి కొన్ని జాతుల రీత్యా చట్టాలు మారాయి. ఎగ్రెసివ్నెస్ ఏదైనా ఉంటే, దానికి అదనపు శిక్షలు విధించడం చేశారు. కాని ఇప్పుడు క్రమేపి వృత్తుల రీత్యా కూడా పనిష్మెంట్స్ని, చట్టాలను సపరేట్గా తయారు చేసే విధానానికి ఇవ్వాళ నాందిపలుకుతున్నారు.

ఇవాళ్ల డాక్టర్లందరూ గొడవ చేశారని డాక్టర్లకు ఒక చట్టం, టీచర్లందరూ గొడవ చేస్తే టీచర్లకొక చట్టం, వ్యాపారస్తులు గొడవ చేస్తే వారికొక చట్టం, లాయర్లకొక చట్టం. సామాన్య మానవుడికి ఏ చట్టం అయితే వర్తిస్తుందో మనకు కూడా అదే చట్టం వర్తించాలి. అందరికీ కావాల్సినటువంటి చట్టాలున్నాయి, ప్రాపర్టీని డ్యామేజ్ చేసినందుకు చట్టం వుంది, మనిషిని కొట్టినందుకు చట్టం వుంది. ఒక వర్గం మాకు అదనముగా ఒక చట్టం కావాలన్నప్పుడు మనం ఈల్డ్ అయిపోయి, దానికి ప్రత్యేకమైన చట్టానిస్తే, రేపు ఇంకొక కమ్యూనిటీ వస్తుంది. ఇంకో ప్రొఫెషన్ వాళ్లు వస్తారు మాకొక చట్టం ప్రత్యేకంగా కావాలి మాకు తయారు చేయండని వస్తారు. ఇలా ఎన్ని చట్టాలను పెంచుకుంటూ పోతారు? లా అనేది అడిగిన వాళ్లకే ఎక్కువ ఇచ్చేటువంటి పరిస్థితి ఉంటే, what about common man? అంటే అతనిని వదిలేస్తామా? అడగనటువంటి వారిని వదిలేస్తున్నాము, ఎవరైతే అడుగుతున్నారో వారికి ప్రాధాన్యతనిచ్చి మనం చట్టాన్ని తయారు చేసేటువంటి వ్యవస్థను తీసుకొచ్చి, అతనికి ఎక్కువ రక్షణ కల్పించేటువంటి పరిస్థితికి తీసుకురావడం ఎంతవరకు సబబు? కాబట్టి, ప్రభుత్వం దీని గురించి పునరాలోచన చేయడానికి జాయింట్ సెలెక్ట్ కమిటీకి ఈ బిల్లును రిఫర్ చేయాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీమతి గల్లా అరుణకుమారిః అధ్యక్షా, ఈ బిల్లు గురించి గౌరవ సభ్యులు డా.మసాల పద్మజ గారు, గంగాభవాని గారు, చంగల్ రాయుడు గారు, బాలసుబ్రమణ్యం గారు, సుధాకర్‌రెడ్డిగారు, మోహన్ రెడ్డిగారు, శర్మగారు, సీతారాములుగారు, రేవంత్ రెడ్డిగారు, సుధాకర్ రెడ్డిగారు, క్రిష్ణారెడ్డిగారు, దాడి వీరభద్రరావుగారు మొత్తం 12 మంది గౌరవ సభ్యులు దీని గురించి ప్రసంగించడం జరిగింది. అందరిలోను ఒకే ఆందోళన కనిపించింది అధ్యక్షా, ఈరోజు డాక్టర్స్‌కి మీరు ఆర్డినెన్స్ బిల్లు పాస్ చేస్తున్నారు, రేపు పేషెంట్‌ల సంగతి ఏమిటని. కాని పేషెంట్స్‌కి కూడా గ్రివియెన్స్ రెడ్రెసెల్ సెల్ అని ఒకటి పెట్టడం జరిగింది. పేషెంట్స్‌గాని అక్కడకు వచ్చే ప్రజలకుగాని ఏదైనా ఇబ్బంది డాక్టర్ల వల్ల జరిగితే తప్పనిసరిగా గ్రివియెన్స్ సెల్‌లో టేక్‌కేర్ చేసేటట్లు ప్రతీ హాస్పటల్‌లో కూడా పెట్టాలని చెప్పేసి ఈ బిల్లులో రూపొందించడం జరిగింది.

సా.6.10

అదే కాకుండా ఈ రోజు వాళ్లందరూ మన సోదరులు పద్మజగారు అడిగారు ఈ జూనియర్ డాక్టర్లు, కాంట్రాక్టు ఉద్యోగం చేస్తున్న వైద్య అధికారులు ప్రభుత్వ అధికారులు కాదు కాబట్టి ఈ బిల్లును అందరికీ వర్తించే విధంగా రూపొందించబడింది . ప్రభుత్వేతర వైద్యులు నర్సింగు హోంలపై కూడా దాడులు జరిగిన సందర్భంగా అందరికీ వర్తించే విధంగా ఈ బిల్లు రూపొందించడం జరిగింది . వైద్యులను తదితర సిబ్బందిని రక్షణ కోసం బిల్లును ప్రవేశపెట్టబడింది . అలాగే పేషెంట్లకు గానీ అటెండెట్లకు కానీ ఏమైనా ఇబ్బందులు ఆసుపత్రులలో ఎదుర్కొంటే వారికోసం ముఖ్యమైన హస్పిటల్స్‌లో గ్రీవెన్స్ రిడ్రెసెల్ సెల్ కూడా ఏర్పాటు చేయడం జరిగిందని ఇదివరకే నేను చెప్పడం జరిగింది . అదే విధంగా సుధాకర్ రెడ్డిగారు, మోహన్‌రెడ్డిగారు, బాలసుబ్రహ్మణ్యం గారు ఈ ముగ్గురు గౌరవ సభ్యులు ఒకే ఆందోళన వ్యక్తం చేశారు . పేషెంటుకు సంబంధించిన కంప్లైంట్లు, ఫిర్యాదులు పరిష్కరించడానికి గ్రీవెన్స్ రిడ్రెసెల్ అథారిటీని ప్రభుత్వ హస్పటల్స్‌లో నియమించడానికి తగిన చర్యలు తీసుకొనబడినాయి . ఆ సభ్యుల బృందంలో హస్పటల్ డెవలప్‌మెంట్ సొసైటీలోని

యన్.జి.ఓ కూడా సభ్యులుగా ఉన్నారు . ఈ ప్రభుత్వ హాస్పటల్స్‌లోనే కాకుండా ప్రయివేట్ హాస్పటల్స్‌లో కూడా దాడులు జరిగి ఉన్న సందర్భంలో IMA మరియు అప్నా సంస్థల ప్రయివేట్ ఆసుపత్రుల వైద్య సిబ్బందికి కూడా రక్షణ కల్పించవలసిందిగా వాళ్లు కోరడం వలన ఈ బిల్లు ప్రవేశ పెట్టడం జరిగింది . గవర్నమెంటు హాస్పటల్స్ గానీ ప్రయివేట్ హాస్పటల్స్ గానీ ఏ హాస్పటల్స్‌లో అయినా గూడా డాక్టరు డాక్టరే . అందరూ వైద్యులే కాబట్టి అన్ని చోట్లా ఈ వైద్యం చేస్తున్నారు కాబట్టి వైద్యులకందరికీ ఒకే విధంగా బిల్లు రూపొందించాలనే విషయంలో గౌరవ ముఖ్యమంత్రిగారు సహృ దయంతో ఈ బిల్లును అందరికీ వర్తించే విధంగా పెట్టడం జరిగింది . అదే విధంగా ప్రభుత్వ రోగుల చికిత్స కొరకు అన్ని రకాలైన చర్యలు చేపడుతుంది . ఆధునిక వైద్య పరికరాలు, వైద్య సేవలు అందిస్తున్నది . ఈ బిల్లు వైద్యులను రక్షించడానికి మాత్రమే రూపొందించాం అనడం సరికాదు అధ్యక్షా . వైద్యులతోపాటు తదితర వైద్య సంబంధిత సంస్థలను సిబ్బందులపై దాడులను అరికట్టడానికి వారికి మానసిక ధైర్యం కల్పించడానికి రూపొందించబడింది .

ఈ ప్రభుత్వ హాస్పటల్స్‌లో అవసరమైన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఫెసిలిటీస్ ఎక్విప్‌మెంటు అవసరమైన స్టాఫ్‌ను అందించేంతవరకు నిరంతర ప్రక్రియలు కూడా చేపడుతున్నాం . అదే విధంగా ఈ రోజు బిల్లును మార్చవలసిన అవసరం ఉంది ఇది డాక్టర్లకే పెట్టడం సరికాదు, ఇంతకు ముందు కులాల వారీగా ఈ బిల్లును పెట్టారు . మళ్లీ వృత్తుల వారీగా ఎవరు అడిగితే వాళ్లకు పెట్టేస్తారా అని అడుగుతున్నారు అధ్యక్షా. అలా కాదు అధ్యక్షా, ఇది ప్రాణాలతో చెలగాటం . ఈ బిల్లును ప్రవేశ పెట్టడానికి ఎంతో సమయం తీసుకుని ఆలోచించాం అధ్యక్షా . ప్రతిదానికి అక్కడ డాక్టర్లను కొట్టారు, ఇక్కడ డాక్టర్లను కొట్టారు అని డాక్టర్లందరు రోడ్డు మీదికి వచ్చేయడం, పేషెంట్లందరు కూడా ఎట్లా చేయాలని చెప్పి అక్కడ ఎక్కడో డాక్టర్లను తీసుకు వచ్చి ప్రయివేట్ హాస్పటల్స్‌లో, చాలా నర్సింగు హోమ్స్‌నుంచి కూడా చాలా మంది డాక్టర్సును కూడా తీసుకువచ్చి నీలోఫర్, నయాపూల్ ఆసుపత్రులలో, ప్రభుత్వ ఆసుపత్రులలో ఎమర్జెన్సీ వార్డులలో డాక్టర్లను పెట్టి వైద్యం చేయించడం జరిగింది . దాదాపు 11 రోజులు, 13 రోజులు ఆ విధంగా నిరాహార దీక్షకు వెళ్లినప్పుడు పేషెంటు ఎవరైతే ఉన్నారో ఎమర్జెన్సీ క్రింద పేషెంట్లను తీసుకువస్తే చూడనటువంటి పక్షంలో ఇటువంటివి జరుగుతున్నాయి కాబట్టి ఇది ప్రాణాలకు హానీ కలిగించే విధానం కాబట్టి పేషెంట్ల కొరకు ఈ ఆర్డినెన్సును పాస్ చేయడం జరిగింది . అంటే మరి వైద్యులకు మంచి రక్షణ కల్పించి మంచి వాతావరణం ఉంటే పేషెంట్లకు కూడా మంచి రక్షణ కల్గుతుంది . పేద వాళ్లందరికీ కూడా మంచి వైద్యం దొరుకుతుంది అన్న ఉద్దేశ్యంతోనే ఈ బిల్లును ప్రవేశపెట్టడం జరిగింది . కేవలం పేషెంట్ల కొరకు, అదే విధంగా ఈ ప్రైవేట్ హాస్పటల్స్‌ను కూడా రిజిస్ట్రేషన్ చేసుకోమని వాళ్లు పెడుతున్నటువంటి ఏ కేసులకు మరి ఎంతెంత డబ్బులు వసూలు చేస్తారు అనేది కూడా డిస్‌ప్లే చేయమని కూడా ప్రభుత్వం ద్వారా ఆర్డర్స్ పంపించడం జరిగింది . అందరిని కూడా రిజిస్ట్రేషన్ చేసుకోమని చెప్పాం . ప్రైవేట్ హాస్పటల్స్ కూడా తొందరలోనే రిజిస్ట్రేషను చేసుకోవడానికి అన్నీ ప్రక్రియలు మేము చేపడుతున్నాము . కాబట్టి ఇది ఏదో ప్రైవేట్ హాస్పటల్ వ్యాపారం చేసుకుంటున్నారు, వ్యాపారం చేసుకున్నా, ఏం చేసుకున్నా మరి డాక్టరు డాక్టరు, ప్రాణం అనేది ఇస్తున్నాడు, వైద్యం అనేది సహాయం చేస్తున్నాడు కాబట్టి అది ఇచ్చేటప్పుడు ప్రభుత్వ హాస్పటల్స్‌లోనే అని కాకుండా ఎక్కడైతే డాక్టర్స్ ఉన్నారో వాళ్లందరికీ కూడా ఇవ్వడం జరుగుతుంది . అదే విధంగా హాస్పటల్ ఆవరణలో ఉండేటటువంటి నర్సులు కానివ్వండి మరి పారా మెడికల్ స్టాఫ్ కానివ్వండి

అక్కడ పని చేసే ఏ ఉద్యోగిపైనా చేయి చేసుకున్నా కానీ ఈ ఆర్డినెన్సులు తప్పకుండా అమలు చేయడం జరుగుతుంది . కాబట్టి అందరు కూడా సహృదయంతో అర్థం చేసుకోవాలి . ఆరోజు కూడా ఈ జూనియర్ డాక్టర్లు కానివ్వండి తర్వాత నయాపూల్‌లో డాక్టర్సు కానివ్వండి రోడ్ల మీదికి వచ్చినప్పుడు మరి పేర్లు చెప్పాల్సిన అవసరం లేదు కానీ చాలా మంది అపోజీషన్ లీడర్లు డాక్టర్లకే అనుకూలంగా మాట్లాడారు. మరి దీనిమీద ప్రభుత్వం ఎందుకు వీరిపైన చర్య తీసుకోవడం లేదు అని అడుగడం కూడా జరిగింది . కాబట్టి మీరు ఏ దృష్టితో చూస్తే ఆ దృష్టి తోనే మనకు కన్పిస్తుంది . ఇది ఒక మంచి ఉద్దేశ్యంతోనే పేషెంట్లందరికీ కూడా మేలు జరుగాలని, డాక్టర్లందరూ మంచి వాతావరణంలో ఉండాలనే ఉద్దేశ్యంతో ఈ ఆర్డినెన్సు ప్రవేశపెట్టడం జరిగింది . కాబట్టి దీన్ని సహృదయంతో గౌరవ సభ్యులందరూ కూడా అర్థం చేసుకుని దీన్ని ఆశీర్వదించి ఈ బిల్లు పాస్ చేయడానికి అందరూ సహకరించాలని కోరుతున్నాను .

శ్రీ యం.వి.యస్.శర్మ:- గవర్నమెంటు డాక్టర్లు ప్రభుత్వ సర్వీసులు ప్రభుత్వ నిబంధనలకు లోబడి ఉంటారు. ప్రైవేటు డాక్టర్లకు అటువంటి నియమ నిబంధనలు ఏమీ లేవు . ఇద్దరినీ ఒకే గాటున కట్టడం ఏ రకంగా చట్ట సమ్మతం అని అడిగాను, దానికి గౌరవ మంత్రిగారి నుంచి సమాధానం రాలేదు అధ్యక్షా, దానికి సమాధానం చెప్పాలని కోరుతున్నాను .

శ్రీ డి. రామిరెడ్డి:- అధ్యక్షా, మీరు ప్రభుత్వ ఆసుపత్రులలో, పెద్ద ఆసుపత్రులలో గ్రీవెన్స్ సెల్ పెట్టాము, రోగులకు ఉపయోగపడుతుంది అన్నారు అదే గ్రీవెన్స్ సెల్‌లో మీరు కార్పొరేట్ ఆసుపత్రులలో కూడా ఏర్పాటు చేసినట్లు బిల్లు ఎక్కడా లేదు . అలాగే కొన్ని కొన్ని సందర్భాలలో నిర్దుష్టంగా డాక్టర్ల పొరపాటు వల్ల కాన్పుల సందర్భాలలో కానీ ఇతర సందర్భాలలో కానీ చనిపోయి రోగులందరు హస్పటల్ ముందు నాలుగు రోజులు, అయిదు రోజులు నిరాహార దీక్షలు, ధర్నాలు చేసినటువంటి సందర్భాలు కూడా ఉన్నప్పుడు మీరు చెప్పేది మంచి డాక్టర్ల మీద దాడి చేసినప్పుడు రక్షణ బాగానే ఉంది . కానీ నిర్లక్షంగా ప్రవర్తించినట్లు జనమంతా రుజువు చేసిన తర్వాత పత్రికలలో వచ్చిన తర్వాత ఆ డాక్టరు మీద ఏం చర్య తీసుకోవడానికి ఎక్కడ ప్రొవిజన్ ఉన్నది, అటువంటిది ఏం పెట్టలేదు కాబట్టి దీన్ని కూలంకషంగా పరిశీలించాలంటే దాడి వీరభద్రరావుగారు చెప్పినట్లు దీన్ని సెలక్ట్ కమిటీకి ఒక నెల రోజులలోపల మొత్తం తిరిగి ఎందుకంటే ప్రైవేట్ ఆసుపత్రులను మీరు రిజిస్టర్ చేసుకోమని చెప్పారు. ఎన్ని ఆసుపత్రులు మీ సర్క్యులర్ ప్రకారం రిజిస్టర్ చేసుకున్నారు, ఎంతమంది చేసుకోలేదు, దాంట్లో చాలా లోపాలు ఉన్నాయి, మీరు చెప్పిన దాంట్లో ఇన్ని బెడ్లు ఉండాలి, ఎంత మంది డాక్టర్లు ఉండాలా, అది కూడా కార్పొరేట్ ఆసుపత్రులకు ఉపయోగపడే పద్ధతిలో రిజిస్ట్రేషన్లు చేస్తున్నారే కానీ పల్లెల్లో ఉండే ,చిన్న చిన్న డాక్టర్లు ఒక డాక్టరు ఉండే ఇన్ని బెడ్లు ఉండాలి, ఇంత మంది పేషెంట్లు ఉండాలి అనేటటువంటిది మీరు ఒక సర్క్యులర్ ఇచ్చారు . అందువల్ల మీరు సెలక్ట్ కమిటీకి పంపిస్తే కూలంకషంగా చర్చ జరిగే అవకాశం ఉంది, తొందర లేదు, దీన్ని సెలక్ట్ కమిటీకి పంపించాలని కోరుతున్నాను .

శ్రీ టి. శ్రీనివాసులు:-Law of offences అనేటటువంటిది ఒకటి ఉంది . ఇప్పుడు అది కాగ్నిజబుల్ అఫెన్సా, నాన్ కాగ్నిజబుల్ అఫెన్సా అనేది మనం మొదట తెలుసుకోవాలి . If it is a cognizable offence it goes to the police. So, we need not really too serious about

this because the entire thing has to be done by the police themselves. కేసులు పెట్టినా గానీ పోలీసులు ఇన్‌వెస్టిగేట్ చేయాలి . I am supporting this Bill as this has been brought forward by the Government.

డా కె. రాజ్యలక్ష్మి:-అధ్యక్షా, ఈ బిల్లు చాలా లిమిటెడ్ బిల్లు . ఈ బిల్లులో వైద్య సేవలలో ఉన్న వ్యక్తులపై హింసకు పాల్పడం గానీ, సంస్థ ఆస్తిని ధ్వంసం చేయడంపై నిషేధం చేయడం అయినది. ఇందులో మిగతా వేటిని గురించి కూడా మాట్లాడటం లేదు . వైద్యులే కాదు, రిజిష్టరు నర్సులు, వైద్య విద్యార్థులు, నర్సింగు విద్యార్థులు వీళ్లందరి మీద ఎవరైనా హింసకు పాల్పడితే గానీ లేదా ఆ వైద్యశాల ఆస్తిని ధ్వంసం చేస్తే గానీ నిషేధింపుల బిల్లు అవి తప్పిస్తే ఇంతకన్నా ఎక్కువగా ఈ బిల్లు గురించి లేదు. తర్వాత పేషెంట్లేమో కన్స్యూమర్ ప్రొటెక్షన్ బిల్లులో ప్రొటెక్టు అవుతున్నారు . పేషెంట్ల గురించి కూడా మనం అనుకోనవసరం లేదు .

సా. 6.20

శ్రీ ఆర్.వెంకట్రామి రెడ్డి: అధ్యక్షా, మిత్రులు సుధాకరరెడ్డి గారు, బాలసుబ్రమణ్యం గారు మాట్లాడేటప్పుడే చెప్పారు. ఈ బిల్లు న్యాయంగానే ఉందా? బిల్లును సమర్థించినప్పటికి, ఇది ఒక వైద్యులకే కాకుండా పేషెంట్ల కొరకు ఉన్నది. డాక్టర్ గారు చెప్పారు. ఇది ఏదో గ్రీవెన్సెస్ తోటి ఏమవుతుంది? చట్టంలో కావాలి. గ్రీవెన్సెస్ తోటి ఏమి లాభం? ఇంకొకటి ఏంటంటే గవర్నమెంటు ఉద్యోగస్థులకు ప్రత్యేకంగా ప్రొటెక్షన్ వుంది. వాళ్ల విధులను వారు నిర్వర్తిస్తున్నారు . కాని వారు ప్రవర్తించే విధానం మీద చర్య తీసుకోవాల్సిన అవసరమున్నది. Misbehavior of the Public on Government Servant is an offence. కాని అందరు ఏమంటారు? ఇప్పుడు ఈ బిల్లు పెట్టినప్పటికి ఏకపక్షంగా అయిపోతుంది. పేషంట్లకు అన్యాయం జరుగుతుందన్న భావన వున్నది. దానిని తొలగించాలి. మరి మేమైతే గవర్నమెంటులో వున్నాం . ఎట్లాగు బిల్లును సపోర్టు చేస్తాం. కానీ పునరాలోచించాలని మనవి చేస్తున్నాను.

శ్రీమతి గల్లా అరుణ కుమారి: అధ్యక్షా, ఈ ప్రవేటు ఆసుపత్రులలో కూడా సేవా లోపం వుంటే కన్స్యూమర్ ఫోరం ద్వారా చర్యలు తీసుకోవచ్చని చెప్పేసి కూడా మరి చెబుతున్నాను. అదే విధంగా ఇప్పుడు మన గౌరవ సభ్యులు డాక్టర్ కె. రాజ్యలక్ష్మి గారు చెప్పినట్లు వైద్య సేవలో ఉన్నటువంటి వారు డాక్టర్లు, నర్సులు అటువంటి పార మెడికల్ స్టాఫ్ ఆ హాస్పిటల్ ఆవరణలో, compound లోపల వుండే వారు, డ్యూటీలో వుండే వారి మీద చెయ్యి చేసుకుంటేనే మరి ఈ విధమైనటువంటి బిల్లు, ఆర్డినెన్స్ తేవడం జరిగింది. దీన్ని ఎక్కువగా ఆలోచించకుండా ఇది పేషంట్లకు కూడా సంబంధించిన విషయం కాబట్టి, రోజు ఒక డాక్టరును కొట్టడం, వాళ్లు వెళ్లి రోడ్డుపై కూర్చోవడం, పది రోజులు, పన్నెండు రోజులు ధర్నా చేయడం, మరల ఆ పార్టీ, అపోజిషన్ పార్టీ, అందరూ చేతులు కలపడం, వారందరూ పోయి వారిని రెచ్చగొట్టడం చేసిన వాళ్లను, ఇంతకు ముందే,డాక్టర్ మసాల పద్మజ గారు గౌరవ సభ్యులు అడిగారు. వారిపైన ఏమి చర్య తీసుకున్నారని చెప్పి. కేసు గట్టిగా పెట్టలేదని అందరికి తెలిసిన విషయం . కేసు మనం ఏ విధంగా పెడితే ఆ విధమైనటువంటి సెక్షన్ క్రింద తీసుకుంటారు. మనం ఏ విధంగా అంటే, మనం పెట్టిన కేసును బట్టి సెక్షన్‌ను విధించడం జరుగుతుంది. అదే విధంగా నీలోఫర్ ఆసుపత్రిలో కూడా వాళ్లు పెట్టినటువంటి కేసును బట్టి మరి సెక్షన్ పెట్టారు. అరెస్టు చేశారు. మరల వాళ్లు బైలు పైన విడుదల అయ్యారు. సెక్షన్ అఫెన్సును బట్టి

ఉంటుంది. కాబట్టి గౌరవ సభ్యులందరూ కూడా ఎక్కువగా ఆలోచించకుండా మన గౌరవ ముఖ్యమంత్రి గారు ఈ వైద్య రంగానికి ఈ మూడు సంవత్సరాల కాలంలో ఎనలేని సేవలు చేసారు. అది అందరికి తెలిసిన విషయమే. తొమ్మిది సంవత్సరాలు చేయలేనటువంటి ఎన్నో పనులను కూడా ఈ ఆరోగ్య శాఖలో చేశారు. ఎంతో డబ్బులు ఖర్చు పెట్టారు. ఆరోగ్య శ్రీని కూడా తీసుకుని వచ్చి పేదలందరికి కూడా సహాయం చేయాలనే ఉద్దేశంతో ఇవన్నీ కూడా చేయడం జరిగింది. ఇది కూడా పేషంట్ల కొరకు, వైద్యుల కొరకు పెట్టినటువంటి ఆర్డినెన్స్ కాబట్టి దీన్ని తప్పకుండా గౌరవ సభ్యులందరూ కూడా ఆమోదించవలసిందిగా మరొక్కసారి నేను గౌరవ సభ్యులను కోరుతున్నాను.

(అంతరాయం)

శ్రీ దాడి వీరభద్రారావు: సార్, వృత్తి పరంగా వారిని డిస్క్రిమినేట్ చేసేటటువంటి బ్యాడ్ ప్రెసిడెంట్‌ను ప్రవేశపెట్టడమనేటటువంటిది మంచిదికాదని మా అభిప్రాయం . అందు చేత లా అనేటటువంటిది అందరికి సమానంగా ఉండాలి. అందరికి అందుబాటులో వుండాలి. అందరిని అందులో పెట్టారు. మరి అక్కడ వాచ్‌మెన్‌లను వదిలేశారు. అందులో పనిచేసేటటువంటి బంట్రోతులను వదిలేశారు. ఇంకా ఆ ఆసుపత్రిలో పనిచేసేటటువంటి వారిని వదిలివేయడం జరిగింది. సో, వాళ్లకు అక్కర్లేదన్నమాట ఈ చట్టం. చట్టం కొంత మందికే. అది అదే ఆసుపత్రిలో పనిచేసే కొందరికి వర్తిస్తుంది, మిగితా క్రింద పనిచేసే వారికి వర్తించదు. సో ఈ డిసిక్రిమినేషన్ దేనికి? ఉన్నటువంటి చట్టాలు చాలవాండి? ఈ చట్టాల ప్రకారంగా ఒక అఫెన్సు చేసినటువంటి వారిపైన చర్య తీసుకోలేమా. దానిని మీరు ఎక్స్‌ప్లైన్ చేయగలరా? ఉన్నటువంటి చట్టాల ప్రకారంగా,ఐపిసి ప్రకారంగా గాని, సిపిసి ప్రకారంగా గాని ఏదైనా ఒక ప్రాపర్టీ డ్యామేజి అయినట్లయితే ఆసుపత్రి మీద ధ్వజమెత్తినట్లయితే, డాక్టరును కొట్టినట్లయితే చట్టాలు లేవా చర్య తీసుకోవడానికి? మళ్లీ అదనంగా ఎందుకు చట్టాలు కావల్సినటువంటి పరిస్థితి ఏర్పడింది? ఇది మంచి సంప్రదాయం కాదు. దీన్ని ఆదరాబాదరగా చేయకుండా, ఇంత తొందరపాటు చర్య తీసుకోకుండా దయచేసి సెలెక్టు కమిటికి అసెంబ్లి సభ్యులను, మన కౌన్సిల్ సభ్యులను కలిసి వున్నటువంటి ఒక జాయింట్ సెలెక్టు కమిటి అనేది ఒకటి వుంటుంది. ఒక క్రొత్త సంప్రదాయం . కౌన్సిల్ వచ్చిన తరువాత ఒక బిల్లును జాయింట్ సెలెక్టు కమిటికి పంపించినటువంటి సంప్రదాయాన్ని కౌన్సిల్‌కు ఇవ్వండి. ఆలోచన చేయండి . ఆలోచన చేసి సుదీర్ఘంగా దానిని చర్చించండి మొత్తం అందరూ కలిపి. అప్పుడు నిర్ణయం తీసుకొండి. ఈ విధానం మంచిదా. రేపు ప్రొద్దున ఇటువంటి డిమాండ్స్ ఏమైనా వస్తాయా. వృత్తిపరంగా మరి కొన్ని చట్టాలను చే యాల్సిన అవసరం ఏర్పడుతుందా. ఇవన్నీ కూడా, present points అన్ని think చేయడానికి అవకాశం ఉండేలాగా దీనిని జాయింట్ సెలెక్టు కమిటికి పంపాల్సిందిగా మరొకసారి ప్రభుత్వాన్ని నేను కోరుతున్నాను.

శ్రీమతి గల్లా అరుణ కుమారి: అధ్యక్షా, ఇది చాలా సున్నితమైనటువంటి అంశమని గౌరవ సభ్యులు చెబుతున్నారు. ఇదే మన అసెంబ్లిలోకూడా చర్చకు వచ్చింది. ప్రతి ఒక్కరు కూడా దీనిని ఆమోదించి స్వాగతించారు. ప్రతిపక్ష సభ్యులు అడుగుతున్నారు. ఇప్పుడు మన సోదరులు, దాడి వీరభద్రారావు గారు అడుగుతున్నారు. ఈ వైద్య సేవా సంస్థలో పనిచేయుచున్న రిజిష్టర్డ్ వైద్యులు, తాత్కాలిక రిజిస్ట్రేషన్ కల్గిన వారితో సహా రిజిష్టర్డ్ నర్సులు, వైద్య విద్యార్థులు, నర్సింగ్ విద్యార్థులు, వైద్య సేవా సంస్థలో నియమించబడిన మరియు పనిచేయుచున్న పారా మెడికల్ సిబ్బంది, ఆ

ఆసుపత్రి compound ఆవరణలో ఎవరైతే డ్యూటీలో వుంటారో వారందరికి కూడా ఈ బిల్లు వర్తిస్తుంది. దీనిపైన సందేహం ఏమి అవసరం లేదు. ఇది మంచి బిల్లు. దీనిని తప్పకుండా గౌరవ సభ్యులందరూ ఆమోదించాలని కోరుతున్నాను.

(అంతరాయం)

శ్రీ యం.వి.యస్.శర్మ: నేను రెండు సార్లు అడిగాను. గవర్నమెంటు డాక్టరు, ప్రైవేటు డాక్టరు ఇద్దరూ ఒకటే అవుతారా? వీరికి సర్వీసు రూల్స్, వీరికి చట్టాలు వేరు. వాళ్లకు వేరు. వాళ్లకు కూడా ఇది extend చేయాలని హైకోర్టు అడగనప్పుడు, అత్యుత్సాహంతో దీనిని extend చేయాల్సిన అవసరం ఏముంది? ఇది ప్రైవేటు డాక్టర్ల కొరకు అర్పించినట్లుగా వుంది గాని గవర్నమెంటు సంస్థల కోసం ఇచ్చినట్లుగా లేదు. అఫెన్సు చేసినట్లయితే లీగల్‌గా చట్టాలు ఉన్నాయి కదా?

శ్రీ పాటూరి సుధాకర్ రెడ్డి: అధ్యక్షా, ఇవాళ కలెక్టర్ మీద దాడి జరుగుతుంది. జడ్జిల మీద దాడి జరుగుతుంది. ఇంకా ప్రభుత్వోద్యోగుల మీద దాడి జరుగుతుంది. దానికి ప్రత్యేకంగా చట్టాలు తీసుకుని వస్తామా? అందరు ప్రభుత్వోద్యోగులకు సమానమైనటువంటి ఈ డాక్టర్లు కూడా అట్లే ఉంటారు. కాబట్టి వారికి ఉండేటటువంటి హక్కులు వాళ్లకు ఉంటాయి. మనకు ఉండే హక్కులు మనకు ఉన్నాయి. ప్రజలకు ఉండే హక్కులు ప్రజలకు ఉన్నాయి. కాబట్టి మేడమ్ ఇది చాలా సున్నితమైనటువంటి అంశం . బాగా ఆలోచించాల్సి ఉంటుంది. ప్రజలకు మాత్రం నేను ఇదివరకే చర్చ జరుగుతున్న సందర్భంగా వైద్యుల మీద దాడి జరుగుతున్నప్పుడు ప్రజలందరు కూడా బాగా అసహించుకున్నారు. ఇదంతా డాక్టర్లు చేస్తున్నటువంటి ఒక కుట్ర అనేటటువంటి ఒక మాట వచ్చింది. ప్రభుత్వం మీద చెడ్డ అభిప్రాయం వస్తుంది. కాబట్టి బాగా ఆలోచన చేసి ఈ బిల్లును మరల పునరాలోచన చేయవల్సిందిగా కోరుతున్నాను.

శ్రీ పోచింరెడ్డి సుబ్బారెడ్డి: అధ్యక్షా, నేను ఒక అనుమానాన్ని వ్యక్తం చేస్తున్నాను. ఇప్పుడు హైకోర్టు జడ్జిమెంటును బేస్ చేసుకుని ఆర్డినెన్స్ ఇవ్వటం దాని మీదనే బిల్లును ప్రవేశ పెట్టడం జరిగింది. హైకోర్టు జడ్జిమెంటు నేపథ్యంలో మరి కోర్టు ఉత్తరువును దిక్కరించినట్లవుతుందేమోనని ఒక అనుమానం వున్నది ఒకటి. రెండవది అసెంబ్లిలో పాస్ అయిన బిల్లును సెలెక్టు కమిటి అంటే అక్కడ జాయింట్ కమిటికి పంపేదానికి అవకాశం వుందా? ఇది క్లారిఫై చేయాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీమతి పి. పద్మావతి: అధ్యక్షా, ఈ పరిస్థితులను ఒకసారి ఆలోచన చేయండి. ఇప్పుడు మాట్లాడినటువంటి చాలా మంది కూడా అప్పుడు రోడ్ల మీద కూర్చునటువంటి డాక్టర్ల గురించి, ప్రభుత్వం యొక్క అసమర్థత అని, నానా యాగి చేసి, ఇప్పుడు ఈ బిల్లును తీసుకురావడానికి వచ్చిన పరిస్థితిని ఒకసారి మీరు ఆలోచించండి. దాంట్లో కొంచెం సవరణ కావల్సినటువంటి అవసరం ఉంది. పేషంట్ల గురించి ఆలోచించాల్సిన ఆవశ్యకత ఉంది. కానీ ఎక్కువగా ఇప్పుడు డాక్టర్ల గురించి ఎంత ఆలోచిస్తున్నామో అంతకంటే ఎక్కువగా పేషంట్ల గురించి ఆలోచించాల్సిన ఆవశ్యకత ఉంది. కాని ఈ చట్టం తీసుకురావల్సిన పరిస్థితులు ఎట్లాంటివో, అప్పుడు జరిగిన ఆజిటేషన్స్‌లో ఎంత మంది చనిపోయినారు? అసలు వ్యవస్థ అంతా స్థంబించి పోయింది అప్పుడు. అప్పుడు అందరం, అందరం కాదు, అక్కడ మాట్లాడిన వారంతా encourage చేశారు. ఫోటోల కోసం వెళ్లారు. అక్కడ ఉన్న

సమస్యను తక్కువ చేయడం కాకుండా సమస్యను encourage చేసి, పేషంట్లు ఎంతో మంది చావడానికి కూడా కారకులైనారు. దానిని దృష్టిలో పెట్టుకుని ఈ చట్టం తీసుకురావల్సిన అవసరం ఏర్పడింది. కాబట్టి ఈ విషయంలో పేషంట్లను గురించి కూడా, కొంచెం ఇన్ సెక్యూర్‌గా ఫీల్ అవుతారు కాబట్టి దాని గురించి కూడా ఆలోచించాల్సిన అవసరం ఉంది.

శ్రీ పి. నరసింహారెడ్డి : అధ్యక్షా, ఈ చట్టం వల్ల పేషంట్లకైతే చాలా అన్యాయం జరుగుతుంది. ఎందుకంటే వాళ్లను ఏమన్న అంటే కేసు పెట్ట వచ్చు అని మనమే చట్టం చేస్తున్నాం . పేషంటుకు ఎక్కడ వుంది? ప్రయివేట్ ఆసుపత్రికి పోతారు. ప్రయివేట్ ఆసుపత్రిలో గ్రీవెన్స్ సెల్ ఎక్కడ వుంది? ఎక్కడ లేదు. అందరు చెప్పినట్లుగా ఒకసారి ఆలోచన చేసి మరల ఒకసారి చేయటం మంచినది నేను కోరుతున్నాను.

శ్రీ దాడి వీరభద్రరావు: సార్, హైకోర్టు ఉత్తరువుల గురించి సమ్మె చేశారు. ఇందులో మెన్షన్ చేయమంటున్నాను. హైకోర్టు ఏమన్నారంటే '' in the context of Junior Doctors proceed on strike as among the other things observed the need to see an ordinance giving status of a public servant to the junior doctors''. Junior Doctor అనేటటువంటి వారు హౌస్ సర్జన్. He is not employee of the institution. కాబట్టి అతనికి పబ్లిక్ సర్వెంట్ హోదా అనేది లేదు. అతను ఉద్యోగస్థుడు కాదు కాబట్టి అతని మీద ఏదైనా యాక్షన్ తీసుకుని కొట్టినట్లైతే అతనికి పబ్లిక్ సర్వెంట్ సెక్షన్స్ attract అవ్వవు. కాబట్టి అతనికి పబ్లిక్ సర్వెంట్ అనేటటువంటి designation ఇవ్వండి. అలా ట్రీట్ చేయమని ఇచ్చారు తప్ప. ఈ మొత్తం చట్టాలను ప్రత్యేకమైనటువంటి చట్టాలను చేయమని చెప్పి హైకోర్టు ఏవిధమైనటువంటి ఉత్తరువులను జారీ చేయలేదు. కాబట్టి ఇప్పటికైనా సరే దీనిని పునరాలోచించాలి. మరి మంత్రి గారు ఉన్నారు. Legislative Affairs మంత్రి గారు వారు ఇంత మంది ఏ పార్టీలతో సంబంధం లేకుండా అందరూ కూడా సభ్యులందరూ కూడా దీనిని ఏకగ్రీవంగా పునరాలోచించమని అడుగుతున్నారు కాబట్టి, భవిష్యత్తులో కూడా ఒక దుష్టసంప్రదాయం అవుతుంది కూడా కాబట్టి దయచేసి మంత్రి గారిని తమ ద్వారా కోరుతున్నాం . వారు దీనిని జాయింట్ సెలెక్ట్ కమిటికి పంపించి తగినటువంటి నిర్ణయం తీసుకోవల్సిందిగా కోరుతున్నాను.

సా. 6.30

శ్రీమతి గల్లా అరుణ కుమారి : అధ్యక్షా, ప్రభుత్వ డాక్టర్సు గురించి, ప్రైవేటు డాక్టర్సు గురించి ఎన్ని సార్లు అడిగారో అన్ని సార్లూ చెప్పాను. మళ్లీ వారు అడుగుతున్నారు. చూసే వాళ్ల దృ ష్టిని బట్టి ఉంటుంది. దుర్యోధనుడికి అందరూ చెడ్డ వాళ్లు గానే కనిపించారట. ధర్మరాజుకి అందరూ మంచి వారు గానే కనిపించారట. ప్రభుత్వం ఏది చేసినా దానిని అప్రీషియేట్ చేసే పరిస్థితి కనిపించడం లేదు. ముఖ్యమంత్రి గారు ఎంతో ఆలోచించి, అందరి దగ్గరా సలహాలు, సంప్రదింపులు చేసి ఈ బిల్లును ప్రవేశ పెట్టడం జరిగింది. నేను మళ్లీ మళ్లీ కోరడం ఏమిటంటే, గౌరవ సభ్యులు సహృద యంతో ఈ బిల్లును పాస్ చేయాలని కోరుతున్నాను.

MR.CHAIRMAN: Now the question is:

"That the Andhra Pradesh Medicare Service Persons and Medicare Service Institutions (Prevention of Violence and Damage to Property) Bill, 2008 be taken into consideration.

(Pause)

The motion was adopted and the Bill was considered.

**CLAUSES 2 TO 8, CLAUSE 1, ENACTING FORMULA & LONG TITLE**

MR.CHAIRMAN: There are no amendments to Clauses 2 to 8, Clause 1, Enacting Formula and Long Title and they are before the House: The question is:

"That the Clauses 2 to 8, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill"

(Pause)

The motion was adopted and the Clauses 2 to 8, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SMT. GALL ARUNA KUMARI: Mr. Chairman, Sir, I beg to move:

"That the Andhra Pradesh Medicare Service Persons and Medicare Service Institutions (Prevention of Violence and Damage to Property) Bill, 2008 be passed"

MR. CHAIRMAN: Motion moved. The question is:

"That the Andhra Pradesh Medicare Service Persons and Medicare Service Institutions (Prevention of Violence and Damage to Property) Bill, 2008 be passed"

(Pause)

The motion was adopted and the Bill was passed.

శ్రీ డి. రామిరెడ్డి : ఆమోదం తీసుకునేటప్పుడు అందరూ మూకుమ్మడిగా కాకుండా అవసరమైతే డివిజన్ పెట్టి ఎవరు బలపరుస్తున్నారో తేల్చుకోవాలి. ఏమైనా మీరు దీనిలో గుంపుగా కాకుండా, దీనిని ప్రెస్టీజియస్‌గా రోశయ్య గారు మాట్లాడితే బాగుండేది. వారు మాట్లాడలేదు.

శ్రీ దాడి వీరభద్రరావు : విద్వేషాలు రెచ్చగొట్టే పరిస్థితి. మేము డివిజన్ కోరడం లేదు. కాని ఇది దుష్ట సంప్రదాయం అవుతుంది. మొత్తం అందరూ, అధికార పక్షం వారు కూడా చెప్పారు. ఇంత మంది చెప్పినప్పటికీ అధికారులు తయారు చేశారు కాబట్టి, అక్షరం ముక్క మార్చం, మీరు ఆమోదించి తీరాలి అనేటటువంటి దుష్ట సంప్రదాయానికి నిరసనగా మేము వాకవుట్ చేస్తున్నాము.

( తెలుగుదేశం పక్షానికి చెందిన గౌరవ సభ్యులు సభ నుంచి వాకవుట్ చేశారు.)

శ్రీ సిహెచ్. సీతారాములు : మేము మట్లాడేటప్పుడు చాలా స్పష్టంగా చెప్పాము. డాక్టర్సు మీద దాడిని సమర్ధించవలసిన అవసరం లేదు. బిల్లు తీసుకురావడం బాగానే ఉంది. అదే సందర్భంలో పేషెంట్సుకు సంబంధించి చర్యలు తీసుకోవలసిందిగా సూచన చేశాము. చాలా సూచనలు చేశాం. మేమే కాదు కాంగ్రెసు పార్టీకి చెందిన పెద్దలు కూడా సూచన చేశారు. దానిని పున:పరిశీలించి అటు డాక్టర్సుకు, ఇటు పేషెంట్సుకు ఎవరికీ నష్టం కలగని విధంగా ఎవరికీ ఇబ్బంది కలగని విధంగా ఈ చట్టం ఉండాలని దీనిని పున: పరిశీలించమని మేము విజ్ఞప్తి చేస్తున్నాము.

శ్రీ డి. రామిరెడ్డి : అధ్యక్షా, మీరు చదివిన ' దీనిలో సవరణలు లేవు కాబట్టి ' అన్నారు. రిటెన్‌గా ఇచ్చివుండకపోవచ్చు. మేము చాలా స్పష్టంగా చెప్పాము. ప్రైవేటు వాళ్లకు సంబంధించి మార్చాలని చెబితే అది సవరణ ఉన్నట్లుగానే లెక్క. మీరేమీ దానిని పరిగణించలేదు కాబట్టి, కనీసం కొద్ది టైము తీసుకుని కమిటీకి రిఫర్ చేయడానికి కూడా ఇష్టపడలేదు కాబట్టి, మేము వాకవుట్ చేస్తున్నాము.

(శ్రీ డి. రామిరెడ్డి, శ్రీ సిహెచ్. సీతారాములు సభ నుంచి వాకవుట్ చేశారు.)

శ్రీ బి. మోహనరెడ్డి : మేము కొన్ని సూచనలు చేస్తున్నాం అధ్యక్షా. ప్రభుత్వం కేవలం బిల్లు పాస్ కావాలనే చూస్తుంది. పేషెంట్సును మాత్రం విస్మరిస్తోంది. ఈ బిల్లు పాసయితే డాక్టర్సుకు ఆత్మ విశ్వాసం పెరిగి, పేషెంట్సును నిర్లక్ష్యం చేసే అవకాశం ఉంది అని మీ దృష్టికి పదే పదే తీసుకువచ్చినప్పటికీ ప్రభుత్వం ఏ మాత్రం మార్చలేదు. మేము వాకవుట్ చేయాలని ఉన్నప్పటికీ ప్రభుత్వం మీద సదుద్దేశం ఉన్నందు వల్ల వాకవుట్ చేయలేకపోతున్నాము.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, నేను గౌరవ సభ్యులందరు మాట్లాడిందీ వింటున్నాను. దిగువ సభలో జరిగిన చర్చల సరళి సంపూర్ణంగా కాకపోయినా చాలా వరకూ విన్నాను. ఈ రాష్ట్ర ప్రభుత్వానికి డాక్టర్సు ఏదో చుట్టాలని, వాళ్లను ప్రొటెక్టు చేయడానికి సంపూర్ణమైన చర్యలు తీసుకోవాలని, వాళ్లు మూకుమ్మడిగా చెడ్డ వారని గాని, అందరూ దైవ స్వరూపులు అనడానికి లేదు. మనుష్యులు కాబట్టి అక్కడక్కడ పొరబాట్లు ఉంటాయి. పొరబాట్లు ఉంటే దానికి తగిన విధంగానే ట్రీట్ చేయాలి.

మొదటగా, 2002లో ఈ ప్రైవేటు హాస్పిటల్స్ రెగ్యులరైజేషన్ కోసం ఒక బిల్లు తెచ్చారు. వాటికి అనుబంధంగా నిబంధనలు కూడా. నేను వైద్య ఆరోగ్య శాఖ చూచే రోజుల్లో నాకు గుర్తున్నంత వరకూ అపోజిషన్ వారందరినీ, నాయకులను, డాక్టర్సు అయిన వారిని, ఒక రోజైతే శాసనసభలోని 22 మంది క్వాలిఫైడ్ డాక్టర్సును పిలిచి చర్చలు చేసి, ఏ మేరకు చట్టం తేవాలి, రెగ్యులేట్ చేయడం ఎట్లా, కొన్ని హాస్పిటల్సులో విపరీతంగా ఛార్జి చేస్తున్నారు. అమాయకులను దారుణంగా ఛార్జి చేస్తున్నారు. ఇటీవల కూడా చూస్తున్నాం, ఒకే టైప్ ఆఫ్ సర్జరీకి ఒక హాస్పిటల్‌లో రూ.1 లక్షా 50 వేలు, ఇంకో హాస్పిటల్లో రూ.2 లక్షల 50 వేలు ఆ పేషెంటుకే. ఇవన్నీ చేస్తున్నపుడు వాటి మీద చర్య తీసుకోడానికి కావలసిన నియమ నిబంధనలు ఉన్నాయి. వదలిపెట్టడం కాదు. డాక్టర్సుకి, ఆ హాస్పిటల్‌కి రెగ్యులరైజేషన్, రిజిస్ట్రేషను దీనికి ఇంకా యంత్రాంగం తయారవుతోంది. తప్పనిసరిగా అది కూడా ఎన్‌ఫోర్సు చేసి,

దాని తర్వాత ఇటీవల జరిగిన దాడులు గాని, హైకోర్టు ఇచ్చిన అబ్జర్వేషన్సు గాని, వీటిని అన్నింటినీ దృష్టిలో ఉంచుకుని, ఇండియన్ మెడికల్ అసోసియేషన్, ప్రైవేట్ డాక్టర్సు అసోసియేషన్ ఉన్నాయి. వాళ్లు గవర్నమెంటుకు ఎన్నో రిప్రజెంటేషన్సు చేశారు. గవర్నమెంటు డాక్టర్సు అసోసియేషన్ ఉంది. జూనియర్ డాక్టర్సు అసోసియేషను ఉంది. వీరందరూ సమిష్టిగా రిప్రజెంట్ చేశారు. కొన్ని రోజులు హాస్పిటల్ స్టాండ్‌స్టిల్‌కి వచ్చి, ఎంతోమంది చిన్నారి పాపలు పోయారు. రోగగ్రస్థులు పోయారు. ఇవన్నీ చూసి ఒక ప్రయత్నం చేస్తున్నాం. మీ సలహాలన్నీ మనసులో పెట్టుకుని, అమలులో చెడు లక్షణాలు ఎక్కడ ఉత్పన్నమైనా తప్పనిసరిగా కావలసిన అమెండుమెంట్సు చేసుకుందాం. ఇది ఫైనల్, దీనికి ఇక మార్పులు లేవు అనుకోవద్దు. ఒక కొత్త ప్రయత్నం చేస్తున్నాం. ఈ ప్రయత్నంలో అనుభవంలోకి వచ్చేసరికి ఏవైనా ఇబ్బందులు వస్తే తప్పకుండా సభ ముందుకు వచ్చి కావలసిన ఎమెండుమెంట్సు చేసుకుందాం.

సా. 6.40

మిస్టర్ ఛైర్మన్ : మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ మంత్రి గారు, ఆరు బిల్స్ ఉన్నాయి. ఆరు కలిపి ఒకటిగా తీసుకోండి.

**V. 2008, ఆంధ్రప్రదేశ్ నగర సంస్థల (సవరణ) బిల్లు**
**(ఆంధ్రప్రదేశ్ శాసన సభ ఆమోదించిన విధంగా)**

SRI KONERU RANGA RAO:- Mr.Chairman Sir, I beg to move:

“That the Andhra Pradesh Municipal Corporations(Amendment) Bill, 2008. (As passed by the Legislative Assembly) be taken into consideration”.

MR.CHAIRMAN:- Motion moved. Now salient features of the bill.

శ్రీ కోనేరు రంగారావు : అధ్యక్షా, ఈ బిల్ చాలా చిన్న బిల్. గిరిజనులకు ఇచ్చే రిజర్వేషన్‌కి సంబంధించింది. మునిసిపాలిటీలకు ప్రత్యేకంగా 13 మునిసిపాలిటీలకు, 14వ మునిసిపాలిటీకి ఇప్పుడు ఎన్నికలు జరగాల్సి ఉంది. అన్ని వర్గాలకు రిజర్వేషన్ ఉంది. హరిజన గిరిజన, వెనుకడిన వర్గాలు, ఓ.సి. లకు రిజర్వేషన్ వుంది. ఒక్క గిరిజనులకు లేదు. అందువల్ల తిరుపతి 15వ కార్పోరేషన్‌గా వచ్చింది. తిరుపతిని గిరిజనులకు రిజర్వ్ చేయడానికి అనుమతి కోరుతూ బిల్‌ని తీసుకురావడం జరిగింది. దీనిపై డిస్కస్ చేయాల్సిన అవసరం కూడా లేదు.

శ్రీ కె. రోశయ్య : మీరు హౌజ్ ఒపీనియన్ తీసుకొని పర్మిషన్ ఇస్తే, అన్ని బిల్స్ కలిపి కన్సిడరేషన్ చెప్పినప్పుడు తీసుకొంటారు.

MR. CHAIRMAN : I have already accorded permission.

**VI. 2008, ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనాల (సవరణ) బిల్లు**
**(ఆంధ్రప్రదేశ్ శాసన సభ ఆమోదించిన విధంగా)**

SRI KONERU RANGA RAO:- Mr.Chairman Sir, I beg to move:

"That the Andhra Pradesh Municipal Laws (Amendment) Bill, 2008 be taken into consideration.

MR. CHAIMAN:- Motion moved. Now salient features of the bill will be explained by the Hon'ble Minister.

శ్రీ కోనేరు రంగారావు : అధ్యక్షా, ఈ బిల్ ప్రజ్యాస్వామ్యంగా ఛైర్మన్, మేర్, ఉప మేయర్ ప్రమాణ స్వీకారానికి సంబంధించింది. రెండు సార్లు ప్రమాణస్వీకారం చేయాల్సిన పరిస్థితి వచ్చింది. అది ఇన్‌డైర్టు ఎలక్షన్ ఉన్నప్పుడు జరిగింది. ఇప్పుడు డైరెక్టు ఎలక్షన్ పెడుతున్నారు, కాబట్టి, రెండు సార్లు ప్రమాణ స్వీకారం చేయాల్సిన అవసరం లేదు. అందుచేత ఒకసారి ప్రమాణ స్వీకారం చేస్తే సరి పోతుంది, కాంప్లికేషన్ లేకుండా ఉంటుందని ఈ బిల్లుని ప్రవేశపెట్టడం జరిగింది. ఈ బిల్‌ని ఆమో దించాలని కోరుతున్నాను.

**VII. 2008, ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనాల (రెండవ సవరణ)బిల్లు**
**(ఆంధ్రప్రదేశ్ శాసన సభ ఆమోదించిన విధంగా)**

SRI K. RANGA RAO: Mr. Chairman, Sir, I beg to move:
"That the Andhra Pradesh Municipal Laws(Second Amendment) Bill, 2008 (As passed by the A.P.Legislative Assembly) be taken into consideration".

MR.CHAIRMAN: Motion moved. Now salient features of the Bill will be explained by the Hon'ble Minister.

SRI K. RANGA RAO: అధ్యక్షా, భారత ప్రభుత్వం 2005-06 సంవత్సరానికి 50వేల కోట్ల రూపాయలు పట్టణాలకు సహాయం చేయడానికి, కావాల్సిన వసతి సౌకర్యాలు కల్పించడానికి మంజూ రుకి ఒక పథకం ఏర్పాటు చేశారు. ఈ పథకం కేవలం అధికారులు మాత్రమే చేయడం కాకుండా, వారిచే ప్రాతినిధ్యం వహించి వారు చెప్పినట్లు అమలు చేయకుండా, ప్రజా ప్రతినిధులు కూడా ఈ స్కీమ్ అమల్లో వారి సలహా సంప్రతింపులు తీసుకొని వారిని ఇన్‌వాల్వు చేస్తే బాగుంటుదని ఈ బిల్‌ని తీసుకురావడం జరిగింది. దీన్నీ ఆమోదించాలని కోరుతున్నాను.

**VIII. 2008, ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనాల (మూడవ సవరణ) బిల్లు**
**(ఆంధ్ర ప్రదేశ్ శాసన సభ ఆమోదించిన విధంగా)**

SRI K. RANGA RAO: Mr. Chairman, Sir, I beg to move:

"That the Andhra Pradesh Municipal Laws (Third Amendment) Bill, 2008(As passed by the A.P.Legislative Assembly) be taken into consideration".

MR.CHAIRMAN: Motion moved. Now salient features of the Bill will be explained by the Hon'ble Minister.

శ్రీ కోనేరు రంగారావు: అధ్యక్షా, రాష్ట్ర శాసన పరిషత్ సభ్యులు, పట్టణ స్థానిక సంస్థల్లో పదవీ రీత్యా సభ్యులుగా చేయడం గురించి. ఈ బిల్ చాలా చిన్నది. ఎక్కడైతే ప్రజా ప్రతినిధిగా పోటి చేస్తారో ఏ పట్టణంలో అయితే ఓటర్‌గా ఉండి, పోటి చేస్తారో ఆ పట్టణంలోనే ఎక్స్ అఫీషియో మెంబర్‌గా ఉండాలని చెప్పి కొన్ని చట్టాలను పరిశీలన చేసిన తరువాత కొన్ని రాష్ట్రాల్లో ఉన్న నిబంధనలు, సంప్ర

తింపులు, పరిశీలనలు చేసిన తరువాత ఈ బిల్ ప్రవేశపెట్టడం జరిగింది. ఒక ఎమ్.ఎల్.సి. ఆయన నామినేషన్ వేసేప్పుడు ఏ పట్టణంలో ఓటరుగా ఉన్నారో, ఆ పట్టణంలోనే ఆయన ఎక్స్ అఫీ షియో మెంబర్‌గా, మునిసిపల్ కౌన్సిల్‌కి గానీ కార్పోరేషన్‌కి గానీ హాజరు అవుతారు. వారు ఎక్స్ అఫీ షియో మెంబర్‌గా ఉంటారు. ఇది చిన్న బిల్ దీనిని ఆమోదించాలని కోరుతున్నాను.

**IX. 2008, ఆంధ్ర ప్రదేశ్ పురపాలక శాసనాలు, పట్టణ ప్రాంతాల (అభివృద్ధి) (సవరణ) బిల్లు (ఆంధ్రప్రదేశ్ శాసన సభ ఆమోదించిన విధంగా)**

SRI K. RANGA RAO: Mr. Chairman, Sir, I beg to move:

"That the Andhra Pradesh Municipal Laws and Urban Areas (Development) (Amendment) Bill, 2008 (As passed by A.P.Legislative Assembly be taken into consideration".

MR.CHAIRMAN: Motion moved. Now salient features of the Bill will be explained by the Hon'ble Minister.

(Interruptions)

శ్రీ కోనేరు రంగారావు: నేను ప్రతి బిల్ నెంబరు చెపుతున్నాను. ఇందాకన 8వ నెంబరు బిల్ చదివాను. ప్రపోజ్ చేశాను. ఇంట్రొడ్యూస్ చేశాను. ఇప్పుడు తొమ్మిదవ బిల్ ఇంట్రడ్యూస్ చేస్తు న్నాను. నా దగ్గర ఉన్న సీరియల్ నెం. ప్రకారం కౌన్సిల్‌లో ఇచ్చిన దాని ప్రకారం నేను చదువుతున్నాను. దీంట్లో పొరపాటు ఉంటే సరిదిద్దుకోవచ్చు. ఈ బిల్ ఉద్దేశ్యం, ప్రభుత్వం నిర్ణయించిన ప్రొసీజర్ ప్రకారం అక్రమ కట్టడాల అతిక్రమణలకు One time major జరిమానా విధించడానికి అందరుముని సిపలు కమీషనర్లకు, అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీకి హైదరాబాద్ మునిసిపల్ కార్పోరేషన్ యాక్టు 1955, Andhra pradesh Municipality Act 1965 మరియు A.P. Urban Areas Development Act 1975లకు సవరణలు చేయాలని ప్రతిపాదించడం జరిగింది. గౌరవ హైకోర్టు వారి ఆదేశాలను దృష్టిలో పెట్టుకొని Hyderabad Municipal Corporation Act 1955 లోని 220 Sectionలో అక్రమ నిర్మాణాలు, ఆస్థి పన్ను, పెనాల్టీలను పది శాతం నుండి 20 శాతం పెంచాలని వారు ఆదేశించడం జరిగింది. వారి ఆదేశం ప్రకారంగా నిర్ణయించడం జరిగింది. గౌరవ హైకోర్టు ఆదే శాలకు అనుగుణంగా సాంక్షన్ ప్లాన్ లేకుండా నిర్మించిన భవనాలను మంజూరైన ప్లాన్స్‌కి విరుద్ధంగా నిర్మించిన భవనాలకు పెనాల్టి విధించి వాటిని క్రమబద్ధీకరించుటకు నిబంధనలు చేస్తూ, Hyderabad Municipal Corporation Act 1955 లోని సెక్షన్ 455 ని Andhra pradesh Municipality Act 1965 లోని 218 వ సెక్షన్‌ని A.P. Urban Areas Development Act 1975 లోని సెక్షన్ 46 ని సవ రించడమయింది. అదేవిధంగా, A.P. Regularization of unauthorized construction in Municipal Corporation, Municipalities and Urban Development Authorities Act 2003 ను నిరుపయోగమైందిగా భావిస్తూ, దానిని రద్దు చేయడం అవసరమని భావించింది. రాష్ట్ర శాసన సభ అప్పటిలో సమావేశంలో లేనందున, గవర్నర్‌తో అత్యవసరమైన బిల్ కావునా ఆర్డినెన్స్ పెట్టి , తరువాత దీనిని ఈ నాడు దిగువ సభలో ఆమోదించారు.

సా 6.50

దీనిని దిగువ సభలో ఆమోదించారు. ఇక్కడ మనం ఎగువ సభలో ప్రవేశ పెట్టడం జరిగింది. దీనిని కూడా సమర్ధించవలసిందిగా కోరుతున్నాను.

## X. 2008, ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనాలు, ఆంధ్రప్రదేశ్ పట్టణ ప్రాంతాల (అభివృద్ధి) (రెండవ సవరణ) బిల్లు

(ఆంధ్రప్రదేశ్ శాసన సభ ఆమోదించిన విధంగా)

SRI KONERU RANGA RAO:- Sir, I beg to move :--

" That the Andhra Pradesh Municipal Laws and Urban Areas ( Development ) (Second Amendment) Bill, 2008 (as passed by the A .P. Legislative Assembly) be taken into consideration.."

MR.CHAIRMAN:-Motion moved. Now salient features of the bill.

శ్రీ కోనేరు రంగారావు: ఈ బిల్లు అనధీకృత నిర్మాణ కార్యకలాపాలను విచారణ యోగ్యమైనవిగా పరిగణించుటకు మరియు వీటిని నిలిపివేయుటకు, ఇతర రాష్ట్ర శాసనాలలో ఉన్నట్లుగా హైదరాబాదు పురపాలక కార్పొరేషన్ల చట్టం 1955 ఆంధ్రప్రదేశ్ మునిసిపల్ కార్పొరేషన్ యాక్టు 1965, ఆంధ్రప్రదేశ్ అర్బన్ డెవలప్‌మెంటు యాక్టు 1975 మరియు ఇతర మునిసిపల్ కార్పొరేషన్ చట్టాలలో నిర్దిష్ట నిబంధనలు ఏవీ లేవు. గౌరవ హైకోర్టు వారు రిట్ అపీల్ నెం.2130 అనధీకృత నిర్మాణాల బెడదకు సంబంధించిన విషయాన్ని విచారించునపుడు ఆ నిర్మాణాలను చేపట్టుటను మరియు అభివృద్ధి చేయుటను అపరాధముగా భావించాలని సూచించింది. అంతే కాకుండా 2005 లో రిట్ పిటిషన్ నెం.26365 లోని హైకోర్టు ఆదేశాలను అనుసరించి, ఎక్కువ ఎత్తు గల భవనములలో అగ్నిమాపక భద్రతకు సంబంధించి, ఉన్నత స్థాయి నిపుణుల కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది.

సదరు ఉన్నత స్థాయీ నిపుణుల కమిటీ యాక్టులోని సూచీలు, మరియు 'U" మరియు 'V' లను సవరించుట ద్వారా నిర్మాణాలకు సంబంధించిన వివిధ అపరాధములకు ఉల్లంఘనలకు జరిమానాలను పెంచాలని సిఫారసు చేయడంతోబాటు అక్రమ, లేక అనధీకృత నిర్మాణాలను చేయుటను కాగ్నిజబుల్ అఫెన్సుగా చేయాలని కూడా సదరు కమిటీ సిఫారసు చేసింది.

మహారాష్ట్రలో పట్టణ ప్రణాళిక మరియు పురపాలక శాసనాలలోను మరియు ఢిల్లీ అభివృద్ధి చట్టము 1957 లోను అనధీకృత నిర్మాణాలను ఆపివేయుటకు నిబంధనలు ఉన్నాయి. తదనుసారంగా అనధీకృత నిర్మాణాలను చేయుటను కాగ్నిజబుల్ అఫెన్సుగా భావించుట, మరియు వాటిని ఆపివేయుటకు సంబంధించినట్టి నిబంధనలనే హైదరాబాదు పురపాలక కార్పొరేషన్ల చట్టము 1955 , ఆంధ్ర ప్రదేశ్ పురపాలికల చట్టము, 1965 మరియు ఆంధ్ర ప్రదేశ్ పట్టణ ప్రాంతముల చట్టం ( అభివృద్ధి, 1975) లోని నిబంధనలను తగిన విధంగా సవరించుట ద్వారా ఆంధ్రప్రదేశ్ పురపాలక శాసనాలలో కూడా చేర్చాలని నిర్ణయించడమైనది. ఈ బిల్లులోని నిర్ణయమును అమలు చేయుటకు ఉద్దేశించబడినదని తమ ద్వారా నేను గౌరవ సభ్యులను సమర్ధించవలసిందిగా కోరుతున్నాను.

ఈ బిల్లులన్నీ చాలా చిన్నవి. రెండు బిల్లులు మాత్రం ప్రజా సౌకర్యార్థం, హైకోర్టు ఆదేశార్థం, అడ్మినిస్ట్రేషన్ లేక ప్రాక్టికల్‌గా వున్న ఇబ్బందులను అన్నింటినీ కూడా పరిశీలించి ఒక మంచి బిల్లుగా దానిని రూపొందించారు. ప్రజలందరూ కూడా ఉపయుక్తంగా, ప్రజాహితంగా, ప్రజా సంక్షేమం కొరకు దీనిని తీసుకు రావడం జరిగింది.

రెండవ విషయం, ఇలాంటి ఇరెగ్యులారిటీస్ వున్నందున అనాథరైస్‌డ్‌గా కట్టడాలను నిర్మించడం వల్ల అనేక మంది వేధింపులకు గురవుతున్నారు. ఇబ్బందులు పెట్టి, కొన్ని హెచ్చరికలు చేయడం ద్వారా , భవిష్యత్తులో ఇంకా పొరపాట్లు జరుగకుండా వుండే విధంగా ఈ బిల్లును తేవడం జరిగింది. ఇది ప్రజాహితం అయింది. అందరూ అనుభవం కలిగిన వారు. పట్టణాల విషయం అందరికీ తెలుసు. మనమందరం చూస్తూనే ఉన్నాం. అందుచేత ఈ బిల్లును గౌరవ సభ్యులందరినీ సమర్థించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ దాడి వీరభద్రరావు : సార్, బిల్లు నెం.10 కార్పొరేషన్సు అన్నింటికీ వర్తింపచేయలేదు. మునిసిపాలిటీలలో ఇది అప్లయి కాదని అనుకుంటున్నాను. కేవలం కార్పొరేషన్సు వరకే ఇది పరిమితం అవుతుంది. యాక్టులో అయితే ఇది మునిసిపల్ యాక్టు అన్నారు. కాని దానికి అమెండుమెంట్సు అప్లికబుల్ కాదు.

5. The amendments made to the Hyderabad Municipal Corporations Act, 1955 by section 2 shall extent to, and shall apply also, to the Visakhapatnam and Vijayawada Municipal Corporations and to any other Municipal Corporation constituted under the Andhra Pradesh Municipal corporations Act, 1994

ఈ విధంగా ఇచ్చారు. అందుచేత, ఇది మునిసిపాలిటీలకు వర్తించదని అనుకుంటున్నాను. రెండవ విషయం, నెం.9 ఏదైతే ఉందో District Municipal Corporations కి కూడా ఇది వర్తిస్తుంది. అక్రమ నిర్మాణాలు చాలా విరివిగా పెరగడం వల్ల హైకోర్టు వారు ఇంటర్వీన్ అయి, ఉత్తర్వులు ఇచ్చారు. దానికి ఒక క్రమశిక్షణ ఏర్పాటు చేయడం కోసం ఈ బిల్లును మీరు తెచ్చారు. అయితే ఇందులో కూడా వారు చెప్పడం జరిగింది.

భవిష్యత్తులో కూడా ఫైన్సు (జరిమానాలు) చాలా ఎక్కువగా వేసి, దీనిని డిస్కరేజ్ చేయాలని, అక్రమ నిర్మాణాలను కాగ్నిజబుల్ అఫెన్సు కింద ట్రీట్ చేయాలని, దీనికి తగినటువంటి ఎనాక్టుమెంటు చేయాలని హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం ఈ రెండు బిల్లులూ మీరు తయారు చేసి ఇచ్చారు. ఆ విధంగా అక్రమ నిర్మాణాలు ఏవైతే చేశారో వాటి మీద మహారాష్ట్ర, ఢిల్లీ డెవలప్‌మెంటు యాక్టు ప్రకారం వాటిని ఇనిస్పిరేషన్‌లోకి తీసుకుని యాక్టులోకి తీసుకురావడం జరిగింది. దాని ప్రకారం అనాథరైజుడు కన్‌స్ట్రక్షన్సును ఆ ప్రిమిసెస్‌లో సీల్ చేసేటటువంటి అధికారం మునిసిపల్ అధికారులకు కట్టబెట్టబడింది. అంతేగాకుండా హెవీ పెనాల్టీలు వేసి రెగ్యులరైజ్ చేయడం అన్నది ఇంత వరకూ ఉన్నటువంటి వారికి క్యూర్ కింద ఒక చట్టం తేవడం జరిగింది.

అయితే, ఇది భవిష్యత్తులో ఈ నెం.9 యాక్టు ప్రకారం అక్రమ నిర్మాణాలు జరిగితే, సీలు చేస్తారనే భయంతో కొంత తగ్గడానికి అవకాశం ఉంటుంది. అయితే, ఇంతవరకూ జరిగిన దానిలో రెగ్యులరైజేషనుకు వచ్చినట్లయితే వాటికి ఎవరిని బాధ్యులు చేస్తారు? ఎవరి నుంచి రెగ్యులరైజేషను ఫీజును గానీ, టాక్సు గానీ, పెనాల్టీ గానీ, ఇతర ఫీజులను గాని ఎవరి వద్ద వసూలు చేస్తారన్నది ప్రశ్న. ఎవరైతే బిల్డర్సు వున్నారో వారి నుంచా? బిల్డింగు ఓనరైతే తానే ఓనరు కనుక కట్టుకుంటాడు. బిల్డర్సు ఎవరైతే ఉన్నారో వారు సాధారణ మధ్యతరగతి ప్రజల వద్ద నుంచి డబ్బు వసూలు చేసి, అపార్టుమెంట్సు కడుతున్నారు. ఎపార్టుమెంట్సు ఎవరెతై కొనుక్కుంటున్నారో వాళ్లు వివిధ బ్యాంకుల నుంచి ఇంట్రస్టుకి లోన్సు తీసుకుని, బిల్డర్సుకి ఇస్తున్నారు. ఇతరుల నుంచి కూడా తీసుకువచ్చి, బాధ పడి, నిర్మాణాలు చేసుకుంటున్నారు. ఈ బిల్డర్సు మరో నాలుగు కోట్లు రావడానికి నాలుగు గదులు కట్టడం కోసం డీవియేషన్సు చేయడం జరుగుతోంది. ఆ జరిగే పరిస్థితులలో వారు మొత్తం అప్పజెప్పేసి, మీరు టేకోవర్ చేయమని చెబుతున్నారు.

దాని తర్వాత ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటు వారు ప్లాను ప్రకారం లేదు కాబట్టి, వీళ్లకి మేము కరెంటు ఇవ్వము అంటున్నారు. మా దృష్టికి వచ్చిన వాటిలో విశాఖపట్నంలో సుమారుగా 600 ఎపార్టుమెంట్సు, హైదరాబాదులో ఇంకా ఎన్ని ఉన్నాయో తెలియవు. మొత్తం కార్పొరేషన్సు అన్నిటిలో చాలా ఎపార్టుమెంట్సులో కొనుక్కున్న వారు చేరలేక, వాళ్లు చేసిన అప్పును తీర్చలేక ఆ ఇన్‌స్టాల్‌మెంట్సు తీర్చలేక, హౌసును ఎంజాయ్ చేయలేని పరిస్థితిలో వారున్నారు. ఇప్పుడు ఈ డబ్బులు కట్టమని అడిగితే, ఎవరు కడతారు? కొనుక్కున్న వారు కట్టే పరిస్థితి వస్తోంది. రూ. 30 వేలు, 40 వేలు, 50 వేలు కట్టే పరిస్థితి వస్తోంది. బిల్డరు హేపీగా వెళ్లిపోయాడు. ఈ పనిష్మెంట్ ఎవరికి? కాబట్టి ప్రభుత్వం దీనిని గురించి ఆలోచించవలసిన అవసరం వుంది. ఎవరైతే బిల్డర్ అప్రూవల్ తీసుకున్నారో ఆ ప్లాను ప్రకారం నిర్మాణం చేయవలసింది ఎవరు? దానికి అప్లయి చేసిన అప్లికెంట్ ఎవరు? దాని నిర్మాణం చేసింది ఎవరు? డీవియేషన్సు చేసింది ఎవరు? అతనికి పనిష్మెంటు లేకుండా, కొనుక్కున్న వారికి పనిష్మెంటు ఇచ్చే పరిస్థితి గురించి పునరాలోచన చేయాల్సిన అవసరం ఉందని ప్రభుత్వాన్ని నేను కోరుతున్నాను.

ఎవరైతే నిర్మాణం చేశారో అటువంటి వారిని పనిష్ చేయమని హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చింది. అటువంటి వారి మీద స్ట్రింజెంట్ యాక్షను తీసుకోమని హైకోర్టు వారు తెలియపరిచారు. కాబట్టి, హైకోర్టు వారి ఒపీనియన్ తాలూకు స్పిరిట్ ఇది. దానిని మనం దృష్టిలోకి తీసుకుని అమాయకులైన ప్రజల్ని ఇబ్బంది పెట్టి, వాళ్లందరినీ పేద, మధ్య తరగతి ప్రజల పైన దీని భారం వేసే పరిస్థితి ఉండకూడదు. ఎవరైతే బిల్డర్సు ఉన్నారో వారు లాభం సంపాదించారు. ఇప్పటికే ఎంజాయ్ చేశారు. ఇంకా అధికమైన రేటుకి అమ్ముకున్నటువంటి పరిస్థితి ఉంది. కాబట్టి వారు తప్పించుకుని పారిపోయారు. మళ్లీ ఇంకో అపార్టుమెంటు కడుతున్నారు. వారు మళ్లీ అక్కడ డీవియేషను చేస్తారు. మళ్లీ అక్కడ కొనుక్కుంటారు. మళ్లీ వారు ఇబ్బంది పడే పరిస్థితి వస్తుంది. ఈ యొక్క ప్రాసెస్ అంతా కంటిన్యూస్ ప్రాసెస్. తప్పు చేసినటువంటి వారు తప్పించుకుని పోతున్నారు. తప్పు చేయని అమాయకుల మీద ఆర్థిక భారం పడే పరిస్థితి ఉంది. గత 3 సంవత్సరాల నుంచి అపార్టుమెంటు కొనుక్కుని కూడా అందులో కరెంటు లేక, లోపలికి వెళ్లలేని పరిస్థితిలో ఉన్నారు. కాబట్టి ఇటువంటి వాటినన్నింటినీ కూడా రెగ్యులరైజ్ చేసే విధానం మంచిదే.

రా. 7.00

కాబట్టి, ఇటువంటి వాటినన్నింటినీ రెగ్యులరైజ్ చేసేవిధానం మంచిదే కాదనడం లేదు. ఉన్నవాటిని డెమోలిష్ చేయమని మేము కోరడం లేదు. కాని ఈ పెనాల్టీస్ అన్నీ కూడా బిల్డర్స్ దగ్గర నుంచి వసూలు చేయడానికి మీరు చర్యలు తీసుకుంటారా? ఎవరైతే కొనుక్కున్నారో అమాయకులైన వారు, వాళ్ల దగ్గర నుంచి మీరు వసూలు చేయకుండా వారిని ఎగ్జెంప్ట్ చేస్తారా? దీనిని చేయడం వల్ల భవిష్యత్‌లో బిల్డర్స్ ఎవరూ కూడా ఇటువంటి పనులు చేయరు. అలాకాకుండా బిల్డర్స్ దగ్గర నుంచి మీరు వసూలు చేయలేదనుకోండి మళ్లీ బిల్డర్ అదే తప్పుచేస్తాడు. నేనెప్పుడూ తప్పించుకొనితిరుగుతున్నాను కాబట్టి నాకు పర్వాలేదు, నేను మరొకసారి డీవియేషన్ చేస్తాననే పరిస్థితిలు రావడం అనేది జరుగుతుంది. రేపుబిల్లు కట్టిన తరువాత డీవియోషన్స్ ఉన్న తరువాత, క్రొత్త చట్టం నెం.10 ప్రకారంగా సీజ్ చేస్తారు. సీజ్ చేస్తే ప్రయేజనం ఏమి ఉండదు. కొనుక్కునేవాడు మళ్లా దెబ్బతింటాడు. మళ్లీ బిల్డర్ హ్యాపీగానే ఉంటాడు, ఇంకొక అపార్ట్‌మెంట్ టేకప్ చేస్తాడు.

అయితే, ఈ పద్ధతులకు స్వస్తి చెప్పాలన్నట్లయితే, దీని మీద తప్పనిసరిగా ఎవరైతే కొనుక్కున్నారో అటువంటి వారికి ప్రభుత్వం న్యాయం చేయాలి. దానికి తగిన విధంగా మీరు చట్టాలను కూడా సవరించాల్సిన అవసరం ఉంది. చట్టం కేవలం ఒకరికి కాకుండా, దీనిని ఎవరూ అనేటువంటి పిన్ పాయింటెడ్‌గా మీరు చేయాలి, రెస్పాన్సిబిలిటీ ఫిక్స్ చేయాలి.

రెండవ రెస్పాన్సిబిలిటీ ఏమిటంటే, చాలా స్పష్టంగా మనం మాట్లాడుకోవాలంటే మునిసిపల్ కార్పోరేషన్‌లో ఉన్న మునిసిపల్ అధికారులు, టౌన్ ప్లానింగ్ డిపార్ట్‌మెంట్ వారు, బిల్డర్స్ ఏకమై కుమ్మక్కై చేస్తున్న డీవియేషన్స్ ఇవన్నీకూడా, Un-authorised constructions గాని, డీవియేషన్స్ గాని, మునిసిపల్ అధికారుల తాలూకు సహకారం, వారి ప్రోత్సాహం లేనిదే ఎక్కడకూడా జరిగేటువంటి అవకాశం లేదు.

వారందరుకూడా ఎక్కడికక్కడే అపార్ట్‌మెంట్స్ విషయంలో ఇన్ని డీవియేషన్స్‌కి ఇంత అమౌంట్ మాకు ఇవ్వాలి. ఇంత అమౌంట్ మాకు ఇచ్చేస్తే, మీ ఇష్టం వచ్చినట్లు కట్టుకోవచ్చు. ఒక ఫ్లోర్ అదనంగా అయితే, ఇంత అమౌంట్ మాకు ఇవ్వాలి, అనేటువంటి పద్ధతులు ఎంకరేజ్ చేశారు. ఇప్పుడు వాళ్లందరూ సేవ్ అయిపోతున్నారు, ఎవరినీ మీరు శిక్షించడం లేదు. నిజంగా ఇందులో దోషులెవరంటే, అధికారులే. ఇన్ని అన్-ఆథరైజ్డ్ స్ట్రక్షర్‌ని కళ్లారా చూసి వాళ్లు పట్టించుకోవడంలేదు. కేవలం ఒక చిన్న సాధారణమైన వ్యక్తి ప్లాన్ లేకుండా కడుతున్నాడంటే, బయట ఇసుక, సిమెంట్ వేసుకున్నట్లయితే నువ్వు ఇల్లుకడుతున్నావా, నీకు ప్లాన్ ఉందా అని అడిగే డిపార్ట్‌మెంట్ వాళ్లు, పెద్దపెద్ద structures సిటీస్‌లో కడుతూవుంటే, వాళ్లకు కళ్లుకనిపించలేదండి, కనిపిస్తున్నాయి, వాళ్లు డీవియేషన్స్‌ని allow చేస్తున్నారు.

అందుచేత ఎవరెవరైతే, ఎక్కడెక్కడైతే రెగ్యులరైజేషన్ కోసం దరఖాస్తు చేశారో, ఆ టైమ్‌లో ఆ నిర్మాణానికి ఏ అధికారులైతే సంబధిత అధికారులున్నారో, వారిమీద మీరు చర్యలు తీసుకునే ఏర్పాట్లు కూడా మీరు చేయాలి, దానికి ఎనాక్ట్‌మెంట్ అక్కరలేదు. Government is all powerful.

దీని తాలూకు అధికారుల మీద చర్య తీసుకునే అధికారం ప్రభుత్వానికి ఉంది. కాబట్టి, ఆ చర్యలు మీరు తీసుకున్నట్లయితే, అటు ప్రభుత్వ అధికారులపై చర్యలు తీసుకున్నట్లయితే, వారు భవిష్యత్‌లో ఇటువంటి నిర్మాణాలు ఆపుచేయడానికి అవకాశం ఉంది. ప్రభుత్వ అధికారులపై చర్యలు తీసుకోక, బిల్డర్‌పై చర్యలు తీసుకోకపోతే, ఇవి చట్టాలు చట్టాలుగానే ఉండిపోతాయి. వీటిని అమలు జరిపేటువంటి పరిస్థితి ఉండదు. మధ్యనున్న పేద, మధ్యతరగతి ప్రజలు బాధపడే పరిస్థితి వస్తుంది. మీరు న్యాయం చేసే పరిస్థితి ఉండదు. చట్టం చేసి మనం చేతులు దులుపుకొని, హైకోర్టువారి ఉత్తరువుల ప్రకారం మేము రెండు చట్టాలు పాస్ చేశాం. కాబట్టి, మా పని అయిపోయింది అనుకుంటే, it will continue as it is. ఇందులో ఏమాత్రం కూడా మీకు ప్రయోజనం ఉండదు.

నిజంగా ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉన్నట్లయితే, దీనికి తగిన amendments మీరు తీసుకురండి. దానికి బిల్డర్స్‌ని కూడా బాధ్యులగా చేయండి లేదా amendment అక్కరలేదు. రూల్స్‌లో మీరు ఫ్రేమ్ చేయవచ్చు, దాని ప్రకారంగా రూల్స్‌లో ఫ్రేమ్ చేయండి. బాధ్యులైన అధికారులను, బిల్డర్స్‌ని కూడా responsible చేసి వారి మీద చర్యలు తీసుకునేలా చేయాలి తప్పా, ఎట్టి పరిస్థితులలో కూడా సాధారణ ప్రజల మీద ఈ భారాన్ని మోపడానికి చట్టాన్ని ఉపయోగించవద్దని ప్రభుత్వానికి తమరి ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ షేక్ హుస్సేన్: అధ్యక్షా, ఈ బిల్లులు అన్నీ ఒకేసారి ప్రవేశపెట్టడం జరిగింది. కాకపోతే మాకైతే 6, 10 బిల్లుల మీద మాట్లాడమని, మా విప్‌గారు ఆదేశించడం జరిగింది. కాబట్టి, నేను కేవలం 6, 10 మీదనే మాడ్లాడతాను. మిగిలిన వాళ్లు మిగిలిన వాటి మీద మాట్లాడతారు. కాబట్టి, ఆరు సాధారణమైన బిల్లు పెద్ద ఇబ్బందికరమైనది కాదు. 1995కు పూర్వం పరోక్ష ఎన్నికలు మునిసిపాలిటీలలో, కార్పోరేషన్లలో ఉన్నాయి. 1995 తరువాత ఏర్పడిన ప్రభుత్వం ప్రత్యక్ష ఎన్నికలను తీసుకొని వచ్చింది. ఈ ప్రత్యక్ష ఎన్నికలలో ఛైర్మన్, మెంబర్ ఇద్దరూ వేరువేరుగా, మునిసిపల్ ఛైర్ పర్సన్ కానివ్వండి, కౌన్సిలర్ కానివ్వండి, కార్పోరేటర్ గానివ్వండి, మేయర్ కానివ్వండి. వీళ్లు వేరువేరుగా ఎలక్ట్ అయ్యేవాళ్లు. మేయర్ మేయర్‌గాను, ఛైర్ పర్సన్ ఛైర్ పర్సన్ గాను డైరెక్ట్‌గా ప్రమాణస్వీకారం చేసే పరిస్థితి ఉంది.

కాని 2005లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినతరువాత తిరిగి, పరోక్ష ఎన్నికలు తీసుకొని రావడం జరిగింది. అయితే 29వ పరిచ్ఛేదాన్ని మనము మార్చకుండా అలాగే ఉంచినాము కాబట్టి, తిరిగి మెంబర్‌గాను తరువాత మేయర్‌గాను, మెంబర్‌గాను ఛైర్ పర్సన్‌గాను రెండు సార్లు ప్రమాణ స్వీకారం చేయవలసిన పరిస్థితి ఏర్పడింది. అట్లాకాదు అని చెప్పి, మెంబరు మేయరు, మెంబరు ఛైర్ పర్సను ఉన్న చోట ఛైర్ పర్సన్‌ను మేయర్‌ను తొలగించి, కేవలం మెంబర్‌గానే ప్రమాణస్వీకారం చేస్తే సరిపోతుంది అనే అభిప్రాయంతో ఈ బిల్లును ప్రవేశపెట్టడం జరిగింది. ఇది ఎవరికీ ప్రమాదకరమైనది కాదు. ఇది కేవలం మునిసిపాలిటీస్‌లో ప్రజాప్రతినిధులుగా ఎన్నికైన వారికి సంబంధించిన బిల్లుగా కాబట్టి, ఇక్కడ ఎవరికీ ఏమాత్రం అభ్యంతరం ఉండదూ అని నేను అభిప్రాయపడుతూ ఈ బిల్లును సంపూర్ణంగా నేను సమర్ధిస్తున్నాను.

రెండవది బిల్ నెం.10, ఈ బిల్లు నెం.10 పై ప్రతి పక్షనాయకులు పెద్దలు దాడి వీర భద్రరావుగారు మాట్లాడుతూ బిల్డరు చేసిన తప్పిదము, బిల్డర్స్ చేతులు దులుపుకొని వెళ్లిపోయినారు. ఆ బాధంతా కొన్నవాళ్లు అనుభవించాల్సిందేనా? అది సామాన్య ప్రజలు కొని ఉంటారని అభిప్రాయపడుతూ ఆయన మాట్లాడడం జరిగింది.

ఇక్కడ నేను ఒక్క విషయం గుర్తు చేయదలుచుకున్నాను. ఎవరైతే కొన్నారో, ఎవరైతే ఈరోజు ఆ ఆస్థి నాదీ అని అభిప్రాయపడుతున్నారో, వాళ్లు బిల్డర్ పై సాకుతో ఆ ఆస్థిని పోగొట్టుకోలేరు. కచ్చితంగా వాళ్లు ఆ ఆస్థిని సంరక్షించుకోవాల్సిన బాధ్యత వాళ్లదే, ఎందుకూ అని అంటే కొన్నారు కాబట్టి. ఆ ఉద్దేశంతో నేను ఒక్కటే అభిప్రాయపడుతున్నాను. ఎవరు ఎప్పుడు వస్తారో, ఈ ఆస్థి నీదికాదు అని అంటారో, అనే అభద్రతా భావంతో ఆ ఇంటిలో ఉన్న ఆ యజమాని సతమతం కాకుండా ఈ ప్రభుత్వం ఒక సులువైన మార్గాన్ని అన్వేషించి, ఆ మార్గంద్వారా దానిని రెగ్యులరైజ్ చేయించుకోండని, కష్టమే నష్టమే బాదో ఇబ్బందో పడి, దానిని రెగ్యులరైజ్ చేయించుకోండని చెప్పిన విషయం చాలా ముదావహంఅయిన హర్షించదగిన బిల్లు ఇది. ఈ బిల్లును మనం మనస్ఫూర్తిగా సమర్దించి, రెగులరైజ్ చేసుకోవడానికి అవకాశాన్ని కల్పించే బిల్లు కాబట్టి, దీనిని ఎవరూ అభ్యంతర పెట్టకుండా దీనిని సమర్థించవలసినదిగా నేను కోరుతూ నేనైతే హృదయపూర్వకంగా సమర్థిస్తున్నాను.

శ్రీ బి.చెంగల రాయుడుః అధ్యక్షా, ఇక్కడ 15వ మునిసిపల్ కార్పోరేషన్ మేయర్‌గా గిరిజనులకు కేటాయించడం చాలా గర్వించదగ్గ విషయం.

రా. 7.10

స్వర్గీయ రాజీవ్‌గాంధీ గారు తీసుకొచ్చినటువంటి అమెండుమెంట్సు వల్ల బలహీన వర్గాల వారికి జిల్లా పరిషత్ స్థానంలోనూ, మండల ప్రజా పరిషత్‌లోనూ స్థానం దొరకడం, వాళ్లు చైర్ పర్సన్స్‌గా, చైర్మన్లుగా రావడం, మున్సిపాలిటీస్‌లో కూడా ఆ రిజర్వేషన్ పుణ్యాన బలహీన వర్గాల వాళ్లు చైర్మన్లుగా, మేయర్లుగా కావడం, మొట్టమొదటి సారిగా తిరుపతి కార్పోరేషన్ కావడం దానికి మొట్ట మొదటి మేయర్‌గా యస్.టి కులానికి సంబంధించి కావడం చాలా గర్వించదగ్గ విషయం . ఏమంటే ఈ పదిహేను మున్సిపాలిటీలలో ఉన్నటువంటి షెడ్యూల్డ్ ట్రైబ్స్‌ని క్యాలిక్యులేట్ చేస్తే అది 1.16గా వస్తుంది. స్టేట్‌లో తీసుకుంటే అది 6.6 గా వస్తుంది . అయినప్పటికి గూడా ఒక్క మునిసిపల్ పరిధిలోనే తీసుకుంటే పదిహేను మున్సిపాలిటీలను తీసుకుంటే ఇది పాయింట్ 17 శాతం వస్తుంది . పాయింట్ 15 గనుక వస్తే దాన్ని ఒకటిగా కన్సిడర్ చేయడానికి అవకాశం ఉన్నప్పటికి కూడా ఇక్కడ పాయింట్ 17 కూడా ఒకటిగా కన్సిడర్ చేసి గిరిజనులకు ఈ రిజర్వేషన్లు కల్పించడం చాలా సంతోషించదగ్గ విషయం . ఇది గిరిజనులకు మొట్ట మొదటిసారిగా ఒక గిరిజనుడు మేయర్‌గా అయ్యే అవకాశం అది భగవానుడు వెంకటేశ్వర స్వామి ఉండే సన్నిధిలోనే మేయర్ పదవి ఆ గిరిజదనుడికి దక్కడం చాలా గొప్ప విశేషం . రంగారావుగారు బీదవాళ్ల మనసుల్లో అందరూ రంగారావుగారి కమిటీ, రంగారావు గారి సిఫార్సులని, ఎవరు ఈ రంగారావు అని చెప్పి అందరూ చూస్తున్నారు . డాక్టర్ కోనేరు రంగారావుగారి గురించి he is the very good fighter of weaker section డాక్టర్ రాజశేఖర్‌రెడ్డిగారు అపాయింట్ చేసినటువంటి ఆ కమిటీకి నేతృత్వం వహించి

బడుగు బలహీన వర్గాం వారికి చేదోడు వాదోడుగా అన్ని సూచనలు చేసి చట్ట రూపంలో తీసుకువచ్చినటువంటి రంగారావుగారి నేతృత్వంలో ఉన్నటువంటి ఈ మున్సిపల్ కార్పోరేషన్ పదవిలో కూడా గిరిజనులకు మొట్ట మొదటిసారిగా ఈ అవకాశం కల్పించినందుకు ముఖ్యమంత్రిగారికి మొట్టమొదటి ధన్యవాదాలు తెలుపుకుంటూ దీన్ని ప్రతిపాదించినటువంటి మున్సిపల్ శాఖా మాత్యులు డా.కోనేరు రంగారావు గారికి మరొక్కసారి ధన్యవాదాలు తెలుపుకుంటూ ఈ యొక్క బిల్లుకు స్వాగతం పలుకుతూ ఆమోదించవలసిందిగా కోరుతున్నాను . దీన్ని నేను మనసా, వాచా పూర్తిగా సమర్థిస్తున్నాను అధ్యక్షా.

శ్రీ చేరుపల్లి సీతారాములు:- అధ్యక్షా, మొదటి విషయం ఏమిటంటే ఒకేనాడు పది, పదకొండు బిల్లులు పెట్టారు . ఇది ఏదో ఆదరా, బాదరా చర్చించుకు పోవడానికి ఉపయోగపడుతుంది తప్ప కూలంకషంగా చర్చించడానికి సమయం మాత్రం లేదు . గౌరవనీయులు రోశయ్యగారు పెద్దలు ఇక్కడే ఉన్నారు, వారిని నేను కోరేది ఏమిటంటే శాసన సభలో బిల్లు పాస్ కాగానే ఆ బిల్లు మాకు మొదలే పంపిస్తే మేం కూడా రెండు రోజులు చదువుకొని తగిన విధంగా చర్చల్లో పాల్గొనడానికి అవకాశం ఉంది . ఆ విధంగా గౌరవనీయులు పెద్దలు తగిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా నేను కోరుతున్నాను . ఈ బిల్లుకు సంబంధించి ఇందులో అక్రమ కట్టడాలు, పెనాల్టీలకు సంబంధించిన విషయాలు ఉన్నాయి . అయితే ఇప్పుడు వచ్చినటువంటి మనం బలపరచిన రెండు, మూడు కూడా ఆ పేరు మీద ప్రజల మీద భారాలు వేసే పద్ధతులు కొన్ని కొనసాగుతున్నాయి . అందుకే ఇక్కడ కూడా అక్రమంగా కట్టినటువంటి వాళ్ల మీద చర్యలు తీసుకునే పేరుతో ఈ పెనాల్టీలు వసూలు అవుతున్నాయి . మేం కోరేది ఏమిటంటే అక్రమంగా కట్టే వాళ్లంతా శక్తి కలిగిన వాళ్లే కడతారు . పేదవాడు, మధ్య తరగతి వాడు, శక్తి లేని వాడు అక్రమంగా కట్టే అవకాశమే లేదు . అక్రమంగా అంటే పెద్ద వాళ్లనీ, పేద వాళ్లనీ ఒకే గాటున కట్టి అంతా అక్రమమే అనేటటువంటి పరిస్థితి ఈ బిల్లు ద్వారా వస్తున్నది . అందుకని దీన్ని రివైజ్ చేయాల్సిన అవసరం ఉన్నది . శక్తి కలిగి పెద్ద పెద్ద భవనాలు అక్రమంగా కట్టినటువంటి వాళ్లకి లేదా . ........................

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, గౌరవనీయులైన సీతారాములుగారు చెప్పారు శాసన సభలో పాసైనటువంటి బిల్లులు వెంటనే ఇక్కడికి పంపిస్తే మేం చూడటానికి వీలుంటుందనే మాట చెప్పారు, అది మంచి మాట . కానీ సాధ్యమైనంత వరకు అలాగే చేస్తున్నాం . అక్కడ 18th పాస్ అయినాయి, 19th నుంచి హౌజ్ అడ్జర్న్ అయింది, మరలా నిన్ననే రీ-అసెంబుల్ అయింది . నిన్ననే ఇక్కడికి పంపించాం . నిన్న ఇక్కడికి చేరి ఈ రోజు బిజినెస్‌లోకి వచ్చింది . Next time కూడా సాధ్యమైనంత త్వరలో ఏ బిల్లు పాస్ అయితే ఆ బిల్లును ఆరోజు కానీ మరుసటి రోజు కానీ ఇక్కడికి పంపించే ప్రయత్నం చేస్తాం .

శ్రీ చుక్కా రామయ్య:- అధ్యక్షా, కొన్ని బిల్స్ ఇక్కడ ఇన్‌షియేట్ చేస్తే ఇలాంటి సమస్యకు అవకాశం రాదు కాబట్టి కనీసం వచ్చే సమావేశం లోపట కొన్ని బిల్స్ ఇక్కడ ఇన్‌షియేట్ చేయండి, అక్కడ కొన్ని బిల్స్ ఇన్‌షియేట్ అవుతాయి.

శ్రీ కె.రోశయ్య:- పెద్దలు రామయ్యగారు చెప్పినటువంటి సలహా కూడా తప్పకుండా గవర్నమెంటు పాటిస్తుంది . కొన్ని బిల్స్ ఇక్కడ ఇనిషియేట్ చేయటానికి కూడా ఎలాంటి అభ్యంతరం లేదు . ప్రోసీజరల్‌గా కూడా అభ్యంతరం లేదు, మేం కూడా అడ్జస్టు అవుతాం . ఇక్కడ కొన్ని చేసి అక్కడికి పంపుదాం, అక్కడ పాస్ చేసినటువంటి బిల్స్ ఇక్కడికి వస్తాయి .

శ్రీ చేరుపల్లి సీతారాములు:- అధ్యక్షా, ఈ రియల్ ఎస్టేట్ వ్యాపారులు వాళ్ల వ్యాపారం కోసం అక్రమంగా కట్టడాలు కట్టి మధ్య తరగతి ప్రజలకు అంటగట్టినటువంటివి చాలా ఉన్నాయి . అందుకని ఆ విషయంలో కొంత పరిశీలన చేయాల్సిన అవసరం ఉంది . కానీ అన్నింటినీ ఒకే గాట కట్టకుండా తగిన పరిశీలన చేస్తే అది ఉపయోగం జరుగుతందనేది మాకున్నటువంటి అభిప్రాయం . అదే విధంగా మున్సిపాలిటీలలో కూడా గతంలో ఇదే విధంగా చెప్పారు అధ్యక్షా చాలా పెద్ద ఎత్తున పన్నులు పెంచారు. ఆ పనుల పరిస్థితి కూడా అదే . గతంలో కూడా మేం మంత్రిగారికి చెప్పాం . కానీ అప్పుడు కూడా ఏం వినలేదు, ప్రజల మీద పన్నుల భారాలు వేసినటువంటి పరిస్థితి కనిపిస్తుంది .

శ్రీ కోనేరు రంగారావు:-2002లోనే చాలా రేట్లు పెంచారు . కానీ మేం ఇంత వరకు పెంచలేదు . ప్రపోజల్ పెట్టాం, చాలా చిన్న వాళ్లకు చాలా తక్కువ చేశాం, అర్హత కలిగిన వాళ్లకు మాత్రమే చాలా పెద్దగా చెయ్యాలనే ఆలోచనలో ఉంది. మేం ఇది పాస్ చేసిన తర్వాత it will go into implementation. సీతారాములుగారు మా ఊరి వారే. ముఖ్యమంత్రిగారు భరించలేని వారు ఎవరిపైనా కూడా భారం మోపకూడదనే ఉద్దేశ్యంతోనే ఈ బిల్లును తీసుకురావడం జరిగింది .

శ్రీ చేరుపల్లి సీతారాములు:- ఈ భారాలు మోస్తున్న ప్రజలకు తెలుసు అధ్యక్షా, ఆ ఇబ్బందులు ఉన్నాయి. అయితే మేమనేది ఈ బిల్లులన్నింటిలో కూడా మేం కూడా కొన్ని సూచనలు చేస్తున్నాం . కొన్ని సవరణలు, కొన్ని సూచనలు అవి ప్రభుత్వం వైపునుంచి ఆలోచిస్తే మంచిదనేది మాకున్నటువంటి అభిప్రాయం . తర్వాత ఇప్పుడు పెనాల్టీల విషయం కూడా అధ్యక్షా, ఎప్పుడో ఇరవై, ఇరవై అయిదు ఏళ్ల క్రితం వాళ్లు ఇళ్లు కట్టుకుంటే ఇప్పుడు ప్రభుత్వం విపరీతమైన రేట్లు పెంచి దాని మీద ప్రభుత్వం 20 శాతం పెనాల్టీ కట్టాలంటే అది భరించలేని పరిస్థితి కూడా ఉంది . పెద్దవాడికి భరించటానికి అవకాశం ఉండొచ్చు కానీ మధ్య తరగతి ప్రజలు, పేదవాళ్లు రియల్ ఎస్టేట్ వ్యాపారులు మోసపోయిన వాళ్లకి ఈ భారాన్ని కట్టడం మాత్రం చాలా ఇబ్బంది కరంగా ఉన్న సమస్య . అందువల్ల ఈ బిల్లును పున:పరిశీలన చేయాలని కోరుతున్నాను . ప్రజల మీద వేసే భారాలతో నేను వ్యతిరేకిస్తున్నాను . అందువల్ల ఈ బిల్లును ఉపసంహరించుకోవాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను .

శ్రీ దాచూరి రామిరెడ్డి:- అధ్యక్షా, మునిసిపాలిటీలు ఏర్పాటు చేసేటప్పుడు పల్లెలకు ఏ రకమైనటువంటి ముందస్తు సమాచారం లేకుండా అదే గ్రామాలు మునిసిపాలిటీల్లో విలీనం చేస్తున్నారు . పంచాయతీలు 75 కు పూర్వం వాళ్లకున్న చట్టాల ప్రకారం కొన్ని స్థలాలు లేఅవుట్ చేసి అప్రూవ్ చేశారు . ఇప్పుడు మీరు అకస్మాత్తుగా 20 మైళ్లు, 30 మైళ్లు ఈ హుడాలు, తుడాలు పెట్టి ఎక్స్‌టెండ్ చేసి ఆ పంచాయతీ లే అవుట్‌లు కూడా పెనాల్టీ పరిధిలోకి తీసుకువచ్చి ఆ ఇండ్లు కట్టుకున్న వాళ్లకు కానీ లేకపోతే మళ్లా అప్పటి లే అవుట్ ప్రకారం ఇప్పుడు కొనుక్కొని ఇళ్లు

కట్టుకోవాలంటే కూడా ఆ లేఅవుట్ మా పద్ధతిలో లేదు కాబట్టి అటువంటి పరిస్థితులలో ఏదైతే గ్రామాలను విలీనం చేశారో అక్కడ పంచాయతీ గనుక లే అవుట్ అప్రూవ్ చేసినట్లయితే దానిని గౌరవించేటట్లుగా ఈ చట్టంలో మార్పు రావాలి లేకపోతే ఈ పల్లెల్లో అకస్మాత్తుగా మునిసిపాలిటీల్లోకి వచ్చి ఆ లే అవుట్ పొందిన వాళ్లు ,చాలా బాధలు పడుతున్నారు . ఈ మధ్య తిరుపతిలో కూడా చూశాము టీచర్స్ ఒక కాలనీ కట్లుకొని వాళ్ల అప్రూవల్‌తో చేస్తే ఇప్పుడు వీళ్లు వచ్చి మొత్తం అంతా కూడా తిరగ రాస్తే అప్పుడు 60 మంది ఇళ్లు కట్టుకోవడానికి నమూనా వేస్తే ఇప్పుడు 40 మందికే వచ్చింది . 20 మందికి రద్దై పోయింది . పల్లెలుమునిసిపాలిటీల్లో ఎలెక్ట్ చేసినప్పుడు ఆ పల్లెలలో ఉన్నటువంటి చట్టాలను మీరు గౌరవించండి. ఆ ప్రకారం బిల్లులో సవరణ చేయండి .

రా. 7.20

శ్రీ బి.మోహన్ రెడ్డి: అధ్యక్షా, డాక్టర్ కోనేరు రంగారావు గారు ప్రవేశపెట్టినటువంటి బిల్లులు అన్నింటిని కూడా మేము సమర్థిస్తున్నాను. అయితే చిన్న మనవి. కోనేరు రంగారావు గారి మీద చాలా గౌరవం వుంది. మరి పోయిన సమావేశంలో వారు ఒక మాట ఇచ్చారు. శాసన మండలి సభ్యుడు ఏ జిల్లాలో అయితే ఎన్నికైతాడో, ఎక్కడైతే, ఓటు హక్కు వుంటుందో అక్కడ వారికి వుంచి మిగితా మూడు జిల్లాల్లో వారికి ప్రత్యేక ఆహ్వానితుడుగా పిలిపిస్తూ మెమోనో జి.ఓ.నో ఇస్తామని చెప్పి ఇక్కడ ఈ సమావేశంలో చెప్పారు. ఇంతవరకు అక్కడి నుండి ఉత్తర్వులు రాలేదు. మరి ఈ బిల్లుల సంగతి కూడా అట్లానే అవుతాయా. ఈ బిల్లులను ఇప్పుడు వారు ప్రవేశ పెట్టారు. మేము ఆమోదిస్తున్నాం . మొన్న కూడా మేము రిక్వెస్టు చేశాం. సార్, మేము నాలుగు జిల్లాల నుండి ఎన్నికైనాము.

శ్రీ కోనేరు రంగారావు: అధ్యక్షా, చిన్న ఇంటరప్షన్. మోహన్‌రెడ్డి గారు, ఒక బిల్లు దానికి సంబందించినదే పెట్టడం జరిగింది. ఇచ్చిన మాట ప్రకారం బిల్లును తీసుకురావడం జరిగింది.

(అంతరాయం)

సభ్యులు ఎక్కడైతే ఓటరుగా వుంటాడో నామినేషన్ వేసేనాటికి ఏ మున్సిపాలిటిలో ఓటరుగా వుంటాడో ఆ మునిసిపాలిటిలో వారు ఎక్స్ ఆఫిషియో మెంబరుగా వుంటాడు అని చెప్పాం. అయితే నేను మొన్న చెప్పింది ఏమంటే ఆ ఏరియాలో వున్న మునిసిపాలిటిలో, నాకు దాని మీద అవగాహన లేక అప్పుడు వున్నటువంటి నిబంధనలు పూర్తిగా తెలుసుకోక తర్వాత నేను మరల మా అధికారులతో, ఇతర రాష్ట్రాలలో వున్న చట్టాలను కూడా ఎగ్జామిన్ చేసి, ఆ విధంగా చేయడానికి అవకాశం లేదు కనుక చట్ట ప్రకారం, నిబంధనల ప్రకారం ఎక్కడైతే కొన్ని రాష్ట్రాలలో చూసినట్లయితే, ప్రక్కన మేము కర్ణాటక రాష్ట్రంలో చూసాము తరువాత కొన్ని రాష్ట్రాలలో కూడా తెలుసుకున్నాం . అందుచేత ఎక్కడైతే వారు ఓటరుగా వుంటారో,

శ్రీ బి.మోహన్ రెడ్డి: హైదరాబాద్‌లో నేను ఓటరును సార్.

శ్రీ కోనేరు రంగా రావు: అయితే, మీరు హైదరాబాదులోనే మెంబరు కావచ్చు.

(అంతరాయం)

నూటికి నూరు పాళ్లు, ఎక్కడ ఎన్నికైనా ఒక్కటే. మీరు నామినేషన్ వేసేనాటికి ఎక్కడైతే ఓటరుగా వుంటారో, అక్కడ, మీరు ఆ కార్పొరేషన్‌లో గాని, ఆ మునిసిపాలిటిలో గాని, మీరు తప్పకుండగా ఎక్స్ ఆఫిషియో మెంబరుగా వుంటారు. వచ్చే సారి నుంచి మీరు గ్రేటర్ హైదరాబాదులో ఓటు వేస్తారు కాబట్టి, మీరు గ్రేటర్ హైదరాబాదులో మెంబరుగా వుంటారు.

శ్రీ బి. మోహన్ రెడ్డి: ఇది ప్రజాస్వామ్యం . రాజశేఖరరెడ్డి గారు గ్రేటర్ హైదరాబాదు చేశారు.

శ్రీ కోనేరు రంగారావు: చాలా స్పష్టంగా వుంది మోహన్ రెడ్డి గారు, నేను మరల ఒకసారి చెబుతున్నాను. ఆనాడు చెప్పిందేమిటంటే అవగాహన లేక మేము, ఒక సర్క్యులర్ కూడా ఇష్యూ చేస్తాం. మీరు ప్రస్తుతం ఏ మునిసిపాలిటి ఏరియాలో ఓటరుగా వుంటే అక్కడ మీరు మా సమావేశాలకు హాజరు అవవచ్చు అని చెప్పి మేము instructions ఇస్తామన్నాం. తరువాత మేము, మా అధికారులు కూర్చొని దాని మీద చర్చ జరిపిన తరువాత దాని మీద ఎగ్జామిన్ చేసిన తరువాత ఆ విధమైనటువంటి అవకాశం లేదు, ప్రక్కన వున్న రాష్ట్రాలలో కూడా అనేది తెలుసుకున్నాం .

శ్రీ బి. మోహన్ రెడ్డి: ప్రక్క రాష్ట్రాల విషయం మనకెందుకు, మన రాష్ట్రంలో ఇంప్లిమెంట్ చేద్దాం .

శ్రీ కోనేరు రంగారావు: మన రాష్ట్రంలో స్పష్టంగా మీరు ఓటరుగా ఎక్స్ ఆఫిషియో మెంబరుగా మీరు నామినేషన్ వేసేనాటికి ఏ కార్పొరేషన్‌లో, లేదా ఏ మునిసిపాలిటిలో అయితే ఓటరుగా వున్నాడో, అక్కడ మీరు తప్పకుండా ఎక్స్ ఆఫిషియో మెంబరుగా వుంటారు. ఆ పైన మీరు గ్రేటర్ హైదరాబాదులో వుంటే చాలా సంతోషం, మాకు. మీ ఓటు కూడా మాకు కావాలి.

మిస్టర్ ఛైర్మన్: రేవంత్ రెడ్డి గారు, ఇది క్వశ్చన్ అవర్ కాదు, I will call you.

శ్రీ ఎ. రేవంత్ రెడ్డి: ఆపొజిషన్ పార్టీకి మాట్లాడే అవకాశం ఇవ్వమని కోరుతున్నాను అధ్యక్షా. మాకు మాట్లాడే అవకాశం ఇవ్వండి.

(అంతరాయం)

శ్రీ బి.మోహన్ రెడ్డి: అధ్యక్షా, ఇక్కడ మాకు రోశయ్య గారి సహాయ సహకారాలు చాలా అర్జంటుగా అవసరం వున్నది. అయ్యా రంగా రావు గారు, కొద్దిగా రెండు నిమిషాలు మేము చెప్పేది వినండి. ప్లీజ్. ప్రజాస్వామ్య దేశంలో ఎక్కడైతే ఒక నాయకుడు ఎన్నుకోబడతాడో అక్కడ ఖచ్చితంగా ఆ నాయకునికి ప్రవేశం వుండాలి. నేను అక్కడ నాలుగు జిల్లాల్లో ఎన్నికైతే, హైదరాబాదులో మీటింగుకు పొమ్మంటే ఎట్లా పోతాను నేను. నేను నాలుగు జిల్లాలలో ఎక్కడో ఒక చోట ఆప్షన్ చేసుకుని అక్కడ హాజరవుతాను. ఆ విధంగా చట్టాన్ని మార్చండి మీరు. మీ ఇష్టమొచ్చినట్లుగా, ప్రక్క రాష్ట్రాలను కంపేర్ చేస్తే, ఆ రాష్ట్రాలలో సవా లక్ష వుంటాయి. ఆ విషయం మనకెందుకు? మనకు ఎట్లా ఫెసిలిటి వుంటే అట్లా మార్చుకోవాలి. నేను ప్రాతినిధ్యం వహించే జిల్లాల్లో భవిష్యత్తులో చట్టాన్ని

మార్చండి. అధికారులతో మాట్లాడండి మీరు. అట్లా చేయండి గాని, నేను అధికారులతో మాట్లాడినా. నేను అప్పుడు అవగాహన లేక చెప్పాను అంటే ఎట్లా సార్? మాకు ప్రజాస్వామ్య పద్ధతిలో మాకు నాలుగు జిల్లాలలో ఏదో ఒక జిల్లాలో ఆప్షన్ తీసుకుంటాం. మిగితా మూడు జిల్లాలలో మేము ప్రత్యేక ఆహ్వానితుడుగా హాజరు అయ్యే అవకాశం కల్పించండి. రోశయ్య గారు జవాబు చెబుతున్నారు సార్.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, మోహన్ రెడ్డి గారు చెప్పినటువంటి పాయింట్ ఆలోచన చేయడం జరిగింది. రాజ్యాంగం ప్రకారంగా నేను ఎక్కడ ఎన్నికైనటువంటి ప్రదేశంలో కోరుకుంటానో నాకు అక్కడ ఇవ్వాలని. 73 మరియు 74 Amendments వచ్చిన తరువాత ఆ పొజిషన్ మారింది. ఎక్కడైతే ఓటరుగా వుంటాడో అక్కడనే ఇవ్వాలనేది ఒకటి రెండు. మామూలుగా ఇదివరలో మన రాష్ట్రంలో మనకున్నటువంటి అనుభవం కూడా మీకు తెలుసు. అందరికి తెలుసు. ఎవరు, ఎవరికి, ఎక్కడ కావాలని కోరుకుంటే అక్కడ ఇచ్చేటట్లు, మరల మార్చుకుంటానంటే ఇచ్చినప్పుడు, హార్స్ రైడింగ్ లాగా ఏ మునిసిపాలిటిలో అధికార పక్షానికి ఇబ్బందిగా వుంటే,ఒక అర డజన్ మందిని తెచ్చి అక్కడ పెట్టుకుని, చేసే వాళ్లకు పడే అపనిందలు కూడా వున్నాయి. అలాగే ఇక్కడ అయిపోయిన తరువాత మరల ఆయన ఇక్కడ నుండి నాకు అక్కర్లేదు, అక్కడ నేను రద్దు చేసుకుంటున్నాను. నేను గుడివాడ మునిసిపాలిటికి వెళతాను అంటే, అట్లా ఇచ్చారు. దాని వల్ల ప్రయోజనం లేకుండా పోయింది. హార్స్ రైడింగ్ అయిందనేటటువంటి బాధ ఒకటి వుంది. త్వరలో రంగారావు గారు చెప్పినట్లు అధికారులతో కూడా మాట్లాడిన తరువాత, నిపుణులైన వారితో కూడా మాట్లాడిన తరువాత, ఇప్పుడు ప్రొటొకాల్ ఒక సమస్య వచ్చింది. ప్రొటొకాల్ మీకు తెలుసు. ఎన్నికైనటువంటి శాసన సభ్యులు సహజంగా కోరుకునేదేమిటి. కౌన్సిల్‌కు వచ్చినటువంటి వారంతా ఇన్ డైరెక్టుగా వచ్చిన వాళ్లు. మేము డైరెక్టుగా ప్రజల నుండి వచ్చాం . మేము పైన వుండాలి అంటారు. కాని మనకున్నటువంటి పద్ధతి గాని, గౌరవ ప్రదంగా గాని, ఇది అప్పర్ హౌస్ కనుక ఇక్కడ వున్నటువంటి మెంబర్లకే పైన వుండాలి, ఎక్కడైతే వారు ఓటరుగా వున్నారో అక్కడ. అందువల్ల మీరు చెప్పింది మిగిలినటువంటి చోట మమ్మలని ఆహ్వానితులుగా పిలువమని అన్నారు. బహుశా దాని గురించి కూడా ఎగ్జామిన్ చేశామని చెప్పారు. నాకు తెలియదు. furtherగా అట్లాంటి స్కోప్ ఏమైనా వుంటే తప్పని సరిగా రంగారావు గారు మరొకసారి చూస్తారు. దానికి అభ్యంతరం లేదు. కానీ ఉన్నటువంటి పరిస్థితి మాత్రం thorough గా డిస్కస్ చేసి తీసుకున్నటువంటి నిర్ణయమే గాని తొందరపడి చేసింది కాదు. మీ అందరి అభిప్రాయానికి విరుద్ధంగా కాదు. కౌన్సిల్ అంటే గౌరవం లేకుండా అంత కంటే కాదు. కౌన్సిల్‌కు వున్నటువంటి గౌరవం ఇస్తూనే ఈ ప్రొటొకాల్ కానివ్వండి, ఈ రకమైనటువంటి ఏర్పాట్లు కానివ్వండి చేయాల్సి వచ్చింది.

(అంతరాయం)

శ్రీ కోనేరు రంగారావు: అధ్యక్షా, 74వ రాజ్యాంగ సవరణ ప్రకారం కూడా మేము ఇవ్వమని కూడా ఆలోచన చేశాం . 1985వ సంవత్సరంలో శాసన మండలి రద్దు కాక ముందు అప్పటి మునిసిపల్ చట్టం ప్రకారం శాసన పరిషత్తు సభ్యులు ఏ మునిసిపాలటిలో అయితే ఓటరుగా వుండాలని కోరుకుంటారో ఆ మునిసిపాలిటిలోనే అప్పటి పదవి రీత్యా సభ్యులుగా వుందురు.

రా. 7.30

74వ రాజ్యాంగ సవరణ చట్టంలో ఆర్టికల్ 243 ఆర్ ప్రకారం శాసన పరిషత్తు సభ్యులు ఏ మునిసిపాలిటీలో అయితే వోటరుగా నమోదు అయివుంటారో ఆ మునిసిపాలిటీలో పదవి రీత్యా సభ్యులుగా చేయడానికి ప్రొవిజన్ ఏర్పాటు చేయడం జరిగింది. మనమందరం గౌరవించే రాజీవ్ గాంధీ గారి రాజ్యాంగ సవరణ 74 ప్రకారం లా సెక్రటరీ గారిని, ఐఎఎస్ అధికారులను పిలిచి మాట్లాడేము అధ్యక్షా. నాకు ఆనాడు అనుభవం లేక చెప్పాను, గానీ తర్వాత థరోగా చర్చించాము. అనుభవం కలిగిన లా సెక్రటరీలతో కూడా చర్చించాము. ఎందుకంటే చట్టం తెస్తున్నాం కనక.

అలాగే పంచాయతీరాజ్ చట్టం ప్రకారం ఏ మండల పరిషత్తులోఅయితే శాసన పరిషత్తు సభ్యులు వోటర్లుగా నమోదు అయి వున్నారో సదరు మండల పరిషత్తులో వారు పదవి రీత్యా సభ్యులు వోటర్లుగా ఉంటారు. ప్రధానంగా మనం అందరం గౌరవించి, అమలు జరగాలని అన్ని రాజకీయ పార్టీలు కోరే, 74వ రాజ్యాంగ సవరణ ప్రకారం పరిశీలన చేసి, చర్చించి, లా డిపార్టుమెంటు అభిప్రాయాన్ని తీసుకున్నాం. రాజ్యాంగ రీత్యా మరో మార్గం లేదు.

శ్రీ బి. మోహనరెడ్డి : రాజ్యాంగ రీత్యా అయితే 74వ ఎమెండుమెంటు ప్రకారం మీరు ఎక్కడైతే వోటు వుందో అక్కడ వోటు హక్కు ఇచ్చి పిలిపించండి. మాకు అభ్యంతరం లేదు. రోశయ్య గారు చెప్పినట్లు, ప్రొటోకాల్‌గానే కాస్త ముందున్నాం తప్ప ఇంకేం లేదు. సరే. లోతుగా పోదలచుకోలేదు. మేము ఎన్నికైనపుడు ప్రత్యేక ఆహ్వానితులుగా పంపడానికి 74 రాజ్యాంగ పరంగా ఎట్లా అడ్డమొస్తుందో చెప్పాలి. 74 వ సవరణ ప్రకారం ఎక్కడ వోటు హక్కు ఉంటే అక్కడకు పోతాము. మేము ఎన్నికైన నియోజకవర్గాలలో జిల్లా పరిషత్తు, పురపాలక సమావేశాలకు ప్రత్యేక ఆహ్వానితులుగా పంపించడానికి 74వ రాజ్యాంగం ఏ విధంగా అడ్డు చెబుతుందో చెప్పమనండి.

శ్రీ కోనేరు రంగారావు : ఇప్పుడున్న నిబంధనలకు, 74వ రాజ్యాంగ సవరణకు ఏ విధమైన అభ్యంతరం లేకుంటే పరిశీలన చేస్తాము. రోశయ్య గారు చెప్పినట్లు ఆలోచిస్తాము. అంతే గాని I cannot assure you that I will do it. మేము కాదు కదా చేసేది. లీగల్‌గా, కానిస్టిట్యూషనల్‌గా ఆలోచించాలి. మీపైన గౌరవం ఉంది. మోహనరెడ్డి గారూ, మీ మీద, మిగిలిన సభ్యుల మీద, అపోజిషన్ సభ్యుల మీద గౌరవం ఉంది. మండలి మీద గౌరవం ఉండబట్టే ఎవరు వ్యతిరేకించినా, రద్దు చేస్తామని చెప్పినా, రాజశేఖర రెడ్డి గారు ఈ గౌరవ సభను తీసుకురావాలని చెప్పి, కేంద్రాన్ని ఒప్పించి, గౌరవ సభ్యులు మీరంతా కూర్చుని మంచి సూచనలు ఇవ్వాలని ఈ సభను తీసుకురావడం జరిగింది. మాకు గౌరవం ఉంది. మేము ఇవ్వవలసిన రెస్పెక్టు ఇస్తాము. ప్రాధాన్యత నిస్తాము. కాని మేము ఇచ్చేటప్పుడు in spite of that we are honoring the constitutional amendment.

శ్రీ బి. మోహనరెడ్డి : మేము వెళ్లకూడదని ఏ రాజ్యాంగంలో నిర్వచించారో చెప్పండి. ఎన్నుకున్న ఒక ఎమ్మెల్యేను ఆ నియోజకవర్గానికి పోకూడదని చెప్పే హక్కు ఎక్కడుంది? మాకు 4 జిల్లాలున్నాయి. ఒక్కొక్కటి 3 జిల్లాల విస్తీర్ణం కలిగి ఉన్నాయి.

మిస్టర్ ఛైర్మన్ : డిస్కషన్ కంప్లీట్ కాలేదు. మినిస్టరు గారి స్టేట్మెంటు కంప్లీట్ కాలేదు. క్లారి ఫికేషను తర్వాత వస్తుంది. Let the discussion be over and after that the Hon'ble Minister will reply to all your queries.

శ్రీ బి. మోహనరెడ్డి : ఇద్దరు రోశయ్య లున్నారు. ఒకరిక్కడ, మరొకరు ఆ సభలోనూ. At the same time, రెండు చోట్లా ఉండగల సమర్థత కలిగిన వ్యక్తి ఆయన. ఇది జనరల్ నాలెడ్జికి సంబంధించిన ఇష్యూ. దీనికి పెద్ద రాజ్యాంగం తెలుసుకోవలసిన అవసరం లేదు. ఎన్నికైన ప్రజాప్రతిని ధుల్ని ఆ జిల్లాలకు పోవద్దని చెప్పే హక్కు ఎవరికున్నది? మేము వోటు వేస్తామంటున్నామా, రాళ్ల మీద పేర్లు కావాలంటున్నామా, అతిథిగా పోవడానికి అభ్యంతరం ఏమిటి?

శ్రీ కె. రోశయ్య : మోహనరెడ్డి గారూ, దయచేసి, ఉద్రేకం లేకుండా మాట్లాడండి. లాస్ట్ టైము రంగారావు గారు మామూలుగా ఉన్న ఆలోచనతో మనందరి మీద ఉన్న గౌరవంతో మండలి సభ్యులను కూడా ఎక్కడికైనా పంపించడానికి పరిశీలిస్తామని చెప్పారు.

శ్రీ దాడి వీరభద్రరావు : ఇస్తామని చెప్పారు.

శ్రీ కె. రోశయ్య : అవును. అవగాహన లేకుండా చెప్పానని వారు అన్నారు. వారు కరెక్టు చేసుకున్నారు. Let us respect the sentiment also. ఫలానా చోటుకు వెళ్లకూడదని ఎక్కడైనా వుందా అని అడిగేరు. ఏ రాజ్యాంగంలోనూ, శాస్త్రంలోనూ ఎక్కడికి వెళ్లకూడదో చెప్పరు. ఎక్కడికి వెళ్ల వచ్చో అది పాజిటివ్‌గా చెబుతారు. మీరు ఎక్కడ సభ్యులుగా ఉంటారు? మీరు ఎక్కడ వోటరుగా ఉంటారో అక్కడ ఆ బాడీలో సభ్యులుగా ఉంటారని చెబుతారు. మిగిలిన చోటుకు వెళ్లకూడదని కాదు గానీ, వెళ్లడానికి అవకాశం లేదు. ఒకవేళ వెళ్లడానికి ఏ మాత్రమైనా అవకాశం ఉంటే మరొకసారి పరిశీలి స్తామని చెప్పారు. వారికి గాని, ఈ ప్రభుత్వానికి గాని, రాజశేఖర రెడ్డి గారికి మెంబర్సుని 4 జిల్లాలలో కాని, 3 జిల్లాలలో గాని ఎన్నికైన వారిని ఒక్కచోటే బందీగా పెట్టాలనే భావన లేనే లేదు. చట్టాలు, చట్టాల కంటే ముందు రాజ్యాంగ సూత్రాలున్నాయి. వాటికి లోబడి పని చేసుకోవాలి కాబట్టి, మరొక సారి పరిశీలన చేస్తారు. ఇది హామీ కాదు సుమా. ఏ మాత్రం అవకాశం ఉన్నా తప్పకుండా కన్సిడర్ చేస్తారు. ఇన్వైట్ చేయడానికి, వోటింగ్ రైట్ లేకుండా, మీరు చర్చలలో పాల్గొనడానికి, సలహాలు ఇవ్వ డానికి ఏ మాత్రమైనా అవకాశం ఉందేమో పరిశీలిస్తారు. దయచేసి ఓపిక పట్టండి. అవకాశం ఉంటే తప్పకుండా ఆ పరిస్థితి వస్తుంది. అవకాశం లేకపోతే, మరల మీకు ఇన్ఫాం చేస్తారు. You must agree for it.

శ్రీ పాలడుగు వెంకట్రావు : అధ్యక్షా, వోటింగ్ రైట్ ఎక్కడా లేదు. వారు లేవనెత్తిన విషయం, మేము అందరం కూడా ఒక చోట నుంచి వచ్చాం. కాని వారు 2 జిల్లాలు, 3 జిల్లాలు, 4 జిల్లాల నుంచి వచ్చారు. ఇక్కడ 74 వ సవరణ అభ్యంతరం అని చెబుతున్నారు. అది కాదు అని నేను చెబుతు న్నాను. నాకు లా తెలియదు. లా సెక్రటరీ గారిచ్చిన హామీ కాదని, ఇక్కడ చెప్పారు కాబట్టి ఇట్లా వచ్చా మని చెబుతున్నారు. నేను అనేది, రాజీవ్ గాంధీ గారి 74 వ ఎమెండుమెంటు ప్రకారం ఎట్లా ఉండాల నేది యాక్టులో చెప్పడం జరిగింది. ఎక్కడైతే వోటు చేస్తున్నారో, ఎక్కడైతే నామినేషను ఫైలు చేస్తున్నారో అక్కడ ఉండవచ్చునని పాజిటివ్‌గా చెప్పిన మాట. కాని ఇక్కడ వారు ఇంకో చోటు నుంచి పోటీ

చేశారు కాబట్టి, పోటీ జరిగింది ఇంకో చోటు నుంచి కాబట్టి దానికి చట్టం అడ్డు రాదు. ఇంకొకటి అడ్డం రావలసిన అవసరం లేదు. లా డిపార్టుమెంటు వారు అనవసరంగా ఓవర్ స్ట్రెస్ చేసి దీనిలో ఏదో ఉందని చెప్పడం అనవసరం. డెమోక్రటిక్ వాల్యూ గురించి మాట్లాడినపుడు ఎక్కడైతే ప్రాతినిధ్యం చేసి వచ్చారో అక్కడ ప్రాతినిధ్యానికి ఒప్పుకోవాలి. వారికి వోటింగ్ రైట్సు లేవు. బడ్జెటులో పార్టిసిపేట్ చేసి ఇది కాదు అని చెప్పే, it is a matter of respect. వారు మాట్లాడే వరకే కాబట్టి, లా డిపార్టు మెంటు వారు దీనిని ఓవర్ డీల్ చేస్తున్నారని నా ఫీలింగ్ ఉంది. అంతకు ముందు మినిస్టరు గారు ఇచ్చిన హామీ కరెక్టు హామీ దీనిని పున:పరిశీలించాల్సిన అవసరం ఉంది.

శ్రీ ఎ. రేవంత్‌రెడ్డి : అధ్యక్షా, బిల్లు నెం.8లో సవరణ చేసేటప్పుడు మనవాళ్లు సెక్షన్ 5, సబ్‌సెక్షన్ 1 A పురపాలక మరియు కార్పొరేషను ప్రాంతంలో వోటరుగా నమోదు అయిన ప్రతి ఒక్క రాజ్య సభ సభ్యుడు అనే పదముల తర్వాత మరియు శాసన పరిషత్తు సభ్యులగుటకు నామినేషను దాఖలు చేయు తేదీ నాటికి, లేదా సందర్భానుసారంగా గవర్నరుచే నామ నిర్దేశం చేయు తేదీ నాటికి పురపాలక కార్పొరేషను ప్రాంతంలో వోటరుగా నమోదు అయిన ప్రతి రాష్ట్ర శాసన పరిషత్తు సభ్యుడు అను పదములను చొప్పించవలెను.

రా. 7.40

శ్రీ ఎ. రేవంత్‌రెడ్డి : అంటే ఇక్కడ ఎగువ సభలో, రాజ్యసభ మెంబర్స్‌కి ఏవైతే విధి విధానాలు కేటాయించారో, దాన్నే రెఫరెన్స్‌గా తీసుకొని సవరణ చేశారు. సెక్షన్ 4(a) రాష్ట్ర శాసనపరిషత్ సభ్యుడు అవడానికి నామినేషన్ దాఖలు చేయు తేదీ నాటికి లేదా సందర్భానుసారంగా గవర్నర్‌చే నామ నిర్దేశం చేయించబడే తేదీ నాటికి పురపాలక ప్రాంతంలో ఓటరుగా నమోదై ప్రతి ఒక్కరూ శాసనపరిషత్ సభ్యుడు, పురపాలిక యొక్క పదవి రీత్యా సభ్యుడుగా ఉంటారు. రాజ్య సభకి ప్రెసిడెంట్‌గా నామినేట్ చేయబడే వారు, ఎమ్.ఎల్.ఏ.లు రెండు క్యాటగిరిలుగా ఉన్నారు. దాని ప్రకారం, ఈ విధంగా వ్రాయడంలో తప్పు లేదు. కౌన్సిల్ మెంబర్స్ ఐదు క్యాటగిరీల నుంచ్చురు ఎన్నిక కాబడుతున్నారు. గవర్నర్‌చే నామినేట్ చేయబడతారు, ఎమ్.ఎల్.ఏ.లచే ఎన్నుకోబడతారు, గ్ర్యాడ్యుయేట్స్‌తో, టీచర్లతో, లోకల్‌బాడీస్‌తో ఎన్నుకోబడుతున్నారు. ఏ ఓటర్లతో అయితే ఎన్నుకోబడి, ఆ ఓటర్లను కలువకుండా వారు సమావేశాలకు వెల్లకుండా నిరోధించడమనేది మా ఫండమెంటల్ రైట్‌నే మీరు ఈ చట్ట ప్రకారం ఓవర్‌రైట్ చేస్తున్నారు. ఎమ్.ఎల్.ఏ.గా ఎన్నిక కాబడిన వారు ఒక ఐదు మండలాల నుండి ఎన్నిక కాబడితే ,ఆ ఎమ్.ఎల్.ఏ.కి ఏ మండలంలో ఓటు ఉందో ఆ మండల సమావేశాలకే వెళ్లవచ్చు. ఆ ఎమ్.ఎల్.ఏ. నియోజకవర్గంలో ఎన్ని మండలాలు ఉన్నాయో, మునిసిపాలిటీలు ఉన్నాయో అన్ని సమావేశాలకు వెలుతున్నారు. అదేవిధంగా లోక్ సభ సభ్యుడు ఎన్ని అసెంబ్లీ కాన్‌స్టిట్యూయెన్సీల నుండి ఎన్నిక కాబడుతున్నాడో, ఎన్ని జిల్లాల నుండి ఎన్నుకో బడుతున్నాడో అన్ని జిల్లాల్లో ప్రొటోకాల్ ఉంది. అన్ని సమావేశాలకు వెళుతున్నాడు. భద్రాచలం నుండి ఎన్నుకోబడ్డ పార్లమెంట్ సభ్యుడు ఖమ్మం జిల్లా, వెస్ట్, ఈస్ట్ గోదావరి జిల్లాలకు వెళుతున్నాడు. దీన్నిబట్టి చూస్తే, ఇక్కడ ఎమ్.ఎల్.ఏ.కి ఒక రకము, లోక్ సభ సభ్యునికి ఒక రకము, కౌన్సిల్ సభ్యులకు మరో రకముగా ఉండే చట్టాలను తీసుకురావడం అబ్జక్షన్ తెలియజేసేదిగా ఉంది. మేము కూడా డైరెక్టుగా ప్రజలచే ఎన్నిక కాబడినా, ఒక ఎమ్.ఎల్.ఏ.కి ఇచ్చిన అవకాశాన్ని, ఒక లోక్‌సభ సభ్యునికి ఇచ్చిన అవకాశాన్ని వంటి అంశాలను పరిశీలన చేసి దీంట్లో సవరణ తేవాల్సిన అవసరం ఉంది. నేను

అనేక పర్యాయాలు కంప్లైంట్స్ ఇచ్చిన తరువాతే, ఈ ఎమ్.ఎల్.సి.లకు సంబంధించిన ప్రోటోకాల్ విషయంలో, ఈ సమావేశాలకు వెళ్లాల్సిన జి.ఓ.లు గానీ, మీరు ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చిన తరువాతే ఈ జి.ఓ.లు సవరణలు చేయడం జరిగిందని తెలియజేస్తున్నాను. ఈ రోజు మంత్రి గారు చట్ట సభల్లో ఇచ్చిన హామీని ప్రక్కన పెట్టి కొత్త సవరణలు తీసుకు వచ్చారు. దీంట్లో సవరించాల్సిన అవసరం ఉంది. మేము స్థానిక సంస్థల సర్వసభ్య సమావేశాలకు వెళుతున్నాము. మేము ఓటు వేయడానికి వెళ్లడం లేదు. స్థానిక సంస్థల సమస్యలు ఏవైతే చర్చించ బడతాయో, అక్కడ స్థానిక సంస్థల నుండి ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధులు, రాజ్యాంగాన్ని మోసేది స్థానిక సంస్థలు. గ్రామ పంచాయితీలు, ఎమ్.పి.టి.సి.లు వాటి నుండి వచ్చే సమస్యలను తెలుసుకుని వచ్చి చట్ట సభలో శాసనాలు చేస్తే వాటిని వారు అక్కడ అమలు చేయాలి. స్థానిక సంస్థల్లో ఉండే సమస్యలు తెలియాలంటే, మేము ఎవరిచే ఎన్నిక కాబడినామో, వారి సమావేశాలకు వెళితేనే మేము వారిని కలుసుకోవడం జరుగుతుంది. అక్కడ నుడరి సమస్యలపై అవగాహన కలుగుతుంది. ఇక్కడ ఈ సభల ఉద్దేశ్యం నెరవేరుతుంది. ఈ సభలద్వారా డైరెక్టుగా సమస్యలు తెలియవు. స్థానిక సంస్థల్లో జరిగే సమస్యల్లో కార్యక్రమాల్లో సమస్యలు ఉన్నాయో అక్కడ చర్చిస్తారు. ఆ చర్చించిన వాటిపై చట్టం, శాసనాలు చేస్తే వాటిని అమలు చేస్తారు. కాబట్టి మీరు పూర్తి స్థాయిలో సవర్సించాల్సిన అవసరం ఉంది. మేము ఎక్కడా ఓటు అడగడం లేదు. మెము ఎక్కడ నుండైతే ఎన్నిక కాబడ్డామో, మా సభ్యులు ఎక్కడైతే సమావేశాలు ఏర్పాటు చేసుకొంటున్నారో, ఆ సమావేశాలకు వెళ్లే హక్కు మాకు ఉంది. అది మా ఫండమెంటల్ రైట్. మీరు ఓవర్‌రైట్ చేసి చేయాల్సిన అవసరం లేదు. ఈ సవరణ తీసుకురావాలని కోరుతున్నాను.

శ్రీ కోనేరు రంగారావు : అధ్యక్షా, ఈ రాజ్యాంగ సవరణ గురించి రేవంత్‌రెడ్డి గార్కి తెలుసు. కేంద్రంలో రాజ్యాంగ సవరణ జరిగిన తరువాత దానికి విరుద్ధంగా సవరణ చేసే హక్కు గాని అర్హత గానీ మనకు లేదు. Composition of municipalities 243 R లో the Members of the Council of States and the Members of the Legislative Council of the State registered as "Voter" within the municipal areas" అని చెప్పి రాజ్యాంగంలోనే సవరణ చేసిన యాక్ట్ లోనే ఉంది. దీన్ని ధిక్కరించేటటువంటి విద్యావంతులుగా ధిక్కరించే అధికారం ఉందా? రాజ్యాంగ సవరణను ధిక్కరించి మనం ఏదైనా సవరణ చేసే అధికారం మనకు ఉందా. మీరు రూల్స్ తెలుసు. రాజ్యంగ సవరణ 243 ఆర్ ప్రకారంగా కూడా మనం ఇప్పడున్న చట్టాలను సవరించే అర్హత మనకు లేదు. మీరంతా చదువుకొన్న వారు. కేంద్రం ఒక సవరణ చేసి, ఆ సవరణను మనం ఆమోదించి మనం యింప్లిమెంట్ చేయాలని వారు చెపితే, దానికి విరుద్ధంగా మీరు సవరణ చేయాలంటే, కొంత మందికి ప్రయోజనం జరగడం లేదంటే అది సరైంది కాదు. ఆది హక్కు కలిగింది కూడా కాదని మనవి చేస్తున్నాను. వెంకట్రావుగార్కి మనవి చేస్తున్నాను. మీరు వస్తే మనం లా సెక్రెటరీ గార్ని పిలుద్దాము. మా సెక్రెటరీ గార్ని పిలిపించి దీనిపైన చర్చించడానికి నాకు అభ్యంతరం లేదు. నేను చెపుతోంది మీరు కాదని చెపుతున్నారు.

(అంతరాయం)

మనం ఢిల్లీ వెళ్లి రాజ్యాంగ సవరణ నిమిత్తం మరోమారు మనం పోరాటం చేయాలి. కౌన్సిల్లో కూర్చోని, కౌన్సిల్ మెంబర్‌గా ప్రజలకు సేవ చేయమని ఇక్కడకు పంపించారు.

శ్రీ బి. మోహనరెడ్డి : నియోజకవర్గానికి వెళ్లవద్దా? మీరంతా వెళ్లడం లేదా. మంత్రులు వారి వారి నియోజకవర్గాలకు వెళ్లడం లేదా?

శ్రీ దాడి వీరభద్రరావు : ఇది సభ్యుల విధులకు సంబంధించిన అంశం. సభ్యులు ఏ ఏరియా నుండి ఎన్నిక కాబడ్డారో, నాలుగైదు జిల్లాల నుండి ఎన్నిక కాబడ్డారు. కొంత మంది సభ్యులు మొత్తం రాష్ట్రం నుండి ఎన్నిక కాబడ్డారు. ఒక జిల్లాని వీరు ఆప్ట్ చేసుకోవాలి. ఆ జిల్లాకు సంబంధించిన లోకల్‌బాడీస్‌లో జరిగే సమావేశానికి స్పెషల్ ఇన్వైటీగా అటెండ్ అయ్యేందుకు అవకాశం ఇవ్వాలని గత సమావేశాల్లో కోరడం జరిగింది. దానికి మంత్రి గారు హామీ ఇచ్చారు. మీరు ఆ రోజు రేపే ఇస్తామని చాలా స్పష్టంగా చెప్పారు. కావాలంటే మీరు రికార్డులు వెరిఫై చేయండి.

శ్రీ కోనేరు రంగారావు : నేను సర్క్యులర్ ఇష్యూ చేస్తామని చెప్పిన మాట వాస్తవం. మా అధికారులను కూర్చోబెట్టి, లా సెక్రెటరీ గారితో కూడా మాట్లాడి అడ్మినిస్ట్రేటివ్‌గా, కాన్‌స్టిట్యూషనల్‌గా కూడా ఇది సాధ్యమౌతుందా, లేదా అని చర్చించాము. అది 74 అమెండ్‌మెంట్ ప్రకారంగా గానీ, ఇతర రూల్స్ ప్రకారంగా గానీ సాధ్యం కాదని చెప్పిన తరువాత ఇప్పుడు అమెండ్‌మెంట్ తీసుకువచ్చాము. దీనితో మీకు ఉన్న హక్కులను కాపాడతాము. ఆ రోజు అవగాహన లేక అన్నాను. అందరితో కలిసి మాట్లాడిన తరువాత అవగాహన వచ్చింది. దీనిపైన నేనేదో వాగ్దాన భంగం చేసినట్లు, రాజ్యాంగ విరుద్ధంగా మాట్లాడినట్లు మీకేదో వాగ్దానం ఇచ్చి దాన్ని కాదన్నట్లు చెప్పడం ధర్మం కాదు.

రా. 7.50

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, చర్చ పక్క దోవ పడుతున్నది. ఈ రోజు బిల్లును కన్సిడరేషనులో పెట్టుకున్నాము. లెజిస్లేటివ్ కౌన్సిల్ మెంబరు ఎక్కడ ఉండాలి, ఎక్కడ ఉండకూడదు అనేది చర్చ కాదు. సార్, వీరభద్రరావు గారు పదే పదే నువ్వు చెప్పావు అంటున్నారు. వారు కరెక్టు చేసుకున్నారు. After all we are all human beings. ఆయన కాని నేను గాని బహుశా మీరు గాని అన్నిటికీ అతీతులేమో. నేను చెప్పలేను కానీ..

శ్రీ దాడి వీరభద్ర రావు : అధ్యక్షా, నేను హామీ ఇచ్చారనడం లేదు. హామీ ఇవ్వలేదు అంటున్నాను. మీరు రికార్డులు వెరిఫై చేయండి.

శ్రీ కె. రోశయ్య : వీరభద్రరావు గారూ, వినండి.

SRI DADI VEERABADRA RAO: I am repeating that word. మీరు రికార్డులు వెరిఫై చేయండి.

SRI KONERU RANGA RAO: You must withdraw that word. అబద్ధం ఏమిటి? నేను వచ్చి పరిశీలన చేసిన తర్వాత I am standing on that. వీరభద్రరావు గారూ, I am standing on that.

( అంతరాయం)

శ్రీ దాడి వీరభద్రరావు : నా వెర్షన్ వినండి. ఇది బిల్లుకు సంబంధించింది. అడ్డంగా మాట్లాడటం కాదు. మా విజ్ఞప్తి ఒకటే. మీరు నాకు అవకాశం ఇవ్వడం లేదు. మైకు ఇస్తున్నారు, కట్ చేస్తున్నారు. నన్ను మాట్లాడనివ్వండి. వారు మాట్లాడినపుడు నేను ఎపుడూ కూర్చుంటూనే వున్నాను. నా విజ్ఞప్తి వినండి.

శ్రీ కె. రోశయ్య : సార్. నేను మనవి చేసేది ఏమిటంటే, ఒకటి కాదు. సుమారు 6 బిల్సు తమ అనుమతి తీసుకుని, మంత్రి గారు వాటినన్నింటినీ ప్రవేశ పెట్టారు. అన్నీ మునిసిపల్ అడ్మినిస్ట్రేషనుకు సంబంధించినవి. మిగిలినవన్నింటినీ తీసుకోవాలనే ఉద్దేశ్యంతో ఒకటి తర్వాత ఒకటి మాట్లాడితే ఎక్కువ సమయం తీసుకునే అవకాశం ఉంటుందనే ఉద్దేశ్యంతో కంబైన్డ్‌గా మాట్లాడదామనే ఉద్దేశ్యంతో ఈ బిల్సు ఇక్కడ తీసుకువచ్చారు. నేనేమంటున్నానంటే, దీని మీద చర్చ పక్క దారి పట్టి, సమయం వృథా కాకుండా ఉండటం కోసం కొంత చర్చించారు. చర్చలో పరస్పరంగా రెండు అభిప్రాయాలు తెలిశాయి. రంగారావు గారు దాచిపెట్టకుండా ఒక మాట చెప్పారు. నాకు అవగాహన లేక ఆ రోజు చెప్పిన మాట కరక్టే. దానిని నేను అధికారులతో మాట్లాడిన తర్వాత సరిదిద్దుకున్నాను అన్నారు. వీరభద్రరావు గారూ, మీరంత పెద్దవారై వుండి పదే పదే ప్రతి మాట పట్టుకుని, నేను కరెక్టు చేసుకున్నాను అని రంగారావు గారు చెప్పిన తర్వాత కూడా పదే పదే మాట్లాడటం సభ్యత కాదు. తీవ్రమైన పదాలు వద్దు. మీకూ తెలుసు, రాజ్యసభలో గాని, లోక్‌సభలో గాని, ఇక్కడ గాని, లోయర్ హౌసులో గాని, అబద్ధం అనే మాట దయచేసి వాడకూడదు. కావాలంటే, సత్యదూరం అనే మాట అంటారు. అంటే అబద్ధానికి, దానికి తేడా అని కాదు. నేనేమంటున్నానంటే కోపంలో కూడా మీ లాంటి వారు మర్యాదగా ఆ పదాలను జాగ్రత్తగా వాడుకుందామనే మాటను మనవి చేస్తున్నాను.

ఒకటి, సమప్ చేయడానికి నేను ఒకటే మాట అంటున్నాను. రాజ్యాంగాన్ని ఏ రాష్ట్ర చట్టం కూడా ఓవర్ టేక్ చేయడానికి వీలు లేదు. మోహనరెడ్డి గారు పదే పదే అడిగిన మాటకు నేను ఇందాక జవాబు చెప్పాను. ఇప్పుడు లెజిస్లేటివ్ కౌన్సిల్ మెంబరు అంటే, ఆ మెంబరు డ్యూటీస్ ఏమిటీ అనేది చూడాలి. వారు లెజిస్లేటివ్ కౌన్సిల్ సమావేశానికి రావాలని, ఇక్కడకు ఫైనాన్సు మినిస్టరు రావచ్చు. వోటింగు ఉండదు. కాని జనరల్ డిస్కషన్ ఉంటుంది. అలాగే, కొన్ని సబ్జెక్ట్సు మీద డిస్కషను సాంప్రదాయంగా మనం పెట్టుకుంటున్నాము. బిల్సుకు సంబంధించి అక్కడ పాసై ఇక్కడకు వస్తాయి. లేదూ, ఇక్కడ ఇనీషియేట్ చేసి, అక్కడకు పంపించే సాంప్రదాయం ఉంది. ఇవన్నీ కూడా మనం రాజ్యాంగానికి లోబడి, చేసుకున్న చట్టాల ప్రకారం జరుగుతున్నాయి. ఇదివరలో నేను మనవి చేసింది, మోహనరెడ్డి గారూ, మీకు కూడా గుర్తుండే వుండాలి. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలుగా ఉన్న వారిని ముఖ్యంగా రాజ్యసభ మెంబర్సు ఒక జిల్లా పరిషత్తులో పెట్టి ఆ జిల్లా పరిషత్తులో అధికార పార్టీకి సంఖ్యాబలం తక్కువ ఉన్న రోజులలో, వేరే వాళ్లను అనను, మా కాంగ్రెసు పార్టీయే, దానికి సంఖ్యాబలం తక్కువ ఉన్నపుడు వీరిని అక్కడ డంప్ చేసి, ఆ జిల్లా పరిషత్తును గెలిపించుకుంటే, అనేకమైనటు వంటివి చేశాము, ఇలా పనికి రాదు అన్నారు. సరే ఆ సందర్భంలో ఆ వాదన పనికి వచ్చింది అది వదిలిపెట్టెయ్యండి. ఇప్పుడు ఉన్నది ఒకటి. ప్రభుత్వానికి వేరే అభిప్రాయం లేదు. కాని, చట్టం అంగీకరిస్తుందా లేదా అన్నది, ఒకసారి ఎగ్జామిన్ చేశారు. సాధ్యం కాదన్నారు. మరొకసారి కూడా, మీకు నెగిటివ్‌గా కాదు, పాజిటివ్‌గా. అవకాశం ఉంటే, మీకు స్పెషల్ ఇన్‌వైటీస్ అనో మరొకటో,

మరొకటనో, మీ సలహాలు తీసుకోడానికి ఎక్కడన్నా మీ మాటలను వినడానికి గాను, ఈ ప్రభుత్వం వ్యతిరేకంగా గాని, మొండిగా గాని లేదు. అందుకని మరొకసారి కూడా చూస్తానన్నాను. అందుకని వారిని ఇక దానిని వదిలిపెట్టేసి, మిగిలిన బిజినెస్‌కు వెడదామన్నాను.

శ్రీ దాడి వీరభద్ర రావు : అధ్యక్షా, రోశయ్య గారు చక్కగా చెప్పారు. అవకాశం వున్నంతవరకూ, వీలైనంతవరకూ ఆ విధంగా మంత్రి గారు చెప్పినట్లయితే మాకు కోపం వచ్చి వుండేది కాదు. ఇలా వుంది కాబట్టి, మీరు దానికి మేమేదో చేశాము అన్నారు కాబట్టి మేము వ్యతిరేకంగా ప్రవర్తిస్తున్నాము అన్నారు సార్. మీమీద మాకు చాలా గౌరవం ఉంది. వారు మేమేదో రాజ్యాంగానికి వ్యతిరేకంగా ప్రవర్తిస్తున్నట్లు ఉంది అన్నారు.

శ్రీ కోనేరు రంగారావు : నేను ఇందాకనే చెప్పాను. మీరు ఇంకెవరైనా మా ఆఫీసుకు రండి అని.

శ్రీ దాడి వీరభద్ర రావు : అధ్యక్షా, వారు మేము పరిశీలిస్తామని చెప్పి వున్నట్లయితే మాకు కోపం వచ్చి వుండేది కాదు. కాని, వారు మేమేదో రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తున్నామని పదే పదే అంటున్నారు. మా సభ్యులం అందరం ఉల్లంఘిస్తున్నట్లు వారు మాట్లాడటంతో మాకు బాధ అనిపించింది. We are also abide by the Constitution.

శ్రీ కోనేరు రంగారావు : అధ్యక్షా, నేను నెగిటివ్‌గా మాట్లాడేవాడిని కాను. చాలా పాజిటివ్‌గా మాట్లాడతాను తప్ప వేరేగా మాట్లాడను. కాని వారు అబద్ధం అనేసరికి నేను అలా మాట్లాడేను. నాకు చాలా బాధ అనిపించింది. No I am not liar.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, అది సత్యదూరమనే అంటున్నాను.

శ్రీ కోనేరు రంగారావు : అధ్యక్షా, మీ పర్మిషనుతో వీరభద్రరావు గారు అక్కడ జరిగినటువంటిది నేను చెబుతున్నాను. ఇక్కడ నేను హామీ ఇచ్చాను అన్నారు. కొంచెం అగ్రెసివ్‌గా ఏదో మాట్లాడేను. గందరగోళంగా మాట్లాడితే అది అన్నాను తప్ప, మీరు గతంలో చెప్పలేదని నేను ఇప్పటికి కూడా చెప్పను. మొన్న వారు మాట్లాడినపుడు ఇక్కడకు వచ్చిన తర్వాత సభలో కూడా మాట్లాడితే I told them మేము ఎగ్జామిన్ చేశాము. బిల్లు పెట్టాము. అక్కడ పాసయింది. ఇక్కడ మనకది సాధ్యపడదని కొంతమంది సభ్యులు అడిగినపుడు చెప్పాను. I am not only man to decide, నేనేదో హామీ ఇచ్చి, దానికి విరుద్ధంగా వ్యవహరించినట్లుగా అంటున్నారు. కానిస్టిట్యూషన్ అన్నీ పరిశీలన చేయాలి కదా? There is a law. లా సెక్రటరీ గారున్నారు, అవన్నీ పరిశీలిస్తున్నారు. ఐఎఎస్ అధికారులు ఉన్నారు. మేము మిమ్మల్ని ఓవర్‌లుక్ చేయాలన్న ఉద్దేశ్యం లేదు. ఏదైనా అవకాశం ఉంటే దానిని కల్పించాలనే మేము ప్రయత్నం చేస్తాము.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : పెద్దలు రంగారావు గారు గత కౌన్సిల్ సమావేశంలో సభ్యులు మమ్మల్ని ఎంపిక అయినచోట మమ్మల్ని మెంబర్లుగా గాని, స్పెషల్ ఇన్వైటీస్‌గా గాని

ఉంచాలన్నపుడు వారు ఒక హామీ ఇచ్చారు. హామీ ఎందుకిచ్చారు? చెయ్యాలనే కదా అధ్యక్షా. వారు అడిగినటువంటిది సబబు గానే ఉంది. చేయాలనే కదా హామీ ఇచ్చారు? All positive way, మళ్లీ ఆ ఇచ్చిన హామీ స్పిరిట్‌ని మనం అర్థం చేసుకోవాలి. తర్వాత వారు చెప్పారు. ఇక్కడ కూడా ఒకటుంది. ఎమ్మెల్యేలకు అధికారాలు ఉన్నాయి. ఎమ్మెల్సీలకు లేవని. రేవంత్‌రెడ్డి గారన్నారు, ఎమ్మెల్యేలకు అపారమైన అధికారాలున్నాయి, ఎమ్మెల్సీలకు లేవని. The Legislature of a State may by law provide for the representation of any municipal… ఎవరెవరు అనేది చెప్పారు. The Members of the House of the people and the Members of the Legislative Assembly of the State, representing the constituency which comprise wholly or partially the municipal area. The Members of the Council of the States and the Members of the Legislative Council of the State registered as voters within the municipal area… వాళ్లు ఎంపిక అయినచోటే, ఎంటే ఎమ్మెల్యే ఎక్కడ ఉండవచ్చు అనేది చాలా క్లియర్‌గా నిర్వచించడం జరిగింది. అదే విధంగా కౌన్సిల్ మెంబర్సుకు కూడా ఇచ్చారు.

రా. 8.00

ఇది కాన్‌స్టిట్యూషన్ 74వ సవరణ ప్రకారం రాజ్యాంగం చెప్పినటువంటిది. దీనికి భిన్నంగా పోవడానికి అవకాశం లేదు.

శ్రీ బి.మోహన్ రెడ్డి: భిన్నంగా పొమ్మని మేము అనడం లేదండి.

శ్రీ ఎన్.రఘువీరారెడ్డి: Please Let me complete Mohan Reddy Garu. ఎందుకు అంత ఇబ్బంది అంటే, వారు ఇక్కడ ఇచ్చిన హామీ మేరకు, ఒక బాధ్యత గల డెప్యూటీ ఛీఫ్ మినిస్టర్‌గా చేసిన వారు, ఒక హామీ ఇచ్చినారు. అది ఏదో ఒక విధంగా జరగాలని అధికారులతో కూర్చోని మాట్లాడినారు. అధికారులు చెప్పినారు, రాజ్యాంగం ఈ విధంగా చెప్పింది, దీనికి భిన్నంగా చేయలేమని అన్నారు. అందుకోసం వారు ఏమి చెప్పినారంటే, మెంబర్‌గా ఎవరు ఉండవచ్చు, ఎం.ఎల్.ఏ ఎక్కడ ఉండాలని, ఎం.ఎల్.సి ఎక్కడ ఉండాలని ఈ రోజు చట్టం తీసుకువచ్చినాము. ఒకటి లేవదీశారు, Yes they are right మీరు హామీ ఇచ్చారు కదా ఎందుకని, yes clarified abundantly.

పెద్దలు రోశయ్యగారు, వీరు చేశారు. రాజ్యాంగానికి భిన్నంగా పోలేము. ఒకవేళ మార్చాల్సి వస్తే, భారత ప్రభుత్వం పార్లమెంట్‌లోనే ఇది మార్చవలసిన అవసరం ఉంది. బహుశా మళ్లీ అన్ని రాష్ట్రాలకు పోవలసి ఉంటుందేమే తెలియదు. Constitution మార్చవలసిన అవసరం ఉంది. Majority of the States also may have to agree for that. ఇప్పుడు ఇక్కడ అంశం ఏమంటే, వారు నేను ఆవిధంగా చెప్పినాను, కాని మా లిమిటేషన్స్ ఈ విధంగా ఉన్నాయని చెప్పిన తరువాత we should all appreciate the sincerity of the Hon'ble Minister.

రెండవది, వాళ్లు ఏమంటున్నారు స్పెషల్ ఇన్‌వైటీగా మేము ఎన్నుకున్నచోట, ఏదోఒకచోట ఉండే అవకాశాన్ని పరిశీలంచండని అంటున్నారు. పెద్దలు రోశయ్యగారు ఆయనకు ఉన్న అనుభవాన్ని, బాధ్యతను పూర్తిగా వారు గుర్తెరిగి, మా మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ మినిస్టర్‌గారు కూడా "ఏ చిన్న అవకాశం ఉన్నా, రాజ్యాంగం అడ్డురాకుండా పోతే, తప్పకుండా పరిశీలిస్తాము, కచ్చితంగా చేస్తామని అన్నారు" కచ్చితంగా చేస్తాము, వచ్చే నష్టం ఏమిటి మాకు.

ఈ కౌన్సిల్‌ను తీసుకురావడంలో ఎందరు ఎంత వ్యతిరేకించినా కూడా తెచ్చినాము అధ్యక్షా. గౌరవం ఇవ్వాలని, ఎం.ఎల్.ఏ పెద్దవాడని, ఎం.ఎల్.సి చిన్నవాడని మేము భావించడం లేదు, దయచేసి మీకెవరికీ ఆ భావన వద్దు. ఇది పెద్దల సభ అని మాకు పూర్తి గౌరవ ఉంది. ఏ చిన్న అవకాశం ఉన్నా, మంత్రిగారు ఏమన్నారు, మళ్లీ నేను నా చాంబర్‌లో ఒక సమావేశం పెడతాను, మీరు రండి, మా అధికారులను పిలిపిస్తాను, అక్కడనే కూర్చుందాం. ఏ అవకాశం ఉన్నా కూడా definitely నేను positive గా ఉన్నాను అనేమాట అన్నారు. నేను ఇప్పటికీ అప్పీల్ చేస్తున్నాను, Let us leave it here మిగిలిన బిల్స్ ఏవైతే ఉన్నాయే వాటిని ఆమోదింప చేయడానికి మీరందరూ సహకరించాలని కోరుతున్నాను.

శ్రీ దాడి వీరభద్రరావు: మంత్రిగారు సమావేశం పెట్టండి, మీ అంతట మీరు చేస్తే మంచిదే. లేదు వారు చెప్పినట్లుగా సమావేశం పెడతానన్నారు కాబట్టి, అఖిల పక్షాన్ని పిలవండి. మేము కూడా పార్టిసిపేట్ చేస్తాము. మా ఎదురుగుండా వాళ్లు రాజ్యాంగాన్ని చెప్పి మమ్ములను బెదిరించి లాభంలేదిలాగంటే, సరే మేము పరిగెత్తుకొని వచ్చేస్తాం. అక్కడ ఏమి జరిగిందో అక్కడ విషయాలు మాకు తెలుస్తుంది. దయచేసి మీరు చెప్పినట్లుగా మీటింగ్ కండక్ట్ చేయండి, మాకు కూడా పార్టిసిపేట్ చేసే అవకాశం ఇవ్వండి.

(అంతరాయం)

శ్రీ కె.రోశయ్య: వీరభద్రరావుగారు మిమ్ములను సమావేశానికి పిలిచి బెదరగొట్టి, ఏదో చెప్పి పంపించడానికి కాదు. సదుద్దేశంతో అవకాశం ఏమైనా ఉంటే చూద్దాం, మేము పరిశీలన చేశాము ఛాల్లేదు. మరొకసారి, పరిశీలన చేస్తాం, అన్నాకూడా ఇంకా మీకు అది బహుశా చేస్తారో లేదో అనే భావన ఉంటదేమో. మిమ్మల్ని కూడా పిలుస్తాను రండి అంటే, మిమ్మల్ని బెదరగొట్టి పంపించడానికి కాదు. గౌరవప్రదంగా పిలిచి మీరు కూడా విని, విన్న తరువాత.......

శ్రీ దాడి వీరభద్రరావు: Argument పెడదాం.

శ్రీ కె.రోశయ్య: మీమ్మల్ని పిలవడం దేనికంటారు? మీ arguments, మీ ఆలోచనలు వినడానికే. దాని కోసమే వారు పిలుస్తామన్నారు, కూర్చోని మాట్లాడండి, మీకున్న సందేహాలు తీర్చుకోండి.

శ్రీ వై.వి.బాబు రాజేంద్ర ప్రసాద్: అధ్యక్షా, అదే పంచాయితీ రాజ్ చట్టంలో మండల పరిషత్తుకిగాని, జిల్లా పరిషత్తు సమావేశాలకి సబ్జెక్ట్ నిపుణులను ఆహ్వానించుకునే అవకాశం ఉంది. మేము లోకల్ బాడీస్ నుంచి ఎం.ఎల్.సిలుగా ఎన్నికైన వాళ్లము. ఆ సబ్జెక్ట్ నిపుణుల కోటాలో మమ్ములను పిలిచే అవకాశం ఏమైనా ఉంటుందేమే పరిశీలించండి.

శ్రీ బి.మోహన్ రెడ్డిః అధ్యక్షా, గౌరవ మంత్రివర్యులు రఘువీరారెడ్డిగారు చాలా బ్రహ్మాండముగా వర్డ్ టు వర్డ్ చదివి వర్బ్ ఎక్కడ ఉందో, అబ్జెక్ట్ ఎక్కడ ఉందో అంతా చదివి వినిపించారు. అయితే, నేను రఘువీరారెడ్డిగారిని రిక్వెస్ట్ చేస్తున్నాను. మీరు దీనిని ఒప్పుకోండి, పరిశీలన మళ్లీ చేద్దాం. ఇది ఒప్పుకున్న తరువాత మళ్లీ మా హక్కుల్ని మేము అడగడానికి ఎక్కడ అవకాశం ఉంది. మేము హక్కుకొరకు కొట్లాడుతున్నాము. ముందే చెప్పినాము, బిల్లులన్నీ ఒప్పుకుంటాము, మేము బిల్లులన్నీ ఆమోదిస్తాము. రంగారావుగారు ఒక్కటేసారే బంచి బంచి పెట్టారు. సాధారణంగా ఒక్కొక్క బిల్లు పెట్టాల, కాని పెద్ద మనిషి అన్నీ ఒకటేసారి పెట్టారు. అయినా, పర్వాలేదు అన్నీ ఆమోదిస్తున్నామని చెప్పాము. రేపు ఈ బిల్లు ఆమోదించుకొని, మాకు మేము ఈ బిల్లు శిక్ష వేసుకునేటట్లు అయిదు రకాల చట్టాలు ఒకటి.

రెండవది, మేము టి.ఏ, డి.ఏ అడగడం లే దు. మా నియోజక వర్గంలో ఒక ప్రత్యేక సమావేశాలకు పంపడానికి అనుమతి ఇవ్వమంటే, ఈ constitution అడ్డుపడుతుంది. అది అడ్డుపడకూడదనే విచిత్రమైన బాధ ఉంది తప్పా, మరొకటి కాదని మేము భావిస్తూన్నాము. మా హక్కులకు భంగం కలుగుతుందనే బాధతో argument చేస్తున్నాం తప్పా, మరొకటి కాదనే విషయాన్ని తమరి ద్వారా మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను.

శ్రీ కె.యాదవ రెడ్డిః అధ్యక్షా, ఈ విషయంలో ఎంతో చర్చ జరిగింది, ఒక్క విషయం స్పెషల్ ఇన్వైటీగా పిలవడానికి ఏ రాజ్యాంగం అడ్డంరాదని నాకు తెలిసినంతవరకు నేను అనుకొంటున్నాను. ఫైర్‌గా మీరు లాయర్‌గా పి.హెచ్.డి పొందినవారుగా మీ అనుభవంతో కూడా మీ రూలింగ్ ఏమి ఉంటుందో చెప్పండి.

శ్రీ బి.కమలాకర్‌రావుః అధ్యక్షా, మీ ఆధ్వర్యంలో మేము పార్లమెంటరీ standing committee మోహన్ రెడ్డిగారు, నేను మీ ఆధ్వర్యంలో, వాళ్లు అవునన్నా కాదన్నా చర్చించి, వాదించి లాయర్లము కాకపోయినా, మనం వాళ్లను ఒప్పించి కౌన్సిల్ తీసుకొచ్చుకున్నాము. ఆ అనుభవంతో అల్టిమేట్‌గా ఒక ఇంజనీర్ నుండి ఒక అడ్వకేట్‌గా Constitution Law చదువుతున్నాను. దీంట్లో మీరు చెప్పినవన్నీ చదివాను. నా అవగాహన ఉన్నంతవరకూ If it is given to two lawyers, there will be two different opinions అందుకొరకు ఏదన్నది తెలుసుకోకుండా మీ ఆధ్వర్యంలోనే మీ చాంబర్‌లోనే అందరితోను చర్చించి, కమిటీ ఏవైనా డౌట్స్ ఉంటే, అటర్నీ జనరల్ ఆఫ్ ఇండియా ద్వారా ఒపీనియన్ తెప్పించుకొని amendment తెచ్చుకుందాం.

ఇంకొకటి, అసెంబ్లీలో పాస్ అయ్యింది, మీ ద్వారా మంత్రివర్యులు రోశయ్యగారికి, కోనేరు రంగారావుగారికి విజ్ఞప్తి చేసేదేమిటంటే. ఇలాంటి ఇంపార్టెంట్ కౌన్సిల్‌కి సంబంధించిన బిల్స్ ఉంటే ప్రత్యేకంగా బిల్ నెం.08 ఇది కౌన్సిల్‌కి మొదట వస్తే, ఇక్కడ పాసైన తరువాత అసెంబ్లీకి వెళ్లేది ఉంటే, చాలా అప్రీషియేట్‌గా ఉండేదని నా భావన. ఎందుకంటే, మా హక్కులకు మా ప్రయారిటీకి మాకు సంబంధించి బిల్లును ఎం.ఎల్.ఏలు పాస్ చేసి మా దగ్గరకు పంపిస్తే, మాకు అవకాశం ఏమి ఉంది అధ్యక్షా. Therefore, I request the Hon'ble Chair kindly to take all these facts into consideration, use your prerogative and give ruling.

రా. 8.10

శ్రీ రుద్రరాజు పద్మరాజు:- అధ్యక్షా, ఈ రోజు మునిసిపల్ శాఖా మాత్యులు డా.కోనేరు రంగారావుగారు ప్రవేశపెట్టినటువంటి ఆరు బిల్సును కూడా నేను మనస్ఫూర్తిగా సమర్థిస్తూ ఒక్కొక్కటిగా బిల్ నం .5 The Andhra Pradesh Municipal Corporation Amendment Bill 2008, bill no.5 దీంట్లో పేర్కొన్న విధంగా మేయర్ సీటు యస్.టికి కేటాయించడాన్ని హృ దయపూర్వకంగా ఈ ప్రభుత్వాన్ని నేను అభినందిస్తున్నాను . ఈ రాష్ట్రంలో మొన్నటి వరకు 14 మునిసిపల్ కార్పోరేషన్స్ మాత్రమే ఉన్నాయి . దాంట్లో చూసినట్లయితే ఏ వర్గం వారికి, ఏ క్యాటగిరీ వారికి రిజర్వేషన్స్ కల్పించారు . మనం ఒక్కసారి చూసినట్లయితే షెడ్యూల్డు క్యాస్టు వారికి ఒకటి అదే విధంగా బ్యాక్‌వర్డ్ క్లాసెస్ వారికి అయిదు, అదే విధంగా మహిళలకు మూడు

(అంతరాయం)

మిగిలిన వారికి మరి ఈ మునిసిపాలిటీల్లో రిజర్వేషన్స్ కల్పించడం జరిగింది . ఈ రాష్ట్ర ప్రభుత్వం యొక్క ఆలోచన ఒక్కటే మరి ఇన్ని వర్గాల వారికి సముచితమైన ప్రాధాన్యత ఇచ్చిన తర్వాత షెడ్యూల్డు తెగల వారికి కూడా ఇందులో అవకాశం ఇవ్వాలని ఆలోచన వచ్చింది . ఈ మధ్యనే కార్పోరేషన్ స్థాయికి ఎదిగినటువంటి తిరుపతి మునిసిపల్ కార్పోరేషన్‌ను మన 17వ మునిసిపల్ కార్పోరేషన్‌గా వచ్చింది . మరి ఇందులో వారి జనాభా చూసినట్లయితే ఈ మునిసిపల్ కార్పోరేషన్స్‌లో యావత్ రాష్ట్రంలో వారియొక్క జనాభా 1.16 మాత్రమే ఉంది . కానీ వారికి కూడా దాంట్లో సముచితమైన ప్రాధాన్యత ఇవ్వాలని ఈ ప్రభుత్వం ఆలోచన చేస్తుంది . అదే విధంగావారియొక్క దామాషా పద్దతులు చూసినట్లయితే, వారియొక్క సంఖ్య చూసినట్లయితే 0.17 మాత్రమే ఉంది . మరి షెడ్యూల్డు తెగలకు రిజర్వేషన్లు చేయాలంటే కనీసం పాయింట్ 5 అన్నా ఉండాలనేటటువంటిది ఆ అభివృద్ధి ప్రకారం చెబుతుంది . అటువంటి తరుణంలో అటు షెడ్యూల్డు క్యాస్టు కానీ, షెడ్యూల్డు ట్రైబ్స్ అయినటువంటి ఈ వ్యక్తుల యొక్క ప్రాధాన్యం ఉండాలి, వారికి కూడా చట్ట సభల్లో ప్రాధాన్యం ఇవ్వాలని ఒక గొప్ప ఆలోచనతోని షెడ్యూల్డు తెగల వారిని కూడా దీంట్లో పొందు పర్చడమనేది ఒక విప్లవాత్మకమైన, వినూత్నమైన చర్య అని చెప్పి ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని ముఖ్యంగా మునిసిపల్ కార్పోరేషన్ వారిని నా హృ దయపూర్వకమైనటువంటి అభినందనలు తెలియజేస్తూ వారికి నా సంపూర్ణమైన మద్దతు తెలియజేస్తున్నాను .

బిల్ నం . 6 గురించి మాట్లాడినట్లయితే మీకు తెలుసు 2005 సంవత్సరానికి ముందు ఈ రాష్ట్రంలో మునిసిపల్ కార్పోరేషన్స్ కానీ అదే విధంగా మునిసిపాలిటీలను గానీ చూసినట్లయితే ప్రత్యక్ష పద్దతిలో ఎన్నికలు జరుగుతుండేవి . కానీ తదుపరి జరిగిన పరిణామాలు చూసినట్లయితే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత పరోక్ష పద్దతిలో ఎన్నికలు జరుపాలి అనే ఆలోచన తీసుకువచ్చినప్పుడు ప్రమాణ స్వీకారానికి సంబంధించి కూడా ఆలోచన చేసి డూప్లికేషన్ అవసరం లేదు, ఒక్కసారి చేస్తే సరిపోతుంది అదే ఆలోచన కూడా తీసుకోవాలి, ఇది చాలా సింపుల్ అమెండ్‌మెంటు అని చెప్పి మనివి చేస్తూ దీన్ని కూడా నేను మనస్ఫూర్తిగా అభినందిస్తూ సమర్థిస్తున్నాను .

అదే విధంగా బిల్ నం . 7 The Andhra Pradesh Municipal Loss second amendment bill 2008 i.e Bill No.7 అధ్యక్షా, జె.ఎన్.ఎన్. యు.ఆర్.ఎన్ సంస్కరణలు కానీ కమిటీ పార్టిసిపేషన్ కానీ మరి ఈ బిల్లును మనం ఒక్కసారి చూసినట్లయితే ఈ భారతదేశంలో ఉన్నటువంటి మునిసిపాలిటీలన్నింటినీ కూడా బలోపేతం చేయాలనే ఆలోచనతోనే ఈనాడు యు.పి.ఎ ప్రభుత్వం ఎన్నో కోట్లాది రూపాయలను వెచ్చించి ఈ మునిసిపాలిటీలు కానీ కార్పోరేషన్లు కానీ బలోపేతం చేయడానికి, దృఢత్వం చేయడానికి ప్రయత్నిస్తున్నటువంటి తరుణంలో మరి అక్కడ వాటర్ కమిటీలను కూడా ఏర్పాటు చేయడం ద్వారా అక్కడ ఉన్నటువంటి సామాన్య మానవునికి ఈ ప్రభుత్వం ఇస్తున్నటువంటి రాయితీలు కానీ, చేస్తున్నటువంటి కార్యక్రమాలు కూడా వారి దగ్గరకు చేరాలనే ఆలోచనతోనే ఈ వాటర్ కమిటీలు కానీ ఈ కార్యక్రమాలు కూడా చేయడం ద్వారా మరింత న్యాయం చేకూర్చాలనే ఆలోచనతో చేస్తున్నటువంటి సంస్కరణ . ఆ బిల్లును కూడా నేను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను .

అదే విధంగా కో-ఆప్షన్ మెంబర్లుగా ఎం .ఎల్.సీలు ఇప్పటి వరకు చక్కని డిస్కశన్ జరిగింది . సీనియర్ మంత్రిగారైన డా.కోనేరు రంగారావుగారు కూడా చెప్పారు సభ్యుల యొక్క ఆవేదన కానీ ఆక్రందన కానీ మరి వారి యొక్క ఆవేశాలను కూడా అర్థం చేసుకొని ఏ మాత్రం అవకాశం ఉన్నా రాజ్యాంగ సవరణకు విరుద్ధంగా కాకుండా దాని పరిధిలోకి వీలైనంత వరకు నేను చేస్తానని హామీ ఇచ్చినప్పటికి కూడా దాని మీద పదే పదే మాట్లాడటం సబబు కాదు . We are also part and parcel members of council. We are also members. మీకు వచ్చినటువంటి అవకాశం మాకూ వస్తుంది . మీకు లేని అవకాశం మాకూ ఉండదు . ప్రభుత్వం తరఫున మేం ఉన్నప్పటికి కూడా మేం ఆయనతో ఒత్తిడి తీసుకు వచ్చాం . ఇక్కడికి రాక మునుపు కూడా నేను అధికారులను అడిగాను . మరి ఆనాడు మీరు మాకు అస్యూరెన్సు ఇచ్చి ఈ రోజు ఏ విధంగా డీవియేట్ అవుతున్నరు అని చెప్పి మేమే అడిగాం . మీరు కాదు, మీరు సభలోకి వచ్చిన తర్వాత అడుగుతున్నారు . సభలోకి రాకముందు ఈ బిల్లు చూసిన తర్వాత మీరు ఆనాడు ఇచ్చినటువంటి ప్రమాణాన్ని డీవియేట్ ఎందుకు చేస్తున్నారు అని అడిగినప్పుడు వారు చెప్పినటువంటి సమాధానం కాన్స్టిట్యూషనల్‌గా కొంత ఇబ్బంది ఉంది, నిపుణులైనటువంటి న్యాయ నిపుణులతో కూడా మేం మాట్లాడి వారి యొక్క ఆలోచన మేరకే దాన్ని చేస్తామని వ్యక్తం చేసినప్పుడు దాన్ని మేం సమర్థించుకొన్నాము . ఈ విషయంలో మిమ్మల్ని కూడా నేను సపోర్టు చేస్తున్నాను, నేను చెప్పినట్లు కాదు . దీనికి మీతో నేను ఏకీభవిస్తున్నాను . కానీ అవసరమైన మేరకు వారు లీగాలిటీ చూడాల్సిన అవసరం ఉన్నదని మనవి చేస్తున్నాను . ఈ నాడు రాష్ట్రంలో చూడండి హైదరాబాదు కానీ, విశాఖపట్నం కానీ, విజయవాడ కానీ ఈ నగరంలో ఉన్నటువంటి కట్టడాలను చూసినట్లయితే మరి ఆ కట్టడాలకు అందు లేదు, పర్మీషన్సు లేకుండా డీవియేషన్సు కూడా జరుగుతున్నాయి . మరి కొనుక్కున్నటువంటి వ్యక్తి కంట్రాక్టరు కానీ మునిసిపాలిటీకి సంబంధించిన సిబ్బంది కానీ వారితో లాలూచీ పడటం వల్ల కొనుక్కున్నటువంటి వ్యక్తి ఎంతో బాధ పడుతున్నాడు అధ్యక్షా . ముఖ్యంగా *మరి న్న వర్గాల వారు ఆర్థికంగా న్న తరహా వ్యక్తులు వారి కష్టార్జితాన్ని ఏదైనా ఫ్లాట్ కొనుక్కున్నప్పుడు ఇటువంటి సమస్యలు సంభవించినప్పుడు వారు చాలా ఆవేదన చెందుతున్నారు . నిర్మాణాన్ని చేసినటువంటి కాంట్రాక్టరును కూడా దీంట్లో ఫిక్స్ చేయడం అదే విధంగా కాగ్నిజబుల్ అఫెన్స్‌గా దీన్ని*

*తీసుకోవడానికి కూడా రాష్ట్ర ప్రభుత్వానికి చెందిన మునిసిపల్ కార్పోరేషన్ తీసుకున్నటువంటి చర్యను నేను సంపూర్ణంగా మద్దతునిస్తూ హృదయపూర్వకంగా నా అభినందనలు తెలియజేస్తున్నాను .*

*శ్రీ బి. మోహన్‌రెడ్డి:-* మా హక్కులు కాపాడటానికి అవకాశం కనబడటం లేదు . మా నియోజక వర్గాలకు మమ్మల్ని వెళ్లనివ్వడం లేదు కాబట్టి నిరసనగా మేం వాకౌట్ చేస్తున్నాము .

శ్రీ కోనేరు రంగారావు:-రేపో ఎల్లుండో ఛైర్మన్‌గారి చాంబర్‌లో మీటింగ్ పెడుతున్నాం . ఇందులో సబ్జెక్టు తెలిసిన ఎక్స్‌పర్ట్స్‌ను కూడా పిలుస్తున్నాం . అలాగే మీరు కానీ వెంకట్రావుగారు కానీ పూర్తిగా తెలిసినటువంటి వారు స్టడీ చేసి మీరు కూడా రండి . మీరు కూర్చోండి, మేం చెబుతాము. మీరు ఏం ఆవేశం పడాల్సిన అవసరం లేదు .

(అంతరాయం)

శ్రీ కె.రోశయ్య:- మోహన్‌రెడ్డిగారు మీకు బాధ ఉండొచ్చు కానీ దానికి ఛైర్మన్‌గారు మిమ్మల్ని ఏ జిల్లాకు వెళ్లొద్దనడం అంటే అది బాధ తగ్గడమా? ఏం పద్దతండీ? అది పద్దతా? హామీ సాధ్యం కాదు . మోహన్‌రెడ్డిగారు దయచేసి ఒక్క మాట వినండి మీరు పదే పదే మీరు చెప్పినట్లుగానే జరుగాలంటే జరుగదు . మనం ఈ బిల్లుకు సంబంధించి మాట్లాడదాం . ఛైర్మన్ గారి చాంబర్‌లో మీటింగు పెట్టమని ఎవరో సజెషన్ చేశారు .

సార్ నేననేది ఛైర్మన్‌గారు అంటే నిష్పాక్షికంగా ఉండి అందురి వాదనలు వింటారు . న్యాయం జరుగుతుంది . మంత్రిగా ఉంటే ఆయన దగ్గర ఆయన ఒక కమ్మిటెడ్ ఒపీనియన్‌తో ఉన్నాడని వొరికైనా భావన కల్గుతుందని. నన్ను కూడా అలాగే అనుకుంటారు నా దగ్గర వద్దు . ఛైర్మన్‌గారి ఛాంబర్‌లో at the earliest సాధ్యమైతే ఏదో ఒక టైంలో కూర్చొని ఆఫీసర్లను కూడా పిలిపిస్తారు. ఆసక్తి ఉన్నటువంటి మీరు ఎవరైతే ఉన్నారో వారు కూడా హజరు కండి, చర్చించండి, ఏదైనా వే ఒకటి ఉంటే అభ్యంతరం లేదు.

శ్రీ బి.మోహన్‌రెడ్డి:- ఈ బిల్లు ఆపండి సార్ .

శ్రీ కె. రోశయ్య:-ఈ బిల్లును ఆపే ప్రశ్ననే లేదు . బిల్లులో అమెండుమెంటుకు సాధ్యం కాదు.

(అంతరాయం)

శ్రీ కె. రోశయ్య:- ఆ బిల్లులో ఇప్పుడు అమెండు చేసి పెట్టేదానికి అవకాశం లేదు . ఆ బిల్లును ఆపడానికి అవకాశం లేదు . బిల్లు యథా ప్రకారంగా వెళ్లాలి, పాస్ కావాలి . మీరు అడిగినటువంటి మాట మమ్మల్ని ఇన్‌వైట్ చేయడానికి అవకాశం ఉందేమో చూడమన్నటువంటి మాటను పాజిటివ్‌గా ఎగ్జామిన్ చేయడానికి మరొక్కసారి కూడా కూర్చుందాం .

రా. 8.20

నా దగ్గర అంటే ఆయనకి ఒక కమిటెడ్ ఒపినియన్‌గా వున్నది అనే భావన కల్గుతుందని నన్ను కూడా అట్లా అనుకుంటారని, నా దగ్గర వద్దు. ఛైర్మన్ గారి ఛాంబర్‌లో at the earliest, సాధ్యమైతే, ఏదో ఒక టైమ్‌లో కూర్చొని, ఆఫీసర్లను కూడా పిలిపిస్తారు. ఆసక్తి వున్నటువంటి మీరు ఎవరైతే వున్నారో, వాళ్లు కూడా హాజరుకాండి. చర్చించండి. ఏదైన మేలు వుంటే అభ్యంతరం లేదు.

శ్రీ బి. మోహన్ రెడ్డి: ప్రస్తుతం రేపటిదాక ఈ బిల్లును ఆపండి సార్.

శ్రీ కె. రోశయ్య: బిల్లును ఆపే ప్రశ్నే లేదు. బిల్లులో అమెండ్‌మెంటుకు సాధ్యం కాదు. బిల్లుకు అమెండ్‌మెంటు తీసుకురావడం సాధ్యం కాదు.

(అంతరాయం)

కాదండి. ఆ బిల్లులో ఇప్పుడు అమెండ్ చేసి పెట్టడానికి అవకాశం లేదు. ఆ బిల్లును ఆపడానికి అవకాశం లేదు. బిల్లును యధాప్రకారంగా వెళ్లనివ్వండి. పాస్ కావాలి. మీరు అడిగినటువంటి మాట, మమ్ములను ఇన్‌వైట్ చేయడానికి అవకాశం వున్నదేమో చూడమన్న మాటను పాజిటివ్‌గా ఎగ్జామిన్ చేయడానికి మరొకసారి కూడా కూర్చొందాం . దానికి కావల్సినటువంటి వారు ఎవరైతే న్యాయ శాస్త్రంలో కోవిదులుంటారో వాళ్లే మనకు చెబుతారు. ఇదిగో ఇది ఇంప్లిమెంట్ చేయెచ్చు అంటే దానిని ఇంప్లిమెంట్ ఏవిధంగా చేస్తారనేది తరువాత వస్తుంది. అంతేగాని,దానికి, బిల్లుకు సంబంధం లేదు. దయచేసి ఇప్పటికే చాలా సమయం తీసుకున్నాం . ఎక్కడో అక్కడ దీనికి ఫుల్ స్టాప్ పెట్టి మిగిలినటువంటి బిజినెస్ కూడా చేద్దాం . కోపతాపాలు అక్కర్లేదు. అందరం కలిసి ఆలోచిద్దాం . దీనికేముంది.

(అంతరాయం)

శ్రీ టి.జి.వి. కృష్ణా రెడ్డి: అధ్యక్షా, బిల్ నెంబరు 9 ఒకటి, buildings constructed without sanctioned plan. రెండవది buildings constructed with approved plan but with deviations. ఇది అసలు 1998వ సంవత్సరంలో Building Regularization Scheme వచ్చింది. ఆ Building Regularization Scheme వచ్చిన తరువాత దానిని 2002 వరకు కూడా అనుమతి చేశారు. ఈ లోపల కోర్టుకు వెళ్లింది. కోర్టుకు వెళ్లిన తరువాత కోర్టులో 'This is with an order, This is not an Act' అని అది కొట్టివేశారు. కొట్టి వేసిన తరువాత ఇప్పుడు ప్రజల ఉపయోగార్థం రెండు ఇన్‌క్లూడ్ చేశారు ఇందులో. ఒకటి ఏందంటే Building Penalization Scheme మరొకటి Lay-out Regularization Scheme. ఈ రెండు కలిపినందువలననే ప్రజలల్లో పలు విధాలైనటువంటి అభిప్రాయాలు వెల్లడైనాయి. అందువల్ల Building Penalization Scheme అంటే Building constructed with sanctioned plan, but with certain deviations. దీన్ని penalization చేసి, ఎవరెవరైతే deviation అయ్యారో,వాళ్లకు పర్మీషన్. రెండవది Lay-out Regularization Scheme కూడా దీంట్లో ఇన్‌క్లూడ్ చేశారు కాబట్టి దయచేసి మంత్రివర్యుల వారిని కోరేదేమంటే ఈ రెండు సపరేట్‌గా చేసి అప్లికేషన్స్ కూడా సపరేట్‌గా కాల్ ఫర్ చేసి, అప్రూవ్ చేస్తే బాగుంటుంది. ప్రజలల్లో వున్న అభిప్రాయం కూడా అదే. మొన్న ఎస్టిమేట్స్ కమిటిలో కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశాం . అందువల్ల Building Penalization Scheme separate. Lay-out Regularization Scheme separateగా రెండు స్కీములను రెండుగా విభజించి దేనికి దానికి అప్లికేషన్స్ సపరేట్‌గా కాల్ ఫర్ చేస్తే, అన్ని మునిసిపాలిటిలల్లో కూడా అందరికి ఆమోదయోగ్యంగా వుంటుంది. తరువాత బిల్ నెంబరు 9, అది actual గా un-authorized constructions. అంటే చెరువుల్లోనో, కుంటల్లోనో, ఎవరో కన్‌స్ట్రక్షన్ చేసి, దాని తరువాత కోర్ దీసే బదులుగా మిగితా స్టేట్స్‌లో ఉండేటట్లుగా un-authorized constructionsను cognizable offenceగా తీసుకుని సీల్ చేసే

అథారిటి ఇచ్చేటటువంటి బిల్ నెంబరు 10. ఆ బిల్ నెంబరు 10 తప్పకుండా un-authorized constructionsను ఆపుతుంది. కాబట్టి దీన్ని సహృదయంగా మన మందరం కూడా ఆమోదించి, బిల్ నెంబరు 9 ని మరియు బిల్ నెంబరు 10 ని సభ ఆమోదించవలసిందిగా మీ ద్వారా సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ కోనేరు రంగారావు: అధ్యక్షా, దాడి వీరభద్రరావు గారు, షేక్ హుస్సేన్ గారు, బి. చెంగల రాయుడు గారు, సి.హెచ్. సీతారాములు గారు, డి. రామి రెడ్డి గారు, బి. మోహన్ రెడ్డి గారు, పాలడుగు వెంకట రావు గారు, ఎ. రేవంత్ రెడ్డి గారు, రుద్రరాజు పద్మరాజు గారు, టి.జి.వి. కృష్ణా రెడ్డి గారు ఇంకా కొంత మంది మిత్రులు, పెద్దలు కూడా మాట్లాడారు. రామయ్య గారు interrupt అయ్యారు. ఏదో విషయం చెప్పారు. కనుక మన ప్రసాద్ గారు, మా యం .ఎల్.సి. గారు, మన రాజేంద్ర ప్రసాద్ గారు, మా బాబు రాజేంద్ర ప్రసాద్ గారు, వాళ్ల కుటుంబం చాలా మంచిదే. చాలా మంది ఫ్రీడమ్ ఫైటర్స్ ఆ కుటుంబంలో వున్నారు. ఆ కుటుంబం అంతా ఫ్రీడమ్ ఫైటర్స్ కు చెందిన కుటుంబం . అధ్యక్షా, వీళ్లందరు కూడా మాట్లాడారు. కాని, నిద్రపోతున్న వాళ్లు కూడా, నా బిల్లు వచ్చేసరికి నిద్ర పోగొట్టుకుని చాలా ఉత్సాహంగా, చాలా ఉషారుగా, చాలా యాక్టివ్‌గా, చాలా మంచిగా పార్టిసిపేట్ చేశారు. కాని, వీరభద్రారావుగారు అన్న మాటకు నాకు కొంచెం ఆవేశం వచ్చింది. నేను ఎప్పుడు కూడా ఆవేశపడను. ఆ వచ్చిన ఆవేశం కూడా ఒక క్షణం వుండదు. నాకు అబద్దాలు చెప్పడం కాని, అబద్దాలు చెప్పే వాళ్లతో స్నేహం చేయడం కూడా వీలు పడదు. నేను స్టుడెంట్‌గా వున్నప్పుడు కూడా. వారికి తెలుసు. నేను వారి జిల్లాకు ఇన్‌ఛార్జిగా వున్నాను. నన్ను ఎంతో మర్యాదతో చూసుకున్నారు. అందుకనే కేకలు వేసుకోవడం, అది జరిగేది ఆ జిల్లా పరిషత్ సమావేశాల్లో. నేను ఇన్‌ఛార్జిగా వుండగా చాలా మంచిగా గౌరవంగా అందరం కలిసిమెలిసి వున్నాం . అందుచేత ఆ విషయంలో అబద్ధం అనేటప్పటికి కొంచెం కష్టం కల్గి తొందర పడ్డాను. ఆ విషయములో కూడా ఏమైందంటే ఇప్పుడు నేను వాగ్దానం చేసానన్నారని కొంచెం misunderstanding చేసుకుని కొంచెం ఆవేశంగా నేను మాట్లాడాను. అప్పుడు నేను అనిన మాటలు నిజం . కానీ ఇప్పుడు కూడా మేము అదే పరిశీలన చేసి, రోశయ్య గారు పెద్దలు, మేము అందరం కూడా మా అధికారులతో మాట్లాడి ఇప్పుడు ఆ విషయాన్ని మరల అదే వాగ్దానం చేసి మరల రేపు మరొక విధంగా అనిపించుకోవాలనే ఉద్దేశం మాకు లేదు. మా ఉద్దేశం ఏంటంటే ఈసారి ఏదైనా దీని గురించి అవకాశం వుందేమో, రాజ్యాంగ రీత్యా, మరి లీగల్ ఎక్స్‌పర్ట్స్‌ను, మన పంచాయితీ రాజ్ మరియు మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్‌కు సంబంధించిన మా అధికారులను కూడా పిలిచి మనం ఎల్లుండి ఇక్కడే కూర్చుందాం ఛైర్మన్ గారి ఛాంబర్లో. అందుచేత మా పెద్దలు, రోశయ్య గారు కూడా ఎల్లుండే మీటింగ్ పెట్టమంటున్నారు. మనం సెషన్ వున్నా కూడాఏదో ఒక సమయంలో టీ బ్రేక్ సమయంలో నైనా మనం కూర్చుందాం . మీరు కూడా స్టడి చేయండి. మీ మీద మాకు సానుభూతి వుంది. ఎందుకంటే ఉపాధ్యాయులు, తరువాత టీచర్స్ నియోజకవర్గం నుంచి ఎన్నుకోబడినటువంటి పెద్దలు, రెండు జిల్లాలకు, మూడు జిల్లాలకు కూడా ఎన్నుకోబడ్డారు. వారికి కూడా ఒక యాంగ్జైటి వుంటుంది. ఆ సభలో కూడా ఏమి జరుగుతుందో, ఓట్లు వేసిన వాళ్లు ఉన్నారు కదా, అక్కడ వారు కూడా అక్కడికి వెళ్లితే వారి విషయాలు తెలుసుకునే వీలు ఉంటుంది అని మీరు అభిప్రాయ పడొచ్చు. దాని గురించి మన మందరం కూడా ఆలోచిద్దాం . ముఖ్యంగా మీరు, వెంకట రావు గారు, వీరభద్రారావు గారు, మా రాజేంద్ర ప్రసాద్ గారు, ఆయన పంచాయితీరాజ్‌లో చాలా కాలం నుంచి పనిచేస్తున్నారు కనుక మరి ఇట్లాంటి వారు, ఇంకా రామయ్య

గారు, సీతారాములు గారు అందరిని పిలుద్దాం . కూర్చొని ఎల్లుండి అధ్యక్షుల వారి ఛాంబర్‌లో మనం కూర్చొందాం . న్యాయ శాఖ కార్యదర్శి గారిని కూడా మీటింగ్‌కు పిలుద్దాం . పంచాయితీరాజ్ మరియు మునిసిపల్ పరిపాలన కార్యదర్శులను కూడా పిలిచి మాట్లాడుదాం . ఏ మాత్రం అవకాశం వున్నా మీకు మేము వ్యతిరేకులంకాదు. గౌరవమైనటువంటి సభ ఇది. నేను కూడా ఒక ఐదు సంవత్సరాలు ఈ సభలో వున్నాను. యం .ఎల్.సి.గా కాదు. మంత్రిగా ఇక్కడ వున్నాను. నాకు తెలుసు. అందుచేత ఏంటంటే మీరు వేరే ఆలోచన చేయెద్దని చెప్పి నేను మనవి చేస్తూ మన వీరభద్రరావు గారు ఒక బిల్లు నెంబరు 10 మీద మాట్లాడుతూ, ఇది మునిసిపాలిటీలకు వర్తిస్తుందా అన్నారు. ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల చట్టం 1965 లోని సెక్షన్ 340 సవరణపు బిల్లులను ప్రతిపాధించడమైంది. తప్పకుండా దాని ప్రకారం కార్పొరేషన్‌లకు కూడా వర్తిస్తుంది. అదే విధంగా బిల్లు నెంబరు 9లో మాత్రం ఒక్క కార్పొరేషన్‌కు మాత్రమే వర్తిస్తుంది. ఇది మునిసిపాలిటీలో వచ్చింది అన్నారు. బిల్లు నెంబరు 10 మాత్రం మునిసిపాలిటీలకు వర్తిస్తుంది. అంతే కార్పొరేషన్‌కు ఇది వర్తించదు. అందుచేత ఈ బిల్లు సవరణ చేయడం వల్ల రెండింటికి కూడా వర్తించే విధంగానే ఈ బిల్లును సవరణ చేయడం జరిగింది. బిల్డర్స్‌ను తప్పించి చిన్న వారిని, మధ్య తరగతి వారిని ఎవరిని కూడా వేదించే సమస్య లేదు. వాళ్లకు రేట్లు చాలా తగ్గించాం . స్లమ్ ఏరియాలో ఇల్లు కట్టుకున్నటువంటి వారికి 120 గజాలలో 1+1, 4+1 కట్టినా వారికి అసలు బిల్లే లేదు. ఇంకా ఏదైనా పర్మిషన్‌తో పాటు ఇల్లు కట్టుకుంటే ఏదైనా డివియేషన్స్ జరిగితే దాని మీద యాక్షన్ తీసుకుంటాం తప్ప డివియేషన్స్ ఎంత వరకు జరిగిందో అంత వరకు మాత్రమే. తరువాత బిల్డర్స్ విషయంలో కూడా చెప్పారు. బిల్డర్స్‌ను కూడా వదలి పెట్టం . వారు ఇటీవలి కాలంలో ఇంకా ఇండ్లు కట్టమంటే, ఏదైనా పొరపాట్లు జరిగితే, ఈ సవరణల ప్రకారం ఆ బిల్లు వారితోనే కట్టించే ఏర్పాటు చేస్తాం . వారు దాన్ని తప్పించుకోవడానికి ప్రయత్నం చేస్తే, వారిని బ్లాక్ లిస్టులో పెట్టడానికి కూడా ఈ చట్టంలో ఏర్పాటు చేస్తున్నాం . అందుచేత వారిని ఇందులో నుంచి తప్పించేది ఏమి లేదు. పేద వారికి అనుకూలంగానే ఈ బిల్లులను తేవడం జరిగింది. బిల్లు నెంబర్లు 9 మరియు 10 పైననే మీ అభిప్రాయాలు ఉన్నాయి కనుక మీరు ఏమి ఆందోళన చెంద వద్దు. మన అందరం కూడా ప్రజలకు మేలు జరగాలనే ఉద్దేశం వున్న వాళ్లమే. ఇవాళ రాష్ట్ర ప్రభుత్వం చిన్న వాళ్లకు ఏ విధమైనటువంటి కార్యక్రమాలు చేపడుతుందో, రాజశేఖరరెడ్డి గారు ఒక భూతద్దంతో చూసి, ఎక్కువ బలహీన వర్గాల వారు ఉన్నారో, ఎక్కడ పేదవాళ్లు ఉన్నారో, ఎక్కడ ప్రభుత్వ సహాయం పొందడానికి అర్హత కల్గి వున్నారో భూతద్దంతో చూసి ఎక్కడైనా కనబడితే ఆయన అనుకున్నదే కాకుండా ఇంకా ఆయన పరిశీలన చేసి సహాయం చేస్తారనే విషయం మీ అందరికి కూడా తెలుసు.

రా.8.30

వేలాది కోట్ల రూపాయలు అయినా సరే, వారు దాన కర్ణుడిలాగా పేద వారి సంక్షేమం కొరకు చేస్తున్న చట్టాలు గాని, శాసనాలు గాని, నేను వేరే చెప్పాల్సిన అవసరం లేదు. అందుచేత పేద వారి మీద పన్నులు వేసి, దాని ద్వారా మేము ప్రభుత్వాన్ని నడుపుకోవాలని ప్రభుత్వానికి గాని, డిపార్టు మెంటుకి గాని లేదు. అయితే ఇప్పుడున్న ఇబ్బందులను తొలగించడానికి బిల్లులను పెట్టి, వారు వేధింపబడకుండా కాపాడాలని ఈ బిల్సుని తీసుకున్నాం.

మీరు కోరిన దాని విషయంలో ఎల్లుండి రోశయ్య గారు, నేను, రామకృష్ణ గారు, రఘువీరా రెడ్డి గారు, లా సెక్రటరీ గారు, పంచాయతీరాజ్ సెక్రటరి గారు, మునిసిపల్ సెక్రటరి గారు అందరినీ

ఆహ్వానిస్తాము. కౌన్సిలర్సు తరపున,అలాగే ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల తరపున వీరభద్రరావు గారు చెప్పి నట్లు ఇంట్రెస్టు ఉన్న నలుగురు సభ్యుల్ని, మిమ్మల్ని పిలిచి, సమావేశం పెట్టుకుందాం. దానికి టైము ఫిక్సు చేసి రేపు చెబుతాము. మోహనరెడ్డి గారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ఆయన మాట్లాడితే మూటా ముల్లె సర్దుకుని లేచి వెళ్లిపోవడానికి సిద్ధంగా ఉన్నట్లు కనిపిస్తున్నారు. మీకు విరుద్ధమైన కార్యక్రమాలు ఏమి చేసే ఉద్దేశ్యం మాకు లేదు. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. అందరికీ ఆమోదయోగ్యమైన కార్యక్రమాలు చేస్తాము. కాబట్టి ఈ బిల్లును అందరూ యునానిమస్‌గా ఆమోదించాలని కోరుతున్నాను.

శ్రీ దాడి వీరభద్ర రావు : అధ్యక్షా, మేము స్పష్టంగా అడిగేము. క్లారిటీ లేదు మినిస్టరు గారి సమాధానంలో. బిల్డర్సు నుంచి తప్పనిసరిగా కలెక్టు చేస్తామన్నారు. రెగ్యులరైజేషను విషయంలో లబ్ధిదారు కాకుండా, పర్చేజర్సు నుంచి కాకుండా బిల్డర్సు నుంచి రెగ్యులరైజేషను ఫీజు మీరు వసూలు చేస్తారా? స్పష్టం గా చెప్పాలి. దానిని ఎలవ్ చేసిన అధికారుల మీద ఏ విధమైన చర్యలు తీసుకుంటారు? ఈరెండింటికీ సమాధానం చెప్పాలి.

శ్రీ కోనేరు రంగారావు : ఒకటి ఆలోచించాలి. కూలీ నాలీ చేసుకునేవారు అపార్టుమెంటును కొనుగోలు చెయ్యరు. కొనుక్కునేటప్పుడు గ్రామీణ ప్రాంతాలలో కూడా ఇ.సి. సర్టిఫికెట్ తెచ్చుకుంటారు. బిల్డింగు సుమారు రూ.10 లక్షల నుంచి రూ.15 లక్షలు ఉంటుంది. A common man cannot purchase it. ఆయన కొనుక్కునేటప్పుడు దీని పూర్వాపరాలు పరిశీలన చేయాలి. డీవియేషను ఉందా? సెట్‌బ్యాక్స్ ఉన్నాయా? ఈ ప్లాను అప్రూవ్ అయిందా? అది చూసుకోవలసిన బాధ్యత వారి మీద ఉంటుంది. అది కాకుండా ఆయన మోసం చేస్తే, తప్పకుండా బిల్డరు మీద యాక్షను తీసుకుంటాము. వారిని బ్లాక్ లిస్టులో పెడతాము. దొరికితే తప్పకుండా వసూలు చేయడానికి ప్రయత్నం చేస్తాము. ఆ భారాన్ని సామాన్యుల మీద పెట్టబోమని మనవి చేస్తున్నాను. మేము చాలా సీరియస్‌గా ఉన్నాము. అధికారుల మీద చర్య తీసుకుంటారా అని అడిగేరు. తీసుకున్నాం. 412 మంది టౌన్‌ప్లానింగ్ ఆఫీసర్సు మీద కేసులు నమోదు చేయడం జరిగింది. అధికారులను కూడా విడిచిపెట్టే ప్రసక్తి లేదు. 56 మంది మీద ఫైనల్‌గా కఠిన చర్యలు తీసుకోవడం జరిగింది. ఇంకా పరిశీలనలోకి వస్తే వారి మీద కూడా చర్యలు తీసుకుంటాము. బిల్డర్సును సపోర్టు చేస్తామనుకోవద్దు. ఎటువంటి పరిస్థితుల లోనూ వారిని వదిలిపెట్టబోము. దొరకకుండా వెళ్లిపోతే వారి లైసెన్సు క్యాన్సిల్ చేస్తాము. బ్లాక్ లిస్టులో పెడతాము. తిరిగి కన్‌స్ట్రక్షను చేయకుండా చేస్తాము.

శ్రీ దాడి వీరభద్ర రావు : మినిస్టరు గారు స్పష్టంగా హామీ ఇవ్వడంలో విఫలం అయ్యారు. ఎట్టి పరిస్థితులలో సామాన్యుడు, మధ్య తరగతి ప్రజల మీద భారం వెయ్య కూడదు. ప్లాను చూసుకుని వారు కొనుక్కుంటారు. కన్‌స్ట్రక్షను అయినాక కొనుక్కుంటారు. ప్లాను చూసి దానిని లొసుగులను తెలుసుకునే వారు తక్కువ. ప్లాను చూసి అడ్వాన్సు ఇస్తారు. బ్యాంకు వారితో టైఅప్ అవుతుంది. బ్యాంకు నుంచి లోను డబ్బు బిల్డరుకు పెడుతుంది. కొనుక్కునే వాడు దగ్గరుండి నిర్మాణం చేయించుకునే పరిస్థితి ఏమాత్రం ఉండదు. తమ దృష్టికి తెస్తున్నాను. బిల్డరు నుంచి దీనిని వసూలు చేయడంలో మీరు శ్రద్ధ చూపించడం లేదు. బిల్డరును మీరు క్షమిస్తే కొనుక్కున్న వారి మీద, సామా

న్యుల మీద భారం మోపిన వారవుతారు. ఈ విధానాన్ని మేము వ్యతిరేకిస్తూ, ఈ బిల్లును వ్యతిరేకిస్తూ మేము వాకవుట్ చేస్తున్నాము.

(తెలుగు దేశం పక్షానికి చెందిన గౌరవ సభ్యులు సభ నుంచి వాకవుట్ చేశారు. )

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : అధ్యక్షా, నేను చిన్న సభ నుంచి వచ్చాను. ఇది పెద్దల సభ. నేను చెప్పగలిగే వాడిని కాకపోయినా, only to refresh their mind చెబుతున్నాను. బిల్లులో ప్రొటెస్టు అనేది లేదు. ఎవరూ ప్రొటెస్టు చేయలేరు. కావాలంటే డివిజన్ కోరాలి. అంతే గాని ఇదేదో మేము వాక వుట్ చేస్తామంటే దానికి అవకాశమే లేదు. చట్ట సభలలో ఆ అవకాశం లేదు. ఇదేదో పబ్లిసిటీ కోసం చేసుకునే వేదిక గా చెయ్యడం సరైనది కాదు. కావాలంటే, వారు డివిజన్ కోరవచ్చు. వాకవుట్ చేసి, ఉపన్యాసాలు చేయడం కరెక్టు కాదు.

MR.CHAIRMAN: Now the question is:

"That the Andhra Pradesh Municipal Corporations (Amendment) Bill, 2008(As passed by A.P.Legislative Assembly) be taken into consideration.

(Pause)

The motion was adopted and the Bill was considered.

**CLAUSES 2 TO 3, CLAUSE 1, ENACTING FORMULA & LONG TITLE**

MR.CHAIRMAN: There are no amendments to Clauses 2 to 3, Clause 1, Enacting Formula and Long Title and they are before the House: The question is:

"That the Clauses 2 to 3, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill"

(Pause)

Motion was adopted and the Clauses 2 to 3, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

(Interruptions)

MR.CHAIRMAN: I request the Hon'ble Members to kindly follow the procedure and cooperate with the Chair.

SRI KONERU RANGA RAO:- Mr. Chairman, Sir, I beg to move:

"That the Andhra Pradesh Municipal Corporations (Amendment) Bill, 2008 Bill be passed"

MR. CHAIRMAN: Motion moved. The question is:

"That the Andhra Pradesh Municipal Corporations (Amendment) Bill, 2008 be passed"

(Pause)

The motion was adopted and the Bill was passed.

రా.8.40

MR.CHAIRMAN: Now the question is:

"That the Andhra Pradesh Municipal Laws (Amendment) Bill, 2008 be taken into consideration"

(Pause)

The motion was adopted and the bill was considered.

(Interruptions)

మిస్టర్ ఛైర్మన్ : సీతారామలుగారు, మీరు హౌజ్‌లో ఉంటున్నారా? సబ్జక్ట్ ఫాలో అవుతు న్నారా?

శ్రీ సిహెచ్. సీతారాములు : మిగతా వాటిపై చర్చ జరగలేదు.

మిస్టర్ ఛైర్మన్ : మీకు ఎప్పుడు గుర్తుకు వస్తే అప్పుడు మాట్లాడవద్దు. బిల్ పెట్టినప్పుడే అన్ని బిల్స్ కలిపి టేకప్ చేశాము. మీకు తెలియకపోతే మాట్లాడవద్దు. తెలుసుకొని మాట్లాడాలి. ప్రొసీజర్ ప్రకారమే పోతున్నాము. I have taken the consent of the House. ప్రతిసారి ఏదో ఒకటి మాట్లాడి ఒక సెంటెన్స్‌లో క న్‌డెమ్ చేస్తావు. నీవు ఏది చెపితే అది ఒప్పుకోవాలా? You are questioning the procedure. What is this? సంవత్సరమైంది ఇక్కడకు వచ్చి. ఏమి నేర్చుకొన్నారు? ఇది బాగా లేదు. మీరు కొంచెం అటెన్షన్ ఇస్తే సబ్జక్ట్‌పైన డిస్కషన్ జరుగుతుంది. ఎవరంటే వారు మాట్లాడతారు. ఇతర సభ్యులు కూడా ఫాలో కావాలి. వారి బాధ అర్థం చేసుకోండి.

**CLAUSES 2, 5, CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE**

MR.CHAIRMAN: There are no amendments to Clauses 2, 5, clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

"That the Clauses 2, 5, Clause 1, Enacting Formula & Long Title do stand part of the Bill"

(Pause)

The motion was adopted and the Clauses 2, 5, Clause 1, Enacting Formula and Long title were added to the Bill.

SRI K. RANGA RAO: I beg to move:

"That the Andhra Pradesh Municipal Laws (Amendment) Bill, 2008(As passed by A.P.Legislative Assembly) be passed".

MR.CHAIRMAN: Motion moved. The question is:

"That the Andhra Pradesh Municipal Laws (Amendment) Bill, 2008 (As passed by the A.P.Legislative Assembly) be passed".

(Pause)

The motion was adopted and the Bill was passed.

MR.CHAIRMAN:- Now, the question is:

"That the Andhra Pradesh Municipal Laws (Second Amendment) Bill, 2008 be taken into consideration".

(Pause)

The motion was adopted and the bill was passed.

**CLAUSES 2, 5, CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE**

MR.CHAIRMAN: There are no amendments to Clauses 2, 5, clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

"That the Clauses 2, 5, Clause 1, Enacting Formula & Long Title do stand part of the Bill"

(Pause)

The motion was adopted and the Clauses 2, 5, Clause 1, Enacting Formula and Long title were added to the Bill.

SRI K. RANGA RAO: I beg to move:

"That the Andhra Pradesh Municipal Laws (Second Amendment) Bill, 2008 be passed".

MR.CHAIRMAN: Motion moved. The question is:

"That the Andhra Pradesh Municipal Laws (Second Amendment) Bill, 2008 be passed".

(Pause)

The motion was adopted and the Bill was passed.

MR.CHAIRMAN:-The question is:

"That the Andhra Pradesh Municipal Laws (Third Amendment) Bill, 2008 be taken into consideration"

(Pause)

The motion was adopted and the bill was considered.

**CLAUSES 2, 7, CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE**

MR.CHAIRMAN: There are no amendments to Clauses 2, 7, clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

"That the Clauses 2, 7, Clause 1, Enacting Formula & Long Title do stand part of the Bill"

(Pause)

The motion was adopted and the Clauses 2, 7, Clause 1, Enacting Formula and Long title were added to the Bill.

SRI K. RANGA RAO: I beg to move:

"That the Andhra Pradesh Municipal Laws (Third Amendment) Bill, 2008 be passed".

MR.CHAIRMAN: Motion moved. The question is:

"That the Andhra Pradesh Municipal Laws (Third Amendment) Bill, 2008 be passed".

(Pause)

The motion was adopted and the Bill was passed.

MR.CHAIRMAN:-The question is:

"That the Andhra Pradesh Municipal Laws and Urban Areas (Development) (Amendment) Bill, 2008 be taken into consideration"

(Pause)

The motion was adopted and the bill was considered.

**CLAUSES 2, 6, CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE**

MR.CHAIRMAN: There are no amendments to Clauses 2, 6, clause 1, Enacting Formula and Long Title and they are before the House. The question is:

"That the Clauses 2, 6, Clause 1, Enacting Formula & Long Title do stand part of the Bill"

(Pause)

The motion was adopted and the Clauses 2, 6, Clause 1, Enacting Formula and Long title were added to the Bill.

SRI K. RANGA RAO: I beg to move:

“That the Andhra Pradesh Municipal Laws and Urban Areas (Development) (Amendment) Bill, 2008 be passed”.

MR.CHAIRMAN: Motion moved. The question is:

“That the Andhra Pradesh Municipal Laws and Urban Areas (Development) (Amendment) Bill, 2008 be passed”.

శ్రీ సిహెచ్. సీతారాములు : అధ్యక్షా, మేము బిల్ నెం.9 ని వ్యతిరేకిస్తున్నాము.

Sri M.V.S.SARMA : We are pressing for division.

(సభ్యులు శ్రీ పల్లె రఘునాథరెడ్డి సభలోకి వచ్చారు)

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : అధ్యక్షా, ప్రతిపక్ష నాయకులు ఈ బిల్స్‌ని వ్యతిరేకించి సభ నుండి వాకౌట్ చేస్తున్నామని చెప్పి వెళ్లిపోయారు. More particular of this bill. మళ్లీ ఆ పార్టీకి సంబంధించిన ఒక కౌన్సిల్ మెంబర్ ఇప్పుడు సభలో ఉన్నారు. నాకు అనిపిస్తోంది ఏమంటే, ప్రతిపక్ష నాయకులతో అతను విభేధించి ఇక్కడ కూర్చొన్నారా? మాకు తెలియక అడుగుతున్నాను.

(అంతరాయం)

శ్రీ పల్లె రఘునాథ్‌రెడ్డి : అధ్యక్షా, నేను వేరే బిల్‌పై మాట్లాడడానికి వచ్చాను.

శ్రీ ఎన్. రఘువీరారెడ్డి : ప్రతిపక్ష నాయకులు వాకౌట్ చేసి వెళ్లిపోయారు. ఈ బిల్లునే వ్యతిరేకించి, వాకౌట్ చేస్తున్నానని చెప్పారు. మీ స్టాండ్ ఏమిటి? ఎందుకు ఈ గందరగోళం? ఎందుకింత కన్‌ఫ్యూజన్‌లో ఉన్నారు? వీరి దివాళాకోరుతనం ఏవిధంగా ఉందంటే......

(సభ్యులు శ్రీ పల్లె రఘునాథరెడ్డి గారు సభ నుండి బయటకు వెళ్లిపోయారు)

SRI M.V.S.SARMA:- We are pressing for Division.

MR.CHAIRMAN:-O.K.

(Pause)

The House divided this:

| | |
|---|---|
| Ayes | 31 |
| Noes | 05 |
| Neutrals | Nil |

The motion was adopted and the bill was passed.

రా.8.50

MR.CHAIRMAN: Now the question is:

"That the Andhra Pradesh Municipal Laws and Andhra Pradesh Urban Areas Development (Second Amendment) Bill, 2008 be taken into consideration.

(Pause)

The motion was adopted and the Bill was taken into consideration.

**CLAUSES 2 TO 5, CLAUSE 1, ENACTING FORMULA & LONG TITLE**

MR.CHAIRMAN: There are no amendments to Clauses 2 to 5, Clause 1, Enacting Formula and Long Title and they are before the House: The question is:

"That the Clauses 2 to 5 Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill"

(Pause)

The motion was adopted and the Clauses 2 to 5, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI K. RANGA RAO: Mr. Chairman, Sir, I beg to move:

"That the Andhra Pradesh Municipal Laws and Andhra Pradesh Urban Areas Development (Second Amendment) Bill, 2008 be passed"

SRI M.V.S. SHARMA: Sir, we press for Division.

MR. CHAIRMAN: O.K

(Pause)

The House denied this.

| | |
|---|---|
| Ayes: | 31 |
| Noes: | 03 |
| Neutrals | Nil |

The motion was adopted and the Bill was passed.

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి : ఛైర్మన్ గారూ, ఈ బిల్ పాసింగ్ జరిగినపుడు, 9వ బిల్లు జరిగినపుడు ఒక విషయం జరిగింది. దానిని మీరు గమనంలోకి తీసుకున్నారో లేదో గాని, తెలుగు

దేశం పార్టీ ద్వారా లీడర్ అయిన దాడి వీరభద్రరావు గారు సభ్యులతో కలిసి తాము వాకౌట్ చేస్తున్నామని చెప్పి బయటకు వెళ్లిపోవడం జరిగింది. తెలిసో, తెలియకో, లేక వారితో విభేదించో ఒకరు లోపలికి రావడం జరిగింది. ప్రత్యేకంగా 9వ బిల్లు పాస్ అయినపుడు ఎవరైతే ఆ బిల్లును వ్యతిరేకిస్తున్నారో వారు కొందరు నిలబడ్డారు. వారిలో పల్లె రఘునాథరెడ్డి గారు ఉండి, లేచి నిలబడ్డారు. వారిని తమరు కౌంట్‌లోకి తీసుకున్నారా లేదా? వారితో కలిపి లెక్కించారా?

MR.CHAIRMAN: Now the House is adjourned to meet again tomorrow at 10.00 a.m. i.e. on Wednesday, the 26th March, 2008

(The House then adjourned at 8.53 pm to meet again at 10.00 a.m. on Wednesday, the 26th March, 2008)